అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం 11-2-2024

16 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00

సంపుటి : 10 సంచిక : 41

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar



శాసనమండలిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న మంత్రి డి.శ్రీధర్‌బాబు





కొందరే కాదు

ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి వెనుకాడం

అందరూ బతకాలి

ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు



2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్

'2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.. రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం 29,669 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. శాసన మండలిలో అసెంబ్లీ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రతిపాదించి ప్రసంగించారు. శాసనసభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాతనే రాష్ట్రంలో కూడా పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించామన్నారు. కొంచెం అయిష్టంగానే దీన్ని ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యమే తమ బడ్జెట్ లక్ష్యమని నొక్కిచెప్పారు. ఆరు గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన, సమగ్రాభివృద్ధి సాధిస్తామన్నారు. గత పాలకులు ఓ ప్రణాళిక, హేతుబద్ధత లేకుండా ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించారనీ, వారు చేసిన అప్పులు ఇప్పుడు పెద్ద సవాలుగా మారాయని చెప్పారు. అయినా, తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా, సహేతుంగా సవాళ్లను అధిగమిస్తుందని హామీనిచ్చారు.

- రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు
- మూలధన వ్యయం 29,669 కోట్ల రూపాయలు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.40,018 కోట్లు
- సాగుచేసేటోళ్లకే రైతు బంధు ఇస్తాం
- విద్యా, వైద్య రంగాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం : బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్వేచ్ఛా తెలంగాణలో తొలి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు ఆనందంగా ఉందనీ, అందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసానిచ్చారు. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే తమ కృతనిశ్చయమన్నారు.

వాస్తవాలకు దూరంగా గత ప్రభుత్వ బడ్జెట్

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉందనీ, రాబడిని అధికంగా చూపెట్టి ఎన్నో పథకాలకు నిధులు కేటాయిస్తున్నామని భ్రమలు కల్పించిందని విక్రమార్క విమర్శించారు. దళితబంధు పథకానికి రూ.17,700 కోట్లు చూపెట్టి పైసా కూడా ఖర్చుపెట్టలేదనీ, 2021-22 సంవత్సరానికి కాగ్ లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి డిమాండ్‌లోని రూ.4,874 కోట్లను ఖర్చుచేయలేదని వివరించారు. రైతులకు వడ్డీలేని రుణాల కోసం 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు రూ.1067 కోట్లను బడ్జెట్‌లో చూపెట్టి కేవలం రూ.297 కోట్లను మాత్రమే ఖర్చుపెట్టిన తీరును ఎత్తిచూపారు. వెనుకబడిన తరగలకు రూ.1,437 కోట్లు, గిరిజనుల అభివృద్ధిలో ...8లో



వాస్తవాల ఆధారంగా బడ్జెట్

- గత ప్రభుత్వ అబద్ధాలు, అవినీతిపై విచారణ
- సచివాలయం, అమరుల స్మారకం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ వ్యయాలపై విజి'లెన్స్'
- భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాలపై కూడా : మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి 3లో..

సానుకూలాంశాలను స్వాగతిస్తున్నాం



- కౌలురైతులను గుర్తించేందుకు విధివిధానాలు రూపొందించాలి
- పూర్తిస్థాయి బడ్జెట్‌లో ప్రజానుకూల చర్యలకు పూనుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ

వివరాలు 15లో..

నిరాశపర్చింది



- నిధులు కేటాయించకుండా హామీలు ఎలా అమలు చేస్తారు :మాజీ మంత్రి హరీశ్‌రావు

వివరాలు 15లో..

హర్షణీయం



- పట్టణాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

వివరాలు 15లో..


వాస్తవాలకు దగ్గరగా..



- హామీలు అమలుచేస్తే గొప్ప బడ్జెట్ అవుతుంది: సీపీఐ శాసనసభాపక్షనేత కూనంనేని సాంబశివరావు

వివరాలు 15లో..

కేటాయింపులు ఇలా...



- ఓటాన్ అకౌంట్ బడ్జెట్ -రూ.2,75,891 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు
- మూలధన వ్యయం రూ.29,669 కోట్లు
- ద్రవ్య లోటు రూ.32,557 కోట్లు
- రెవెన్యూ మిగులు రూ. 5,944 కోట్లు

శాఖల వారీగా..

- ఆరు గ్యారెంటీలు రూ.53,196 కోట్లు (అంచనా)
- ఎస్సీ సంక్షేమం రూ.21,874 కోట్లు
- బీసీ సంక్షేమం రూ.8,000 కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.13,313 కోట్లు
- మైనార్టీ సంక్షేమం రూ.2,262 కోట్లు
- మైనార్టీ సంక్షేమం రూ.2,262 కోట్లు
- గృహ నిర్మాణ రంగం రూ.7,740 కోట్లు
- మూసీ సుందరీకరణ రూ. 1,000 కోట్లు
- వైద్య రంగం రూ.500 కోట్లు
- విద్యా రంగం రూ. 21,389 కోట్లు
- తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు రూ.500 కోట్లు.
- యూనివర్సిటీల్లో సదుపాయాలు రూ.500 కోట్లు.
- పంచాయితీరాజ్ రూ.40,080 కోట్లు
- వ్యవసాయం రూ.19,746 కోట్లు
- నీటి పారుదల రంగం రూ.28,024 కోట్లు
- మున్సిపల్ శాఖ రూ.1,692 కోట్లు
- విద్యుత్ (గృహజ్యోతి పథకం) రూ.2,418 కోట్లు
- ఐటీ శాఖ రూ. 774 కోట్లు
- పరిశ్రమల శాఖ రూ.2,543 కోట్లు
- విద్యుత్ సంస్థలకు రూ.16,825 కోట్లు
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రూ. 40 కోట్లు

స్వల్పనిధులతో పూర్తయ్యే ప్రాజెక్టులకు ప్రాధాన్యం

రూ. 28 వేల కోట్ల కేటాయింపు గతంతో పోలిస్తే రూ.2 వేల కోట్లు అధికం

- అవినీతిపై సమరభేరి
- బడ్జెట్‌లో ప్రస్తావన



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

స్వల్ప నిధులతో పూర్తయ్యే ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకుపోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులు సొంతం అవినీతికూపాలుగా తయారయ్యాయని విమర్శలకు దిగింది. ఇందుకు కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లల్లో చోటుచేసుకున్న పరిణామాలను సాక్ష్యంగా చూపిస్తున్నది. ఇప్పటికే 70 నుంచి 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులకు తాజా 2024-25 ఒటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిధులు ప్రతిపాదించింది. ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 28,024 కోట్లు ప్రతిపాదించింది. ఇది గత బడ్జెట్‌తో పోలిస్తే రూ.2 వేల కోట్లు అధికం. 2023-24 ఆర్థిక ఏడాది బడ్జెట్‌లో ప్రగతిపద్దు, నిర్వహణ పద్దు కింద రూ. 26 వేల కోట్లు సాగునీటిపారుదల, ఆయకట్టు శాఖకు నిధులు కేటాయించింది. 2021-22లో రూ.26,810 కోట్లు, 2022-23లో రూ.11,737 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. గత రెండేండ్లుగా ఈ నిధుల్లో అధికంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అప్పులకు వడ్డీ చెల్లించడానికే ఇవ్వాల్సి వస్తున్నది. ఈ విషయాన్ని శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదించిన అనంతరం జరిగిన మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ ధ్రువీకరించారు. 'సాగునీటి శాఖ ప్రాధాన్యత ఉంటుంది. అప్పులకు మిత్తి చెల్లించడానికే రూ. 16 వేల కోట్లు కావాలి.. మళ్లీ మా ప్రాధాన్యతలను పూర్తిచేయాలి కదా' అని వ్యాఖ్యానించారు. గతంలో కంటే ఇప్పుడు మిత్తి ఎక్కువ చెల్లించాల్సి రావచ్చని సాగునటి శాఖ అధికారులు చెబుతున్నారు. అది ...8లో

విచారణ చేయాలి



నీళ్లు, నిధులు, నియామకాల పేర బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసింది. గత దశాబ్దకాలంగా నీటి వనరులపై పెట్టుబడి ఫలితం ఆశించిన మేర రాలేదు. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల ప్రాజెక్టులను పూర్తిగా పట్టించుకోలేదు. లక్ష కోట్లు పెట్టిన కాళేశ్వరంలో సైతం అవినీతి జరిగింది. నేరస్థులను శిక్షించాలి. పరిహారం రాబట్టాలి. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి. ప్రాజెక్టులకు కాల్వలను నిర్మిస్తేనే ఫలితాలు వస్తాయి.

-సారంపల్లి మల్లారెడ్డి
సాగునీటిరంగ నిపుణులు

వీఆర్ఏల సమస్యల అధ్యయనానికి కమిటీ

వీలైనంత త్వరలో నివేదిక : రెవెన్యూ శాఖ



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) నియామకానికి సంబంధించి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నెల రోజుల క్రితం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీఆర్ఏలకు ఇచ్చిన హామీ మేరకు సర్కార్ ముందడుగు వేసింది. వీఆర్ఏ నియామకం, ఇతర సమస్యల అధ్యయనానికి కమిటీ వేస్తూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీల్ మిట్టల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఎల్ఏ కార్యదర్శి నేతృత్వంలో రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీఏడీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరణ, ఇతర విభాగాల్లో సర్వీసులు, చట్టపరిమితి, న్యాయవివాదాలు తదితర అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది. ఈ కమిటీ వీఆర్ఏల అంశంపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

రెవెన్యూ శాఖలో భారీగా బదిలీలు

- 32 మంది డిప్యూటీ కలెక్టర్లు, 132 మంది తహశీల్దార్లకు స్థానచలనం
- ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రెవెన్యూ శాఖలో భారీ బదిలీలకు సర్కార్ శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ శనివారం ఉత్తర్వులు (జీవో నెంబర్ 73) జారీ చేశారు.

ఇందులో పలువురు అధికారులకు ప్రమోషన్లు ఇవ్వగా, వెయిటింగ్‌లో ఉన్న మరికొందరికి డిప్యూటీ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇచ్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 132 మంది తహశీల్దార్లను ప్రభుత్వం ఒకే సారీ బదిలీ చేసింది. మల్టీజోన్-1, మల్టీజోన్-2లోని వారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జోన్-1లో 84 మంది, జోన్-2లో 48 మంది తహశీల్దార్లను బదిలీ చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తహసీల్దార్లను బదిలీ చేసినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.



విద్యారంగంపై దాడి

నూతన జాతీయ విద్యావిధానంతో మనుధర్మం అమలుకు కుట్ర

- విద్యార్థినులకు మల్లు స్వరాజ్యమే స్ఫూర్తి
- పోరాటాలకు సిద్ధం కావాలి : ఎస్ఎఫ్ఐ ఆలిండియా గర్ల్స్ కన్వీనర్ దీప్సితా ధర్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

బేటీ బచావో బేటీ పడావో.. దేశంలో నరేంద్ర మోడీ హటావో.. అని ఎస్ఎఫ్ఐ ఆలిండియా గర్ల్స్ కన్వీనర్ దీప్సితా ధార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండ్రోజులపాటు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థుల భారీ ర్యాలీ అనంతరం క్లాక్ టవర్ సెంటర్లో సభ నిర్వహించారు. సభలో ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, వివక్ష పెరిగిపోతోందన్నారు. లైంగికదాడులు చేసిన వారిని జైల్లో పెట్టకుండా.. నిందితులకు బెయిల్ ఇచ్చి.. వారికి బీజేపీ సన్మానాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ...15లో

ఎన్నికలకు ముందే సీఏఏ అమలు

సార్వత్రిక సమరంలో మళ్లీ ఎన్డీఏదే విజయం

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా




న్యూఢిల్లీ : రాబోయే లోక్‌సభ ఎన్నికలకు ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని 2019 డిసెంబరులో పార్లమెంట్ ఆమోదించిన విషయం తెలిసిందే. న్యూఢిల్లీలో శనివారం జరిగిన ఈటీ నౌ గ్లోబల్ సమ్మిట్-2024లో అమిత్ ప్రసంగిస్తూ సీఏఏ అమలు విషయంలో కాంగ్రెస్ తన హామీని విస్మరించిందని విమర్శించారు. సీఏఏ అనేది కాంగ్రెస్ ప్రభుత్వ హామీ. కొన్ని దేశాల్లో మైనారిటీలు వేధింపులకు గురవుతున్నారు. ఆ దేశాల నుండి వలస వచ్చే శరణార్థులను ఆహ్వానిస్తామని, వారికి భారత పౌరసత్వం కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే దానిని నెరవేర్చలేదు' ...15లో

పాక్‌లో అనిశ్చితి

- మేం లేకుండా సంకీర్ణం సాధ్యం కాదన్న పీపీపీ
- తామే ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తామంటున్న పీటీఐ, పీఎంఎల్ఎన్ 15లో..



ఇజ్రాయిల్ క్రెడిట్ రేటింగ్స్‌ను తగ్గించిన మూడీస్



జెరూసలేం : ఇజ్రాయిల్ ప్రభుత్వ క్రెడిట్ రేటింగ్స్‌ను మొట్టమొదటిసారిగా మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ శుక్రవారం రాత్రి తగ్గించింది. ఈ మేరకు ఇజ్రాయిల్ ప్రభుత్వ కాన్ టివి న్యూస్ వెల్లడించింది. ఇప్పటివరకు ఎ వన్‌గా వున్న రేటింగ్‌ను ఎ టు కి తగ్గించింది. 'సుస్థిరమైన' స్థాయి నుండి 'నెగిటివ్' స్థాయికి మార్చింది. హమస్‌పై యుద్ధాన్ని ప్రారంభించిన 12 రోజులకు అంటే అక్టోబరు 19న ఇజ్రాయిల్ ఎ వన్ క్రెడిట్ రేటింగ్‌ను తగ్గించేందుకు సమీక్ష కోసం పెట్టినట్లు మూడీస్ తెలిపింది. అనూహ్యమైన, హింసాత్మక ఘర్షణగా ఆ సైనిక చర్యను వ్యాఖ్యానించింది. సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధం, వాటి పర్యవసానాలన్నీ ఇజ్రాయిల్‌కు రాజకీయ ముప్పును కలిగించే అవకాశాలు ఎక్కువున్నాయని అదే ఈ రేటింగ్స్ తగ్గించడానికి ప్రధాన కారణమని మూడీస్ పేర్కొంది. ఈ యుద్ధం వల్ల ఇజ్రాయిల్ ప్రభుత్వ, శాసన సంస్థలు బలహీనపడతాయని, ఆర్థిక బలం కూడా తగ్గుతుందని తెలిపింది. ఇజ్రాయిల్ ప్రభుత్వ రుణాలు అధ్వాన్న స్థితిలో వున్నాయని పేర్కొంది. కాగా దీనిపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తీవ్రంగా స్పందిస్తూ, ఇజ్రాయిల్ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వుందని స్పష్టం చేశారు. ఇలా రేటింగ్స్ తగ్గడమన్నది ఆర్థిక వ్యవస్థకు సంబంధం లేదని అన్నారు. ఈ యుద్ధంలో విజయం సాధిస్తే మళ్లీ ఈ రేటింగ్ పెరుగుతుందని, తాము విజయం సాధిస్తామని చెప్పారు.

ఫారం నెం. యుఆర్‌సి-2

చట్టంలోని ఛాప్టర్ XXI లో పార్ట్ 1 క్రింద నమోదు గురించి నోటీసు చేస్తూ ప్రకటన (కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 374 (బి)కి మరియు కంపెనీలు (అథరైజ్డ్ రిజిష్టర్) నిబంధనలు 2014 యొక్క రూల్ 4(1)నకు అనుగుణంగా)

1. కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 366 సబ్ సెక్షన్ (2)కు అనుగుణంగా లిమిటెడ్ లయబిలిటి పార్టనర్‌షిప్ యాక్ట్, 2008 క్రింద ఎల్ఎల్‌పిగా నమోదు కాబడిన మెస్సర్స్ దివత్ స్టూడియో ఎల్ఎల్‌పి వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా మెస్సర్స్ దివత్ స్టూడియో ప్రైవేట్ లిమిటెడ్‌గా కంపెనీల చట్టం 2013 యొక్క ఛాప్టర్ XXI యొక్క నమోదు కాబడనున్నదని రిజిష్ట్రార్ ఆఫ్ కంపెనీవకు దరఖాస్తు చేసిందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
2. కంపెనీ ప్రధాన ఉద్దేశ్యాలు ఈ దిగువ విధంగా ఉన్నవి:

ఎ) డిజైనర్ సూట్స్ మరియు ఇతర దుస్తులు, కన్జూమర్ మరియు ఇతర సరుకులు, ఆన్‌లైన్ షాపింగ్, ఇంటర్‌నెట్ అడ్వర్టైజింగ్ మరియు మార్కెటింగ్, వర్చువల్ మాల్స్, స్టోర్స్, షాప్‌లు సృష్టించుట, షాపింగ్ కేటలాగ్స్ సృష్టించుట, వినియోగదారులకు వ్యాపారం, బిజినెస్ టు బిజినెస్ కొరకు సెక్యూర్డ్ పేమెంట్ ప్రాసెసింగ్, నెట్ కామర్స్ సొల్యూషన్స్ ఏర్పాటు చేయుట, డిజైనర్ సూట్స్ మరియు ఇతర దుస్తులు, కన్జూమర్ మరియు ఇతర సరుకుల యొక్క సరఫరా, అమ్మకం, కొనుగోలునకు సదుపాయాన్ని సృష్టించుటకు ఏర్పాటు చేయుటకు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారం యొక్క స్వంతం చేసుకొనుట, నిర్వహించుట, ఆపరేటింగ్, హోస్టింగ్ ద్వారా భారతదేశంలోనూ మరియు వెలుపల ఆన్‌లైన్ ట్రేడింగ్‌నకు సంబంధించిన పరిష్కారాలు మరియు సర్వీసుల యొక్క వ్యాపారాన్ని చేపట్టుటకు కాని బ్యాంకింగ్ మరియు మనీ సర్క్యులేటింగ్ బిజినెస్ చేర్చబడలేదు.

బి) అన్ని రకాల దుస్తులు, డ్రెస్‌లు, వస్త్రాలు, జిబిలెట్స్, గార్మెంట్స్, టెక్స్‌టైల్స్, ఫ్యాబ్రిక్స్, సిల్క్, కాటన్, హెంప్, జూట్, లెనిన్, ఫైబర్స్, ఉలెన్, టవల్స్, హ్యాండ్‌కర్చీఫ్స్, స్కార్ఫ్స్, రేయాన్, జూట్ మరియు ఏదేని ఇతర ఫైబర్స్ లేదా ఫైబర్స్ మెటీరియల్స్ టెక్స్‌టైల్స్ అనుబంధ ఉత్పత్తి సబ్‌స్టెన్స్, అటువంటి తయారీ ఉత్పత్తి లేదా ప్రాసెస్ మరియు బ్లెండ్స్ మరియు అందులో కలిసే వాటి నుండి ఉత్పన్నమయ్యే ఏదేని వ్యర్థాలను శుద్ధిచేయుటకు మరియు వినియోగించుటకు మరియు అన్నింటిని లేదా వాటిలో ఏదైనా వాటిని ఉప ఉత్పత్తులు మరియు సబ్‌స్టెన్స్ వంటి వాటి కొరకు భారతదేశంలో మరియు విదేశాలలో కొనుగోలుదారులు, అమ్మకందారులు, ఎగుమతిదారులు, దిగుమతిదారులు, మర్చండైజర్, ట్రేడర్లు, కోఆర్డినేటర్లు, పంపిణీదారులు, ఏజెంట్లు, బ్రోకర్లు, స్టాకిస్టులు, కమీషన్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్స్ మొదలైన వాటి యొక్క వ్యాపారాన్ని చేపట్టుటకు.

3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని 1102డి, 11వ అంతస్తు, మంజీరా ట్రినిటి కార్పొరేట్, జెఎన్‌టియు హై-టెక్ సిటీ రోడ్డు, వివేకానందనగర్ కాలనీ, హైదరాబాద్-500072 కార్యాలయం వద్ద తనిఖీ చేసుకొనవచ్చును.
4. ఈ దరఖాస్తుకు అక్షేపణలు కలిగిన ఏ వ్యక్తి అయినా తమ ఆక్షేపణను వ్రాతపూర్వకంగా రిజిష్ట్రార్ గారికి (చిరునామా) వద్ద ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక రోజులు లోపల తన నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి ఒక ప్రతితో పాటు అందజేయవలెనని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దరఖాస్తుదారుల పేరు(లు):
1. శరత్ భూషన్ నాగ శ్రీనివాస సిరిగినీడి
2. శరత్ భూషన్ భవాని సూర్య సిరిగినీడి

తేది: 10వ రోజు ఫిబ్రవరి, 2024

భాస్కర్ ఆగ్రోకెమికల్స్ లిమిటెడ్

అడ్రస్ : గౌర ఫౌంటైన్ హెడ్, 608, సర్వే నెం. 83(పి) & 84(పి), పత్రికా నగర్, హైటెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్, 500081, తెలంగాణ.
CIN: L24219TG1988PLC008331 Website: www.bhaskaragro.com

డిసెంబర్ 31, 2023తో ముగిసిన 3 నెలల మరియు 9 నెలల ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు

(Rs. In Lakhs)

క్రమ సంఖ్య	వివరాలు	3 నెలల ముగింపు 31-12-2023 ఆడిట్ కాని	3 నెలల ముగింపు 31-12-2022 ఆడిట్ కాని	9 నెలల ముగింపు 31-12-2023 ఆడిట్ కాని	సంవత్సరం ముగింపు 31-03-2023 ఆడిట్ కాబడిన
1.	కార్యకలాపాల నుండి ఆదాయం	2028.55	1690.47	5716.90	5525.62
2.	మొత్తం ఆదాయం	2028.61	1690.77	5716.21	5525.85
3.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) అసాధారణమైన ఐటమ్స్ మరియు పన్నులకు ముందు	218.08	197.43	389.16	185.77
4.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) పన్నుకు ముందు, అసాధారణమైన ఐటమ్స్ తరువాత	218.08	140.92	264.03	185.77
5.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) పన్ను మరియు అసాధారణమైన ఐటమ్స్ తరువాత	148.26	140.92	264.03	23.43
6.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	0.75	-1.45	2.24	2.99
	ఈక్విటీ వాటా మూలధనం	519.80	519.80	519.80	519.80
7.	రిజర్వు, రీవాల్యుయేషన్ రిజర్వ్ మినహా	953.33	813.30	953.33	887.07
8.	ప్రతి షేరుపై రాబడి				
	బేసిక్	2.846	2.71	5.07	0.450
	డైల్యూటెడ్	2.846	2.71	5.07	0.450

గమనిక:
1. పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 10 ఫిబ్రవరి, 2024 తేదీన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా నిర్వహించబడిన సమావేశంలో ఆమోదించబడినవి. 31 డిసెంబర్, 2023 తో ముగిసిన త్రైమాసికం మరియు 9 నెలలకు సంబంధించిన ఫలితాల పరిమిత సమీక్షను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
2. SEBI (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 ప్రకారం త్రైమాసికం ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వద్ద దాఖలు చేయబడినవి. మరియు త్రైమాసికం ఫలితాలకు సంబంధించిన పూర్తి ఫార్మాట్ బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (https://www.bseindia.com) వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.bhaskaragro.com వద్ద అందుబాటులో ఉంచబడింది.
3. గత పిరియడ్ అంకెలు అవసరమైన చోట్ల రీగ్రూప్ చేయబడినవి మరియు రీకాస్ట్ చేయబడినవి.

బోర్డు ఆదేశాల ప్రకారం
పి.పట్టాభి రామారావు,
మేనేజింగ్ డైరెక్టర్

స్థలం : హైదరాబాద్
తేది : 10-02-2024

VISTA PHARMACEUTICALS LIMITED

APIIC, Industrial Estate Gopalaipalli V, Narketpalli Mandal, Plot No.10 to 14 & 16 to 20, Nalgonda , Telangana-508254

31.12.2023తో ముగిసిన త్రైమాసికం& తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఫలితాల సారాంశం

రూ.లక్షల్లో

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	172.86	354.94		739.11		140.31
2	పన్నుకుముందు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	-220.12	-158.88	-88.54	-507.90	-203.82	-587.63
3	పన్ను తరువాత కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	-162.89	-201.93	-95.76	-460.27	-178.78	-566.20
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం సంవత్సరానికి నికర పన్ను	-162.75	-201.62	-98.43	-459.70	-197.25	-566.45
5	ఈక్విటీ వాటా మూలధనం	937.96	883.83	735.88	937.96	735.88	751.13
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
	బేసిక్:	-0.33	-0.46	-0.27	-1.05	-0.54	-1.54
	డైల్యూటెడ్:	-0.26	-0.34	-0.15	-0.75	-0.31	-0.90

గమనికలు :
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు ఈ సారాంశం ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10.02.2024న నిర్వహించిన సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.vistapharmaceuticals.com) మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్ (www.bseindia.com) నందు అందుబాటులో ఉంటాయి.
2) గత కాలవ్యవధుల అంకెలను ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణ పోల్చుటకు వీలుగా అవసరమైనచోట రీగ్రూప్ చేయబడినవి.
3) గత కాలవ్యవధి/ సంవత్సరం అంకెలు అవసరమైన పరిగణించబడినవి రీగ్రూప్ చేయబడినవి.

for Vista Pharmaceuticals Limited
సం/-
ధనంజయ అల్లి,
పూర్తికాలిక డైరెక్టర్
DIN:00610909

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-02-2024

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యుండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నేవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, తేది: 13.11.2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు పొందినది, భారత కంపెనీల చట్టం, 1956 క్రింద కంపెనీగా రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యుండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు 6వ అంతస్తు, (లేవల్ 2), బిల్డింగ్ నం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్, ఘన్‌సోల్, నేవి ముంబై 400710 వద్ద కలిగియుంది, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 07 ఫిబ్రవరి, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.

రుణగ్రహీత పేరు & చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు
1) మహ్మద్ అమీనుల్లాహ్ షరీఫ్, తండ్రి మహ్మద్ ఖదీర్ షరీఫ్ అనగా., అలియాజ్ మహ్మద్ ఖాదర్ షరీఫ్, వయసు: 57 సంగలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయిా, నివాసం: ఇ.నం.13-6-436/5/బి/14 (లేదా) 13-6-436/ఏ/బి/14, ఖాదర్ బాగ్, రాక్ హిల్స్ కాలనీ, హుమాయూన్ నగర్, ఆసిఫ్ నగర్, టోలిచౌకి, హైదరాబాద్-500028, బి/ఓ: ప్రొప్రైటర్ ఆఫ్ "అల్ అమీన్ చాయ్-అల్ అమీన్ టీ& స్నాక్స్", 11-3-926/ఏ (లేదా) 11-3-578, సర్కిల్ నం: 24, మల్లెపల్లి, హైదరాబాద్, 9885680786. 2) జరీనా సుల్తానా, తండ్రి మహ్మద్ నసీరుద్దీన్, భర్త: మహ్మద్ అమీన్ ఉల్లాహ్ షరీఫ్, వయసు: 53 సంగలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నం.13-6-436/5/బి/14 (లేదా) 13-6-436/ఏ/బి/14, ఖాదర్ బాగ్, రాక్ హిల్స్ కాలనీ, హుమాయూన్ నగర్, ఆసిఫ్ నగర్, టోలిచౌకి, హైదరాబాద్-500028, 9177061232. 3) షేక్ మహ్మద్, తండ్రి షేక్ దావూద్, వయసు: 44 సంగలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇ.నం.8-1-523/13/16/బి, హకీమ్ షా కాలనీ, మసీదు ఫైజ్ ఇమామ్ దగ్గర, షేక్‌పేట్, టోలిచౌకి, గోల్కొండ, హైదరాబాద్-500008, ఆఫీస్‌ఆఫ్: "చారుస్వలాల బ్యాంక్", లో అకౌంటెంట్, 9-65, హెడ్ ఆఫీసు, ఆగాపుర, హైదరాబాద్, 9010786677. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు	రూ. 1,16,81,444/- (రూపాయలు ఒక కోటి పదహారు లక్షల ఎనభై ఒక వేల నాలుగు వందల నలభై నాలుగు మాత్రమే)

DLSKNTF1804300016 - స్థిరాస్తి వివరణ: ఆస్తి యజమాని పేరు: జరీనా సుల్తానా, తాకట్టు డీడ్ తేది 02.05.2018, రిజిస్టర్డు పత్రం నం.2867/2018, గోల్కొండ వద్ద సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో ఫైల్‌పై) ఐటెం నం.1: రాక్ హిల్స్ కాలనీ, ఖాదర్ బాగ్, హైదరాబాద్ జిల్లా, టి.ఎస్. వద్దగల ఆవరణ మున్సిపల్ నం.13-6-436/5/బి/14లో 385చ.గ.లుకుగాను 25చ.గ.ల విడదీయలేని స్థలభాగంతోపాటు 1100చ.అ. (ఉమ్మడి ఏరియాలతో కలిపి) విస్తీర్ణంతో "అల్ అమీన్ టవర్స్" యొక్క మొదటి అంతస్తు పై ఫ్లాట్ నం.101 మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.102, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: మెట్లు, దారి, లిఫ్టు& ఫ్లాట్ నం.102, దక్షిణం: ఓపెన్ టు స్కై.
ఐటెం నం.2: రాక్ హిల్స్ కాలనీ, ఖాదర్ బాగ్, హైదరాబాద్ జిల్లా, టి.ఎస్. వద్దగల ఆవరణ మున్సిపల్ నం.13-6-436/5/బి/14లో 385చ.గ.లుకుగాను 25చ.గ.ల విడదీయలేని స్థలభాగంతోపాటు 1100చ.అ. (ఉమ్మడి ఏరియాలతో కలిపి) విస్తీర్ణంతో "అల్ అమీన్ టవర్స్" యొక్క మొదటి అంతస్తు పై ఫ్లాట్ నం.102 మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నం.101, లిఫ్ట, దారి& ఫ్లాట్ నం.103, ఉత్తరం: ఫ్లాట్ నం.103 & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.101& ఓపెన్ టు స్కై.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధ లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: హైదరాబాద్,
తేది: 10.02.2024

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యుండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నేవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, తేది: 30.11.2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు పొందినది, భారత కంపెనీల చట్టం, 1956 క్రింద కంపెనీగా రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యుండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు 6వ అంతస్తు, (లేవల్ 2), బిల్డింగ్ నం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్, ఘన్‌సోల్, నేవి ముంబై 400710 వద్ద కలిగియుంది, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 09 ఫిబ్రవరి, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.

రుణగ్రహీత పేరు & చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు
1. రేఖా, తండ్రి సాంకెట్ గణేశ్, వయసు: 32 సంగలు, వృత్తి: మెసర్స్ 7 హిల్స్ మెడికల్ & జెనరల్ స్టోర్, ఫ్లాట్ నం.202, శ్రీసాయి నివాస్ హై టెన్షన్ రోడ్, ప్రశాంత్ నగర్, బాచ్రా, హైదరాబాద్, పిన్: 500062. ఫోన్ నం. 7013467533. 2. సాంకెట్ గణేశ్, తండ్రి సాంకెట్ శ్రీరామ్, వయసు: 55 సంగలు, ఇ.నం.11-1-808/10, చిలకలగూడ, సికింద్రాబాద్ మరియు పిన్: 500061. ఫోన్ నం. 7993635777. 3. జి. మహేశ్ బాబు, తండ్రి జి. చిన్నారావు, వయసు: 33 సంగలు, నివాసం: నం.3-19/203, ఆర్‌టిసి కాలనీ, ఫై హెవెన్ జెవెల్, మదీనగూడ, తిరుమలగిరి, మియాపూర్, హైదరాబాద్. పిన్: 500049, ఫోన్ నం: 9949777712. 4. టీకొండ శ్రావన్, తండ్రి నర్సింగ రావు, వయసు: 34 సంగలు, ఇ.నం.149-సి, ఈశ్వరిపూర్తి కాలనీ, సైనిక్‌పురి, తిరుమలగిరి, మియాపూర్, హైదరాబాద్. పిన్: 500049. ఫోన్ నం. 9966966690. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు	రూ.37,94,727/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల ఇరువై ఏడు మాత్రమే)

HMYTHTF2106160001- స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, కుంట్లూర్ గ్రామం వద్దగల సర్వే నం.142 మరియు 143లో 300.00చ.గ.లు లేదా 250.8చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో ఖాళీ ప్లాట్ నం.31 యొక్క ఖాళీ ల్యాండ్ యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.30, దక్షిణం: ప్లాట్ నం.32, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ల్యాండ్.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధ లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: హయత్‌నగర్, హైదరాబాద్,
తేది: 10.02.2024

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యుండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నేవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, తేది: 13.11.2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు పొందినది, భారత కంపెనీల చట్టం, 1956 క్రింద కంపెనీగా రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యుండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు 6వ అంతస్తు, (లేవల్ 2), బిల్డింగ్ నం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్, ఘన్‌సోల్, నేవి ముంబై 400710 వద్ద కలిగియుంది, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 07 ఫిబ్రవరి, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.

రుణగ్రహీత పేరు& చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు
1) జ్యోత్స్న కుల్కర్ణి అలియాజ్ నూన జ్యోత్స్న, భర్త నూన సుధాకర్ రావు, తండ్రి: మురళీధర్ రావు కుల్కర్ణి, వయసు: 56 సంగలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయిా, నివాసం: 8-8-314, ఫ్లాట్ నం.242, గ్రీన్ పార్క్ కాలనీ, రోడ్ నం.05, కర్మాన్‌ఘాట్, హైదరాబాద్-500079, బి/ఓ: "వైష్ణవి సేల్స్& కార్పొరేషన్", ఫ్లాట్ నం.46& 47, ఇ.నం.5-9-60, గ్రౌండ్ ఫ్లోర్, బషీర్‌బాగ్, హైదరాబాద్, 2) నూన సుధాకర్ రావు, తండ్రి రామారావు, వయసు: 60 సంగలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయిా, నివాసం: ఇ.నం.8-8-314, ఫ్లాట్ నం.242, గ్రీన్ పార్క్ కాలనీ, రోడ్ నం.05, కర్మాన్‌ఘాట్, హైదరాబాద్-500079. 3) ఘనాథి లక్ష్మీన నారాయణ్ అలియాజ్ లక్ష్మీ నారాయణ తండ్రి కిషన్ రావు గన్నైతె, వయసు: 59 సం, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇ.నం.4-7-607, ఉస్మానియా బజార్, హైదరాబాద్. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు	రూ. 7,93,38,069/- (రూపాయలు ఏడు కోట్ల తొంభై మూడు లక్షల ముప్పై ఎనిమిది వేల అరవై తొమ్మిది మాత్రమే)

HMYTNTF1203300008 - స్థిరాస్తి వివరణ: ఆస్తి యజమాని పేరు: జ్యోత్స్న కులకర్ని, తాకట్టు డీడ్ తేది 30.03.2012. రిజిస్టర్డు పత్రం నం.1391/2012, సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు: అజంపుర)
ఐటెం నం.1: షెడ్యూలు-ఎ: జి.హెచ్.ఎం.సి. రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ అజంపుర, హైదరాబాద్ పరిధిలో వార్డు నం.17, బ్లాక్ నం.1, విష్ణుపురి కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ వద్దగల శ్రీ వాణి అపార్టుమెంట్స్ పేరున 672చ.గ.ల నివాసిత కాంప్లెక్స్‌నకుగాను 75చ.గ.లు లేదా 62.70చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని ల్యాండ్‌తోపాటు 80చ.అ. కార్ పార్కింగ్ ఏరియా, ఉమ్మడి ఏరియాతోసహా 3000చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఎంసిహెచ్ నం.17-1-382/కె/2/501తో ఐదవ అంతస్తులోని ఫ్లాట్ నం.501 యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఫ్లాట్ నం.501: తూర్పు: బాల్కనీ& ఓపెన్ టు స్కై, పడమర: బాల్కనీ& ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై & మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పూర్తి ల్యాండ్‌కు సరిహద్దులు: తూర్పు: పెంటయ్య అస్తి, పడమర: యజమానుల బావి, ఉత్తరం: నాగార్జున సాగర్ రోడ్డు, దక్షిణం: మంద నరసింహారెడ్డి అస్తి.
ఐటెం నం.2: షెడ్యూలు-బి: జి.హెచ్.ఎం.సి. రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ అజంపుర, హైదరాబాద్ పరిధిలో వార్డు నం.17, బ్లాక్ నం.1, విష్ణుపురి కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ వద్దగల శ్రీ వాణి అపార్టుమెంట్స్ పేరున 672చ.గ.ల నివాసిత కాంప్లెక్స్‌నకుగాను 50చ.గ.లు లేదా 62.70చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని ల్యాండ్‌తోపాటు 2200చ.అ.ల ప్లింత్ ఏరియా(నాల్గవ అంతస్తుపై టెర్రెస్ ఏరియా)తో ఎంసిహెచ్ నం.17-1-382/కె/2/501పై బహిరంగ టెర్రెస్ యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: 5వ అంతస్తులో బహిరంగ టెర్రెస్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.501 & మెట్లు. పూర్తి ల్యాండ్‌కు సరిహద్దులు: తూర్పు: పెంటయ్య అస్తి, పడమర: యజమానుల బావి, ఉత్తరం: నాగార్జున సాగర్ రోడ్డు, దక్షిణం: మంద నరసింహారెడ్డి అస్తి.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధ లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: సైదాబాద్,
తేది: 10.02.2024

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

DEVELOPMENT COMMISSIONER (HANDICRAFTS) Govt. of India NEW DELHI

NOTICE INVITING QUOTATIONS

In accordance to Hqrs. Sanction order No.T-12012/ITDP/132/2023-24/SR/ST, DATED, 20.09.2023, this office is inviting quotations from the eligible local Agencies, /Vendors, Organizers to provide the following Toolkits for distribution to 50 nos. Artisans of Embroidery and Crochet Craft in the name of M/s Centre for Urban and Rural Development Hyderabad.

TOTAL 50 SET OF FOLLOWING TOOLS ARE REQUIRED.

S.No	PARTICULARS	QUANTITY
1	Stitching Machine (ISI Approved, Foot Operated Machine)	01 pc
2	Embroidery Rounds frame small, medium & Large (8",10",12")	2 pcs
3	Tracing Paper Sheet	05 pcs
4	Zari Needles for Kasab,1 taar,2taar,3 taar,8 taar	2 pcs each
5	Pencils HB & B	1 pack each
6	Powder for Tracing	250 gms
7	Steel Scale (1 fit & 2 fit)	1 pc each
8	Measuring Tape (Tailor)	2 pcs
9	Scissor	1 pc
10	Thread Trimmer	2 pcs
11	Seam Ripper	4 pcs
12	Zardozi Needles 9-12 nos.	1 pack each
13	Pattern Cloth	2 pcs
14	Finger Thimble	5 pcs

The last date for receiving quotations in this office is on or before 20.02.2024 by 12:00 PM. The quotations will be opened by approved committee members and appropriate date will be fixed. Kindly contact this office for further clarifications if any.
Contact details: - M/S CENTRE FOR URBAN AND RURAL DEVELOPMENT, 6-3-354/5-8, FLAT NO.302, SIVA RESIDENCY, HINDI NAGAR, PANJAGUTTA, HYDERABAD-500 082 MOB. NO.7095883334 E-MAIL: -curd461@gmail.com

Yours Faithfully,
(A.V. RAMANA MOORTHY)
GENERAL SECRETARY

NATURITE AGRO PRODUCTS LIMITED

CIN: L01119TG1990PLC011554
Sy. No 711-713, Lagadi Malakpet(V), Shamirpet(M), RR Dist, Telangana-500078

31 డిసెంబర్, 2023తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి)

(రూ.లక్షలలో)

క్ర. నం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	87.13	751.80	25.25
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	5.41	(260.46)	46.33
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	5.41	(260.46)	46.33
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	5.36	(262.10)	51.87
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాల వ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	5.36	(262.10)	51.87
6	ఈక్విటీ వాటా మూలధనం	529.60	529.60	529.60
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)-			
	1. బేసిక్:	0.10	(4.95)	0.98
	2. డైల్యూటెడ్:	0.10	(4.95)	0.98

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ల నందు అందుబాటులో ఉంటాయి.

For Naturite Agro Products Ltd.
సం/-
వల్లభ్ రెడ్డి గద్దం
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-02-2024

కెనడాలో రోడ్డు ప్రమాదం

- ముగ్గురు భారతీయుల మృతి

కెనడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మృతి చెందారు. గ్రేటర్ టొరంటోని బ్రాంప్టన్ పట్టణంలో గురువారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగినట్టు అధికారులు వెల్లడించారు. మరణించిన వారిని రితిక్ ఛబ్రా(23), అతని తమ్ముడు రోహన్(22), గౌరవ్ ఫాస్గే(24)గా గుర్తించారు. అతి ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు. ఈ ముగ్గురూ బ్రాంప్టన్‌లోని ఓ అపార్ట్‌మెంటులో ఉంటున్నట్టు వెల్లడించారు. చబ్రా సోదరులు చండీగఢ్‌కు చెందినవారు కాగా.. ఫాస్గే పూణేకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు.

న్యూయార్క్ కోర్టు జడ్జిగా భారతీయుడు

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ న్యూయార్క్‌లోని అమెరికా తూర్పు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా భారత సంతతికి చెందిన సంకేత్ జయేశ్ బల్సారా (46)ను నియమించినట్లు శ్వేతసౌధం ప్రకటించింది. జో బైడెన్ భారత సంతతికి చెందిన న్యాయమూర్తిని నామినేట్ చేశారు.

Home First Finance Company India Limited,

homefirst We'll take you home

CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా ప్రకటన

రెఫరెన్స్: ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 లోని రూల్ 8 యొక్క సబ్-రూల్ (1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (చట్టం నెం.54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇవ్వబడినట్లుగా దీని సంబంధిత తేదీలపై జారీచేసిన డిమాండ్ నోటీసు అనుసరించి, సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజుల్లో బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా మిమ్మల్ని/ రుణగ్రహీతలను కోరబడుచున్నది. మీరు/ రుణగ్రహీతలందరూ, నిర్ణీత సమయంలోగా సదరు బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందినందున, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) నియమాల క్రింద దాని రూల్స్‌తో చదువబడే హక్కులను సంక్రమించిన అధికారాలను హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ కలిగియుంది మరియు వినియోగిస్తుంది. దిగువ పేర్కొన్నట్లు సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనం చేసుకుంది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తాకట్టుపెట్టిన యొక్క ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదినాటికి పూర్తి బాకీపడినమొత్తం(రూ.లో)	స్వాధీనతా తేది
1.	నర్సన్నపల్లి బాల్ సెట్టి గౌడ్, విజయ నర్సన్నపల్లి	ఇం.నెం.2-44, బండమైలారం గ్రామం మరియు గ్రామపంచాయతీ, ములుగు మండలం, సిద్దిపేటజిల్లా, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, తెలంగాణ-502336	04-12-2023	15,61,199	07-02-2024
2	వెలిశాల రాంబాబు, వెలిశాల అనిల్	ఫ్లాట్ నెం.403, నాల్గవ అంతస్తు, "వైష్ణవీదేవి రెసిడెన్సీ", ఇ.నెం.24-164/10/39, 24-164/10/40 మరియు 24-164/10/41, ఫ్లాట్ నెం.39, 40 &41, సర్వే నెం.518, విష్ణుపురి కాలనీ ఎక్స్‌టెన్షన్, మల్కాజ్‌గిరి, జిహెచ్ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్, మల్కాజ్‌గిరి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500047	04-12-2023	10,59,235	07-02-2024
3	కె వెంకట రమణ, ఏడుకొండలు కుంభ	ఫ్లాట్ నెం.ఏ-18 (మునిసిపల్ నెం.26-95/6/21), 3వ అంతస్తు, "అర్చన అపార్ట్‌మెంట్స్" వి.నెం.26-95/6/21, ఫ్లాట్ నెం.లు 85,86,87,88,89& 90, సర్వే నెం.99, బలరామ్ నగర్, సఫిల్‌గూడ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజ్‌గిరి సర్కిల్ & మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500056	04-12-2023	1,91,130	07-02-2024
4	సునీల్ రాబర్ట్, సుశీల్ విక్టర్, డి సి ప్రిసిల్లా, శ్రీమతి హనీ రాబర్ట్	ప్లాట్ నెం.19, సర్వే నెం.15,16/బి, 16/సి మరియు 16/ఎ, అలియాబాద్ గ్రామం& గ్రామపంచాయత్, శామీర్‌పేట్ మండలం, సబ్ జిల్లా శామీర్‌పేట్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500078	04-12-2023	8,56,804	07-02-2024
5	ఎండి జానీ, ఎండి మస్తాన్, ఎండి జమీలా	ఇ.నెం.3-16-108/4/194, ప్లాట్ నెం.194, సర్వే నెం 4,5,6, కామాక్షిపురం, బ్లాక్ నెం.16 రామంతపూర్ గ్రామం, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ పరిధి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500013	04-12-2023	17,69,568	07-02-2024
6	మూదేల్ల టిక్షపతి, మూదేల తార	ఫ్లాట్ నెం.103, ఇంటి నెం.12-11-1099, ఫ్లాట్ నెండి/46 & డి/47, బౌద్ధనగర్, వారసిగూడ, సికింద్రాబాద్, తెలంగాణ, హైదరాబాద్, తెలంగాణ-500061	04-12-2023	27,75,754	07-02-2024

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, రుణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, పై పేర్కొన్న తేదీన సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనంలోకి తీసుకున్నారు.
రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, పై పేర్కొన్న ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులు లేదా అందులోని ఏదేని భాగంతో లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్‌తో ఏదేని లావాదేవీలు జరుపుట అనునది పూర్తిగా చెల్లించు వరకు దానిపై తరువాతి వడ్డీతో చెల్లింపుల ప్రాతిపదిక ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్లపై ఎగువ పేర్కొన్న మొత్తాలను హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్ విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించ వలసిందిగా కోరబడుచున్నది.

తేది: 11-02-2024, ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

MADHUCON PROJECTS LIMITED

CIN: L74210TG1990PLC011114
Regd. Office : 1-7-70, Jublipura, Khammam-507 003, Telangana.

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్: ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్: ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	25,913.25	70,130.55	103,485.42	27,640.14	80,754.26	206,383.97
2	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(446.28)	(1,162.26)	(1,561.58)	(1,656.36)	(5,793.80)	(19,714.28)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(446.28)	(1,162.26)	(1,561.58)	(1,656.36)	(5,793.80)	(19,714.28)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(233.84)	(756.82)	446.11	(1,435.27)	(5,379.72)	(17,715.50)
5	ఈక్విటీ వాటా మూలధనం	737.95	737.95	737.95	737.95	737.95	737.95
6	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) రూ.1/- చొప్పున)						
	(ఎ) బేసిక్	(0.32)	(1.03)	0.60	(1.69)	(6.76)	(19.47)
	(బి) డైల్యూటెడ్	(0.32)	(1.03)	0.60	(1.69)	(6.76)	(19.47)

గమనికలు:
1) పై పేర్కొన్న ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) 31 డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ (www.bseindia.com, www.nseindia.com) మరియు అది కంపెనీ వెబ్‌సైట్: www.madhucon.com పై అందుబాటులో ఉంటాయి.
3) కంపెనీ యొక్క ఆపరేషన్లు ప్రాథమికంగా కన్‌స్ట్రక్షన్స్-ప్రాజెక్టు ఆక్టివిటీలను కలిగియున్నది మరియు ఐఎన్‌డి ఎఎస్-108 క్రింద రిపోర్టబుల్ సెగ్మెంట్లు లేవు.
4) కంపెనీస్ వ్యతిరేకంగా కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ (సిఐఆర్‌పి) యొక్క దరఖాస్తు రిస్టోరేషన్ కొరకు 'ఎన్‌సిఎల్‌టి'కు ఎస్ఆర్ఇఐ ఇక్విప్‌మెంట్ లిమిటెడ్ దాఖలుచేసింది, తేది.08.12.2023నాటి ఉత్తర్వు ఆధారంగా అడ్మిట్‌చేయబడినది, తరువాత ఎన్‌సిఎల్ఎటిలో కంపెనీ అప్పీల్‌ను సమర్పించింది మరియు ఎన్‌సిఎల్‌టి యొక్క తేది.08.12.2023నాటి ఇంప్యూగ్డ్ ఆర్డర్‌ను పక్కన పెట్టింది మరియు తేది.12.12.2023నాటి తాజా ఉత్తర్వు ఆధారంగా తాజా సమీక్షకు తిరిగి ఎన్‌సిఎల్‌టికి రిమాండ్ చేయబడినది. తదనంతరం, ఫైనాన్షియల్ క్రెడిటార్ మరియు కంపెనీ 18.01.2024న సెటిల్‌మెంట్ ప్రక్రియను ప్రారంభించింది మరియు 05.02.2024న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి)కు అదే విషయాన్ని పేర్కొంటూ సమర్పించారు.
5) గత కాలవ్యవధుల అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీఅరెంజ్ చేయబడినవి.

For MADHUCON PROJECTS LIMITED
Sd/-
N.SEETHAIAH
MANAGING DIRECTOR
DIN No. 00784491

Place : Hyderabad
Date : 10th February , 2024

వాస్తవాల ఆధారంగా బడ్జెట్

గత ప్రభుత్వ అబద్ధాలు,అవినీతిపై విచారణ

- సచివాలయం, అమరవీరుల స్థూపం,
- అంబేద్కర్ విగ్రహ నిర్మాణ వ్యయాలపై విజి'లెన్స్'
- ఛత్తీస్‌గఢ్‌తో బీఆర్ఎస్ సర్కారు
- విద్యుత్ కొనుగోలు ఒప్పందంపైనా..
- భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాలపై కూడా సాగుచేస్తున్నవాళ్లకే రైతుబంధు.... రుణామాఫీ చేస్తాం : మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ చేపడతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాల వ్యయంపై కూడా విజిలెన్స్ విచారణ జరిపిస్తామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణ చేశామనీ, రిటైర్డ్ జడ్జీతో జ్యుడిషియల్ విచారణ సైతం జరగనుందన్నారు. ఈ సందర్భంగా అసలు విషయాలు బయటకొస్తాయని సీఎం అన్నారు. విద్యుత్‌ప్రాజెక్టులు, కొనుగోళ్లపై అరోపణలు వస్తున్నాయని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై కూడా విజిలెన్స్ విచారణ చేస్తామని ప్రకటించారు. అలాగే భద్రాద్రి, యాద్రాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణ వ్యయాలపై కూడా చేస్తామని స్పష్టం చేశారు. ఎక్కడ అవినీతి జరిగినా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పనులు చూసేందుకు ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించామనీ, 13వ తేదీన బీఆర్ఎస్ వాళ్లకు మీటింగ్ ఉంటే వేరే తేదీ ఏదీ చెప్పినా తాము ఆలోచిస్తామన్నారు. ఒకరోజు ముందు లేదా వెనుక వెళదాం అన్నా తాము సిద్ధమని ప్రకటించారు . తెలంగాణలో రైతుబంధును అర్హులైన రైతులకు అందేలా చూస్తామని అన్నారు. అనర్హులకు రైతు భరోసా ఇవ్వబోమనీ, వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే పెట్టుబడి సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. జాతీయ రహదారుల భూములు పోయిన వారికి రైతుబంధు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రైతులకు పెట్టుబడి అందినప్పుడే మేలు జరుగుతుందని చెప్పారు. ఆరోగ్య కార్డును ప్రత్యేకంగా ఇస్తామనీ, రాష్ట్రంలోని ప్రతిపౌరుడికి డిజిటల్ కార్డు అందుతున్నారు. రాజ్యసభకు రాష్ట్రం నుంచి ముగ్గురికి అవకాశం ఉందనీ, కాంగ్రెస్ నుంచే ఉంటారని చెప్పారు.ఎవరనేదీ ఇప్పుడు చెప్పలేమన్నారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారని ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్న విషయాన్ని గురు చేయగా, ఆ విషయం నాకుతెలియదనీ, నాదృష్టికి తీసుకురాలేదన్నారు. బీఆర్ఎస్ నాయకత్వం సొంత ఎమ్మెల్యేలను సైతం నమ్మడం లేదని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో అందరిని కలుపుకుపోతామని చెప్పారు.

కలుపుకుపోతారా..పార్టీలో కలిపేసుకుంటారా అన్న ప్రశ్నకు సీఎం స్పందించలేదు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై తెచ్చిన అప్పులకు రూ. 16 వేల కోట్ల వడ్డీ మీద పడుతున్నదని గుర్తు చేశారు. ఇది గత సర్కారు పాపమని వివరించారు. అసెంబ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల అనంతరం మీడియాతో సీఎం చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. అబద్ధాల ప్రాతిపదికన బడ్జెట్ పెట్టదలుచుకోలేదని అభిప్రాయపడ్డారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను రూపొందించామని చెప్పారు. అబద్ధాలు చెపితే దాన్ని కప్పిపుచ్చుకోవడానికి సంవత్సరం అంతా అబద్ధాలు చెప్పాల్సి వస్తుందని చెప్పారు. పదేండ్లయినా కేసీఆర్‌కి బడ్జెట్ అంచనా వేయడం రాలేదని వ్యాఖ్యానించారు. వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్‌ను రూపొందించినందుకు ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్కకు అభినందనలు తెలిపారు. తక్కువ సమయంలో భట్టి ఆర్థిక శాఖను అవగాహన చేసుకుని బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీని అమలుచేస్తామని సీఎం మరోసారి చెప్పారు. బ్యాంకులతో చర్చిస్తున్నామనీ, అవి పూర్తికాగానే రుణమాఫీ జరుగుతుందన్నారు. రుణమాఫీ అనంతరం బ్యాంకులకు కిస్తుల రూపంలో కట్టుకుంటామని ప్రకటించారు. మిత్తి కట్టలేకనే రైతులు అవమానంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను తప్పకుండా రాబడతామని అన్నారు. మనం కట్టే పన్నులే వారు తిరిగి ఇస్తున్నారనీ, ఇందులో ప్రతి పైసా తెచ్చుకుంటామని వివరించారు. కొత్త రేషన్‌కార్డులు ఇవ్వడం నిరంతర ప్రక్రియ అని చెప్పారు.

తెలంగాణ భాష ఇలాగే ఉంటుంది..

అసెంబ్లీ ప్రొసీజర్ అంతా స్పీకర్ చూస్తారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మీరు మాట్లాడే భాష సరిగ్గా ఉండటం లేదని విలేకర్లు అడగ్గా ఎమ్మెల్సీలకు క్షమాపణ చెప్పే అంశం సభా అధికారులు చూసుకుంటారని అన్నారు. తెలంగాణ భాష ఇలాగే ఉంటుందని అన్నారు. 2014లో టీడీపీ బీఏసీ మెంబర్లుగా తనను, ఎర్రబెల్లి దయాకర్‌రావును పార్టీ నిర్ణయించిందనీ కానీ హరీష్‌రావు తనను బీఏసీకి రానివ్వలేదని సీఎం గుర్తు చేశారు.

నిరాశాజనకంగా బడ్జెట్

బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్న సీఎం రేవంత్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ సనత్‌నగర్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-బేగంపేట

తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ మహబూబ్ కాలేజ్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని, కానీ బడ్జెట్‌లో రూ.53 వేల కోట్ల మాత్రమే కేటాయించారని తెలిపారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ జల హక్కులను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ ఈనెల 13న నల్లగొండలో పెద్దఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే వారి జీవితకాలం సమయం కూడా సరిపోదన్నారు. 100 రోజుల్లో హామీలను అమలు చేయకపోతే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. హైదరాబాద్ నగరం మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. అందుకే ఇక్కడి ప్రజలు అన్ని అసెంబ్లీ స్థానాలలో బీఆర్ఎస్‌ను గెలిపించారని చెప్పారు. తన గెలుపు కోసం ఎంతో కృషి చేసిన నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరమొచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, మాగంటి గోపినాద్, దానం నాగేందర్, ముఠా గోపాల్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ హెూంమంత్రి మహమూద్ అలీ, కార్పొరేటర్‌లు కొలను లక్ష్మి, టి.మహేశ్వరి, కుర్మ హేమలత, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

వాస్తవాలను ప్రతిబింబించే బడ్జెట్

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం, చిట్టెం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవాలను ప్రతిబించేలా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా తమ ప్రభుత్వం బడ్జెల్‌లో అబద్దాలను చెప్పకుండా ప్రజలను ఒప్పించి, మెప్పించి నిజాలు మాత్రమే పొందు పర్చిందని తెలిపారు. దుబారా లేకుండా పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణతో బడ్జెట్‌ను రూపొందించామని తెలిపారు. గత సర్కార్ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేయగా, తాము మాత్రం అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు చెప్పారు. ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు రూ.7,740 కోట్లను ప్రతిపాదించినట్టు వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో తలపెట్టిన ప్రాణహిత చేవెళ్ల, కల్వకుర్తి, భీమా, ఎస్-ఎల్‌బీసీ తదితర ప్రాజెక్టులను పక్కన పెట్టి కమిషన్ల కోసం కాళే శ్వరం లాంటి మోసపూరిత ప్రాజెక్టులను బీఆర్ఎస్ నిర్మించిందని వివరించారు. తద్వారా కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సాగు, తాగు నీరందించేందుకు ఉద్దేశించిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేస్తామని చెప్పారు. గత సర్కార్ మాదిరిగా కాకుండా నిజాల బడ్జెట్‌ను ప్రతిపాదించన సీఎం రేవంత్‌రెడ్డికి ఈసందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఐటీ, పరిశ్రమలకు నిధుల్లో కోత

గత ఏడాది రూ.4,037 కోట్లు, ఈ ఏడాది రూ.3,317 కోట్లు

- పూర్తి బడ్జెట్‌లో సవరణలకు అవకాశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఏడాదికి ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో ఐటీ, పారిశ్రామిక రంగానికి నిధుల్లో కోత విధించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు రంగాలకు కలిపి రూ.4,037 కోట్లు కేటాయించగా, ఈసారి రెండు విభాగాలకు వేర్వేరుగా నిధులను కేటాయించారు. పరిశ్రమలకు రూ.2,543 కోట్లు, ఐటీ రంగానికి రూ.774 కోట్లు కలిపి మొత్తం రూ.3,317 కోట్లను ప్రతిపాదించారు. ఆ రకంగా గతేడాదితో పోలిస్తే ఈ సారి రూ.720 కోట్లు తగ్గాయి. అయితే పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రవేశ పెట్టే పూర్తి స్థాయి బడ్జెట్లో నిధులను పెంచే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో గతేడాది రూ. 21 వేల కోట్ల పెట్టుబడులు రాగా సారీ రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గతం కంటె ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు రెండింతలయ్యాయి. రేవంత్‌ది కొత్త సర్కార్ అయినా అంతర్జాతీయ వేదికపై తమ వాణిని బలంగా వినిపించి పారిశ్రామిక వేత్తలను ఆకర్శించింది. రాష్ట్రంలోని టెక్స్‌టైల్ పార్కులు, ఇతర పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి పీఎం మిత్ర తదితర నిధులను ఖర్చు చేయనున్నట్టు బడ్జెట్‌లో చెప్పడం కొసమెరుపు.

గిరిజనులకు గ్యారెంటీ ఇవ్వని బడ్జెట్

తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రస్తుత బడ్జెట్‌లో నిధులను కేటాయించలేదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చివరిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గిరిజనుల జనాభా దామాషా ప్రకారం రూ.15,232 కోట్లు కేటాయించి, కేవలం రూ. 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రవేశ పెట్టిన 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో గిరిజనుల జనాభా దామాషా ప్రకారం రూ. 2వేల కోట్లు తగ్గించి రూ. 13,313 కోట్లు కేటాయిచిందని తెలిపారు. ఇందులో గిరిజన సంక్షేమశాఖకు కేవలం రూ.3,903 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ఈ నిధులతో వారికిచ్చిన హామీల ఎలా అమలు చేస్తారని ప్రశ్నిం చారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమశాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని గుర్తుచేశారు.

మైదాన ప్రాంత గిరిజనులు గణనీయంగా ఉన్న అన్ని జిల్లాల్లో ఐటీడీఏ ఏర్పాటు, ప్రతి గిరిజన కుటుంబానికి రూ.12 లక్షల రుణం, ఆదివాసీ, లంబాడా, ఎరుకుల కార్పొరేషన్ల ఏర్పాటు, పోడుభుములకు హక్కుపత్రాల పంపిణీ, గిరిజనులకు రుణాలు ఇచ్చే ట్రైకార్ సంస్థకు నిధులు పెంపు తదితర హామీలను కాంగ్రెస్ మొన్నటి ఎన్ని కల్లో ఇచ్చిందని గుర్తు చేశారు. వాటి అమలుకు బడ్జెట్‌లో తగిన నిధులను కేటాయించలేదని తెలిపారు.

యువత సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో యువత సంక్షేమాన్ని విస్మరించిందని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ విమర్శించారు. యువత సంక్షేమానికి పాటుపడతామంటూనే యువజన సర్వీసులు, క్రీడలకు బడ్జెట్‌లో నిరాశాజనకమైన నిధులను కేటాయించారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

యువత సంక్షేమానికి గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ఆ శాఖకు సరైన నిధులు కేటాయించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో ఆ శాఖకు కేవలం రూ.173.93 కోట్లు కేటాయించారని తెలిపారు.

ఈ కొద్దిపాటి నిధులతో రాష్ట్రంలో యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.

నిరుద్యోగ భృతి చెల్లింపు విషయంలో స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకటన, రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై నామమాత్రపు ప్రస్తావనే తప్ప స్పష్టత లేదని పేర్కొన్నారు. సత్వరమే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో యువతను విస్మరించడాన్ని నిరసిస్తూ ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

అంకెల గారడీ బడ్జెట్

బీజేపీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర బడ్జెట్ రాజకీయ ప్రసంగంలా ఉందని, అంకెల గారడీగా ఉందని, అన్ని వర్గాలను నిరాశపరిచిందని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చేందుకు ప్రయత్నం చేయడం లేదన్నారు. అంకెల గారడీతో కాంగ్రెస్ డొల్లతనాన్ని బయట పెట్టిందన్నారు. గతంలో హైదరాబాద్‌ను డల్లాస్, ఇస్తాంబుల్ చేస్తామని బీఆర్ఎస్ మభ్యపెట్టిందన్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా మోసం చేస్తోందన్నారు. ప్రజలకు ఏమి చేస్తామో చెప్పకుండా కేసీఆర్ పాలనను విమర్శించడంతోనే కాంగ్రెస్ సమయం వృథా చేసిందన్నారు.

ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో బడ్జెట్ పెట్టనందున తాము కూడా పూర్తిస్థాయిలో బడ్జెట్ పెట్టలేదనడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. రైతులకు, నిరుద్యోగులకు, మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతు రుణమాఫీపై మాట్లాడటం లేదన్నారు. రాష్ట్రంలో 56శాతమున్న బీసీలకు రూ.8వేల కోట్లే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో పంటల బీమా ఇస్తుందని ఆశించామని, కానీ చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్లకుర్మలను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ మోసం చేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ అందుకు సరిపడా నిధులు కేటాయించలేదని విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ వెంటపడ్తామని హెచ్చరించారు. మీడియా పాయింట్ వద్ద వారి వెంట ఎమ్మెల్యే రామారావు పాటిల్, ఎమ్మెల్యే సూర్యనారాయణ ఉన్నారు.

రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టిన రేవంత్ : కేటీఆర్



ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఈ సందర్భంగా ఘాటుగా విమర్శించారు. రాష్ట్రాన్ని నడుపుతున్న వ్యక్తి ఒక క్రిమినల్.అనీ, ఆయనలో నేరపూరిత ఆలోచనలు తప్ప ఇంకోటి లేవన్నారు. ఆయన ఎవరిపైనైనా చర్యలు తీసుకోవాలనుకుంటే తీసుకోవచ్చు.. అధికారం ఆయన చేతిలో ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

క్రిమినల్ చేతిలో రాష్ట్రం....

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతూ కృష్ణా జలాలను కేఆర్‌ఎంబీకి కాంగ్రెస్ సర్కార్ అప్పజెప్పిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా చలో నల్లగొండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కృష్ణానది బేసిన్‌లో ఉన్న హైదరాబాద్, మహబూబ్ నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పరిధిలోని సమావేశాలు నిర్వహిస్తున్నామనీ, అందులో భాగంగానే శనివారం హైదరాబాద్ ప్రజా ప్రతినిధులతో సమావేశమైనట్టు తెలిపారు. ఈ నెల 13 న చలో నల్లగొండ సభకు కృష్ణ బేసిన్ పరిధిలో ఉండే జిల్లాల ప్రజలు, నాయకులూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఎవరైనా తమ పార్టీని వీడితే దానికి తాము చేసేది ఏమి లేదన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్యలు ఉంటాయనే విషయం అందరికీ తెలిసిందేనని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ నేతలకు కాళేశ్వరం గురించి ఎలాంటి అవగాహన లేదని కేటీఆర్ విమర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం గురించి తెలుసుకోవాలనుకుంటే ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వెళ్లి, చూసి నేర్చుకోవచ్చని ఎద్దేవా చేశారు. అక్కడికెళితే ఎన్ని బ్యారేజీలు ఉన్నాయి, ఎన్ని కాలువలు ఉన్నాయి, ఎన్ని పంప్ హౌస్‌లు ఉన్నాయి అనే అంశాలపై అవగాహన పెంచుకోవచ్చని తెలిపారు. మేడిగడ్డ కట్టిందే మాజీ సీఎం కేసీఆర్ అనీ, కాళేశ్వరంలో వారికీ ఓనమాలు కూడా తెలియదని ఎద్దేవా చేశారు. తాము నిర్మించిన ప్రాజెక్టును తాము చూడాల్సిన పని లేదనీ, ఆ ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులే చూడాలని ఎద్దేవా చేశారు. ఆ నీటితో పండించిన పంటలతోనే తెలంగాణ దేశానికి ధాన్యాగారంగా నిలిచిందని గుర్తుచేశారు. మేడిగడ్డ వద్ద జరిగిన చిన్న ఇబ్బందిని సాకుగా చూపి మొత్తం కాళేశ్వరం పూర్తిగా విఫలమైందనే కుటిల ప్రయత్నం చేస్తే అది సూర్యుడి మీద ఉమ్మేసినట్టేనని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నట్టు, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నట్టు ఆ నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

హామీల అమలు ప్రస్తావనేది?

- ఆశావర్కర్ల హామీలను విస్మరించిన సర్కారు
- కళ్యాణలక్ష్మికి తులం బంగారం మరిచారు...
- తీవ్ర నిరాశ పరిచిన మధ్యంతర బడ్జెట్ : కవిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రస్తావన మధ్యంతర బడ్జెట్‌లో లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. శనివారం శాసన మండలి ఆవరణలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేమ్ ఛేంజింగ్ గవర్నమెంటే తప్ప...గేమ్ ఛేంజింగ్ ప్రభుత్వమనేది కాదని ఎద్దేవా చేశారు. ఆ ప్రభుత్వం పాత పేర్లను మార్చి కొత్త పేర్లు పెడతామంటున్నదే తప్ప.. ప్రగతి గేర్లను మార్చడం లేదని విమర్శించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరిట ఆడబిడ్డల వివాహాలకు కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష చొప్పున అందించేదని గుర్తుచేశారు. దానికి అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. బడ్జెట్‌లో దానికి నిధులు కేటాయించకపోవడమే కాకుండా.. కనీసం ప్రస్తావించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల జీతాలను రూ.18 వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చినా బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. దీనిపై ప్రభుత్వం తన చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ దారి చూపిస్తుందని భావించామనీ, కానీ అన్ని వర్గాలను మధ్యంతర బడ్జెట్ నిరాశపరిచిందని తెలిపారు. కేటాయింపులు ముఖ్యం కాదనీ, ప్రభుత్వ ధృక్పథాన్ని ఈ బడ్జెట్ సూచిస్తున్నదని చెప్పారు.

స్వల్పంగా తగ్గిన ఆరోగ్య బడ్జెట్

గతేడాది కన్నా రూ.661 కోట్లు తక్కువ



ఎనిమిది శాతం కేటాయించాలి నిపుణులు

నాలుగు శాతం వద్దే ఆగిపోతున్న కేటాయింపులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యారోగ్యశాఖకు కేటాయింపులు తగ్గాయి. ఆ రంగానికి గతేడాది కన్నా రూ.690 కోట్లు తక్కువగా ఇచ్చారు. వైద్యఖర్చుల పేదలకు భారంగా మారుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఈ శాఖకు కనీసం ఎనిమిది శాతం నిధులను కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే గత బీఆర్ఎస్ అందుకు భిన్నంగా వ్యవహరించంది. ఆ రంగానికి నిధులు తగ్గించింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే రకంగా వ్యవహరించింది. 2014-15 లో 4.1 శాతం, 2015-16లో 3.9 శాతం, 2016-17లో 4.1 శాతం, 2017-18లో 4.2 శాతం, 2018-19 లో 4 శాతం, 2019-20లో 4.3 శాతం, 2020-21లో 3.8 శాతం, 2021-22 లో 3.8 శాతం, 2022-23లో 4.6 శాతం, 2023-24లో 4.3 శాతం నిధులను కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది బడ్జెట్‌లో అది కాస్తా 4.16 శాతానికి తగ్గింది. గతేడాది 4.3 శాతంతో దేశంలోని 30 రాష్ట్రాల్లో మన రాష్ట్రం కేటాయింపులపరంగా 29వ స్థానంలో ఉన్నట్టు ఆర్‌బీఐ నివేదిక వెల్లడించింది.

మరోవైపు రాజ్యసభ స్థాయి సంఘం ఆరోగ్య బడ్జెట్‌లలో 66 శాతం ప్రాథమిక వైద్యానికి కేటాయించాలని సూచించింది. కానీ ఇవేవి ప్రస్తుత బడ్జెట్‌లో కనిపించలేదు.

ప్రాధాన్యతల పరంగా కూడా ఈ సూచనను కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్టు కనిపించలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజీని రూ.10 లక్షలకు పెంచడం, రేట్లను సవరించేందుకు అంగీకరించడం, ప్రభుత్వాస్పత్రులకు ఏ నెలకు ఆ నెల, ప్రయివేటు ఆస్పత్రులకు మూడు నెలలకు ఒకసారి చెల్లింపులకు అంగీకరించడం తదితరాంశాలకు బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాల్సి ఉంటుంది. అదే విధంగా రాష్ట్రంలో ప్రస్తుతమున్న పాత 26 మెడికల్ కాలేజీలకు తోడు మరో 6 కొత్త మెడికల్ కాలేజీలు, పాత 17 నర్సింగ్ కాలేజీలతో పాటు కొత్తగా ఆరు కాలేజీలు, నిమ్స్ విస్తరణ, సూపర్ స్పెషాలిటీ సేవల విస్తరణ వంటి ప్రాధాన్యతల రీత్యా ఆరోగ్య బడ్జెట్‌లో సింహభాగం వాటికే వెళ్లే పరిస్థితి కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్యశాఖకు నిధుల విషయంలో తగు ప్రాధాన్యతనివ్వాలని వైద్యారోగ్యరంగ నిపుణులు కోరుతున్నారు.

కేటాయింపులు పెంచాలి



వైద్యారోగ్యరంగానికి కేటాయిం పులు పెంచాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర సైంటిఫిక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ కిరణ్ మాదాల సూచించారు. ఢిల్లీలో అత్యధికంగా 12.4 శాతం, గోవాలో 8.7 శాతం, కేరళలో 5 శాతం, తమిళనాడు 4.5 శాతం నిధులను గతేడాది ఆ శాఖకు కేటాయించారని గుర్తుచేశారు. మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీలకు ప్రాధాన్యతని వ్వడం హర్షనీయమనీ, ప్రాథమిక వైద్యానికి కూడా మరింత ప్రాధాన్యత నివ్వాలని కోరారు.

- డాక్టర్ కిరణ్ మాదాల



మొన్నటికి మొన్న నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో నడిబజారులో పట్టపగలు అలేఖ్య అనే అమ్మాయిని అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపేసాడు శ్రీకాంత్ అనే యువకుడు. నన్ను ప్రేమించాలి, పెళ్లి చేసుకోవాలి అని వెంటపడ్డాడు. నిరాకరించగానే ఈ దుర్మార్గానికి ఒడిగట్టాడు. ఈ సంఘటన మొదటిది కాదు. చివ రిదీ కాదేమో! ఇలాంటి ద్వేషోన్మాద హత్యలు మన ముందు చాలానే జరిగాయి. హతమార్చడంలో ప్రేమెక్కడైనా కన పడుతుందా! అదొక వాంఛాపూరిత ఉన్మాదం. వస్తు వ్యామోహం సంస్కృతి పెరిగి పోవడమూ, ఫ్యూడల్ సాంస్కృతిక ఆలోచనలూ కలగలసి, మహిళలంటే కూడా బానిసలుగా, సరుకులుగా మార్చేసిన దాని పర్యవసానమే ఈ ఫలితాలు.

ప్రేమించు ప్రేమకై

'నీకు ఏదైనా కానుకనీయాలని నేనెంత అన్వేషించానో... సరైనది దొర కనే లేదు. బంగారుగనికి బంగారాన్నీ, జలనిధికి కన్నీటినీ కాన్కలుగా ఈయటం ఏం బాగుంటుంది! అన్నీ అలానే అన్పించాయి. నా హృదయాన్నో, ఆత్మనో ఇవ్వాలనుకోవటం ఉచితం కాదు, ఎందుకంటే అవి ఇప్పటికీ నీ దగ్గరనే వున్నాయి'. అంటాడు ప్రేయసితో ప్రేమతో రూమీ కవి. ప్రేమికు రాలికి ఏదో కానుక ఇవ్వాలనీ కోరికతో వెదుకులాడిన తపన కనపడతుంది ఇందులో. 13వ శతాబ్దపు కవి రూమీకి ప్రేమంటే ఇవ్వడమే. అది కానుక యినా, హృదయమైనా. ఇదేమో 21వ శతాబ్దం. ఇప్పుడు ప్రేమ పేరుతో తీసుకోవడం తప్ప మరేమీ ఉండదేమో! ఇంకా ఉంటే గింటే ద్వేషమూ, ప్రాణం తీయటమూ కనిపిస్తుంది. ప్రేమకు నిర్వచనాలు మారిపోయినయ్. అనంతమైన మానవ జీవన పరిణామం సంతరించుకున్న భావన ప్రేమ. అనుబంధాల లోగిళ్లలో ప్రేమ ఒక పరీమళమై ఆనందాన్ని పంచుతుంది. ప్రేమ అనేది ఒక భావన కావున మనసులోనే వుంటుంది. కానీ దాని వ్యక్తీకరణ భాహ్యా చర్యలలోనే కనిపిస్తుంది. అనిపిస్తుంది. ముద్దు పెట్టటం, ఆలింగనం చేసుకోవటం, హత్తుకోవటం, బహుమతులివ్వటం, ఇవన్నీ ప్రేమ కు గుర్తులు, ప్రకటనలు. ఇక ప్రియురాలికైనా, ప్రియుడికైనా తమ ప్రేమను తెలిపేందుకు పరిమళభరితమైన పూవును కానుకగా అందిస్తారు. ఇప్పటి కానుకల తీరు మారిందిలే. అది వేరే విషయం. చరిత్రలో అమర ప్రేమ గాథలు ఎన్నో మనకున్నాయి. జూలియస్, సీజర్, సలీమ్ అనార్కలి, లైలా మజ్నూ, షాజహాన్, ముంతాజ్, మొదలైన వారి ప్రేమ కథలు మనల్ని ముగ్ధులను చేస్తుంది. తన ప్రేమకు గుర్తుగా భార్య స్మృతికి చిహ్నంగా తాజ్ మహల్‌ను నిర్మించి తరతరాలుగా చరిత్రలో నిలిచిపోయాడు షాజహాన్. ఇక శరత్ చిత్రించిన దేవదాసు, పార్వతిల ప్రేమకథ, ఇప్పటికీ పాఠకులను, ప్రేక్షకులను కట్టిపడేస్తూనే వుంది.

ఇప్పుడీ ప్రేమ ఊటంకింపులెందుకంటే, ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవాన్ని ప్రపంచమంతా జరుపు కుంటోంది. వారోత్సవాలూ జరు గుతాయి. దాన్నే వాలంటైన్స్‌డే అని పిలుస్తున్నారు. ఎప్పుడో క్రీస్తు పూర్వం వాలెంటైన్ అనేవాడు ప్రేమ సందేశాలిస్తూ, ప్రేమ వివాహా లను ప్రోత్సహిస్తుంటే అక్కడి చక్రవర్తి కుమార్తె అతని ప్రేమలో పడు తుంది. అది సహించలేని చక్రవర్తి వాలెంటైన్‌ను నిర్బంధించి మరణ శిక్ష విధిస్తాడు. అతని మరణదినాన్నే ప్రేమికుల దినోత్సవంగా జరుపు కుంటున్నారన్నది ఒక ప్రచారంలో వున్న కథ. ఏదేమయినా ప్రేమను గురించి ఒక రోజును కేటాయించుకోవటం మరింత ప్రాచుర్యం పొం దింది. ఈ ప్రేమికుల వారోత్సవాలు, వ్యాపారాత్మక హోరులో కానుకల మార్కెట్టు లాభాల కార్యక్రమంగా మారిపోయింది. ఎంత విలువైన బహుమతిని ప్రియురాలుకు అందించగలిగితే అంత గాఢమైన ప్రేమ గా పరిగణింపబడుతోంది. వ్యాపారంలో ప్రేమను భాగం చేయటం నేటిచిత్రం. ఈ సందర్భంగా కోట్లాది రూపాయల వ్యాపారం ప్రపంచ వ్యాపితంగా సాగుతుంది. అదటుంచితే, ప్రేమ అనే ఒక గొప్ప భావన, కేవలం ఆకర్షణల, వాంఛల స్థాయికి దిగజారిపోయింది. అంతేకాదు నన్ను ప్రేమించకపోతే తాను బతికి ఉండకూడదనే ఒక దుర్మార్గ మానసిక స్థితికి వచ్చింది. ప్రేమయినా, స్నేహమయినా ఇద్దరి మధ్య, ఇరు మనసుల మధ్య జరిగేది. కానీ నేను ఇష్టపడుతున్నాను, నువ్వు ఎట్టి పరిస్థితులలోనూ ఇష్టపడాలి. అనే ఆలోచనలు నేటి యువ తలో ప్రబలిపోయాయి. మొన్నటికి మొన్న నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో నడిబజారులో పట్టపగలు అలేఖ్య అనే అమ్మాయిని అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపేసాడు శ్రీకాంత్ అనే యువకుడు. నన్ను ప్రేమించాలి, పెళ్లి చేసుకోవాలి అని వెంటపడ్డాడు. నిరాకరించగానే ఈ దుర్మార్గానికి ఒడిగట్టాడు. ఈ సంఘటన మొదటిది కాదు. చివరిదీ కాదేమో! ఇలాంటి ద్వేషోన్మాద హత్యలు మన ముందు చాలానే జరిగాయి. హతమార్చడంలో ప్రేమెక్కడైనా కన పడుతుందా! అదొక వాంఛాపూరిత ఉన్మాదం. వస్తు వ్యామోహం సంస్కృతి పెరిగి పోవడమూ, ఫ్యూడల్ సాంస్కృతిక ఆలో చనలూ కలగలసి, మహిళలంటే కూడా బానిసలుగా, సరుకులుగా మార్చే సిన దాని పర్యవసానమే ఈ ఫలితాలు. ప్రేమను ఉత్సవం చేస్తున్న ఈ నెలలోనే ప్రేమను హత్య చేయటం ఒక విషాదం.

అయితే ఈనాటి ప్రేమలన్నీ ఇలానే ఉన్నాయని, ఉంటాయని కాదు, ఇంతటి మార్కెట్ భ్రమల, వస్తు వ్యామోహాల కాలంలోనూ ఆస్తులకు, అంత స్తులకు, కులమతాలకు అతీతంగా ప్రేమను పంచుకుని బ్రతుకుతున్న, సహజీవనాలు చేస్తున్నవారూ ఉన్నారు. వారందరికీ ప్రేమికులరోజు శు భాకాంక్షలు తెలపాలి. అంతేకాని ఈ సాకులు చూపి అసలు ప్రేమలను, యువతీ యువకుల స్వేచ్ఛను వ్యతిరేకిస్తూ, సనాతన ధర్మం పేర ఆధిపత్య భావజాలాన్ని రుద్దే చర్యలనూ తిప్పికొట్టాల్సిన అవసరం వుంది. ప్రేమా, మానవీయ సంబంధాలను నెలకొల్పే దానికి సామాజిక అవగాహనలను నేటి తరానికి అందించాల్సివుంది. "ప్రేమ ఇచ్చిన ప్రేమ వచ్చును" అన్న గురజాడ మాటలు నిత్య ఆచరణీయాలు. ఒక్క రోజేమిటి ప్రేమించడానికి! ఎప్పుడూ ప్రేమమయులంగానే జీవించాలి. సమస్త మానవ జాతిపై ఉన్న ప్రేమవల్లనే, వారి విముక్తి కోసం జీవితాన్ని వెచ్చించిన మార్క్స్ ప్రేమకు నిలువెత్తు నిద ర్శనం. మార్క్స్ జెన్నీల ప్రేమా ప్రపంచానికే ఆదర్శం. ప్రేమించు ప్రేమకై, ఏమింకవలెనురా!' అంటూ పాడుకోవాలి మనం.

సంపాదకీయం

బీజేపీ చెలగాటంలో తెలుగు రాష్ట్రాలు

2024 ఎన్నికల సర్వేలతో దేశమంతా ఉత్కంఠ పెరుగుతున్నవేళ తెలుగు రాష్ట్రాల పరిస్థితి మరింత వేడెక్కుతున్నది. ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఆయ నకన్నా ముందు మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలు చేసి వచ్చారు. జగన్ ప్రధాని మోడీని కలిస్తే చంద్రబాబు హోంమంత్రి అమిత్‌షాతో కలవడం పెద్ద సంచలనంగా ప్రచారమైంది. ఈ రెండు పర్యటనలపై వారి వారి హడావుడి తప్ప అవతలివైపు నుంచి ఎలాంటి అధికారిక స్పందనలు రా లేదు, ఇక తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్‌ఎస్‌పై ప్రత్యేకించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రోజూ నిప్పులు కక్కుతుంటే మధ్య లో బీజేపీ ఉభయులపై అస్త్రాలు సంధిస్తు న్నది. ప్రభుత్వం కూలిపోతుందని బీఆర్‌ఎస్ మాట్లాడుతుంటే, ఆ పార్టీనే కూలిపోతుందని కాంగ్రెస్ వ్యాఖ్యానిస్తున్నది. ఏపీలో పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు అటూ ఇటూ మారు తుంటే తెలంగాణలో కాంగ్రెస్ బీఆర్‌ఎస్ నుంచి ఒక ఎంపీని చేర్చుకున్నది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవడం రేవంత్‌కు అనివార్యమైన అవసరమనే భావన బలంగా వ్యాపిస్తుంటే ఏపీలో చంద్రబాబుకు ఇది ఆఖ రి పరీక్ష అన్న వాతావరణం నెలకొన్నది. మరో వైపు జగన్ ప్రజల్లో పెరిగిన అసంతృప్తి అధిగమించి మరోసారి గద్దె కాపాడుకోవడమెలాగనే వ్యూహాల్లో మునిగివున్నారు. చంద్రబాబు 'రా కదలిరా' అంటూ సభలు పెడుతుంటే జగన్ 'సిద్ధం' సభలతో యుద్ధం ప్రకటిస్తున్నారు. చంద్ర బాబుతో పొత్తు పెట్టుకున్న పెట్టుకున్న జనసేనాని పవన్ కళ్యాణ్ శాసనసభలోకి ప్రవేశించడమే లక్ష్యంగా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పీఠం స్వీకరించిన వైఎస్ షర్మిల బీజేపీ మత రాజకీయాలను ఖండిస్తున్నా అన్నయ్య



తెలకపల్లి రవి

> తెలంగాణలోనూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య ఇదే విధంగా బీజేపీ రాజకీయం నడిపిస్తున్నది. పరస్పర వివాదాలే ముఖ్యమన్నట్టు వ్యవహరిస్తున్న ఆ రెండు పార్టీలూ బీజేపీ ముప్పును విస్మరిస్తున్నాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రి గనక రేవంత్ రెడ్డి అప్పుడప్పుడు బీజేపీ పేరు ప్రస్తావిస్తున్నా దాడి మొత్తం బీఆర్‌ఎస్‌పైనే. ఇక ఆ మధ్య బీజేపీని చీల్చిచెండాడిన ఆ పార్టీ కూడా ఇప్పుడు పూర్తిగా కాంగ్రెస్‌పైనే గురి పెట్టింది.కొన్నిసార్లు బీజేపీ భాష కూడా మాట్లాడుతున్నది. కాంగ్రెస్ కూడా బీజేపీ వ్యతిరేకంగా రాజకీయ పోరాటం ప్రధానమన్నట్టు వ్యవహరిస్తున సంకేతాలు లేవు. ఎన్నికల్లోనూ ఇతరత్రా వామపక్షాలతో కలసి పోరాడదామంటున్న రేవంత్ రెడ్డి ఆచరణలో చర్యలు చేపట్టవలసే వుంది.

తో తనకున్న కుటుంబ విభేదాలపై చేసిన వ్యాఖ్యలతోనే విస్తృత ప్రచారం పొందుతున్నారు. వీటికి తోడు రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా ప్రాజెక్టుల నిర్వహణ రాజకీయంగా కేసీఆర్, జగన్ స్నేహం, తెలుగుదేశం రేవంత్ మంత్రుల మధ్య మైత్రి వంటివి అదనపు అంశాలుగా తయారైనాయి. వీటన్నిటి మధ్యనా వెలువడుతున్న వివిధ సర్వేలు రక రకాల అంచనాలతో ప్రజలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

చంద్రబాబు విన్యాసాలు, జగన్ సంబంధాలు

బీజేపీతో మళ్లీ జట్టుకట్టడం, దాని నాయకత్వంలో చేరడం కోసం చంద్రబాబు చాలాకాలంగా తలుపులు తెరుచుకుని కూచునేవున్నారు. 2018లో ఎన్నికల ముందు ప్రత్యేక హోదా బదులు ప్యాకేజీకి ఒప్పుకున్న చంద్రబాబు చివరలో బీజేపీ నుంచి విడిపోవడం, ఎన్‌డిఎ నుంచి బయటకు రావడం కేవలం ప్రజలను నమ్మించడానికేనని అందరికీ తెలుసు. అందుకే ఆ క్రీడలు ఆయన ఓటమిని ఆపలేకపోయాయి. ఎన్నికల అనంతరం ఎన్నడూ ఆయన గానీ ఆ పార్టీ గాని బీజేపీపై పల్లెత్తు విమర్శ చేయలేదు. ఇక ప్యాకేజీని పాచిపోయిన లడ్డుగా అభివర్ణించి ఎన్నికల్లో వామపక్షాలతో పొత్తు పెట్టుకుని చేగువేరా బొమ్మతో వూరేగిన పవన్ కళ్యాణ్ ఫలి తాల తర్వాత నేరుగా బీజేపీ కూటమిలో దూరడమే గాక నేరుగా సంఘ పరివార్ భావజాలాన్ని కీర్తించడం మొదలుపెట్టారు. మోడీ, అమిత్ షాలే అద్భుత నాయకులుగా అనుక్షణం విధే యత ప్రకటిస్తూ వచ్చారు.అదే సమయంలో జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించడం కోసం ప్రతి పక్షాల ఓట్లు చీలకుండా చూడాలని అందు కు అందరినీ కలుపుతానని టీడీపీతో పొత్తు పెట్టుకున్నారు. ఈ ఉభయులు కూడా రాష్ట్ర సమస్యలపై కేంద్రం నుంచి సాధించుకోవ లసినవి వదిలిపెట్టి కేవలం రాష్ట్ర ప్రభుత్వమే తప్పు చేస్తుందన్న పాట ఎత్తుకున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి జగన్ కూడా రాష్ట్రానికి రావలసిన ఆర్థిక సహాయం, విభ జన సమస్యల కోసం పట్టుపట్టవలసింది పోయి మోడీకి వంతపాడటం విధానంగా చేసుకు న్నారు. ఆయనకు పూర్తి మెజార్టీ వుంది గనక 'మనమేం చేయలేమని' చేతులెత్తేశారు. ఈ విధం గా మూడు ప్రాంతీయ పార్టీలూ మోడీ ప్రదక్షణా లలో మునిగితేలడంతో ఏపీ ప్రయోజనాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. జగన్ తన మీదున్న కేసుల కారణంగా మోడీకి లొంగిపోయారని అం దరూ భావిస్తూవచ్చారు. అయితే గతేడాది చివర లో చంద్రబాబును కూడా జగన్ ప్రభుత్వం అనేక కేసులలో కోర్టుకెక్కించడంతో ఆయన కూడా అదే స్థితిలో పడిపోయారనే భావం ప్రజల్లో వచ్చింది. అంతేగాని దేశంలో మతతత్వ రాజకీయాలు, రా ష్ట్రాల హక్కులపై దాడి, వనరుల కోత, పౌర హక్కులపై భావస్వేచ్ఛపై వేటు వేయడం వంటి రాజకీయ అంశాలేవీ ఈ మూడు పార్టీల ఎజెండాలో లేకపోగా పర స్పర దూషణలే సర్వస్వంగా రాష్ట్ర వ్యవహరాలు నడి చాయి. రాష్ట్రానికి విభజన హామీలు నెరవేర్చని కేంద్రం కొత్తగా విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ వంటి దారుణాలకు తెగబడింది.అమరావతి రాజధానికి నాలుగు పైసలు విది ల్చి చేతులు దులుపుకుంది.పోలవరం నత్తనడకకూ ఆటం కాలు కల్పించింది. ఇక రెవెన్యూలోటు భర్తీ వెనకబడిన ప్రాంతాల నిధులు వంటివి ఎండ మావులయ్యాయి. ఇంత జరుగుతున్నా మూడు పార్టీలు పోటీపడి మోడీని మోశా యి తప్ప నిలదీసింది లేదు. వైసీపీ, టీడీపీ పార్లమెం టులో పోటీపడి కేంద్రానికి అనుకూలంగా ఓటు వేస్తూ వచ్చాయి. అదనంగా తెలుగుదేశం అధినేత పొత్తుకోసం తలకిందులుగా తపస్సు చేసినంత పనిచేశారు.

బలం లేని బీజేపీకి దాసోహం

బీజేపీకి నిజానికి గత ఎన్నికల్లో 0.96 శాతం అంటే ఒకశాతం కన్నా తక్కువ ఓట్లు వచ్చాయి. అదే నోటాకు 1.5శాతం ఓట్లు వచ్చాయి.అలాంటి బీజేపీతో పొత్తు ఎం దుకంటే ఎన్నికలు సజావుగా జరిపించుకోవడానికి ఓట్లు వేయించుకోవడానికి అని సమర్థన వినిపిస్తున్నారు. జగన్‌ను గద్దె దించాలంటే ఇదే మార్గమని టీడీపీ, జనసేన అదేపనిగా వాదించాయి. వాస్తవానికి ఈ రెండు పార్టీలు 2014లోనూ బీజేపీతో కలిసి పనిచేశాయి. కాకుంటే అప్పటికి మోడీ ప్రధానికాదు. జనసేన ఎన్నికల్లో పోటీ కూడా లేకుండా బలపర్చింది. 1996లో పదమూడు రోజు ల్లో దిగిపోవలసి వచ్చిన వాజ్‌పేయి సర్కారు 1998లో కొనసాగగలిగిందంటే టీడీపీ ప్లేటు ఫిరాయించి ఆ పం చన చేరడమే కారణం. ఆ విధంగా దేశంలో బీజేపీ సర్కా రు రావడానికి దక్షిణ భారతంలో కాలూనడానికి తొలి కారకుడు చంద్రబాబే. అప్పుడు జగన్ కాదు కదా, వాళ్ల నాన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా అధికారంలో లేరు. కనుక చంద్రబాబుకు సంబంధించినంతవరకూ అధికారం లోకి రావడం తప్ప మరో విధానమేదీ లేదు,అందుకోసం ఎవరితోనైనా కలవడానికి ఆయన సిద్ధమే.ఈ కారణం గానే యుటర్న్ ముద్రపడింది. ఈ విషయంలో ఆయనతో పోటీ పడగలిగింది ఒక్క బీహార్ సీఎం నితీశ్‌కుమార్ ఒక్కరే! ఒక మోడీని కలసి రాజకీయం మొదలెట్టిన పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని అనుక్షణం పొగిడి పరవశిస్తుం టారు.కనుకనే ఉభయులూ తొలి ఎన్‌డిఎలోనే సభ్యుల య్యారు.తర్వాత కొన్నిసార్లు అటూ ఇటూ తిరిగినా మళ్లీ ఆ గూటికే చేరారు. వైసీపీ విషయానికొస్తే కేంద్రంతో సత్సం బంధాలు అనే మంత్రమే వినిపిస్తుంది.25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తేవడం వంటి గొప్పలు అధికారంలోకి వచ్చిన ఆవిరైపో యాయి. ఏతావాతా ఏపీ కాస్త బీజేఏపీగా మార్చేందుకు కారకులైనారు. తానుగా ఆ పార్టీ ఒక్క స్థానం కూడా గెల వలేకపోయినా దాంతో పొత్తు పెట్టుకోవడం తమ విద్యుక్త ధర్మమైనట్టు దాంతో గెలుపు గ్యారంటీ అయినట్టు రెచ్చి పోతున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ అదో



జైత్రయాత్రగా చిత్రిస్తుంది అనుకూల మీడియా. బాబు అరెస్టు తర్వాత లోకేశ్ ఢిల్లీలో పడిగాపులు కాసిన తీరు దేశమంతా చూసింది. కనక ఈ పొత్తు రాజకీయ వర్గాలకు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదు.బాబు చర్చల తర్వాత ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసిన జగన్ రాష్ట్ర సమస్యలతో పాటు రాజకీయాలు కూడా చర్చించి వచ్చినట్టు సమా చారం. ముఖ్యంగా టీడీపీ గతంలోనూ ఇప్పుడూ కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నదనేది వైసీపీ ప్రధానారోపణ. షర్మిల వెనక కూడా టీడీపీయే వుందంటారు.ఇవన్నీ వారి అభియో గాలు. మీకు వ్యతిరేకమైన కాంగ్రెస్‌ను తెలంగాణలో ఏపీ లో టీడీపీ పరోక్షంగా ఎగదోస్తున్నదని జగన్ ఫిర్యాదు చేస్తే క్రైస్తవాన్ని అనుసరించే జగన్ హిందుత్వ వ్యతిరేకి అన్నది టీడీపీ సంకేతం. ఇవి బీజేపీకి తెలియనవని వీరి భ్రమ. అన్నీ తెలిసినా అవకాశవాదంతోనూ అవతలి వారి ని దెబ్బతీయడం కోసమూ బీజేపీ ద్వంద్వక్రీడ ఆడుతుంద నేది అసలు విషయం. అది తెలిసీ తమ జుట్టుతోపాటు రాష్ట్ర భవిష్యత్తును కూడా మోడీ ముందు సమర్పణం చేయడం రాజకీయ దివాళాకోరుతనం, నిజం చెప్పాలంటే టీడీపీతో జరిగిన చర్చలను బీజేపీ అధికారికంగా ధృవీక రించడం లేదు కూడా, వారే వెళ్లారు వచ్చారన్న రీతిలో అమిత్‌షా మాట్లాడుతున్నారు.టీడీపీలోనే ఒక వర్గం

> దేశంలో మతతత్వ రాజకీయాలు, రాష్ట్రాల హక్కులపై దాడి, వనరుల కోత, పౌర హక్కులపై భావస్వేచ్ఛపై వేటు వేయడం వంటి రాజకీయ అంశాలేవీ ఈ మూడు పార్టీల ఎజెండాలో లేకపోగా పరస్పర దూషణలే సర్వస్వంగా రాష్ట్ర వ్యవహారాలు నడిచాయి. రాష్ట్రానికి విభజన హామీలు నెరవేర్చని కేంద్రం కొత్తగా విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ వంటి దారుణాలకు తెగబడింది.అమరావతి రాజధానికి నాలుగు పైసలు విదిల్చి చేతులు దులుపుకుంది.పోలవరం నత్తనడకకూ ఆటంకాలు కల్పించింది.ఇక రెవెన్యూలోటు భర్తీ వెనకబడిన ప్రాంతాల నిధులు వంటివి ఎండ మావులయ్యాయి. ఇంత జరుగుతున్నా మూడు పార్టీలు పోటీపడి మోడీని మోశాయి తప్ప నిలదీసింది లేదు.

బలంగా వ్యతిరేకిస్తున్నా చంద్రబాబు మాత్రం చివరి ఛాన్సు బీజేపీతో చేతులు కలపడానికే నిర్ణయిం చుకున్నారు.

ఏపీ, తెలంగాణ భవిష్యత్తు చిత్రం

తెలంగాణలోనూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య ఇదే విధంగా బీజేపీ రాజకీయం నడి పిస్తున్నది. పరస్పర వివాదాలే ముఖ్యమన్నట్టు వ్యవహరిస్తున్న ఆ రెండు పార్టీలూ బీజేపీ ము ప్పును విస్మరిస్తున్నాయి. కాంగ్రెస్ ముఖ్య మంత్రి గనక రేవంత్ రెడ్డి అప్పుడప్పుడు బీజేపీ పేరు ప్రస్తావిస్తున్నా దాడి మొత్తం బీఆర్‌ఎస్‌పైనే. ఇక ఆ మధ్య బీజేపీని చీల్చిచెండాడిన ఆ పార్టీ కూడా ఇప్పుడు పూర్తిగా కాంగ్రెస్‌పైనే గురి పెట్టింది. కొన్నిసార్లు బీజేపీ భాష కూడా మాట్లాడుతున్నది. కాంగ్రెస్ కూడా బీజేపీ వ్యతిరేకంగా రాజకీయ పోరాటం ప్రధానమ న్నట్టు వ్యవహరిస్తున సంకేతాలు లేవు. ఎన్నిక ల్లోనూ ఇతరత్రా వామపక్షాలతో కలసి పోరాడ దామంటున్న రేవంత్ రెడ్డి ఆచరణలో చర్యలు చేపట్ట వలసే వుంది. మళ్లీ ఏపీకి వస్తే టీడీపీ, జనసేన వామ పక్షాలు కలిస్తే బావుంటుందని ఆశలు వెలిబుచ్చిన సీపీఐ కూడా వాస్తవాలు చూశాక దూరం కావడం అనివార్య మైంది. ఈ మూడు పార్టీల కూటమి టీడీపీకి మరణ శాసనం ఉభయ కమ్యూనిస్టు పార్టీలు విమర్శించాయంటే ఆశ్చర్యం లేదు. దీంతో కేవలం వైసీపీ, టీడీపీ మధ్యనే గిరిటీలు కొడుతున్న ఏపీ రాజకీయ రంగంలో గుణాత్మ కమైన మార్పు వచ్చిందని చెప్పాలి.నిజానికి ఈ వారం ఢిల్లీలో ఈ శక్తులే విశాఖ ఉక్కుపై,ప్రత్యేక హోదాపై పోరా టం ప్రారంభించాయి కూడా. ఈ క్రమంలోనే వైసీపీ, టిడిపీ, జనసేన గాక ఇతర లౌకిక పార్టీలను సంఘాలను కలుపుకుని పోరాడాలని కూడా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు నిర్ణయించాయి. బీజేపీ, టీడీపీ కూటమిని ఓడిం చేందుకు, ప్రజా వ్యతిరేక వైసీపీ సర్కారుపై పోరాడేందుకు 20 వతేదీన సదస్సు జరుపుతున్నాయి.ఈ ప్రయత్నాలన్నీ ఫలప్రదం కావాలనీ, ఏపీ ప్రయోజనాలు సాధించేవరకూ పోరాటం కొనసాగాలనీ ఆశిద్దాం. ఎన్నికలలో వైసీపీ, టీడీపీ బీజేపీ, జనసేనలకు తగిన పాఠం చెబితేనే అది సాధ్యమవుతుంది. తెలంగాణలోనూ ప్రజల తీర్పు సార్థకం కావాలంటే కాంగ్రెస్ పార్టీ మరింత సమగ్రమైన విధానం తో లౌకిక శక్తుల వేదికను కూడగట్టవలసి వుంటుంది.

సురుకు

వయోపరిమితి

ప్రభుత్వ కొలువులు భర్తీ చేయడానికి ప్రకటనలు వస్తు న్నాయి. అవి రకరకాలు, పోలీ సులు, గుమాస్తాలు, అధికారులు, ఉపాధ్యాయులు ఇలా ఎన్నో పోస్టులు అవీ ప్రభుత్వ కార్యాలయాల్లో. నీకేం నీకు ప్రభుత్వ ఉద్యోగముంది, తరువాత పింఛనొస్తుంది నెల నెలా అని అవి తెచ్చుకున్న మిత్రులను, బంధు వులను అంటూనే ఉంటారు చాలామంది. ఒక్కసారి అందులో ఇరుక్కుంటే ఇక జీవితం సాఫీగా సాగిపోతుందన్న నమ్మకం. ఆ నమ్మక మైతే కొద్దిగా మారిందిప్పుడు. పింఛను మాత్రం ఎవరిది వారు కట్టుకోవాలి అందుకే దానికి నూతన పింఛను విధానమన్నారు. ఈ నూతన, వినూతన అన్న పదాలు వింటేనే వాటిలో ఏదో తిరకాసు ఉందని తెలుసుకోవాలి మనం. నూ తన ఆర్థిక విధానాలు అన్నారప్పుడు, సామా న్యుడు అసామాన్యుడైపోతాడన్నారు. నిజంగానే అంబాని, అదానీ అలాగే అయ్యారు. అదే నూతనం అన్నమాట.



జంధ్యాల రఘుబాబు
9849753298

'పుట్టినవారు గిట్టక తప్పదు' అన్నట్టు ఉద్యోగంలో ఎక్కినవారు రిటైర్ కాకతప్పదు. అది సహజం. నలభై ఏండ్ల సేవల తరువాత కొందరు పదవీ విరమణ చేస్తుం టారు. విరమణ వయస్సే కాదు చేరే వయస్సు కూడా ము ఖ్యమైనదే. అయితే అవి ఎప్పుడు? అన్న ప్రశ్నతో పాటు ఇంకా ఎన్నో అనుమానాలు మన మనసుల్లో వస్తుం టాయి. కరోనాలాంటి సమయాల్లో విద్యార్థులు తమ జీవి తంలోని చాలా సమయాన్ని కోల్పోతారు. అప్పుడు ఈ రాజకీయులు దాన్ని అంటే సమయాన్ని బాగా వాడుకుం టారు. అయితే అలాంటి విద్యార్థులకు పేపర్లు లీకవ్వటై కష్టపడి చదివిన చదువుకు ప్రతిఫలం లేనప్పుడు వాళ్ళకు సహాయపడవలసిందే. అందుకే వయోపరిమితి 46 సంవత్సరాలకు పెంచారు. చాలా మంచి నిర్ణయం కదా. అదీకాక లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. అందుకే ఈ మంచి నిర్ణయం. ఎలాగైతేనేం యువతకు మంచి జరిగితే అదే పదివేలు. ఇంతచేసీ నలభైయ్యారేళ్ళకు ఉద్యోగమొస్తే రిటైర్ అయ్యేది ఇంకో పదహైదు సంవ త్సరాలకేనని గుర్తు పెట్టుకోవాలి. ఉద్యో గమొస్తే కాని పెళ్ళికాని పరిస్థితుల్లో నలభైయ్యారేళ్ళకు పెళ్లైతే పరిస్థితేమిటి. పిల్లలు పుట్టి పెద్దగయ్యేది ఎప్పుడు? ఉద్యోగమొచ్చే సమ యానికే పెళ్ళి ఉంటే అది వేరే సంగతి. ఇంతకు ముందే చెప్పుకున్నట్టు నూతన పింఛను విధానంలో వాళ్ళకు మిగిలేదేమీ ఉండదు. అతి తక్కువ పింఛను వస్తుంది. దానికీ ఏమైనా చెయ్యాలి మరి. ఇక్కడ ఎమ్మెల్యేలకు, అక్కడ లోక్‌సభ సభ్యులకు వయో పరిమితి అంటే సభలోకి ఎన్నికై పోవడానికి ఇరవై ఐదేళ్ళు నిండి ఉండాలి. వాళ్ళ పింఛను చూస్తే కూడ మనకు ఆశ్చ ర్యమేస్తుంది. ఉద్యోగులకు కొత్తది కదా మరి వాళ్ళకు పాతదే ఎందుకు?

నలభై ఆరుకు పెంచారు సరే. అసలు ఆ వయస్సు వచ్చేదాకా ఉద్యోగం రాకుండా చేసిందె వ్వరు? ఈ అలసత్వానికి కారణమేమి. మీ మీ కుర్చీలు కాపాడుకోవడానికి ఎమ్మెల్సీ పోస్టులు, కార్పోరేషన్ పద వులు ఎప్పటికప్పుడు ఇచ్చి వాళ్ళను మంచి చేసుకొని ముం దుకుపోతుంటారే, మరి అదే ప్రేమ యువతపై, మరీ ముఖ్యంగా నిరుద్యోగ యువతపై ఎందుకు ఉండదు? వాళ్ళకు నామమాత్రపు పోస్టులే ఇస్తుంటారు, అవి పెరిగేదే లేదు. ఈ వయోపరిమితి పెంచడమన్నది ఓ కంటితు డుపు చర్యనేకాని మరొకటి కాదని ప్రజలు గ్రహించాలి.

ఇప్పుడైతే ఈ వయస్సు బేధాలు చూస్తున్నారు కాని ఆదిమానవులకు అసలు వయసు గురించిన ఊసే తెలి యదు. కష్టపడ్డమే వాళ్లకు తెలుసు, గురి చూసి జంతు వులను వేటాడే వారే నిజమైన నాయకులప్పుడు. స్త్రీ, పురుషులు అన్న బేధమే లేదప్పుడు. అసలు మాతృస్వామ్య వ్యవస్థ కూడా ఉండేదప్పుడు. ఇంకో విషయమేమిటంటే వేటకు పోయేటప్పుడు వయస్సు, అనుభవం ఎక్కువగా ఉన్నవాళ్ళే ముందుంటారు. పరిమితులేవీ లేకుండా వేటా డి అందరూ తినేవాళ్ళు. ఎప్పుడైతే వాళ్ళకు మిగిలించు కోవడం తెలిసిందే, విశ్రాంతి తీసుకోవడం తెలిసిందో అప్ప టినుండి పరిమితులు మొదలయ్యాయి. అపరిమితంగా మనుషులు పెరిగారు కాని అదే సమయంలో చెట్లు, జం తువులు, కొండలు తరిగిపోతున్నాయి. పరిమితి లేకుండా



> మా ప్రభుత్వానికి పరిమితే లేదు మళ్ళీ మేమే వచ్చేది అని చెప్పినోళ్ళు మళ్ళీ వచ్చారు కాని ప్రతిపక్షంగా అని గుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడూ ఒకాయన అదే మాట చెబుతున్నాడు పైన. ఈసారే కాదు ఇంకెన్నిసార్లైనా మేమే వచ్చేదంటున్నాడు. సారే జహాసె అచ్ఛా మేమేనంటున్నాడు. ఆ అచ్ఛానా కాదా అన్నది ప్రజలు నిర్ణయించాలి. నీవు ఏమేమి చేశావో నీవు చెప్పొచ్చు కాని వాళ్ల కడుపులు నిండినాయా, ధరలెలా ఉన్నాయి, డీజిలెంత, పెట్రోలెంత, గ్యాసెంత పెరిగాయో చూస్తూనే ఉన్నారు. గ్యాస్‌పై గ్యాస్ మాటలు వింటున్నారు.


సంపాదించడం కూడా మొదలయ్యింది. అప్పటినుండీ మిగతావాటికి పరిమితులేర్పడ్డాయి. ఆశ అపరిమిత మైనప్పుడు ఇలాగే జరిగేది.

రాజకీయాల్లో, పదవులు తీసుకోవడంలో ఈ వయో పరిమితి లేనేలేదన్న విషయం అపరిమితంగా అందరికీ తెలుసు. ఇక్కడ వయోపరిమితి అంటే ఆయు ర్దాయం లేదా ఆయుష్షు అని తెలుసుకోవాలని మనవి. అలా వయోపరిమితిని పెట్టకుండా ప్రభుత్వాలకు ఐదేండ్ల పరిమితిని ఎందుకు పెట్టారు అధ్యక్షా అని ప్రశ్నవేసినా దానికి సమాధానం రాదు. ఎందుకంటే అది నాయకుల జవాబుదారీతనాన్ని తెలియజేసే పరిమితి. ఇప్పుడు భార తరత్న కూడా ప్రభుత్వాల వయోపరిమితిని నిర్ణయించే అంశాల్లో ఒకటిగా మారింది. బయట నానా మాటలు మాట్లాడి, అవమానపరచి ఇంట్లోకొచ్చి కాళ్ళు మొక్కుతారు కొందరు. ఇదే అసలైన రాజకీయం, రాజకీయ చాతుర్యం. చాణక్యుడు నేర్పించింది ఎంతో కొద్దిగానే తెలుసుకున్నా కొందరు నాయకులు చేసే పనుల ద్వారా ఇంకా ఇంకా ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి. మా ప్రభుత్వానికి పరిమితే లేదు మళ్ళీ మేమే వచ్చేది అని చెప్పినోళ్ళు మళ్ళీ వచ్చారు కాని ప్రతిపక్షంగా అని గుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడూ ఒకాయన అదే మాట చెబుతున్నాడు పైన. ఈసారే కాదు ఇంకెన్నిసార్లైనా మేమే వచ్చేదంటున్నాడు. సారే జహాసె అచ్ఛా మేమేనంటున్నాడు. ఆ అచ్ఛానా కాదా అన్నది ప్రజలు నిర్ణయించాలి. నీవు ఏమేమి చేశావో నీవు చెప్పొచ్చు కాని వాళ్ల కడుపులు నిండినాయా, ధరలెలా ఉన్నాయి, డీజిలెంత, పెట్రోలెంత, గ్యాసెంత పెరిగాయో చూస్తూనే ఉన్నారు. గ్యాస్‌పై గ్యాస్ మాటలు వింటు న్నారు. ఇంకా ఉద్యోగులైతే ఆదాయం పై పన్ను పరిమితి పెంచాడా లేదా అనీ చూస్తారు. కూరగాయలు, నిత్యావస రాలపై జీఎస్టీ ఎలా పెరుగుతోందీ చూస్తున్నారు. చేసిన అప్పులెన్ని, ఎందుకు చేశావు అనీ చూస్తారు. తన మిత్రులకు ఏమేమి ధారబోసిందీ చూస్తూనే ఉన్నారు. మిత్రుల్లాంటి ప్రజలను ఎలా విడగొట్టిందీ చూస్తున్నారు. ఇవన్నీ తన ప్రభుత్వ వయోపరిమితిని నిర్ణయించే పరిమితులు.

అయోధ్య వివాదం దేనికోసం?

(నిన్నటి తరువాయి ...)

మూడవది, మసీదును కూల్చిన తరువాత 36 గంటల్లో కూల్చివేయబడిన మసీదు ఉన్న స్థలంలో తాత్కాలికంగా రాముని ఆలయాన్ని నిర్మించడం ద్వారా స్థలం యొక్క యథాతథస్థితిని మార్చడాన్ని నిషేధిస్తూ ఇచ్చిన కోర్టు ఆజ్ఞల ఉల్లంఘన. రామమందిర నిర్మాణానికి స్థలాన్ని అప్ప గించిన తీర్పు, చట్టాన్ని మూడు సార్లు ఉల్లంఘించి, సుప్రీం కోర్టు ఆజ్ఞల్ని ధిక్కరించి, భారత రాజ్యాంగం లోని హామీలను, అన్ని మతాలవారి సమానత్వానికి సంబంధించిన ప్రధానమైన వాగ్దానాన్ని అగౌరవ పర చినవారికి బహుమానంగా ఇచ్చింది. గాంధీ జీవితం లోని చివరి రోజుల్లో వినయ్ లాల్ అనే చరిత్రకారుడు భారతదేశాన్ని "భయంకరమైన ఆగ్రహం, ద్వేషం, మత మారణహోమం అగ్నిగుండంగా... హిందువులు, ముస్లింలు, సిక్కులు చరమదశ పోరాటంలో చిక్కుకున్నారని" వర్ణిస్తాడు.



హర్ష్‌మందర్

ఢిల్లీలోని స్వస్థలాల్లో భయంకరమైన హింసతో నిర్మూలనకు గురైన పదుల, వేల సంఖ్యలో శరణార్థులతో ఢిల్లీ నిండిపో యింది. ఢిల్లీ శరణార్థ శిబిరాలు కొనసాగుతున్న దాడులు, ఘర్ష ణలతో ఇళ్ళను వదిలిపెట్టి, లేక తరిమివేయబడిన ముస్లింలతో నిండి పోతున్నాయి. హిందూ దేవుళ్ళ విగ్రహాల్ని శరణార్థుల ఇళ్ళల్లో అనేక మసీదులు, దర్గాల్లో ప్రతిష్ఠించడం ద్వారా వాటిని తాత్కాలిక ఆలయాలుగా మార్చారు. వీటిపట్ల గాంధీ ఎంతో విచారాన్ని వ్యక్తం చేశాడు.ఇతర మతానికి చెందిన ఆలయాన్ని అపవిత్రం చేయడం ద్వారా వాస్తవ ప్రార్థనా ప్రదేశాన్ని సృష్టించలేమని ఆయన అన్నాడు. కాబట్టి దర్గాలు, మసీదుల్ని మన ముస్లిం సోదర సోదరీమణులకు గౌరవం గా తిరిగి ఇచ్చి వేయాలని ఆయన డిమాండ్ చేశాడు. అదే లెక్క ప్రకారం నేడు, హింసాత్మక అల్లరిమూక మసీదును కూల్చివేయడం ద్వారా ఆలయాన్ని నిర్మించారు కాబట్టి, అదే అయో ధ్యలోని ఆలయమే నిజమైన ప్రార్థనా స్థలం అని గాంధీ అంగీకరిస్తే నాకది ఆశ్చర్యకరమే.

జనవరి 17 వ తేదీన స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా ఆజాద్ తన నిరాహార దీక్షను విరమించాలని గాంధీ డిమాండ్‌ను భారీగా గుమిగూడిన ప్రజల ముందు ప్రకటించాడు. వాటిలో నివాస అవసరాల కోసం ఉపయోగించుకుంటున్న లేదా దేవాలయా లుగా మార్చబడుతున్న అన్ని మసీదుల్ని తరలించాలన్న విష యం ఉంది. ముస్లింల అల్లకల్లోలాలకు ముందు వారు ఆక్ర మించిన ప్రాంతాలకు స్వేచ్ఛగా వెళ్ళాలని, రైళ్ళలో ప్రయాణించే సమయంలో వారి భద్రత, ఢిల్లీలోని వారి పాత ఇళ్ళకు తిరిగి వెళ్ళే స్వేచ్ఛతో పాటు ముస్లింలను ఆర్థికంగా బహిష్కరణకు గురి



చెయ్యకూడదని హామీలు ఇచ్చారు. మరుసటిరోజున ఆర్‌ఎస్ఎస్, హిందూ మహాసభలతో పాటు వందకు పైగా సంస్థలు రాజేంద్రప్రసాద్ ఇంటివద్ద కలుసుకొని ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు. అది ఈ విధంగా ఉంది: "హిందువులు, ముస్లింలు, సిక్కులు ఇతర వర్గాల ప్రజలు ఢిల్లీలో సోదరభావంతో, పరిపూర్ణమైన స్నేహభావంతో కలిసిమెలిసి జీవించాలని మనసారా కోరుకుంటున్నాము. ముస్లింల ప్రాణం, ఆస్తులు,విశ్వాసాన్ని కాపాడతామని, ఢిల్లీలో గతంలో జరిగిన సంఘటనలు మళ్ళీ పునరావృతం కానివ్వమని మేము ప్రమాణం చేస్తున్నాం."

ఇక్కడి నుండి వలస వెళ్ళిన ముస్లింలు ఇక్కడికి తిరిగి రావాలి అనుకుంటే వారు ఢిల్లీకి రావడానికి మాకెలాంటి ఆక్షేపణ లేదు. అంతకుముందు వలె వారి వ్యాపారాలు వారు నిరభ్యంతరంగా చేసుకోవచ్చని మరొక ఒప్పందంపై కూడా సంతకాలు చేశారు. ముఖ్యంగా ఇప్పుడు హిందువులు,సిక్కుల ఆధీనంలో ఉన్న మసీదుల్ని తిరిగి ఇవ్వడం జరుగుతుంది.ఇది గాంధీ హత్యకు 12 రోజుల ముందు జరిగిన విషయం.16 వ శతాబ్దంలో మహాకవి తులసీదాస్, వాల్మీకి సంస్కృత రామాయణాన్ని సాధారణ ప్రజల భాష అయిన అవధిలో తిరిగి చెపుతాడు.అతని రామచరిత మానస అనేది ప్రపంచ సాహిత్య చరిత్రలో మహాకావ్యాలలో ఒకటిగా ఉంది.ఆయన,పవిత్రమైన సంస్కృత భాషలో రాయకుండా సాధారణ ప్రజల భాషలో రాసినందుకు బ్రాహ్మణులు ఆగ్రహంతో ఊగిపోయారు.వారి దాడులకు ప్రతిస్పందనగా తులసీదాస్ 'దోహ' ను రచించాడు. అది ఈ మాటలతో మొదలైంది:

"నేను బిచ్చం ఎత్తుకొని తింటాను, మసీదులో నిద్రపో తాను." అంటే తన కాలంలో, అన్ని మతాలకు చెందిన నిరాశ్రయులు, దిక్కులేని వారు ఆశ్రయం పొందే స్థలాలుగా మసీదులు ఉండేవి. తులసీదాస్ తన జీవిత కాలంలో ఎక్కువ భాగం వారణాసి, అయోధ్యలలోనే గడిపాడని చరిత్ర ధ్రువీకరిస్తుంది. అదేవిధంగా తులసీదాస్ యువకుడుగా ఉన్న సమయంలోనే అయోధ్యలో బాబ్రీ మసీదును ఏర్పాటు చేశారని కూడా అదే చరిత్ర స్థిరపరుస్తుంది. సామాన్య ప్రజలభాషలో రామకథను రాసినందుకు దాడికి గురైన మహాకవి తులసీదాస్ వాస్తవానికి బాబ్రీ మసీదులో నిద్రించి ఉంటాడనేది నా ఊహ. ప్రతీఒక్క భారతీయుడు వారి వారి పద్ధతుల్లో రాముని గురించి ఆలోచించే రోజులివి. నాకు ఆశ్చర్యం కలిగించే విషయమేమంటే-ఈ సుదీర్ఘమైన చరిత్రలో ఏ రాముడు విజయం సాధిస్తాడు? నాథూరామ్ గాడ్సే గాంధీని చంపినపుడు, గాంధీ పెదవులపై ఉన్న రాముడా? లేక రామ్ అని పేరున్న, గాంధీని చంపిన నాథూరామ్ గాడ్సే రాముడా?

(స్క్రోల్.ఇన్ సౌజన్యంతో)

అనువాదం : బోడపట్ల రవీందర్, 9848412451

* ముగింపు

బీజేపీ నయవంచనకు పరాకాష్ట !

చరణ్‌సింగ్, స్వామినాథన్‌ల ఆశయాల అమలేది ?

ఏఐకేఎస్, ఎస్కేఎం విమర్శ

న్యూఢిల్లీ : చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించడం బీజేపీ ప్రభుత్వ నయ వంచనకు పరాకాష్ట అని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్), సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం)లు విమర్శించాయి. వారి ఆశయాలకు సమాధి కడుతూ, ఇప్పుడు వారికి అవార్డులు ప్రకటించారని విమర్శించాయి. గత పదేండ్లుగా ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను కప్పి పుచ్చుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారంటూ మోడీ ప్రభుత్వంపై ఏఐకేఎస్, ఎస్కేఎం నేతలు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎఐకెఎస్ అధ్యక్షుడు అశోక్ ధావలె ఒక ప్రకటన జారీ చేశారు.


మోడీ ప్రభుత్వ పాలనలో 2020-21లో మూడు వ్యవసాయ చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా రైతాంగం ఏడాది పొడవునా సాగించిన పోరాటం సందర్భంగా దేశంలోని పలు ప్రాంతాల్లో 750మందికి పైగా రైతులు అమరులయ్యారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆ ప్రకటన పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా హామీ ఇచ్చినా ఇప్పటికీ అందులోని చాలా కుటుంబాల వారికి ఎలాంటి నష్టపరిహారం దక్కలేదని అన్నారు. ఫ్యూడల్ వ్యతిరేక రైతు నేతగా అందరికీ చిరపరిచితులైన చౌదరి చరణ్ సింగ్ స్వంత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు హత్యకు కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తేని ప్రత్యక్షంగా బాధ్యులైనా దాని గురించి పట్టించుకోకుండా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గు పడాల్సిన విషయమని విమర్శించారు. అంతకన్నా అధ్వాన్నమైన విషయమేమంటే, హత్య చేసినందుకు జైలు కెళ్ళాల్సిన ఆ మంత్రి ఇంకా మోడీ క్యాబినెట్‌లో వున్నారని అన్నారు.

పదేండ్ల మోడీ పాలనలోనే లక్ష మందికి పైగా రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఎన్సీఆర్బీ డేటా ద్వారా వెల్లడవుతోంది. సమగ్ర ఉత్పత్తి వ్యయం సి2 ప్లస్ 50శాతానికి ఒకటిన్నర రెట్లు చొప్పున కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలంటూ డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతాంగ కమిషన్ (ఎన్‌సిఎఫ్) చేసిన అత్యంత ముఖ్యమైన సిఫార్సును అమలు చేయడానికి ఈ ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరించడమే ఇంతటి మానవ విషాదానికి ప్రధాన కారణంగా వుంది.

50శాతం నికర లాభానికి హామీ కల్పించడం ద్వారా వ్యవసాయంలో లాభదాయకతను పెంచుతామంటూ 2014 ఎన్నికల ప్రణాళికలో బీజేపీ హామీ ఇచ్చింది. ఆ సమయంలో ఎన్నికల ప్రచారంలో 400కి పైగా సభల్లో మోడీ ఇదే హామీ ఇచ్చారు. కానీ అధికారానికి వచ్చిన తర్వాత ఆ ప్రభుత్వం చేసిందేమిటి? ఆహార ధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధరగా ఉపకరణాల వ్యయం ప్లస్ 50శాతం ఇవ్వాలంటే సాధ్యపడదని 2015 ఫిబ్రవరి 15న సుప్రీం కోర్టులో అఫిడవిట్ అందచేసింది. దీనివల్ల మార్కెట్ అతలాకుతలమవుతుందని పేర్కొంది. అప్పటి నుంచి స్వామినాథన్ కమిషన్ సిఫారసుల్లో వేటినీ అమలు చేయడానికి తిరస్కరిస్తూనే వుందని ఆ ప్రకటన విమర్శించింది.

రైతు రుణాలను రద్దు చేస్తామంటూ ఆనాడు ఎన్నికల హామీ ఇచ్చారు, కానీ ఈ పదేండ్లలో ఒక్క రూపాయి కూడా రద్దు చేయలేదన్నారు. కానీ మరోపక్క తన ఆశ్రితులైన కార్పొరేట్లకు చెందిన 15లక్షల కోట్ల రూపాయిల రుణాలను మాత్రం రద్దు చేశారని రైతు నేతలు విమర్శించారు.

చరణ్ సింగ్, స్వామినాథన్‌లు తమ జీవితాంతం చేసిన కృషికి, ఆలోచనా ధోరణికి పూర్తి విరుద్ధంగా ఈనాడు మోడీ ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి పంథా కొనసాగుతోందని ఏఐకేఎస్, ఎస్కేఎం విమర్శించాయి. ఇప్పటికే ఈ పంథా, వైఖరి భారత వ్యవసాయ రంగం, రైతాంగం నాశనమవడానికి దారి తీశాయి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త బూటకపు విధానాన్ని, నయ వంచనను రైతాంగం తెలుసుకోవాలని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ఓడించడం ద్వారా తమ ఆగ్రహాన్ని ప్రదర్శించాలని ఆ ప్రకటన పిలుపిచ్చింది. ఈ నెల 16న జరగబోయే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరింది.



విద్యకు స్వల్పంగా పెరిగిన ప్రాధాన్యత

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగా 15 శాతం కేటాయించాలి : టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం 2024-25కు ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి గతం కంటే స్వల్పంగా పెరగడాన్ని టీఎస్ యూటీఎఫ్ ఆహ్వానించింది. రూ.2,75,891 కోట్ల బడ్జెట్‌లో విద్యకు రూ.21,389 (7.75 శాతం) కోట్లు కేటాయించిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది 6.7 శాతం కంటే ఈసారి కేటాయింపులు పెరిగాయని పేర్కొన్నారు. కేటాయింపులు పెరిగినా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగా 15 శాతం నిధులను కేటాయించలేదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించడం హర్షణీయమని పేర్కొన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహిస్తామనీ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదుల ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ముదావహమని తెలిపారు. ప్రతి మండలంలో అత్యాధునిక సౌకర్యాలు, ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు ప్రతిపాదించారని పేర్కొన్నారు. వాటిని మండలానికి ఒకటి కాకుండా జనాభా ప్రాతిపదికన అవసరమైనచోట అద నంగా ఏర్పాటు చేయాలని సూచించా రు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలనే పబ్లిక్ స్కూళ్లుగా మార్చి అభివృద్ధి చేయాలని కోరారు. సీపీఎస్ ను రద్దు చేయాలనీ, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలనీ, మూడు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్‌పే అమలు గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విచారకరమని తెలిపారు.

విద్యకు ప్రాధాన్యతనివ్వలేదు : టీపీటీఎఫ్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యతనివ్వలేదని టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ తెలిపారు. 7.75 శాతం నిధులు కేటాయించినా, గతేడాది కంటే కొంత మెరుగైనా నామమాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ అందులో సగం నిధులు కేటాయించారని తెలిపారు. 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మరుగుదొడ్ల నిర్వహణ గురించి ప్రస్తావన లేకుండా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు కేటాయించడం శోచనీయమని విమర్శించారు. విశ్వవిద్యాలయాలు రూ.మూడు వేల కోట్లు కోరితే రూ.500 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని సూచించారు.

విద్యకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం : టీఆర్టీఎఫ్

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో 7.75 శాతం నిధులతో విద్యకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని టీఆర్టీఎఫ్ అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి కావలి అశోక్‌కుమార్ స్వాగతించారు. కేటాయింపుల మేరకు ఖర్చు చేయాలని సూచించారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించడం శుభపరిణామమని తెలిపారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా పూర్తిస్థాయి బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు పెంచాలని సూచించారు. ఉద్యోగులకు సంబంధించి పీఆర్సీ, డీఏ అంశాలు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వాటిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు హర్షణీయం : టీఎస్‌సీపీఎస్‌ఈయూ

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,389 (7.75 శాతం) కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయమని టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఉపాధ్యక్షులు మ్యాన పవన్ తెలిపారు. ప్రతిమండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. 65 ఐటీఐలను ఆధునీకరించడంతోపాటు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనీ, పీఆర్సీని అమలు చేయాలని కోరారు.

విద్యాభివృద్ధికి భరోసా ఇచ్చిన బడ్జెట్ : టీఎస్‌పీటీఏ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ విద్యాభివృద్ధికి భరోసా ఇచ్చిందని టీఎస్‌పీటీఏ అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ, ప్రధాన కార్యదర్శి పిట్ల రాజయ్య తెలిపారు. పదేండ్లుగా విద్యారంగం నిరాదరణకు గురైందని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతి గదికొక ఉపాధ్యాయుడు ఉండాలనీ, ప్రాథమిక విద్యకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలనీ, స్కావెంజర్లను నియమించాలని సూచించారు.

18 నుంచి భారత్‌లో 'ప్రపంచసుందరి పోటీలు'

న్యూఢిల్లీ : మూడు దశాబ్దాల తరువాత భారతదేశం వేదికగా... ఈనెల 18వ తేదీ నుంచి మార్చి 9 వరకు 71వ 'ప్రపంచ సుందరి పోటీలు' జరగనున్నాయి. భారత్‌లో చివరిసారిగా 1996లో ఈ పోటీలను నిర్వహించారు. ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐటిడిసి) ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఢిల్లీలో 'ది ఓపెనింగ్ సెర్మనీ', 'ఇండియా వెల్‌కమ్స్ ది వరల్డ్ గాలా' కార్యక్రమాలతో ఈ ప్రదర్శన ప్రారంభంకానుంది. మార్చి 9న ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఫైనల్స్ జరగనున్నాయి. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 120 మంది సుందరీమణులు ఈ పోటీలో పాల్గొననున్నారు. ప్రస్తుత ప్రపంచ సుందరి పోలెండ్‌కు చెందిన కరోలినా బిలాస్కాతో పాటు మాజీ విజేతలు తోని అన్ సింగ్ (జమైకా), వనెస్సా పోన్సీ డి లియోన్ (మెక్సికో), మానుషీ చిల్లర్ (భారత్), స్టిఫేనీ డెల్ వాలీ (ప్యూర్టో రికో)లు విలేకరుల సమావేశంలో హాజరై ప్రకటన చేశారు.

TERA SOFTWARE LIMITED

TERA SOFT

Regd. Office: #8-2-293/82/A/1107, Plot No 1107, Road No 55, Jubilee Hills, Hyderabad-33.
CIN: L72200TG1994PLC018391, Website: www.terasoftware.com, Tel: 040 2354 7447

STATEMENT OF STANDALONE UN- AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS PERIOD ENDED 31ST DECEMBER, 2023

Rupees in Lakhs

PARTICULARS	Quarter Ended			Nine months Period Ended		For the Year Ended
	31-12-2023 Unaudited	30-09-2023 Unaudited	31-12-2022 Unaudited	31-12-2023 Unaudited	31-12-2022 Unaudited	31-03-2023 Audited
Total Income from operations	2,163.43	2,206.22	5,306.52	6,421.71	10,938.67	15,595.96
Net Profit / (Loss) for the period (before tax, Exceptional and Extraordinary items)	131.89	214.19	622.21	537.04	511.07	865.56
Net Profit / (Loss) for the period (before tax after Exceptional and Extraordinary items)	131.89	74.72	622.21	397.57	511.07	865.56
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and Extraordinary items)	111.05	(17.61)	128.98	172.76	(3.47)	346.58
Total Comprehensive income for the period (Comprising Profit/(Loss) for the period (after Tax) and other comprehensive income (aftertax))	8.72	(53.13)	-	83.32	-	(3.65)
Equity Share Capital	1,251.19	1,251.19	1,251.19	1,251.19	1,251.19	1,251.19
Reserves (excluding Revaluation Reserve as shown in the Audited Balance Sheet of current year)						9,535.65
Earning Per Share (of Rs 10/- each) (for continuing and discontinued operations)						
Basic	0.89	(0.14)	1.03	1.38	(0.03)	2.77
Diluted	0.89	(0.14)	1.03	1.38	(0.03)	2.77

STATEMENT OF CONSOLIDATED UN- AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS PERIOD ENDED 31st DECEMBER, 2023

Rupees in Lakhs

PARTICULARS	Quarter Ended		Nine months Period Ended
	31-12-2023 Unaudited	30-09-2023 Unaudited	31-12-2023 Unaudited
Total Income from operations	2,163.43	2,206.22	6,421.71
Net Profit / (Loss) for the period (before tax, Exceptional and Extraordinary items)	131.89	213.68	536.55
Net Profit / (Loss) for the period (before tax after Exceptional and Extraordinary items)	131.89	74.21	397.08
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and Extraordinary items)	111.00	(18.07)	172.27
Total Comprehensive income for the period (Comprising Profit/(Loss) for the period (after Tax) and other comprehensive income (aftertax))	8.72	(53.13)	83.32
Equity Share Capital	1,251.19	1,251.19	1,251.19
Reserves (excluding Revaluation Reserve as shown in the Audited Balance Sheet of current year)			
Earning Per Share (of Rs 10/- each) (for continuing and discontinued operations)			
Basic	0.89	(0.14)	1.38
Diluted	0.89	(0.14)	1.38

Notes:

1 The above financial results for the quarter ended and Nine months period ended 31st December, 2023 have been reviewed by the Audit Committee and were approved by the Board of Directors of the Company at the meeting held on 10th February, 2024

2 This statement is as per regulation 33 of the SEBI (Listing obligations and disclosure Requirements) Regulations, 2015. These financials results of the Company were prepared in accordance with the Indian Accounting Standards prescribed under section 133 of the Companies Act, 2013 ("the act") read with relevant rules issued there under ("Ind AS") and other accounting principles generally accepted in India and guidelines issued by the Securities and Exchange Boardof India ("SEBI").

3 Fixed Assests of the company with gross block value of Rs.838.69 Lakhs has been subject to an interim attachment by the Government of Andhra Pradesh. Vide G.o No 180dt31.10.2023 The The matter is under Jurisprudence

4 Corresponding quarter/Year figures have been re-grouped /re-classified wherever necessary to confirm to the classification of the current period.

Place: Hyderabad
Date: 10.02.2024

For Tera Software Limited
T. Gopichand
Chairman & Managing Director
DIN : 00107886

SMS LIFESCIENCES INDIA LIMITED

sms LifeSciences

CIN: L74930TG2006PLC050223
Registered office : Plot.No. 19-III, Road No.71, Opp. Bharatiya Vidya Bhavan Public School, Jubilee Hills, Hyderabad-500 096. Phone.No: 040-66288888 Fax: 040-23551401, website: www.smslife.in email cs@smslife.in

31.12.2023తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకాలానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం	ముగిసిన 9 నెలలకు	ముగిసిన త్రైమాసికం
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,205.33	21,596.69	8,829.32
2	నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	381.04	274.48	555.81
3	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	381.04	274.48	555.81
4	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	412.32	(14.70)	382.04
5	మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం/నష్టం మరియు ఇతర సమగ్ర ఆదాయం)	413.05	(12.69)	380.74
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	302.33	302.33	302.33
7	ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)			
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (వార్షికం కానిది) ఎ) బేసిక్/ బి) డైల్యూటెడ్ (రూ.)	14.24	10.55	13.19

గమనికలు: 31 మార్చ్, 2023 నాటికి రూ.16,558.90 లక్షలు

ఎ) స్టాండ్‌అలోన్ ఫలితాలు (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం	ముగిసిన 9 నెలలకు	ముగిసిన త్రైమాసికం
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,122.74	21,362.79	9,075.73
పన్నుకు ముందు నికర లాభం	507.13	1,120.41	542.46
పన్ను తరువాత నికర లాభం	331.45	713.21	401.03

బి) పై పేర్కొన్న స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 10 ఫిబ్రవరి, 2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి మరియు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్ష రిపోర్టుకు లోబడి ఫలితాలు ఉన్నాయి.

సి) వర్తించునట్లుగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 మరియు ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు విధానాల క్రింద నిర్దేశించిన కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్స్) రూల్స్, 2015 (ఐఎన్‌డి ఏఎస్)తో అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.

డి) సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసిక/తొమ్మిది నెలలకు స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై పేర్కొన్న విధంగా ఉన్నది. త్రైమాసిక/తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు బిఎస్ఇ స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: (www.bseindia.com) & ఎన్ఎస్ఇ (www.nseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.smslife.in) పై అందుబాటులో ఉంటాయి.

Place : Hyderabad
Date : 10-02-2024

By order of the Board
for SMS LIFESCIENCES INDIA LIMITED
TVVSN Murthy
Managing Director
DIN: 00465198

sillymonks

RIDE ON DIGITAL

Silly Monks Entertainment Limited
CIN: L92120TG2013PLC090132
Regd Office: Survey No. 91, 3rd Floor, Technical Block, SundarayyaVignanaKendram (SVK), Gachibowli, Hyderabad,Telangana, India- 500032 Tele No.: 040 – 2300 4518, Email: investor@sillymonks.com, www.sillymonks.com

31.12.2023తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ రెండింటి) సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికం 31.12.2023 Unaudited	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2023 Unaudited	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 Audited	ముగిసిన త్రైమాసికం 31.12.2023 Unaudited	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2023 Unaudited	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 Audited
పూర్తి ఆదాయం	153.18	546.97	764.67	598.98	1682.52	1935.54
నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1.72	-23.23	-437.98	1.86	-17.37	-552.15
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు తర్వాత)	1.72	-23.23	-437.98	1.86	-17.37	-552.15
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు తర్వాత)	0.09	-16.69	-344.97	0.23	-10.83	-459.14
పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	0.09	-16.69	-343.47	0.16	-11.35	-455.07
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటా ఒక్కింటికి రూ.10/-)	1021.13	1021.13	1021.13	1021.13	1021.13	1021.13
వాటా ఒక్కింటికి రాబడులు (వార్షికం కానిది)						
ఎ) బేసిక్:	0	-0.16	-3.36	0	-0.11	-4.50
బి) డైల్యూటెడ్:	0	-0.16	-3.36	0	-0.11	-4.50

గమనికలు:

1. సెబీ(లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 సవరించినట్లు యొక్క రెగ్యులేషన్ 33 క్రింద నియమాలను అనుసరించి 31 డిసెంబర్, 2023న ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు పై పేర్కొన్న స్టాండ్‌లోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 10 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశాల్లో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33ను అనుసరించి నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.sillymonks.com మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: www.nseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-02-2024

M/s. Silly Monks Entertainment Limited
సం/-
టేకులపల్లి సంజయ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00297272

BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED

Regd Office: Plot No. 38, 5th Floor Software Units Layout, Hitech City, Madhapur, Hyderabad, Telangana, India, 500081 CIN: L72200TG1991PLC013135

Extract of Unaudited Standalone &Consolidated Financial Results for the Quarter / Nine Months Ended 31.12.2023

(Rs in Lakhs except for EPS)

S. No	Particulars	Standalone				Consolidated			
		Quarter Ended		Nine Months Ended	Year Ended	Quarter Ended		Nine Months Ended	Year Ended
		31.12.2023 Unaudited	31.12.2022 Unaudited	31.12.2023 Unaudited	31.03.2023 Audited	31.12.2023 Unaudited	31.12.2022 Unaudited	31.12.2023 Unaudited	31.03.2023 Audited
1	Total Income from Operations (net)	5492.93	24.15	12,965.66	2,918.67	16773.78	-	28915.31	-
2	Net Profit / (Loss) for the period (before tax, Exceptional and exordinary items)	125.52	1.15	343.89	89.79	657.08	-	1061.19	-
3	Net Profit / (loss) for the period before tax (after Exceptional and Exordinary items)	125.52	1.15	343.89	89.79	657.08	-	1061.19	-
4	Net Profit / (Loss) for the period after tax (after exceptional and Exordinary items)	90.57	0.85	248.19	66.48	406.94	-	750.30	-
5	Total comprehensive income for the period [comprising Profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax]	90.57	0.85	249.82	66.28	406.94	-	751.93	-
8	Earning per share								
	Basic EPS (Rs.)	0.04	0.05	0.17	0.11	0.19	-	0.53	-
	Diluted EPS (Rs.)	0.04	0.05	0.17	0.11	0.19	-	0.53	-

Note: The above is an extract of ther detailed format of quarterly Financial results ended on 31.12.2023 files with the stock exchanges unser regulation 33 of SEBI(LODR) regulations, 2015.The full format of the Quarter ended on 31.12.2023 are available on the BSE Limited (BSE) website (www.bseindia.com) and on company's website (www.bluecloudsoftech.com)

Place : Hyderabad
Date : 09-02-2024

For BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED
sd/-
Mayank Puranchandra Joshi
Managing Director
DIN: 07830843

BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED

Regd Office: Plot No. 38, 5th Floor Software Units Layout, Hitech City, Madhapur, Hyderabad, Telangana, India, 500081
CIN: L72200TG1991PLC013135

31.12.2023తో ముగిసిన త్రైమాసికం/ తొమ్మిది నెలలకు స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

[illegible]

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం 31.12.2023 Unaudited	ముగిసిన త్రైమాసికం 31.12.2022 Unaudited	తొమ్మిది నెలలకు 31.12.2023 Unaudit	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 Audited	ముగిసిన త్రైమాసికం 31.12.2023 Unaudited	ముగిసిన త్రైమాసికం 31.12.2022 Unaudited	తొమ్మిది నెలలకు 31.12.2023 Unaudite	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	5492.93	24.15	12,965.66	2,918.67	16773.78	-	28915.31	-
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	125.52	1.15	343.89	89.79	657.08	-	1061.19	-
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	125.52	1.15	343.89	89.79	657.08	-	1061.19	-
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	90.57	0.85	248.19	66.48	406.94	-	750.30	-
5	కాలవ్యవధికి పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధికి లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిపి)	90.57	0.85	249.82	66.28	406.94	-	751.93	-
6	వాటా ఒక్కింటికి రాబడి								
	బేసిక్ ఈపీఎస్ (రూ.)	0.04	0.05	0.17	0.11	0.19	-	0.53	-
	డైల్యూటెడ్ ఈపీఎస్ (రూ.)	0.04	0.05	0.17	0.11	0.19	-	0.53	-

గమనిక: [illegible] 31.12.2023తో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. 31.12.2023తో ముగిసిన త్రైమాసికపు పూర్తి వివరాలు బిఎస్ఇ లిమిటెడ్ (బిఎస్ఇ) వెబ్‌సైట్స్ (www.bseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్:(www.bluecloudsoftech.com)పై అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-02-2024

For BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED
సం/-
మయాంక్ పూర్ణచంద్ర జోషి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 078308434

RAJ PACKAGING INDUSTRIES LIMITED

CIN: L25209TG1987PLC007550
(All amounts in Indian Rupees, except otherwise stated)
Reg.Office: 6-3-1247, Metro Residency, Flat No.202 & 203, Rajbhavan Road, Hyderabad - 500 082, Telangana, Ph. No. 040-23392024 / 25, Email: info@rajpack.com

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం/తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31.12.2023 (Un-Audited)	30.09.2023 (Un-Audited)	31.12.2022 (Un-Audited)	31.12.2023 (Un-Audited)	31.12.2022 (Un-Audited)	31.03.2023 (Audited)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	706.84	715.49	1,081.06	2,265.14	3,685.72	4,723.08
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపు ఐటంలకు ముందు)	(70.06)	(52.45)	(34.65)	(166.33)	(54.82)	(67.56)
3	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం)	(52.40)	(39.08)	(24.76)	(124.19)	(40.41)	(49.88)
4	కాలవ్యవధి/ సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	(48.54)	(36.06)	(23.45)	(113.55)	(36.89)	(36.05)
5	ఈక్విటీ వాటా మూలధనం	456.98	456.98	456.98	456.98	456.98	456.98
6	రిజర్వు రివాల్యుయేషన్ మినహా రిజర్వు	-	-	-	-	-	1,013.24
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) బేసిక్& డైల్యూటెడ్ (వార్షికం కానిది)	(1.15)	(0.86)	(0.54)	(2.72)	(0.88)	(1.09)

గమనికలు:

ఎ) పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

బి) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక రెగ్యులేషన్స్ యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు వరుసగా బిఎస్ఇ లిమిటెడ్ (http://www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (http://www.rajpack.com) పై కూడా అందుబాటులో ఉంటాయి.

దయచేసి శ్రద్ధవహించండి: సెబీ, సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/ఎంఐఆర్ఎస్‌డి/పిఓడి-1/పి/సిఐఆర్/2023/193 తేది.27 డిసెంబర్, 2023 ఆధారంగా డీమాట్ ఖాతాలకు 'చాయిస్‌ఆఫ్ నామినేషన్' సమర్పించుటకు చివరి తేది: 30 జూన్, 2024 వరకు పొడగించబడినది. ఈ విషయంలో, వాటాదారులను వారి డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపి) ని సంప్రదించి మరియు లాంఛనాలు పూర్తిచేయాల్సిందిగా సలహా ఇవ్వడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10 ఫిబ్రవరి, 2024

For RAJ PACKAGING INDUSTRIES LTD.,
సం/-
ప్రేమ్ చంద్ కంకారియా
మేనేజింగ్ డైరెక్టర్
DIN No. 00062584

వికలాంగుల సంక్షేమానికి నిధుల ప్రస్తావన ఎక్కడ?

- ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వికలాంగులకు నిధులు కేటాయించకపోవటం ఆందోళనకరమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. మొత్తం రూ.2,75,891 కోట్ల బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి నిధుల ప్రస్తావన లేదని తెలిపారు. వారికి నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలని తెలిపారు. ఆ ప్రకారం వికలాంగులకు రూ. 13,794.55 కోట్లు కేటాయించాల్సి ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వం గొప్పగా చెపుతున్న ఆసరా పెన్షన్లకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులున్నారనీ, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

బీసీలకు అన్యాయం : బస్వరాజు సారయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ మంత్రి బస్వరాజు సారయ్య అన్నారు. బీసీల సంక్షేమానికి కేవలం రూ.ఎనిమిది వేల కోట్లు కేటాయించి నిరుత్సాహాన్ని మిగిల్చిందని చెప్పారు. జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర చిహ్నాన్ని మార్చొద్దు : దేశపతి శ్రీనివాస్

రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని మార్చొద్దని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాచరిక ఆనవాళ్ల పేరుతో గత ప్రభుత్వం చేసిన నిర్ణయాలను మారుస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకుచిత దృక్పథంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. కాకతీయుల కళాతోరణం, చార్మినార్ వారసత్వ చిహ్నాలనీ, రాచరిక పోకడలకు చిహ్నాలు కాదని అన్నారు. అవి తెలంగాణ అస్తిత్వానికి తార్కాణమని సూచించారు. అసెంబ్లీ భవనం రాచరిక చిహ్నమేననీ, దాన్ని వదులుకుంటారా?అని ప్రశ్నించారు. కాకతీయులు చెరువులను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెరువుల పూడికతీత చేసిందన్నారు. ఇప్పుడు చెరువుల్లో పూడిక నింపుతారా?అని అడిగారు. చరిత్రను తెలుసుకోవాలని సీఎంకు సూచించారు. కాకతీయుల కళాతోరణం, చార్మినార్‌ను తొలగిస్తే ఆ చరిత్రను అవమానించినట్టు అవుతుందన్నారు. అందెశ్రీ రాసిన రాష్ట్ర గీతంలోనూ కాకతీయుల వైభవం, చార్మినార్ గురించి ప్రస్తావించారనీ, దాన్ని మారుస్తారా?అని ప్రశ్నించారు. రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి వాటిని తొలగించొద్దని ప్రభుత్వాన్ని కోరారు.

వాస్తవాలకు దూరంగా రాష్ట్ర బడ్జెట్

- బీజేపీ నేత ఈటల రాజేందర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వాస్తవాలకు దూరంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇచ్చినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పీవీ బహుభాషా కోవిదుడనీ, దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదల కోసం మార్గదర్శనం చేశారని గుర్తుచేశారు. పీవీని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తే మోడీ మాత్రం గౌరవించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఒరవడిలోనే కాంగ్రెస్ బడ్జెట్ ఉందని విమర్శించారు. 66 వేల కోట్ల రూపాయల ఆదాయం రాదనీ, ఖర్చుపెట్టబోమని చూపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40 వేల కోట్లకు పై చిలుకు ఖర్చు పెట్టే ఆస్కారం లేదని నొక్కిచెప్పారు. కాంగ్రెస్ హామీలన్నీ నెరవేరాలంటే రూ.5 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టాలన్నారు. రైతు భరోసా కింద ఇస్తామన్న రూ.15 వేలు ఏమయ్యాయని నిలదీశారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల చొప్పున ఇస్తామని కూడా హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. మహిళలకు రూ.2,500, ఒంటరి మహిళలు, వితంతువులకు రూ.4 వేల ఇస్తామన్నారుగానీ బడ్జెట్‌లో కేటాయింపులు లేవని విమర్శించారు. బీసీల కోసం ఏటా రూ.20 వేల కోట్లు ఖర్చుపెడుతామని చెప్పి రూ.8 వేల కోట్లకే ఎందుకు పరిమితం చేశారని నిలదీశారు. విద్యారంగానికి ప్రతిపాదించిన నిధుల్లో ఉద్యోగుల జీతానికే 15 శాతం పోతుందన్నారు. ఆటో డ్రైవర్ సంక్షేమం కోసం ఏటా రూ. 12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి బడ్జెట్‌లో కేటాయించకపోవడం దారుణమన్నారు. దళితబంధు, దళిత సబ్ ప్లాన్ అమలుకు బడ్జెట్ లో కేటాయింపుల్లేవని విమర్శించారు. గొల్ల కురుమలకు రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, రాణి రుద్రమ, సునీత రెడ్డి, కట్టా సుధాకర్, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌యూఈఈయూ విజ్ఞప్తి




నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సుదీర్ఘకాలంగా విద్యుత్ సంస్థల్లో మీటర్ రీడర్లుగా పనిచేస్తున్న 3,800 మంది సమస్యల్ని యాజమాన్యం పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) అధ్యక్షులు కే ఈశ్వరరావు కోరారు. శనివారంనాడిక్కడి సీఐటీయూ కార్యాలయంలో జరిగిన మీటర్ రీడర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గృహజ్యోతి పథకం అర్హుల ఎంపిక కోసం ఇంటింటికీ తిరిగి ఆధార్‌నెంబర్, రేషన్‌కార్డు నెంబర్, ఫోన్ నెంబర్ నమోదుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు.

దీనివల్ల ఒక్కో ఇంటి వివరాల నమోదుకు 20 నిముషాల సమయం పడుతున్నదనీ, దానితో రోజుకు 120 నుంచి 130 ఇండ్ల మీటర్ రీడింగ్ మాత్రమే తీయగలుగుతున్నారని వివరించారు.పీస్ రేట్ విధానం లేకుండా 30 రోజుల పని కల్పించి, కనీస వేతనాలు ఇవ్వాలనీ, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు త్వరలో సమస్యల్ని సీఎమ్‌డీ దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. దానికోసం జరిగే పోరాటంలో అందరూ కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు.

ఫోటో జర్నలిస్ట్ రాజేష్ ఆకస్మిక మృతి బాధాకరం

- తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యువ ఫోటో జర్నలిస్ట్ నర్రా రాజేష్ (41) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనుమళ్ల గంగాధర్, కె ఎన్ హరి శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేవారు. వృత్తిలో నిబద్ధత కలిగిన నర్రా రాజేష్ హఠాన్మరణాన్ని ఫోటో జర్నలిస్టులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాల చిత్రాలను తన కెమెరాలో ఆయన బంధించాడనీ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యాదయ్య ఆత్మాహుతి ఘటన ఫోటోలు నర్రా రాజేష్ ఒక్కడే తీసి ప్రపంచానికి తెలియజేశాడని గుర్తు చేశారు. రాజేష్ మరణం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

విద్యారంగానికి రూ.21,389 కోట్లు

- గతేదాది కంటే 1.19 శాతం పెరుగుదల
- 15 శాతం కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ
- బడ్జెట్‌లో 7.75 శాతం నిధులు ప్రతిపాదన
- తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు
- విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులకు రూ.500 కోట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విద్యారంగానికి స్వల్పంగా నిధులు పెరిగాయి. 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యకు రూ.21,389 (7.75 శాతం) కోట్లు ప్రభుత్వం కేటాయించింది. 2023-24 బడ్జెట్‌లో విద్యకు రూ.190,51.25 (6.56 శాతం) కోట్లు కేటాయించింది. అంటే గతేదాది కంటే ఈ ఏడాది బడ్జెట్‌లో విద్యకు 1.19 శాతం నిధులను అధికంగా కేటాయించడం గమనార్హం. విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులను కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ అందుకనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం గమనార్హం. ఇది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాబట్టి తక్కువ నిధులను కేటాయించినట్టుగా తెలుస్తున్నది. పూర్తిస్థాయి బడ్జెట్‌లో 15 శాతం నిధులను విద్యకు కేటాయిస్తుందని అధికార వర్గాల నుంచి సమాచారం. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలి. ఆ దిశగా ఏ ప్రభుత్వమూ కేటాయించకపోవడం గమనార్హం. రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని ప్రకటించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను సకాలంలో అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని బడ్జెట్‌లో పేర్కొంది. ప్రతి మండలానికి అధునాతనమైన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. పైలెట్ ప్రాజెక్టు కింద వాటికి ఈ బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రతిపాదించింది. కళాశాల స్థాయిలో ఉద్యోగాలకు అవసరమైన కోర్సులను ప్రవేశపెట్టి పోటీ ప్రపంచంలో తెలంగాణ విద్యార్థులు నెగ్గుకు రాగల సమర్థతను సమకూరుస్తామని వివరించింది. ఉన్నత విద్యామండలిని పూర్తిగా ప్రక్షాళన చేసి ఉన్నత విద్యలో ప్రమాణాలను మెరుగుపరుస్తామని తెలిపింది. రాష్ట్రంలో 65 ఐటీఐలను ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొంది.

ఇతర రాష్ట్రాల్లో అధికారుల బృందంతో అధ్యయనం చేయించి అవసరమైన రీతిలో ఉత్తమమైన ప్రణాళిక తయారు చేస్తామని ప్రకటించింది. శిక్షణ పొందిన విద్యార్థులకు వంద శాతం ఉద్యోగాలు పొందేలా ఆ ప్రణాళిక ఉంటుందని తెలిపింది. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని పేర్కొంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం మొదలుకుని రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.500 కోట్లు ప్రతిపాదించింది.

విద్యారంగానికి ఏటా బడ్జెట్ కేటాయింపులు (కోట్లలో...)

ఆర్థిక సంవత్సరం	మొత్తం బడ్జెట్	విద్యకు కేటాయింపు	శాతం
2024-25	రూ.2,75,891	రూ.21,389	7.75
2023-24	రూ.2,90,296	రూ.19,051	6.56
2022-23	రూ.2,56,958	రూ.16,043	6.24
2021-22	రూ.2,30,825	రూ.13,564	5.88
2020-21	రూ.1,82,914	రూ.12,127	6.63
2019-20	రూ.1,46,492	రూ.9,899	6.76
2018-19	రూ.1,74,453	రూ.13,278	7.61
2017-18	రూ.1,49,646	రూ.12,705	8.49
2016-17	రూ.1,30,415	రూ.10,738	8.23
2015-16	రూ.1,15,689	రూ.11,216	9.69
2014-15	రూ.1,00,637	రూ.10,956	10.88

2023-24 బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు (రూ.కోట్లలో...)

విభాగం	మొత్తం
పాఠశాల విద్య	రూ.17,931.42
ఉన్నత విద్య	రూ.2,959.10
సాంకేతిక విద్య	రూ.487.64
ఇతరములు	రూ.11.00
మొత్తం	రూ.21,389.16



అంకెలగారడీ.. మాటల గారడీ

- గత ప్రభుత్వాన్ని తిట్టడానికే ఎక్కువ పేజీలు
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ పాలనలో కేవలం అంకెల గారడీ మాత్రమే ఉండేదనీ, కాంగ్రెస్ పాలనలో దానితో పాటు మాటల గారడీ కూడా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వాన్ని తిట్టడానికే ఎక్కువ పేజీలు కేటాయించారనీ, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల కోసం కొత్తగా చెప్పిందేమీ లేదని విమర్శించారు. వ్యవసాయానికి కేవలం రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయించారనీ, రైతుబంధు (భరోసా), రైతు రుణమాఫీ, పంట బీమా, రైతు బీమా, వడ్డీ లేని పంటరుణాలు, విత్తనాభివృద్ధి పరిస్థితేంటి? అని ప్రశ్నించారు. కౌలురైతులకు, రైతు కూలీలకు భరోసా ఇస్తామన్నారు కదా ? ఏమైందని నిలదీశారు. రైతుల కోసం వరంగల్ లో కాంగ్రెస్ ఇచ్చిన రైతు డిక్లరేషన్ చిత్తు కాగితమేనని కాంగ్రెస్ బడ్జెట్ చెబుతున్నదని విమర్శించారు. మొదటి సమావేశంలోనే బీసీ సబ్‌ప్లాన్ చట్టబద్ధం చేస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సర్పంచులను తొలగించి ప్రత్యేక అధికారులను నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల బలోపేతం గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన కోసం ఎంఐఎం నాయకుడు అక్బరుద్దీన్‌తో లండన్ దాకా పోయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒకసారి గుజరాత్ సబర్మతీ నది దగ్గరకు వెళ్తే సుందరీకరణ ఎట్ల చేయాలో అర్థమవుతదని సూచించారు.

విద్యారంగానికి తీవ్ర అన్యాయం : ఎస్‌ఎఫ్‌ఐ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. గత ప్రభుత్వ ఆనవాయితీనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యకు రూ.21,389 (7.8 శాతం) కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. గత బడ్జెట్‌తో పోల్చితే రూ.2,296 కోట్లు పెరిగాయని వివరించారు. 1.31 శాతం నిధుల పెంపుతో ప్రభుత్వ విద్యారంగం ఎంతమాత్రమూ అభివృద్ధి కాదని ఆందోళన వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కేటాయించారని తెలిపారు. వాటితో ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో విశ్వవిద్యాలయాలు దెబ్బతిన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌలిక సదుపాయాలు కల్పిస్తామంటూ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఓయూకు రూ.వెయ్యి కోట్లు, మహిళా వర్సిటీ, బాసర ట్రిపుల్‌ఐటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లో నూతన వర్సిటీల ఏర్పాటు కోసం హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ వాటి అభివృద్ధికి కేవలం రూ.500 కేటాయించారని పేర్కొన్నారు. 11 వర్సిటీల నిర్వహణకు ఏమాత్రం సరిపోవని తెలిపారు. మరో రెండు ట్రిపుల్‌ఐటీలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్‌చార్జీలపై స్పష్టత కరువైందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి నిధులు శూన్యమని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.7,200 కోట్లు ఉన్నాయని పేర్కొన్నారు. వాటి విడుదల కోసం నిధులు కేటాయించలేదని విమర్శించారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామంటూ హామీ ఇచ్చి 7.8 శాతమే కేటాయించారని తెలిపారు. విద్యకు నిధులను పెంచి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యకు కేటాయింపులు సరిపోవు : ఏఐఎస్ఎఫ్

విద్యారంగానికి కేటాయించిన 7.75 శాతం నిధులు ఏమాత్రం సరిపోవని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. బడ్జెట్‌లో విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కానీ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్టుగా 15 శాతం నిధులు విద్యకు కేటాయిస్తే బాగుండేదని పేర్కొన్నారు. వర్సిటీల మౌలిక సదుపాయాల కోసం కేవలం రూ.500 కోట్లు కేటాయించటమేంటని ప్రశ్నించారు. ప్రతి వర్సిటీకి రూ.300 కోట్ల నుంచి రూ.వెయ్యి కోట్ల వరకు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు కొత్త భవనాలే కాకుండా అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్ల భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.5,500 కోట్లు విడుదల చేయాలని తెలిపారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీకి జాబ్‌క్యాలెండర్ ప్రకటించాలని కోరారు.

విద్యకు అధిక నిధులు కేటాయించాలి : పీడీఎస్‌యూ

ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి అధిక నిధులను కేటాయించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరుశురాం డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే 15 శాతానికిపైగా నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు 7.8 శాతం కేటాయించడం శోచనీయమని విమర్శించారు. రాష్ట్రంలో 11 విశ్వవిద్యాలయాలకు రూ.500 కోట్లు కేటాయించడం సరైంది కాదన్నారు. విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి సమస్యల నుంచి బయటికి తేవాలని డిమాండ్ చేశారు.

సబ్ ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఖర్చు చేయాలి

- దళితుల బడ్జెట్‌ను దారి మళ్లించొద్దు : ప్రభుత్వానికి కేవీపీఎస్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు దళిత సంక్షేమానికి బడ్జెట్ కాగితాల్లో అంకెలు పెరుగుతున్నాయి తప్పితే..ఆ కేటాయింపులను సగం కూడా ఖర్చు చేయటం లేదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. కొత్త ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ. 13,013 కోట్లు కేటాయించటం హర్షణీయమే కానీ.. వాటిని సంపూర్ణంగా ఖర్చు చేయాలని కోరారు. దళితుల మౌలిక ప్రయోజనాల కోసం ప్రతీ పైసా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మొత్తం కేటాయింపుల్లో 60 శాతం కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా దళిత సాధికారత ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఖర్చు చేయాలని కోరారు.

ఇండ్లు, విద్య, వైద్యం,ఉపాధి, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. దళిత సంక్షేమం కింద 40శాఖలకు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు చేయటం లేదని పేర్కొన్నారు .వారికి 300యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలనీ, దాని కోసం నిధులను పెంచాలని కోరారు. అంబేద్కర్ ఓవర్సీస్ ఉన్నత విద్య కింద ఏటా మూడు వేల మందిని విదేశాలకు పంపాలని విజ్ఞప్తి చేశారు.

మార్చి 6 నుంచి ఎడ్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ

- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సులో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్ నోటిఫికేషన్ వచ్చేనెల నాలుగో తేదీన విడుదల కానుంది. శనివారం హైదరాబాద్‌లో ఎడ్‌సెట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఎంజీయూ వీసీ సిహెచ్ గోపాల్‌రెడ్డి, ఎడ్‌సెట్ కన్వీనర్ టి మృణాళిని తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎడ్‌సెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల ఆరో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో ఎడ్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు మే ఆరో తేదీ వరకు అవకాశముందని పేర్కొన్నారు. ఆలస్య రుసుంతో అదేనెల 13 వరకు దరఖాస్తు చేయొచ్చని తెలిపారు. మే 23న ఎడ్‌సెట్ రాతపరీక్షను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఆర్టీసీకి అరకొర నిధులు

- 'మహాలక్ష్మి' పథకం దబ్బులకు బడ్జెట్ సపోర్ట్ లేదు
- సంస్థ విస్తరణ, కార్మికుల సంక్షేమం, యూనియన్లకు అనుమతి ఎక్కడ?
- దొందూ దొందే అనుకోకుండా జాగ్రత్త పడండి
- రాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ సూచన



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2024-25 ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌లో ఆర్టీసీకి చేసిన కేటాయింపులు అరకొరగా ఉన్నాయని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. మహాలక్ష్మి స్కీంకు సంబంధించిన పూర్తి సొమ్మును బడ్జెట్‌లో కేటాయించలేదనీ, దీనివల్ల ఆర్టీసీ ఆర్థికంగా మరింత కుంగుబాటుకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. బడ్జెట్‌లో ఎక్కడా సంస్థ విస్తరణ, కార్మికుల సంక్షేమానికి సంబంధించిన కేటాయింపులు లేవని ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు శనివారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ కార్మికుల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే అనే పరిస్థితులు కల్పించవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వం రూ.2.75 లక్షల కోట్లతో ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి, దానిలో ఆరు గ్యారెంటీలకు రూ.53,196 కోట్లు కేటాయించారని తెలిపారు. అయితే దీనిలో ఏ గ్యారెంటీకి ఎన్ని నిధులు కేటాయించారో వివరణ ఇవ్వలేదన్నారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క బడ్జెట్ ఉపన్యాసంలో నెలకు రూ.300 కోట్లు మహిళల ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి స్కీం) కోసం ఇస్తున్నామని చెప్పారనీ, ఈ స్కీం అమలు వల్ల ఆర్టీసీ నెలకు రూ.450 కోట్ల ఆదాయాన్ని కోల్పోతుంటే కేవలం రూ.300 కోట్లు మాత్రమే ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మిగిలిన రూ.150 కోట్ల సంగతి ఏంటని అడిగారు. అలాగే మహాలక్ష్మి పథకం సమర్థవంతంగా అమలు కావాలంటే పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు కొనుగోలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీ కార్మికులకు రావల్సిన 2017, 2021 పే స్కేల్స్‌ను బకాయిలతో సహా ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారనీ, కానీ ప్రస్తుత బడ్జెట్‌లో దానికి తగినట్టు నిధుల కేటాయింపు లేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంపైనా స్పష్టత ఇవ్వలేదనీ, సీసీఎస్‌కు యాజమాన్యం ఇవ్వాల్సిన రూ.1,127 కోట్లు, పీఎఫ్ ట్రస్ట్‌కు చెల్లించాల్సిన రూ.1,450 కోట్లపై ప్రభుత్వం వివరణ ఇవ్వలేదని తెలిపారు. కొత్త బస్సుల ప్రారంభోత్సవంలో, అసెంబ్లీలో మంత్రులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను అణిచి వేసిందనీ, కార్మికసంఘాలను అనుమతించలేదని సరిగానే చెప్పారనీ, మరి ఈ ప్రభుత్వం కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతిస్తున్నట్టు ఎందుకు ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. కాలపరిమితి ముగిసిన సీసీఎస్‌కు ఎన్నికలు జరుపుతామని ఎందుకు ప్రకటించట్లేదన్నారు. కార్మికులకు 2013 వేతన ఒప్పంద బకాయిల బాండ్ డబ్బులు చెల్లింపు కోసం రూ.280 కోట్లు ఇస్తామనే ప్రకటన ఒక్కటే సానుకూలమైనదనీ, ఆ బాండ్ల కాలపరిమితి 2020 సెప్టెంబర్‌తోనే ముగిసిపోయినా ఇప్పటి వరకు రెన్యువల్ చేయలేదని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వడ్డీ లెక్కకట్టి చెల్లిస్తారో లేదో స్పష్టత ఇవ్వాలని కోరారు. పాత తేదీ నాటికే చెల్లిస్తే, కార్మికులకు ఒనగూరే ప్రయోజనాలు ఏమీ లేవని చెప్పారు. 173 నెలల డీఏ బకాయిలు రూ.750 కోట్లు చెల్లిస్తే రిటైర్ అయిన వారితో పాటు అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ కార్మికులు ఆత్మగౌరవంతో పనిచేసుకొనే వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీలో యూనియన్ల పునరుద్ధరణపై నిరాశ

టీఎమ్‌యూ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీలో యూనియన్ల కార్యకలాపాలపై ప్రభుత్వం ప్రకటన చేస్తుందని భావించామనీ, కానీ ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రులు నిరాశ మిగిల్చారని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎమ్‌యూ) ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి అన్నారు. కొత్తగా వంద బస్సులు ప్రారంభించడం, మహాలక్ష్మి స్కీం కోసం రూ.535 కోట్లు, కార్మికులకు 2013 వేతన సవరణ బకాయిల బాండ్ మొత్తాల చెల్లింపు కోసం రూ.280 కోట్ల నిధుల విడుదలను స్వాగతిస్తున్నామని శనివారంనాడొక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం కార్మికుల సమస్యల్ని పెండింగ్‌లో పెట్టి, తీవ్ర మనోవేదనకు గురి చేసిందని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా విలీన ప్రక్రియ పూర్తిచేసి, వేతన సవరణ చేపట్టి, యూనియన్లను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్‌లో సానుకూలాంశాలకు స్వాగతం

తెలంగాణ రైతు సంఘం వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో సానుకూలాంశాలను తెలంగాణ రైతు సంఘం స్వాగతించింది. ఈమేరకు శనివారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'సాగుచేయని, పడావుబడిన భూములకు, రియల్ ఎస్టేట్ భూములకు రైతుబంధు ఇవ్వబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. కౌలురైతులకు కూడా చేసిన వాగ్దానం చేసిన మేరకు రైతుబంధు చెల్లిస్తామని చెప్పింది. వీటిని తెలంగాణ రైతు సంఘం స్వాగతిస్తున్నది. అర్హులైన కౌలురైతులను గుర్తించి రైతు బంధు ఇవ్వాలి. రుణమాఫీ, బోనస్ ఇవ్వడానికి తగిన విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. వాటిని తక్షణమే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి' అని పేర్కొన్నారు.

అద్వానీకి భారతరత్నా...?

కామెంట్ చేసిన జర్నలిస్టుపై బీజేపీ కార్యకర్తల దాడి

న్యూఢిల్లీ : బీజేపీ అగ్రనేత ఎల్‌కె అద్వానీకి కేంద్రం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. సరిగ్గా ఒకరోజు తర్వాత అంటే ఫిబ్రవరి 4వ తేదీన ప్రముఖ జర్నలిస్టు నిఖిల్ వాగ్లే అద్వానీకి భారత రత్న అవార్డును ప్రకటించడంపై కామెంట్ చేశారు. ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో 'ఒక అల్లరి చేసిన వ్యక్తి.. మరొక అల్లరి చేసిన వ్యక్తికి అవార్డు ఇచ్చారు' అని మరాఠీలో పోస్టు చేశారు. ఈ పోస్టు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో అప్పటినుంచి అతనిపై వరుసగా దాడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా శుక్రవారం రాత్రి పూనెలో బీజేపీ కార్యకర్తలు అతని కారుపై దాడి చేశారు. కారు అద్దాల్ని పగలగొట్టారు. ఈ మేరకు ఆయన దాడికి సంబంధించి శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇప్పటివరకు ఆరు దాడులను ఎదుర్కొన్నాను. నిన్న రాత్రి జరిగిన దాడి అత్యంత దారుణం. రాళ్లు కర్రలు, హాకీ స్టిక్‌లు, రాడ్‌లు, గుడ్లు, సిరా ఇలా ఏవి పడితే వాటన్నింటినీ వాడారు. కేవలం అరగంటలో నాలుసార్లు నన్ను వెంబడించి చుట్టుముట్టారు. ఈ దాడి పోలీసుల అండతోనే జరిగింది.' అని ఆయన పోస్టులో పేర్కొన్నారు. పూలే- అంబేద్కర్ ఆశీస్సులతోనే నిన్న మనమందరం బతికామని నా నమ్మకం అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, శుక్రవారం ఉదయం బీజేపీ కార్యకర్తలు వాగ్లేకి వ్యతిరేకంగా నిరసనలు చేశారు. అయితే బీజేపీ కార్యకర్తల నిరసనలకు తాను ఏమాత్రం భయపడిపోనని వాగ్లే స్పష్టం చేశారు. 'ఫాసిజాన్ని ఓడించేందుకు మహారాష్ట్రను గెలిపిస్తాం. ఇలాంటి పిరికిదాడులకు భయపడే సంస్కృతి మనకు లేదు. ఈ దేశం హిందూ పాకిస్తాన్‌గా మారకుండా ఉండాలంటే మళ్లీ నా ప్రాణాలను పణంగా పెడతాను' అని వాగ్లే వ్యాఖ్యానించారు.మరోవైపు అద్వానీకిచ్చిన భారతరత్న అవార్డుకు సంబంధించి వాగ్లే మోడీపై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బీజేపీ సీనియర్ నేత సునీల్ దేవధర్ శుక్రవారం విశ్రాంబాగ్ పోలీస్‌స్టేషన్‌లో వాగ్లేపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 153 ఎ (వివిధ సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం, 500 (పరువునష్టం కోసం శిక్ష), 505 (బహిరంగ దుశ్చర్యలకు దారితీసే ప్రకటనలు) కింద వాగ్లేపై బీజేపీ నేత సునీల్ కేసు నమోదు చేశారు.

గ్రామీణ బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు

- కేంద్ర విధానాలతో మధ్యతరగతి కుటుంబాలు అతలాకుతలం
- ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి:

రౌండ్‌టేబుల్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నదని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎం కోదండరెడ్డి తెలిపారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.యూసుఫ్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. దేశ వ్యాప్త సమ్మె, గ్రామణ బంద్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ, తెలుగుదేశం, ప్రజాపంథా, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఎస్‌యూసీఐ, సీపీఐ(ఎంఎల్) తదితర పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ.. మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయని తెలిపారు. వారికి లక్షల కోట్ల బ్యాంకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వివరించారు. మరో పక్క పేదల ఆదాయం భారీగా పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధరలు కనీవిని ఎరుగని రీతిలో పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. చుక్క రాములు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం.. 'భారత్ వెలిగిపోతోంది, అచ్చేదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిస్తూ ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి పతనమైందని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం సమ్మె హక్కును కాలరాస్తున్నదని వాపోయారు. పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తిరిగి 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు చలపతిరావు, తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎంకె.బోస్, ఎండీ యూసుఫ్, ఐఎన్‌టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు నాగన్న గౌడ్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పశ్య పద్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పాల్గొన్నారు.

16న గ్రామీణ భారత్ బంద్

పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రజాసంఘాల ఐక్యకార్యచరణ కమిటీ నేతలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ సర్కారు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ... 16న గ్రామీణ భారత్ బంద్,సమ్మె నిర్వహించ తలపెట్టిన నేపథ్యంలో సంబంధిత పోస్టర్‌ను ప్రజాసంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), కార్మిక సంఘాల పిలుపులో భాగంగా రాష్ట్రంలో బంద్, సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర నాయకులు జె. వెంకటేష్, ఎస్వీ రమ, రాజారావు, శ్రీకాంత్, సుధాకర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్‌రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పైళ్ళ ఆశయ్య, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేశ్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్, టి. సాగర్, ఆర్ వెంకట్‌రాములు మాట్లాడుతూ దేశవ్యాప్త ఉద్యమంలో కార్మికులు, రైతులు, కూలీలు, మహిళలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గద్దర్ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలి

- ప్రముఖ ప్రగతిశీల భావకుల పిలుపు
- జాతీయ పుస్తక ప్రదర్శనలో 'గద్దర్ యాదిలో పాటతో ఒక సాయంత్రం'



నవతెలంగాణ-కల్చరల్

ప్రజాగాయకులు గద్దర్ సాంస్కృతిక చైతన్య వారసత్వాన్ని కొనసాగించాలని ప్రముఖ ప్రగతిశీల భావకులు పిలుపునిచ్చారు. గద్దర్ ఒక ప్రాంతానికి చెందిన వారు కారనీ ప్రపంచ పీడిత ప్రజలకు పాట గొంతుగా, ప్రతినిధిగా నిలిచారని అన్నారు. ప్రముఖ కవి పసునూరు రవీందర్ నిర్వహణలో హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 36వ జాతీయ పుస్తక ప్రదర్శనలో భాగంగా గద్దర్ ప్రాంగణంలోని రవ్వ శ్రీహరి వేదికపై 'గద్దర్ యాదిలో పాటతో ఒక సాయంత్రం' కార్యక్రమంలో పలువురు గద్దర్ గురించిన జ్ఞాపకాలను పంచుకున్నారు. రవీందర్ స్వాగతం పలుకుతూ.. గత సంవత్సరం గద్దర్ నడయాడిన ప్రాంగణంలో ఆయన యాదిలో జరుపుకోవటం బాధాకరంగా ఉందన్నారు. ప్రెస్ అకాడమీ పూర్వ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. గద్దర్ గురించి చివరి దశలో కొంతమంది అపోహలు పడ్డా ఆయన పీడిత ప్రజల పక్షమే నిలిచారని చెప్పారు. శ్రీశ్రీ కమ్యూనిస్టులను తయారు చేస్తే గద్దర్ విప్లవకారులను తయారు చేశారన్నారు. గద్దర్ లేకుంటే తెలంగాణ ఉద్యమమే లేదని తేల్చి చెప్పారు. సాహిత్య అకాడమీ పూర్వ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ.. గద్దర్‌లో పసివాని బోలాతనం ఉందన్నారు. సినీ గీత రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ.. ప్రభుత్వపరంగా శాసనసభలో ఒక విప్లవ కవి, గాయకునికి నివాళ్లర్పించటం అపూర్వ ఘట్టం అన్నారు. గద్దర్ పేరిట సినీ కళాకారులకు అవార్డ్ ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించటం విశేషమన్నారు. దళిత, స్త్రీ, తెలంగాణ ప్రాంతీయ వాదాలను ఆయన పాటలో మిళితం చేశారని చెప్పారు. జానపద వాగ్గేయకారుడు జయరాజ్ మాట్లాడుతూ.. గద్దర్ ప్రభావితం చేయని వారు నేటి తరంలో కవులుగానీ ఉద్యమ కారులుగానీ లేరన్నారు. ఆయన సర్వం సమాజానికి అర్పించిన గౌతమ బుద్ధుడు వంటి వారన్నారు. ఇది గద్దర్ యుగంగా గాయని విమలక్క చెప్పారు.

ఎమ్మెల్యే గోరటి వెంకన్న మాట్లాడుతూ.. గద్దర్‌లాంటి మరో ప్రజా యుద్ధ నౌక రావటం సాధ్యం కాదన్నారు. ప్రొఫెసర్ ఖాసీం, ప్రొఫెసర్ గంటా చక్రపాణి, ప్రగతిశీల కవులు యశ్‌పాల్, ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, యోచన తమ ప్రసంగాలు, పాటలతో సభికులను ఉత్తేజపరిచారు. గద్దర్ కుమారుడు సూర్యం గద్దర్ ఫౌండేషన్ లక్ష్యాలు వివరించారు. కవి యాకూబ్ ముందుగా స్వాగతం పలుకగా.. కోయ చంద్రమోహన్ వందన సమర్పణ చేశారు.

వ్యవసాయానికి అత్తెసరు బడ్జెట్

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం అత్తెసరు నిధులు కేటాయించిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటనలో విడుదల చేశారు. వ్యవసాయ బడ్జెట్‌లో రూ.7085 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో రూ.26,831 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ బడ్జెట్‌లో కేవలం రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసంతో నిలబడ్డ రైతాంగంలో అప్పుడే అసంతృప్తి మొదలైందని తెలిపారు. కాంగ్రెస్ మోసాన్ని రాజకీయంగా ఎండగట్టి రైతాంగాన్ని చైతన్యవంతం చేస్తామని హెచ్చరించారు.

మాది ప్రజాసంక్షేమ బడ్జెట్

రవాణా, బీసీసంక్షేమ మంత్రి పొన్నం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తమది ప్రజాసంక్షేమ బడ్జెట్ అని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలుకు తమప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి నెలకు రూ. 300 కోట్ల చొప్పున అదనపు నిధులతోపాటు ,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి, గృహజ్యోతి రూ.500 గ్యాస్‌కు కలిపి రూ. 53,196 కోట్ల కేటాయించినట్టు తెలిపారు. బీసీ సంక్షేమం కోసం బడ్జెట్ లో రూ. 8వేల కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. బీసీ గురుకుల భవనాల కోసం రూ. 1546 కోట్లు కేటాయించామని ఆయన గుర్తు చేశారు.

ముగిసిన పార్లమెంటు

- 17వ లోక్‌సభకు తెర
- కొరవడిన ప్రభుత్వ జవాబుదారీ
- చివరి రోజు శ్వేత పత్రంపై వాడివేడి చర్చ
- రామ మందిర నిర్మాణంపై ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానం



న్యూఢిల్లీ :పదిహేడవ లోక్‌సభ పదవీ కాలం దాదాపు ముగిసింది. ఈ అయిదేళ్లలో లోక్‌సభ పనితీరు భేషుగ్గా ఉందని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించగా, చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణమని ప్రతిపక్షాలు పెదవి విరిచాయి. లోక్‌సభ 97 శాతం ఫలితం సాధించిందని స్పీకర్ చెప్పగా, పార్లమెంటుకు ప్రభుత్వ జవాబుదారీ ఏదీ అని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. పార్లమెంటు చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాల నోరు నొక్కేశారని విమర్శించాయి. లోక్‌సభ చివరి రోజు సమావేశంలో రాజ్యాంగ మౌలిక స్ఫూర్తిని మంటగలిపేలా అధికార బిజెపి వ్యవహరించిందని ప్రతిపక్ష ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 17వ లోక్‌సభ చివరి రోజు సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శ్వేతపత్రంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ప్రతిపక్షాలు మోడీ ప్రభుత్వ అసమర్థ నిర్వాకాన్ని ఉతికి ఆరేశాయి. ఆర్థిక మంత్రి పొంతనలేని ప్రకటనలతో సభను తప్పుదోవ పట్టించారని ధ్వజమెత్తాయి. 2004-2009 మధ్య కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ మంచి మెరుగైన స్థితిలో ఉందని ఇంతకుముందు చెప్పిన ఇదే ఆర్థిక మంత్రి ఇప్పుడీ శ్వేత పత్రంలో అందుకు విరుద్ధమైన చిత్రాన్ని చూపడాన్ని వారు ఎత్తి చూపారు. అదలావుంచితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను రెండు రోజుల క్రితమే ప్రధాని మోడీ గొప్పగా పొగడగా, ఈ శ్వేతపత్రంలో ఆయన పాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని నిర్మలా సీతారామన్ పేర్కొనడంలో ఔచిత్యమేమిటని కాంగ్రెస్ ఎంపీ వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇది శ్వేత పత్రం కాదు, ఎన్నికల పత్రంగా ఉందని ప్రతిపక్షాలు విమర్శించాయి. మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో సాధించిన 'విజయాలు' గురించి ఏకరువుపెట్టగా, ప్రభుత్వ వాగ్దాన భంగాల గురించి ప్రతిపక్షాలు సూటిగా ప్రస్తావించాయి.

శనివారం రాజ్యసభలో శ్వేతపత్రంపై జరిగిన చర్చలో సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ, వామపక్షాల మద్దతుతో ఏర్పడిన యుపిఏ-1 ప్రభుత్వం ఆహార హక్కు, ఏడాదికి వంద రోజుల పని గ్యారెంటీ కల్పించే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టం, సమాచార హక్కు చట్టం వంటి ఎన్నో ప్రగతిశీల చట్టాలను తెచ్చింది. మోడీ పాలనలో సామాన్య ప్రజలకు మేలు చేకూర్చే ఒక్క చట్టమైనా తెచ్చారా అని అధికార పక్షాన్ని సూటిగా ప్రశ్నించారు. బిజెపి అదేపనిగా డబ్బా కొట్టుకుంటున్న 'మోడీకా గ్యారెంటీ' గురించి బ్రిట్టాస్ ప్రస్తావిస్తూ, మునుపటి గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించా రు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామ న్నారు, ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. విదేశాల్లో వున్న నల్లధనాన్ని వందరోజుల్లో వెనక్కి రప్పించి, దేశంలోని ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామని అన్నారు. ఒక్క పైసా అయినా జమ చేశారా? అని నిలదీశారు. పార్లమెంటు క్యాంటీన్‌లో సబ్సిడీలు తగ్గించి ప్రజా ధనాన్ని ఆదా చేశామని చెబుతున్నారు, మరి మోడీ చిత్రంతో సెల్ఫీ కార్నర్ల ఏర్పాటుకు ప్రజల డబ్బును దుర్వినియోగం చేయడం నిజం కాదా అని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. శ్వేతపత్రంపై చర్చ ముగియగానే రామ మందిర నిర్మాణంలో ప్రభుత్వ కృషిని అభినందిస్తూ అధికార పక్ష సభ్యులు తీర్మానం తీసుకొచ్చారు.

రాజ్యాంగానికి కట్టుబడి వుండాల్సిన ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక లక్షణమైన లౌకికవాదాన్ని గుర్తించబోదన్నట్లుగా బిజెపి సభ్యుని మాట్లాడే తీరు ఉందని సీపీఐ(ఎం) ఎంపీ బ్రిట్టాస్ విమర్శించారు. అంతకుముందు బిజెపి ఎంపీ ఒకరు మాట్లాడుతూ, 'మనం హిందువులం, మక్కాకు వెళ్లడానికి ఎలా అనుమతించరో, రామ మందిరంలోకి కూడా హిందువులు కానివారిని అనుమతించ రాదు' అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. జనవరి22న రాహుల్ గాంధీ అయోధ్యలో కార్యక్రమానికి హాజరుకాకపోవడాన్ని బిజెపి ఎంపీ విమర్శించారు.

పారిశ్రామిక ప్రోత్సాహం భేష్

- మా వినతుల్ని ప్రభుత్వం స్వీకరించింది
- ఎఫ్ఎస్ఎమ్ఈ జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పరిశ్రమల్ని ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదనలు భేషుగ్గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎమ్ఈ) జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి గతంలో తాము ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సమర్పించిన ప్రతిపాదనల్ని ప్రభుత్వం ఆమోదించి, బడ్జెట్‌లో ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనతోనే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందనీ, ఈ ప్రతిపాదనలపై చర్చించేందుకు విస్తృత స్థాయి సమావేశాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక విధాన రూపకల్పనకు ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎఫ్ఎస్ఎమ్ఈ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ఏప్రిల్ వరకు అడ్మిషన్లు

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాల ప్రక్రియను ఏప్రిల్ వరకు కొనసాగించాలని ప్రభుత్వ సలహాదారులు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమం) షబ్బీరీఅలీ అధికారులకు సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో మైనార్టీ గురుకులాల కార్యదర్శి, మైనార్టీ సంక్షేమ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మైనార్టీ గురుకులాల్లో అడ్మిషన్‌కు 37వేల దరఖాస్తులు వచ్చాయని మరో పది వేల సీట్లు ఖాళీగా ఉన్నాయని మైనార్టీ గురుకులాల కార్యదర్శి అయిషా మస్రత్ ఖనం తెలిపారు. షబ్బీర్‌అలీ స్పందిస్తూ ఏప్రిల్ చివరి వరకు అడ్మిషన్ డ్రైవ్ కొనసాగిస్తే ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం జరుగుతుందన్నారు. మరిన్ని గురుకులాల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని అధికారులను కోరారు. గురుకులాల్లో విద్యార్థుల భద్రత, నాణ్యమైన భోజనానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు.

మార్చి 5న ఐసెట్ నోటిఫికేషన్

- 7 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ నోటిఫికేషన్ వచ్చేనెల ఐదో తేదీన విడుదల కానుంది. శనివారం హైదరాబాద్‌లో ఐసెట్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, కేయూ వీసీ టి రమేష్, ఐసెట్ కన్వీనర్ ఎస్ నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల ఏడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో ఐసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు ఏప్రిల్ 30వ తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.250 నుంచి రూ.500 వరకు మే 17 నుంచి 27 వరకు సమర్పించేందుకు అవకాశముందని తెలిపారు. జూన్ నాలుగు, ఐదు తేదీల్లో ఐసెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు https://icet.tsche.ac.in వెబ్‌సైట్‌ను వచ్చేనెల ఏడో తేదీ నుంచి సంప్రదించాలని సూచించారు.

భారత జాగృతి మహాధర్నా వాయిదా

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీసీ హక్కుల సాధన, అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటు డిమాండ్లతో ఈనెల 12న జరగాల్సిన మహాధర్నాను వాయిదా వేస్తున్నట్టు భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలిపాయి. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. త్వరలో మరో తేదీ ప్రకటించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

కొందరే కాదు అందరూ బతకాలి



(మొదటిపేజీ తరువాయి)

రూ.2,918 కోట్లను ఖర్చే చేయలేదని తెలిపారు. 2014-15 నుంచి 2023-24 వరకు మహిళలకు బడ్జెట్‌లో రూ.7848 కోట్లు చూపెట్టి కేవలం 2,685 కోట్లనే ఖర్చుచేశారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల కోసం గొప్పలు చెప్పుకోవడానికే పథకాలను చూపెట్టారనీ, వాటికి నిధులు విడుదల చేయలేదని విమర్శించారు.

ఆర్థిక వృద్ధి ఇలా..

2023-24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీ ప్రస్తుత ధరల్లో 2022-23తో పోలిస్తే రూ.13,02,371 కోట్ల నుంచి రూ.14,49,708 కోట్లకు పెరిగిందనీ, అదే కాలంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 14.7 శాతం నుంచి 11.3 శాతానికి క్షీణిస్తే దేశీయస్థాయిలో అది 16.1 శాతం నుంచి 8.9 శాతానికి పడిపోయిందని భట్టి తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి రేటుతో పోలిస్తే రాష్ట్ర వృద్ధి రేటు 2.4 శాతం ఎక్కువని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి రేటు తీవ్ర క్షీణతను చవిచూసిందని గణాంకాలను చూస్తే అర్థమవుతున్నదన్నారు. తెలంగాణలో అధిక ద్రవ్యోల్బణం రేటు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఐదో స్థానంలో ఉందని తెలిపారు. రంగాల వారీగా చూస్తే వాతావరణ పరిస్థితులు, నైరుతి రుతుపవనాల ఆలస్యం వల్ల వ్యవసాయ వృద్ధిరేటులో క్షీణత కనిపిస్తున్నదని చెప్పారు. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, వాణిజ్యం, సేవారంగాల్లో కూడా తగ్గుదల కనిపించిందని వివరించారు. ఒక్క తయారీ రంగంలో మాత్రం వృద్ధి రేటు పెరిగిందని చెప్పారు. 2023-24లో తలసరి ఆదాయం రూ.3,43,297 ఉండొచ్చని తమ అంచనా అన్నారు.

సుపరిపాలన..అభయహస్తం

మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగానే తమ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నదని భట్టి తెలిపారు. ప్రజావాణిని సక్రమంగా నిర్వహించేందుకు సీనియర్ ఐఏఎస్‌ను ప్రత్యేక అధికారిగా నియమించామనీ, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, పిల్లల కోసం ప్రజావాణిలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరు గ్యారంటీల కోసం 1.29 కోట్ల దరఖాస్తులు అందాయనీ, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా వాటిని క్రోడీకరిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించి ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్ల చొప్పున నిధులను మంజూరు చేశామన్నారు. ఆస్పత్రుల్లో పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు ఆగిపోవద్దనే ఉద్దేశంతో పెండింగ్ బకాయిలన్నీ విడుదల చేశామని చెప్పారు. త్వరలో తగిన విధివిధానాలు రూపొందించి గృహజ్యోతి కింద రూ.500 వంటగ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేస్తామనీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని హామీనిచ్చారు. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని నొక్కిచెప్పారు. ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో రూ.53,196 కోట్లు కేటాయింపులు చేస్తున్నామని ప్రకటించారు.

పారిశ్రామికాభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగు

రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయనీ, ఈ నేపథ్యంలోనే పరిశ్రమల శాఖకు 2,543 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నామని భట్టి చెప్పారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొనటం వల్ల రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. చిన్న, సూక్ష్మ సంస్థలను స్థాపించడానికి వీలుగా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర నిధులతో పాటు ఎమ్ఎస్ఈసీడీపీ పథకం ద్వారా నిధులను సమీకరిస్తామనీ, పీఎం మిత్ర నిధులను ఉపయోగించుకుని కాకతీయ టెక్స్‌టైల్ విస్తరిస్తామని తెలిపారు. ప్రాంతీయ, ఆర్థిక అసమానతలు తలెత్తకుండా రాష్ట్ర నలుమూలలా ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీ పరిశ్రమను ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామనీ, ఐటీ పరిశ్రమలను ఆకర్షించేందుకు ఓ విధానాన్ని తీసుకొచ్చేందుకు అమెరికాలోని ఐటీ సర్వ్ సంస్థతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఐటీ శాఖకు ఈ బడ్జెట్‌లో 774 కోట్లు ప్రతిపాదిస్తున్నామన్నారు.

గ్రామమే యూనిట్‌గా అభివృద్ధి

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికతో ముందుకెళ్తామని భట్టి విక్రమార్క చెప్పారు. స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేసి ఎక్కడ నుంచో నీరు తేవడం అనేది వృథా ప్రయాస అనీ, దీని ద్వారా కాంట్రాక్టర్లు లాభపడ్డారే తప్ప ప్రజలకు నేటికీ సురక్షిత నీరు అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మిషన్‌భగీరథలో దిద్దుబాటు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ఆర్థిక సంఘం తన నివేదికలో రాష్ట్ర నికర సొంత పన్నుల ఆదాయంలో 11 శాతం నిధులను గ్రామీణ, పట్టణ సంస్థలకే కేటాయించాలని చేసిన సిఫారసును గత ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందన్నారు. 11శాతంలో 61 శాతం గ్రామీణ స్వయం ప్రతిపత్తి సంస్థలకు కేటాయించాలనే సిఫారసును పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఆ సిఫారసులను అమలు చేస్తుందనీ, దాని ప్రకారమే నిధులు కేటాయిస్తామని హామీనిచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.40,080 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నామన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. దాని కోసం వెయ్యి కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నామన్నారు. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా భావించి పట్టణ జోన్, పెరిఅర్బన్ జోన్, గ్రామీణ జోన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు ప్రతిపాదిస్తున్నామని చెప్పారు.

రుణమాఫీ అమలు చేస్తాం..కౌలు రైతులకూ సాయం అందిస్తాం

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేసితీరుతామని భట్టి నొక్కి చెప్పారు. రైతుబంధు పథకాన్ని పున:సమీక్షించి అర్హులైన సాగుచేసే రైతులకు రూ.15వేల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. కౌలు రైతులకూ రైతు భరోసా సాయం అందిస్తామన్నారు. ఫసల్‌బీమా యోజన పథకాన్ని ఆధారంగా చేసుకుని పంటల బీమా పథకాన్ని పటిష్టం చేస్తామని చెప్పారు. రైతుబీమా పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేస్తామన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు త్వరలోనే నూతన విత్తన విధానం తీసుకొస్తామని ప్రకటించారు. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు 19,746 కోట్లు ప్రతిపాదిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ఎస్సీ సంక్షేమం కోసం రూ.21,874 కోట్లు..ఎస్టీ సంక్షేమం కోసం 13,313కోట్లు, మైనార్టీ సంక్షేమం కోసం రూ.2,262 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.8 వేల కోట్లు ప్రతిపాదించామని మంత్రి భట్టి తెలిపారు. ఎస్సీ గురుకులాల భవన నిర్మాణాలకు రూ.1000 కోట్లు, ఎస్టీ గురుకులాల భవన నిర్మాణానికి రూ.250 కోట్లు ప్రతిపాదించామన్నారు. గురుకుల పాఠశాలల సొసైటీ ద్వారా నూతనంగా రెండు ఎంబీఏ కళాశాలల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించామన్నారు. గురుకులాల్లో బోధనా సిబ్బంది నియామకాలు త్వరలో పూర్తి చేయబోతున్నామన్నారు. బీసీ గురుకులా సొంత భవనాల కోసం 1546 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. సాంప్రదాయ వృత్తుల్లో కొనసాగుతున్నవారికి సాంకేతిక శిక్షణ ఇప్పిస్తామనీ, వారి ఉత్పత్తులు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చారు.

విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట

తెలంగాణను ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు స్కాలర్‌షిపులను సకాలంలో అందిస్తామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మండలానికో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామనీ, దీనికి బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. ఉన్నతవిద్యామండలిని ప్రక్షాళన చేసి ప్రమాణాలను మెరుగుపరుస్తామనీ, దీని కోసం రూ.500 కోట్లు ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. 65 ఐటీఐలకు ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో బృహత్తరమైన ప్రణాళికను అమలు చేస్తామన్నారు. వేరే రాష్ట్రాల్లో దీనిపై అధ్యయనం చేసి ఐటీఐలలో కొత్త కోర్సులను తీసుకొచ్చి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ముందడుగు వేశామన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,389 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు. వైద్యరంగానికి ఈ బడ్జెట్‌లో రూ.11,500 కోట్లను ప్రతిపాదించామన్నారు. నిమ్స్‌ను విస్తరిస్తామనీ, ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవనం కడుతామనీ, అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ, ఇతర ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలను పూర్తిచేస్తామని హామీనిచ్చారు.

టీఎస్‌పీఎస్సీకి రూ.40 కోట్లను ఇప్పటికే మంజూరు చేశామనీ, నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అది పనిచేస్తుందని మంత్రి విక్రమార్క తెలిపారు. త్వరలో 15 వేల కానిస్టేబుళ్ల రిక్రూట్‌మెంట్ పూర్తిచేస్తామనీ, గ్రూపు-1కి మరో 64 పోస్టులను అదనంగా చేర్చి ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికులకు అందించే సాయాన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. గిగ్ కార్మికులకు సామాజిక భద్రత పథకం కింద రూ.5 లక్షల ప్రమాద బీమాను వర్తింపజేస్తామన్నారు. స్కూలు విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫారాలను చేనేత కార్మికుల నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. గృహజ్యోతి పథకానికి బడ్జెట్‌లో రూ.2,418 కోట్లను, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు ఈ బడ్జెట్‌లో రూ.16,825 కోట్లు ప్రతిపాదిస్తున్నామని చెప్పారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.7,740 కోట్లు

ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.7,740 కోట్లను ప్రతిపాదిస్తున్నామని మంత్రి విక్రమార్క తెలిపారు. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ లైన్ కనెక్టివిటీని అభివృద్ధి పరిచేందుకు తమ ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల కనెక్టివిటీనికి ప్రాధ్యాతన ఇస్తామని చెప్పారు.

నీటిపారుదల శాఖకు రూ.28,024 కోట్లు

ప్రస్తుత బడ్జెట్‌లో నీటిపారుదల శాఖకు రూ.28,024 కోట్లు ప్రతిపాదించామని మంత్రి తెలిపారు. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు నిర్మించే విధానం తెలంగాణకు శాపంగా మారిందని చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోసం ఎంత వరకైనా పోయి కొట్లాడుతామని నొక్కి చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్లను పూర్తిచేసి ఎగువప్రాంతాలైన ఆదిలాబాద్, ఇతర జిల్లాలకు నీళ్లు అందిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లబ్ది చేకూరే ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని వివరించారు. దేవాదాయ భూములను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖతో కలిసి టెంపుల్ టూరిజం విధానాన్ని తీసుకొస్తామన్నారు. గద్దర్ పేరుతో చిత్ర, టీవీ కళాకారులకు అవార్డును అందించబోతున్నామన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిరోధం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

రైతు బంధుకు కట్టడి

- వ్యవసాయ బడ్జెట్ తగ్గినా సానుకూలాంశాలెన్నో...
- బెంగాల్ తరహాలో రైతు బీమా సౌకర్యం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

చెట్లు, పుట్టలు, గుట్టలున్న భూములకిచ్చే రైతుబంధు నిధులను కట్టడి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. రైతు నికరంగా సాగుచేసే భూములకే రైతుబంధు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై శాసనసభలో సమగ్రంగా చర్చించనుంది. సాగులోలేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు నిధులిచ్చి... గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృథా చేసిందని ప్రజలకు లెక్కలు వివరించనుంది. ఆ లెక్కలన్నీ పక్కాగా సిద్ధం చేయాలని ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖలకు ఇప్పటికే సీఎంవో నుంచి ఆదేశాలు వెళ్లాయి. అయితే, రైతు ఎంత సాగుచేస్తే అంత భూమికి రైతుబంధు సాయం అందిస్తామని సీఎం, మంత్రులు చెబుతున్నా...తప్పకుండా సీలింగ్ విధిస్తారని ప్రచారం జరుగుతోంది. ఆదాయ పన్ను కట్టే వారికి, ప్రభుత్వ ఉద్యోగులకు రైతుబంధు ఆగిపోనుంది.

2022-23 బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ.24,254 కోట్లు, 2023-24లో రూ.26,831 కోట్లు కేటాయించారు. 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కేవలం రూ. 19,746 కోట్లు మాత్రమే వ్యవసాయ రంగానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే రూ.7,085 కోట్లు తక్కువగా నిధులిచ్చింది. రైతులకు విత్తనాల సరఫరా, ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి, రైతు వేదికలకు, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్, వ్యవసాయ విస్తరణ కార్యకలాపాలకు, మైక్రో ఇరిగేషన్ తదితరాలకు కూడా నిధులు కేటాయించింది.

పశ్చిమ బెంగాల్‌లో రైతు బీమా పథకం అమలు తీరును పరిశీలించిన రైతు బీమా పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యేకంగా పంటల బీమా పథకాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతు బీమా పథకాన్ని కౌలు రైతులకు కూడా అమలు చేస్తారని తెలిపింది. అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఈ పంటల బీమా పథకాన్ని అమలు భావిస్తోంది. తెలంగాణలో ఇప్పటివరకు ప్రకృతి విపత్తుతో నష్టపోయిన పంటలకు పరిహారం అందే దిక్కు లేకుండా పోయింది. మూడేండ్లుగా పంటల బీమా లేకపోవడంతో రైతులు వందల కోట్ల రూపాయలు నష్టపోయారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం నుంచి గత ప్రభుత్వం తప్పుకుంది. 2020-21 వానాకాలం, యాసంగి సీజన్లలో 9 లక్షల ఎకరాల్లో, 2021-22లో దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కానీ రైతులకు ఒక్కపైసా నష్టపరిహారం అందలేదు. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో, మార్చి, ఏప్రిల్ నెలల్లో వడగళ్లు, భారీ వర్షాలకు పంట నష్టం జరిగింది. దాదాపు 10 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేయగా, చివరకు వ్యవసాయశాఖ 2.30 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లినట్టు తేల్చింది. ఆ ఒక్కసారికి మాత్రం ఎకరాకు ప్రభుత్వం రూ. 10 వేల చొప్పున రైతులకు రూ. 230 కోట్లు పరిహారంగా ప్రకటించింది.

ఐదెకరాలోపు రైతులే ఎక్కువ

ఈ ఏడాది వానాకాలం సీజన్ సర్కారు లెక్కల ప్రకారం రైతుబంధు డబ్బులు తీసుకున్న రైతులు 68.99 లక్షలు మంది ఉన్నారు. అందులో ఎకరాలోపున్న రైతులు 22.55 లక్షల మంది కాగా, అత్యధికంగా ఎకరాలోపు రైతులే ఎక్కువగా ఉండటం గమనార్హం. కానీ వారి చేతిలో ఉన్న భూమి కేవలం 12.85 లక్షల ఎకరాలు మాత్రమే. ఇక ఎకరా నుంచి రెండెకరాల వరకున్న రైతులు 16.98 లక్షల మంది ఉంటే, వారి చేతిలో ఉన్న భూమి 25.57 లక్షల ఎకరాలు మాత్రమే. రెండెకరాల నుంచి మూడెకరాలలోపున్న రైతులు 10.89 లక్షల మంది ఉండగా, వారి చేతిలో అత్యధికంగా 26.50 లక్షల ఎకరాల భూమి ఉన్నది. ఇక మూడెకరాల నుంచి నాలుగెకరాలలోపున్న రైతులు 6.64 లక్షల మంది ఉండగా, వారి చేతిలో 22.62 లక్షల ఎకరాలుంది. ఇక నాలుగెకరాల నుంచి ఐదెకరాలలోపున్న రైతులు 5.26 లక్షల మంది ఉన్నారు. వారి చేతిలో 21.04 లక్షల ఎకరాల భూమి ఉంది. మొత్తం ఐదెకరాలోపు భూమి ఉన్న రైతుల సంఖ్య 62.34 లక్షల మంది కాగా, వారి చేతిలో కోటి ఎకరాల భూమి ఉంది. అంటే మొత్తం రైతుబంధు అందుకుంటున్న రైతుల్లో ఐదెకరాలోపు రైతులే 90.36 శాతం ఉండటం గమనార్హం. ఐదెకరాలకు పైబడి ఉన్న రైతుల సంఖ్య కేవలం 6.65 లక్షలే అయినా, వారి చేతిలో మాత్రం ఏకంగా 52 లక్షల ఎకరాల భూమి ఉండటం గమనార్హం. రైతు బంధు కట్టడి చేయడం ద్వారా రూ. 7,800 కోట్లు ఆదా చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

ప్రతిపక్షనేత గది మార్చండి

- స్పీకర్‌కు బీఆర్ఎస్ఎల్పీ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దశాబ్దాలుగా వాడుతున్న ప్రతిపక్ష నాయకుడి ఛాంబర్ మూసేసి, ఒక చిన్నగదిని కేటాయించడంపై బీఆర్ఎస్ శాసనసభాపక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం స్పీకర్ ప్రసాదరావుకు ఆపార్టీ ఎమ్మెల్యేలు వినతిపత్రం సమర్పించారు. 39 మంది సభ్యులున్న ప్రతిపక్షనాయకుడి అవసరార్థం ఆ గది ఏమాత్రం సరిపోదనీ, అందువల్ల పాత ఛాంబర్ యథావిధిగా కేటాయించాలని కోరారు. సాధ్యం కాకుంటే ప్రతిపక్షనాయకుడికి రెండు రెండు గదులతో కూడిన ఛాంబర్, శాసనసభాపక్షం కోసం మరో గదిని మొత్తంగా మూడు గదుల్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

స్వల్పనిధులతో పూర్తయ్యే ప్రాజెక్టులకు ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

రూ. 16 వేల కోట్ల నుంచి రూ. 18 వేలకు పెరిగే అవకాశముందని చెబుతున్నారు.

మళ్లీ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును తిరిగి చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇందులో కొత్తగా చేపట్టే ప్రాజెక్టుల జాబితాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల పథకం చేరింది. ఇక కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పరిస్థితి ఆశాజనంగా లేకపోవడంతో ఆ ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ నివేదిక వచ్చేదాకా ఒక్కపైసా కూడా ఖర్చుపెట్టే అవకాశాల్లేవని స్పష్టమవుతున్నది. ఇక కాళేశ్వరం, సీతారామ వంటి ప్రాజెక్టులను ముట్టుకుంటే భారీగా నిధులు ఖర్చుచేయాలి. ఇక ఇప్పట్లో అవి పూర్తయ్యే పరిస్థితులు లేకపోవడంతో తక్కువ వ్యయంతో తక్కువ వ్యవధిలో అధికంగా ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. రూ.28 వేల కోట్లలో దాదాపు రూ.14600 కోట్లను కాళేశ్వరం కార్పొరేషన్‌కు రుణాల కింద, మరో రూ.3 వేల కోట్లను తెలంగాణ నీటి అభివృద్ధి సంస్థ రుణాలకు పోనూ.... రూ.9 వేల కోట్ల దాకా ప్రాజెక్టుల నిర్మాణానికి వెచ్చించనున్నారు. ప్రాధాన్య జాబితాలో పాలమూరు కూడా ఉండనుంది.

బడ్జెట్లో ప్రతిపాదించిన ప్రాధాన్య ప్రాజెక్టులు, కేటాయింపులు

ప్రాజెక్టు	ఖర్చు (రూ.కోట్లల్లో	మిగిలిన వ్యయం (రూ.కోట్లల్లో)	వచ్చే ఆయకట్టు(ఎకరాల్లో)
పాలమూరు-రంగారెడ్డి	27,553.44	2050	2.80 లక్షలు
ప్రాణహిత-చేవెళ్ల	1806.41	9000.59	2 లక్షలు
ఇందిరమ్మ వరద కాలువ	9848.58	1971	2.02 లక్షల
దేవాదుల ఎత్తిపోతల	13812.28	3687.72	1.91 లక్షలు
కల్వకుర్తి ఎత్తిపోతల పథకం	5503.44	357.47	1.44 లక్షలు
జవహర్ నెట్టెంపాడు	2503.85	43.84	98000
ఎస్ఎల్బీసీ టన్నెల్	8467	4467	1. 27 లక్షలు
రాజీవ్ బీమా	2829.25	8	45000
కొమరంభీం	781.09	101.22	22000
కోయిల్సాగర్	659.51	64.82	12000
చిన్నకాళేశ్వరం	346.63	283.37	45000
చనకా కొరాటా	1042.02	980.93	50000
నారాయణపేట-కొడంగల్	0	2950.50	1.0 లక్షలు

7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు: ఉత్తమ్

2024-25 ఆర్థిక సంవ త్సరంలో 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులను పట్టించుకోలేదు. ఈ దశలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఎస్ఎల్బీసీ టన్నెల్, కొడంగల్- నారాయణపేట వంటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. చిన్న కాళేశ్వరం, చనకా కొరాటా, మొడికుంటవాగు వంటి ప్రాజెక్టులను ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన (పీఎంకేఎస్వై) కింద కేంద్ర సహాయంతో చేపడతాం.

కేటాయింపులు(రూ.కోట్లల్లో)

ఏడాది	బడ్జెట్	వ్యయం	రుణవ్యయం	మొత్తం
2021-22	6,949	9,351	17,459	26,810
2022-23	9,587	6,539	5,198	11,737
(డిసెంబరు వరకే)				
2023-24	ప్రగతిపద్దు, నిర్వహణ పద్దు కింద			26,446.98
2024-25	పగతిపద్దు, నిర్వహణ పద్దు కింద			28,024

శ్వేతపత్రం తయారీలో సర్కారు నిమగ్నం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ నీటిపారుదల,ఆయకట్టు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్(జనరల్), కాళేశ్వరం ఈఎన్సీ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ మరింత ఆలస్యం కానుంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీరికలేకుండా ఉంది. ఇప్పటికే ఎవరిని నియమించాలనే విషయంలో చర్చలు జరిపినప్పటికి తుది నిర్ణయానికి రాలేదు. శనివారం అసెంబ్లీలో మంత్రి, సాగునీటి శాఖ అధికారుల మధ్య చర్చలు జరిగాయి. బడ్జెట్ నేపథ్యంలో సీఎంతోపాటు ఇతర మంత్రులు బీజీగా ఉన్నారు. అలాగే సోమవారం కృష్ణాజలాలు, కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత పద్దుపై శ్వేతపత్రం ప్రవేశపెట్టనున్నారు. దీనిపై చర్చ జరగనుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రాజెక్టుల అప్పగింత అంశంపై విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ఈనెల 13న ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, మీడియాను ప్రభుత్వం తీసుకెళుతున్నది. అదే రోజు నల్లగొండలో బీఆర్ఎస్ ప్రాజెక్టుల అప్పగింతపై ఆందోళనకు దిగుతున్నది. అధికార, ప్రతిపక్షాలు పోటాపోటీగా కార్యక్రమాలు చేపడుతుండటంతో సాగునీటిపారుదల శాఖకు చెందిన రెండు ఈఎన్సీల పో స్టులు భర్తీచేయడానికి కొంత సమయం పట్టే అవకాశాలు లేకపోలేదు. గత రెండురోజులుగా దీనిపై చర్చలు జరుగుతున్నప్పటికీ ఇతమిద్దంగా నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు ఇచ్చే విషయంలో ఆలస్యమవుతున్నది.

ఈఎన్సీల ఎంపిక మరింత ఆలస్యం ?

బ్యాంకులను నిర్వీర్యం చేసే కుట్ర

- హోల్‌సేల్ అమ్మకానికి ప్రభుత్వరంగ సంస్థలు
- సేల్స్‌మెన్‌గా నిర్మలాసీతారామన్ : అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఎన్.శంకర్



నవతెలంగాణ- అంబర్‌పేట

ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఏఐబీఈఏ జాతీయ ఉపాధ్యక్షులు, అఖిల భారత యూనియన్ బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.శంకర్ అన్నారు. హైదరాబాద్ కాచిగూడలోని మ్యడం అంజయ్య హాల్‌లో శనివారం యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రథమ సంయుక్త ప్రాంతీయ ద్వివార్షిక మహాసభ ఏఐయుబిఈఏ కార్యనిర్వాహక అధ్యక్షులు టి.రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభను ఎస్.శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అవుతోందన్నారు. లాభాల్లో ఉన్న బ్యాంకులతోపాటు దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం హోల్‌సేల్‌గా అమ్మకానికి పెట్టిందని, వీటికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సేల్స్‌మెన్‌గా పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. "ఒక ప్రభుత్వ రంగ సంస్థ కొంటె మరొకటి ఉచితంగా ఇస్తాం" అని ఆఫర్ ప్రకటించినా ఆశ్చర్యపోనక్కరలేదని అన్నారు. వంద శాతం ప్రజా పెట్టుబడితో లాభాల్లో నడుస్తున్న ఎల్ఐసీని ప్రయివేటీకరణ చేయడం దారుణమన్నారు.

ప్రభుత్వరంగ బ్యాంకింగ్‌ను బలహీనపరచడానికి కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల విలీన ప్రక్రియ చేపట్టిందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఐదు అసోసియేట్ బ్యాంకుల విలీనం తర్వాత, దాదాపు 1,000 శాఖలు మూతపడ్డాయని, బ్యాంక్ ఆఫ్ బరోడాలో దేనా బ్యాంక్, విజయా బ్యాంక్ విలీనంతో 800 శాఖలు మూతపడ్డాయని వివరించారు. ప్రత్యేకించి గ్రామీణ భారతదేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ అందుబాటులో లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటీకరణ వల్ల కార్మికుల ఉద్యోగ భద్రత తుడిచిపెట్టుకుపోగా, నిరుద్యోగ విపత్తు పెరిగిపోయిందన్నారు.

కె.భాస్కర్‌రావు మాట్లాడుతూ.. ఆధునిక బ్యాంకింగ్ వ్యవస్థ అత్యంత డైనమిక్, సవాలుతో కూడుకున్నదన్నారు. బ్యాంకింగ్ సిబ్బంది సాంకేతికత, నైపుణ్యం, జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మహాసభలో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ జోన్ మేనేజర్ కె.భాస్కర్‌రావు, యూబీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్, హైదరాబాద్ జోన్ ఏ.రవి కుమార్, యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ హెడ్స్ ఎన్. శ్రీనివాస్ రావు, యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.రాజగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి కె.రాజేందర్, ఉపాధ్యక్షులు సి.మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల్లో పేదలకు పొజిషన్ చూపాలి

రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డిని కలిసిన జగ్గారెడ్డి

- వెంటనే ఇవ్వాలని కలెక్టర్‌కు చెప్పిన మంత్రి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని అలియా బాద్, సదాశివపేట మండలం లోని సిద్దాపూర్‌లోని ప్రభుత్వ భూముల్లో పేదలకు గతంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలకు పొజిషన్ చూపాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి మంత్రిని కోరారు. శనివారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గాంధీ భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పేదల ఇండ్ల స్థలాల సమస్య గురించి చర్చించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా అలియాబాద్‌లోని ప్రభుత్వ భూమిలో 4 వేల మంది పేదల్ని గుర్తించి ఇండ్ల స్థలాలు కేటాయించి లేఅవుట్ చేసి పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్టు మంత్రి దృష్టికి తెచ్చారు. అదే విధంగా సదాశివపేట మండలంలోని సిద్దాపూర్‌లో కూడా 5 వేల మందికి ఇండ్ల స్థలాలిచ్చామని గుర్తు చేశారు. పేదలకు పంపిణీ చేసిన భూమి అలాగే ఉన్నప్పటికీ బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో వారికి పొజిషన్ చూపలేదని తెలిపారు. పైగా పేదలు గుడిసెలు వేసుకుంటే వాటిని గత ప్రభుత్వం తొలగించిందన్నారు. దీంతో ఇండ్ల స్థలాలున్నప్పటికీ పేద ప్రజలు ఇండ్లు కట్టుకోలేకపోతున్నారని గుర్తు చేశారు. రెవెన్యూ మంత్రిగా జోక్యం చేసుకుని వెంటనే పేదలకు ఇండ్ల స్థలాల్లో పొజిషన్ చూపాలని కోరారు. జగ్గారెడ్డి ఇచ్చిన వినతి పత్రాని పరిశీలించి సానుకూలంగా స్పందించిన రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోన్ చేసి మాట్లాడారు. వెంటనే పేదలకు పొజిషన్ ఇవ్వాలని ఆదేశించారు.

నాడు ఏతులు...నేడు నీతులు? :హరీశ్‌రావుపై జగ్గారెడ్డి ఆగ్రహం

బీఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అధికారంలోకి ఉన్న కాలంలో ఏతులు మాట్లాడే వారనీ, ప్రతిపక్షంలో ఉండి ఇప్పుడు నీతులు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. ఆయన పెద్ద డ్రామా ఆర్టిస్టు అని విమర్శించారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదల శాఖపై సమీక్షలు నిర్వహిస్తుంటే, హరీశ్‌కు నిద్ర పట్టడంలేదన్నారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2018 ఎన్నికల్లో గెలిస్తే సీఎం అయ్యేందుకు హరీశ్‌రావు రూ5వేల కోట్లు సిద్ధం చేసుకున్నారని ఆరోపించారు. తన వద్ద ఆ సమాచారం ఉందన్నారు. ఆ డబ్బు ఎక్కడ దాచిపెట్టారో బయటపెట్టాలంటూ సీఎంకు లేఖ రాయనున్నట్టు తెలిపారు.

నేడు సీఎల్పీ భేటీ

- రేపు ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల
- ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహం ఖరారు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నీటిపారుదల ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలో కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) ప్రత్యేకంగా భేటీ కానుంది. ఆదివారం సాయంత్రం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎల్పీ నేత, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. నీటిపారుదల ప్రాజెక్టుల్లో అవినీతి, కాళేశ్వరం పిల్లర్ల కుంగుబాటు, దానిపై విచారణ, పెండింగ్ ప్రాజెక్టుల పరిస్థితులు తదితరాలపై చర్చించనున్నారు. నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా సభ్యులు అప్రమత్తంగా ఉండేందుకు వీలుగా రేవంత్ దిశా నిర్దేశం చేయనున్నారు. శ్వేతపత్రం విడుదల నేపథ్యంలో బీఆర్ఎస్ దాడిని తిప్పికొట్టాలని, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచిస్తారు. ప్రతి సభ్యుడు అప్రమత్తంగా ఉంటూ బీఆర్ఎస్ పదేండ్ల పాలనా వైఫల్యాలను బలంగా నిలదీయాలని రేవంత్ సూచించనున్నారు.

ఏసీబీకి చిక్కిన ఏఈ



- కాంట్రాక్టర్ నుంచి రూ.50వేల లంచం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ నుంచి రూ.50 వేలు లంచం తీసుకుంటూ మున్సిపల్ ఏఈ పృధ్వి శనివారం అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. చేసిన పనులకు బిల్లుల కోసం కాంట్రాక్టర్ మున్సిపల్ ఏఈని సంప్రదించారు. బిల్లు పాసు కావాలంటే రూ.50 వేల లంచం డిమాండ్ చేశారు. దాంతో ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు సంప్రదించారు. వారి సూచన మేరకు కాంట్రాక్టర్ ఏఈకి రూ.50వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

బడ్జెట్ లో దళితులకు దగా..

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో దళితులకు అన్యాయం జరిగిందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 15 శాతం ఉన్న దళితులకు రూ.2.75 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.40 వేల కోట్లు కేటాయించాలని తెలిపారు. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం రూ.21 వేల కోట్లు మాత్రమే కేటాయించారని పేర్కొన్నారు. . అంబేద్కర్ భరోసా పథకం పై సర్కారుకు స్పష్టత లేదని విమర్శించారు.

మెడికల్ అండ్ హెల్త్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బి.రత్నం రాజు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేగల్లు పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్ బి రత్నంరాజును నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షు రాలు రామలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా రత్నం రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజాత రాథోడ్, కోశాధికారి గోవింద్ నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎమ్ ఎస్ మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ , కవితలకు కతజ్ఞతలు తెలిపారు. వైద్య శాఖలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం

అర్హులైనవారు ఉచిత విద్యుత్‌కు అప్లై చేసుకోండి

- డిప్యూటీ ఏఈ సంతోష్ కుమార్



నవతెలంగాణ- అంబర్‌పేట

అరులైన వారందరూ ఉచిత విద్యుత్‌కు దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ ఏఈ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కావాల్సిన డాక్యుమెంట్లు.. ప్రజాపాలనలో ఇచ్చిన రశీదు, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ అటాచ్ చేసి ఇవ్వాలని తెలిపారు ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గోల్నాక డివిజన్ పరిధిలోని గంగ నగర్‌లో డి మార్ట్ ఎదురుగా ఉన్న కమ్యూనిటీ హాల్లో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నర్సింగ్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

భారతమాత ముద్దుబిడ్డలకు భారతరత్న ప్రకటనలపై హర్షం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు, రైతు బాంధవుడు చరణ్ సింగ్, ప్రముఖ రాజకీయ వేత్త ఎల్.కె.అద్వానీ, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌లకు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' అవార్డులు ప్రకటించడం పట్ల భారత జాతీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లారి వెంకట రాజేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.దేశాభివద్ధిలో విశేషమైన సేవలు అందించిన ఈ ప్రముఖులకు ప్రధాని నరేంద్రమోడీ 'భారతరత్న' అవార్డులు ప్రకటించడం పట్ల యావత్ దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణకు చెందిన పి.వి.నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం తెలుగు ప్రజలకు గర్వంగా ఉందన్నారు.రాజకీయ కార్యకర్త స్థాయి నుంచి ప్రధాన మంత్రి స్థాయికి ఎదిగిన పివి గొప్ప రాజనీతిజ్ఞుడని, బహుభాషాకోవిధుడని, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని, చరణ్ సింగ్ రైతుల పక్షపాతిగా పని చేసి రైతు బాంధవుడుగా ఖ్యాతి గడించారని, యావత్ భారత్ గర్వించదగ్గ వ్యక్తి అని ఆయన కొనియాడారు.ఈ ప్రముఖులను గుర్తించి భారతరత్న ప్రకటించిన మోడీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవికుమార్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ అడిషనల్ సీపీ ఆదేశాల మేరకు అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. టూ వీలర్ బుల్లెట్ వాహనాలకు అధిక శబ్దాలు వినిపించే సైలెన్సర్లను బిగించి రోడ్డుపై వెళ్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్న పలు వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ఫైన్ విధించారు. అనంతరం వాహనదారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. టూవీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీల్ వాహనాదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇటికాల చైతన్య లక్ష్మికి డాక్టరేట్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇటికాల చైతన్య లక్ష్మి హిందీ విభాగంలో 'విభూతి నారాయణ్ కే కథా సాహిత్య మే యుగ్ బోద్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్‌ను ప్రకటించింది.డాక్టర్ అవినాశ్ జైస్వాల్ ఆధ్వర్యంలో ఆమె పరిశోధనలు చేశారు.చైతన్య లక్ష్మి టీ-జేఏసీ (తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ) చైర్మన్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం కుమార్తె. ఉస్మానియా విశ్వవిద్యాలయం, నిజాం కళాశాలలో ఏకనామిక్స్ డిపార్ట్మెంట్ లో పురుషోత్తం ప్రొఫెసర్ గా కొనసాగుతున్నారు.



బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-ముషీరాబాద్

మోహన్ నగర్ జాతీయ దళిత సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కొండ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్ లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి నర్సింగ్ రావు, చిలుక ఎల్లయ్య, మాజీ చైర్మన్ నర్సింగ్ రావు, గజ్జెల రాజశేఖర్,భాషపాక శ్రీనివాస్, వినోద్, అల్వాల సురేష్, మేడ్చల్ మహేష్, జార్జ్,శ్రీకాంత్, పింటూ, సత్యనారాయణ బాబు, భాస్కర్ నేత, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

యువ ఫోటో జర్నలిస్ట్ రాజేష్ ఆకస్మిక మృతి బాధాకరం

- రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

యువ ఫోటో జర్నలిస్ట్ నర్రా రాజేష్ (41) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరం అని రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అనుమళ్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వత్తిలో నిబద్ధత కలిగిన నర్రా రాజేష్ హఠాన్మరణాన్ని ఫోటో జర్నలిస్టులు జీర్ణించుకోలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాల చిత్రాలను తన కెమెరాలో బంధించాడని, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యాదయ్య ఆత్మాహుతి ఘటన ఫోటోలు నర్రా రాజేష్ ఒక్కడే తీసి ప్రపంచానికి తెలియజేశాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నాలుగు పదుల వయస్సులోనే హుందాగా ఉండే రాజేష్ మనకు దూరం కావడం తీరని లోటు అని, రాజేష్ మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

- బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు

నవతెలంగాణ-అంబర్‌పేట

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ సామాన్యులకు తీవ్ర నిరాశ కలిగించిందని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు అన్నారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి గౌతమ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ అంబర్ పేట అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజ్, నల్లకుంట కార్పొరేటర్ అమత, కన్నె రమేష్ యాదవ్, చుక్క జగన్, ఆర్ కష్ణ ముదిరాజ్, భాస్కర్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కేంద్రంగా మూడు జోన్లు

- రాష్ట్ర బడ్జెట్‌లో గ్రేటర్ హైదరాబాద్‌కు పెద్దపీట
- మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు
- రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పెద్దపీట వేశారు. ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర అభ్యున్నతికి అవసరమైన ఆర్థిక వనరులను అందించే గుండె కాయ లాంటి హైదరాబాద్ శాంతి భద్రతపరిరక్షణతోపాటు అన్ని రంగాలల్లో మరింత అభివృద్ధి కానుంది. రక్షణ రంగం సంస్థలు, ఫార్మా పరిశ్రమలు, ఐటీ పరిశ్రమల వంటి మౌలిక పరిశ్రమలు గ్రేటర్ హైదరాబాద్‌లో నెలకొల్పనున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, వైద్యసేవలు మరింత విస్తరించేందుకు నీమ్స్ వైద్యశాల విస్తరణ, పాతబస్తీలోని చారిత్రాత్మక ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణంతోపాటు మెట్రోరైలు విస్తరిస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం మొదలుకొని ఓఆర్‌ఆర్ వరకు, తాగునీటి అవసరాల కోసం మంజీరా, కృష్ణా, గోదావరి జలాలు సరఫరా చేయనున్నారు. ఇంతటి ఘనమైన నగరాన్ని మరింత విస్తరిస్తే లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ప్రపంచ దేశాలు నగరం వైపే...

గ్రేటర్ హైదరాబాద్‌లోని ఐటీ పరిశ్రమలు రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నాయి. ఇప్పటికే ఐటీ పరిశ్రమలతో హైదరాబాద్ కిటకిటలాడుతోంది. శివారు ప్రాంతాలకు సైతం మరింత విస్తరిస్తే ప్రపంచ దేశాలు నగరం వైపే చూసే అవకాశాలున్నాయి. ఇక నగరంలో ఐటీ రంగంలో తిరుగులేని శక్తిగా మారుతుంది. ఇదిలావుండగా హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా అభివృద్ధి చేస్తామని చెప్పడంతో నగరవాసుల్లో మరింత ఉత్సాహం నిండింది. ఓఆర్‌ఆర్ లోపల అర్బన్ జోన్‌గా, ఓఆర్‌ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య పెరి అర్బన్ జోన్, ఆర్ఆర్ఆర్ అవతలి ప్రాంతాన్ని గ్రామీణ జోన్‌గా ఏర్పాటు చేయడంతో నగరంతోపాటు శివారు ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందనున్నాయి. ఇప్పటికే మూసీని అందమైన హారంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి పదేపదే ప్రస్తావన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లతో ప్రతిపాదించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు ప్రాజెక్టులో భాగంగా పాద చారుల జోన్లు, పీపుల్స్ ప్లాజాలు, ఓల్డ్ సిటీలోని హెరిటేజ్ జోన్లు, హాకర్స్ జోన్లు, చిల్డ్రన్స్ థీమ్స్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు అభివృద్ధి చేయనున్నారు. మూసీ నది, నదీ తీరాన్ని ఒక ప్రణాళికతో అద్భుతంగా తీర్చిదిద్దడంతో నగర వాసుల ఎన్నోఎండ్ల కల నిజం కానుంది. సాంస్కృతిక కట్టడాలతో మూసీ అందంగా తయారు కానుంది. భవిష్యత్తులో చార్మినార్, హైటెక్‌సిటీ, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి పర్యాటక స్థలాలతో పోటీపడడంలో ఎలాంటి సందేహం లేదు. దాంతో మూసీ పరివాహక ప్రాంతాలు ఉపాధికల్పనా జోన్‌గా మారుతుంది.

ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలనకు ఐక్యంగా కృషి చేద్దాం

- జై భీమ్ నవయువక సంఘం నాయకులు
- హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుముఖ పోటీలు



నవతెలంగాణ - ధూల్ పేట్

మట్టిలో కలిసిపోని ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల క్యాన్సర్, ఇతర అనర్థాలు చాలా ఉన్నాయని గోడెకి కబర్ హరి నగర్ బస్తీ, జై భీమ్ నవాయువక సంఘం అధ్యక్షులు లక్ష్మినారాయణ, కోశాధికారి బాబురావు లు అన్నారు. ఆ బస్తీ కమిటి హాల్‌లో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరమ్, హైదరాబాద్ జిందాబాద్ సంస్థలు సంయుక్తంగా ఈ ప్రాంతంలోని పాఠశాలల విద్యార్థులకు 'ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలిద్దాం' అనే అంశం పై వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. వీటిని వారు ప్రారంభిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా సంస్థ సమన్వయకర్త పి.నాగేశ్వర్ ప్లాస్టిక్ వ్యర్థాలపై ప్రజల్లో ,తల్లిదండ్రుల్లో అవగాహన తెచ్చేలా కషిచేస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ నెల 11వ తేదీన(నేడు) సాయంత్రం 5 గంటలకు రవీంద్ర భారతి లో జరుగనున్న కల్చరల్ ఫెస్టివల్ (సాంస్కతిక సంబరాలు)కు విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. విజేతలైన విద్యార్థులకు ఆ వేదిక లో బహుమతులు ఇవ్వానున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్, నవనీత, రాఘవ్, సారిక తదితరులు పాల్గొన్నారు

నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

బీఆర్ఎస్ నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం నియోజకవర్గ కార్యకర్తల అత్యవసర సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈనెల 13న నల్గొండలో జరిగే మహాధర్నా, బహిరంగ సభను విజయ వంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే 17వ తేదీన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జై సింహ, డివిజన్ అధ్యక్షులు ఎం రాకేష్ కుమార్, వై శ్రీనివాస్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్, కొండ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శులు ఆకుల అరుణ్ కుమార్, శంకర్ ముదిరాజ్, కడప సురేందర్, సాయికుమార్, శ్రీకాంత్, మీడియా ఇంచార్జ్ ముచ్చాకుర్తి ప్రభాకర్, డేవిడ్ రాజ్, మాధవి, రూప, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

బస్సుల కొనుగోలును ఆచరణలో చూపించిన ప్రభుత్వం

- టీఎంయూ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి

నవతెలంగాణ -సిటీబ్యూరో

బడ్జెట్ సందర్భంగా వంద కొత్త బస్సులను ప్రారంభించడం చాలా సంతోషదాయకమని, సంస్థ అభివృద్ధికి బలమైన బస్సుల కొనుగోలును ఆచరణలో చూపించిన ప్రభుత్వం పట్ల కార్మికులు, ఉద్యోగులు అందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం. థామస్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఉప ముఖ్య మంత్రి , ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ.535 కోట్ల రూపాయలను సంస్థకు అందజేయడం ద్వారా సంస్థ అభివృద్ధి పట్ల ప్రభుత్వ అంకిత భావాన్ని కార్మికులు ఎంతగానో హర్షిస్తున్నారనీ ఆయన తెలిపారు. 2013 వేతన సవరణ బకాయిల బాండ్ మొత్తాలను కార్మికులకు వెంటనే చెల్లించడం కోసం రూ.280 కోట్లు నిధుల విడుదల చేయడం చాలా సంతోషించదగిన విషయమన్నారు. అలాగే కార్మికులు వేతన సవరణతో ప్రభుత్వ విలీనం గురించి.. యూనియన్‌ల పునరుద్ధరణ గురించి తప్పక ప్రకటన వస్తుందని ఉత్కంఠగా ఎదురు చూసి నిరాశ చెందారనీ చెప్పారు. ఇప్పటికే గత ప్రభుత్వం సుదీర్ఘకాలంగా యూనియన్‌లను పక్కన పెట్టి కార్మికుల కష్టాలు చెప్పుకోవడానికి అసలు దారిలేకుండా చేసిందని ప్రభుత్వ పెద్దలకు విన్నవించామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పక ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటారని ఆశించినట్టు ఆయన తెలిపారు. సాధ్యమైనంత తొందరలో వేతన సవరణతో విలీన ప్రక్రియ, యూనియన్‌ల పునరుద్ధరణ చేపట్టి ఆర్టీసీ కార్మికులకు మనోధైర్యం కలిగించాలని థామస్ రెడ్డి కోరారు. టీఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏఆర్. రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్ జీపీఆర్ రెడ్డి, బోయపల్లి యాదయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

బీసీలకు అధిక నిధుల కేటాయించారంటూ హర్షం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అసెంబ్లీలో ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు అధిక నిధులను కేటాయించడం పట్ల తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేశారు. శనివారం గాంధీభవన్ లో తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలకు 8,000 కోట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం శుభ సూచికమని వారన్నారు. ఫెడరేషన్ల వారిగా బడ్జెట్‌ను కేటాయించి నిధులను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎంబీసీలకు ప్రస్తుత బడ్జెట్ లోనే రూ. 1000 కోట్లు నిధులను విడుదల చేసి వారి అభివృద్ధికి కషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్, రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, రాష్ట్ర సహాయ కోశాధికారి చుక్కల శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి రాణా నగేష్ సింగ్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ సంగ వీరప్ప, రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి బాయమ్మ, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దుర్గ ప్రసాద్ నాయి, రాష్ట్ర కమిటీ సభ్యులు హరి తిలక్సింగ్ కాచి, మహిళా కమిటీ సభ్యురాలు లలిత తదితర నాయకులు ఉన్నారు.

పెండింగ్‌లో పనులను పూర్తి చేయండి.

- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్.



నవతెలంగాణ - ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అభివద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ఆదేశించారు. శనివారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ గీత, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలిమ్ తో కార్పొరేటర్ కార్యాలయంలో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న, మంజూరై మొదలు కానీ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సమీక్షలో బీజేవైఎం నగర పూర్వ అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యలుంటే ఫోన్‌ద్వారా చెప్పొచ్చు...


- ప్రతి సోమవారం ప్రజావాణి
- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతీ సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రజావాణి సందర్భంగా ప్రజల సమస్యలను తెలియజేసేందుకు ఉదయం 10:30 గంటల నుంచి 11:30 వరకు ఫోన్ ఇన్ ప్రోగ్రాం నిర్వహిస్తామని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. నగర ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు 040-23222182 నంబర్‌కు ఫోన్‌చేయాలన్నారు. ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నేరుగా దరఖాస్తులను ఇవ్వొచ్చన్నారు. సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా జరుగుతుంది.

మునిందర్ మరణం పట్ల సీపీఐ(ఎం) దిగ్భ్రాంతి

నవతెలంగాణ -ధూల్‌పేట్



సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన జీయగూడ మాజీ కార్పొరేటర్ ఏ.మునిందర్ అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన మరణ వార్త తెలియగానే పార్టీ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్ నేతృత్వంలో సీపీఐ(ఎం) ప్రతినిధి బందం ఆయన ఇంటికి వెళ్ళి ఆయన పార్థివ దేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జియాగుడ ప్రజల మనసుల్లో చిరకాలం గుర్తుండే ప్రజా నాయకుడు మునిందర్ అని పేర్కొన్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించే నిరాడంబరుడు అని కొనియాడారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన ప్రతినిధి బందం లో స్థానిక నాయకులు చుక్క.నర్సింహ, అత్తాపూర్ రాజేష్, డి.సాంబయ్య తదితరులు పాల్గన్నారు.



మహాగతే ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం శనివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా మహాభారత అన్ రావేల్డ్ 2 బుక్ ను మహాగతే ఫౌండేషన్ గురువు శ్రీత మహాగత ఆవిష్కరించారు. మహాభారతంలో ఉన్న పర్వాలు జనాలకు సులువుగా అర్థం కావడానికి విపులీకరించి రాసిన పుస్తకం అని నిర్వాహకులు తెలిపారు. ఈ మహాభారతం లో ఉన్న పర్వలను వివరించారు. మహాగతే ఫౌండేషన్ హైదరాబాద్ రేంజ్ సెక్రటరీ సాయి కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వార అనాథ పిల్లలను , వృద్ధులను చేరదీసి ఆశ్రమంలో చోటు కల్పిస్తున్నట్టు తెలిపారు. గత 8 ఏండ్ల నుంచి తమ సంస్థ ద్వారా సామాజిక సేవలు చేస్తున్నట్టు వివరించారు. మహాగతే ఫౌండేషన్ కన్వీనర్ పవన్ వల్లూరి, సంధ్య వల్లూరి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ - ముషీరాబాద్

'విద్యారంగాన్ని నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్'

'విద్యా రంగానికి కేటాయించిన నిధులు సరిపోవు'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యకు 7.75 శాతం నిధులు మాత్రమే ఇవ్వ డం సరికాదని ఈ నిధులు ఏ మాత్రం సరిపోవని ఇంకా పెంచాల్సిన అవసరం ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. వాస్తవానికి బడ్జెట్ లో విద్యా రంగానికి 30 శాతం నిధులు ఇవ్వాలని, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో 15 శాతం నిధులు విద్యకు కేటాయిస్తామని చెప్పారన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో 15 శాతం అయిన ఇస్తే బాగుండేదని విద్యకు నిధుల కేటాయింపుపై పునరాలోచన చేసి సవరించి 15 శాతం ఇవ్వాలని కోరారు. గత బీఆర్ఎస్ పాలన వల్ల రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని, బడ్జెట్‌లో యూనివర్సిటీలకు మౌలిక సదుపాయాల కోసం కేటాయించిన రూ.500 కోట్లు ఏ మేరకు సరిపడవని ప్రతి యూనివర్సిటీకి రూ.300 కోట్ల నుండి రూ.1,000 కోట్ల నిధులు కేటాయించి, ఉన్నత విద్య ప్రమాణాల పెంపునకు కషి చేయాలని, కొత్తగా గురుకుల భవనాలు నిర్మాణం కాకుండా అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాల నిర్మాణానికి కషి చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రూ.5,500 కోట్లు వెంటనే విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేసి, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై 'జాబ్ క్యాలెండర్' విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగులకు అండగా ఉండి వారి సంక్షేమానికి కషి చేయాలని వారు డిమాండ్ చేశారు.

'ప్రతిపాదనలు సవరించి అధిక నిధులు కేటాయించండి'

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యారంగాన్ని రాష్ట్ర బడ్జెట్ నిరాశపరిచిందని, ప్రతిపాదనలు సవరించి అధిక నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో విద్యా రంగం బలోపేతం కొరకు ఆశించినంతగా నిధులు కేటాయించకుండా కేవలం (21,389 కోట్లు) 7.75 శాతం నిధులు కేటాయించి నిరాశపరిచిందన్నారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేటాయించినటువంటి రూ. 500 కోట్లు కనీస సౌకర్యాలకు కూడా సరిపోవన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రియం బర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు పడు తున్నా, బడ్జెట్‌లో వాటి ప్రస్తావన చేయలేదన్నారు. తక్షణమే బడ్జెట్ ప్రతిపా దన లకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జె ట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులు నిరసనలకు ప్రభుత్వం గురి కావల్సి ఉంటుందని హెచ్చరించారు.

'అరకొర నిధులు కేటాయించడం సరికాదు'

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి మహేష్, శ్రీకాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది కాని రూ. 31,389 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. మొత్తం 2,75,891 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో ఇది కేవలం 11.3 శాతం నిధులు మాత్రమేనన్నారు. ఎప్పటినుండో విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు విద్యారంగం బాగుపడా లంటే కనీసం విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని కోరుతున్నారని చెప్పారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని స్పష్టంగా అర్థమవు తోందన్నారు. ఇప్పటికే దాదాపు రూ. 6500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో కనీస సదుపాయాలు లేవన్నారు. బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ.28.20లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిలు శనివారం శంకుస్థాపన చేశారు. ఓల్డ్ మల్లాపూర్‌లోని మున్సిపల్ గ్రౌండ్ కోసం చైన్‌లింక్ ఫెన్సింగ్, ఇతర పనులకు రూ. 13.20 లక్షలు, గ్రీన్ హిల్స్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ ఈఈ హరిలాల్, డీఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు విక్షపతి, రామారావు, స్థానిక వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీ.వీ చిత్రపటానికి నివాళి



నతెలంగాణ-కాప్రా

మాజీ ప్రధాని పీ.వీ. నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించడంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎస్.వినయ్ ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట పీ.వీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగు వారిలో ప్రధాని అయిన ఘనత పీవీకి దక్కిందన్నారు. ఆయన ప్రధాని కావడం తెలుగు జాతికే గర్వకారణం అన్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.కృష్ణ నాయక్, బి.లక్ష్మి. ఆర్.మల్లేశ్ , టీ. నాగాలింగం, జి.శోభ, ప్రకాష్, శివరాజ్, రజిత, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ నిమ్మగళ్ల నరేష్ ఆర్థికంగా నష్టపోయి మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో ఆటోలకు గిరాకి లేక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి నరేష్ మృతిచెందాడని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా అసెంబ్లీలో నిరసన తెలుపుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఆటో యూనియన్ లీడర్ మారన్న, విజయ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా థామస్ ఆల్వా ఎడిసన్ జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిషన్ జయంతిని ఏఎస్‌రావు నగర్ భాష్యం స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ముందుగా థామస్ ఆల్వా ఎడిషన్ చిత్రపటానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు, శివరామకృష్ణలు పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ అమర్ మాట్లాడుతూ.. థామస్ ఆల్వా ఎడిషన్ విద్యుత్ బల్బును కనుగొన్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు థామస్ ఆల్వా ఎడిషన్ జీవిత విశేషాలను వివరించారు. గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. థామస్ ఆల్వా ఎడిషన్ విద్యార్థి దశలో మొద్దు విద్యార్థిగా ఉండేవాడని అన్నారు. అయినా ఆయనలో ఉన్న జిజ్ఞాస, ప్రశ్నించే తత్వం ముందుకు నడిపించిందన్నారు. చదువు మనిషికి విషయ పరిజ్ఞానాన్ని బోధించేదిగా ఉంటదని తెలిపారు. శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశీలన జ్ఞానంతో మనిషి ముందుకు సాగాలని చెప్పారు. కరెంటు బల్బుతో పాటు కదిలే బొమ్మల వీడియోలు, ఆడియోలు వచ్చాయంటే ఆయన పరిశోధనల ఫలితమేనని గుర్తు చేశారు. ఆయన పరిశోధనలపై అమెరికాలో 1093 పేటెంట్ హక్కులు సాధించారని పేర్కొన్నారు. భాష్యం విద్యార్థులు ప్రశ్నించే తత్వంతో భవిష్యత్తులో అనేక పరిశోధనలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన శివరామకృష్ణ అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ అమర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి



- ఘట్‌కేసర్ సీఐ గోవర్ధన గిరి

నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఘట్‌కేసర్ సీఐ గోవర్ధనగిరి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో ఉన్న సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, పాలిటెక్నిక్ కళాశాల వార్షిక స్పోర్ట్స్ మీట్ 2కే24 అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో విజయం సాధించడానికి ముందస్తు సాధన ఎంతో అవసరం అన్నారు. పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని వివరించారు. ఎంచుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మెన్ ఏవీ. రమణారెడ్డి, సెక్రటరీ రాజేంద్ర కృష్ణ, కళాశాల డైరెక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెర్ అశోక్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుషాయిగూడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

మల్కాజిగిరి నియోజకవర్గలోని కుషాయిగూడ వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో గల క్రికెట్ గ్రౌండ్‌లో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ నాయకులు మల్క కొమరయ్య 40 టీం లతో క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ..నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పోర్ట్స్‌పై అధిక బడ్జెట్ కేటాయించి యువతను ప్రోత్సహిస్తుం దన్నారు. నేషనల్ గేమ్స్, ఒలంపిక్స్ గేమ్స్‌లలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రపంచంలో స్పోర్ట్స్‌లో నెంబర్ వన్‌గా నిలిపేం దుకు కోచింగ్ ఇస్తుందన్నారు. ఒలంపిక్స్ గేమ్స్ మన దేశంలో నిర్వహించేం దుకు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కుత్బుల్లాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్, బొల్లారంలో ఫుట్‌బాల్ టోర్నమెంటు, కుషాయిగూడలో క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించామని పేర్కొన్నారు. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నాథం, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు చెల్లా ప్రభాకర్, ఐటీ సెల్ కన్వీనర్ పవన్ కుమార్, చర్లపల్లి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ కాంత్, బజరంగ్‌దళ్ జిల్లా నాయకులు సుమంత్ , సాకేత్ అరుణ్ పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

- యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు
- టీఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, రాచకొండ సీపీ సుధీర్ బాబు
- మాదకద్రవ్యాల నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జవహర్‌నగర్

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని టీఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, రాచకొండ సీపీ సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ మహంతిలు అన్నారు. శనివారం జవహర్ నగర్ బిట్స్ పిలాని క్యాంపస్‌లో యాంటీ డ్రగ్స్‌పై రాచకొండ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వాడకం అనేక అనర్థాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. పోలీసులు మదక ద్రవ్యాల నిర్మూలనకు అనేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు పీడీ చట్టాలు ప్రయోగిస్తున్నామని చెప్పారు. రాచకొండలో గత ఏడాది 12 మందిపై పీడీ చట్టాలు ప్రయోగించి రూ.5 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు పట్టుకున్నామన్నారు. అమెరికా వంటి దేశాల్లో 1980 కాలంలోనే విద్యార్థులకు మత్తు పదార్థాల వాడితే వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించడం ప్రారంభమైందని గుర్తు చేశారు. కళాశాలలో మదకద్రవ్యాల నిరోధకంపై కొత్త మార్గదర్శకాల బ్రోచర్‌తో పాటు మదకద్రవ్యాల నిర్మూలనపై పోస్టర్ విడుదల చేశారు. విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల వాడకం ఎంత ప్రమాదకరమో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ కౌన్సిలేట్ అధికారి ఎర్న్ ఫిషర్, జవహర్ నగర్ సీఐ సీతారాం, డీఐ శ్రీనివాస్, రాములు, ఎస్సైలు అనీల్ యాదవ్, అనీల్ కుమార్, వేణు, పోలీస్ సిబ్బంది, బిట్స్ పిలాని క్యాంపస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో యువత, తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి నిధులు సరిపోవు

- కాంగ్రెస్ ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యకు 7.75శాతం నిధులు మాత్రమే ఇవ్వడం సరికాదని, ఈ నిధులు సరిపోవని, ఇంకా పెంచాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్, అధ్యక్షుడు చిన్నా అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో 15 శాతం నిధులు విద్యకు కేటాయిస్తామని చెప్పారని గుర్తు చేశారు. కనీసం ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో 15శాతం అయినా కేటాయిస్తే బాగుండేదని, విద్యకు నిధుల కేటాయింపుపై పునరాలోచన చేయాలన్నారు. బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల కోసం కేటాయించిన రూ.500 కోట్లు ఏ మేరకు సరిపోవని, ప్రతి యూనివర్సిటీకి రూ.300 కోట్ల నుంచి రూ.1000 కోట్ల నిధులు కేటాయించి ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలన్నారు. గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, సంక్షేమ హాస్టల్స్‌కు కూడా సొంత భవనాల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు రూ.5500 కోట్లు విడుదల చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేసి, విద్యారంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కై జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, విద్యార్థి, నిరుద్యోగులకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు.

అనురాగ్ యూనివర్సిటీలో మూడు రోజుల వర్క్‌షాప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సహకారంతో కోడింగ్ నైపుణ్యాలను పెంపొందించడం, పైథాన్ ద్వారా మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను అమలు చేసే పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా ఘట్‌కేసర్‌లోని అనురాగ్ యూనివర్శిటీలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు "ఎసెన్షియల్స్ ఆఫ్ ప్రోగ్రామింగ్ ఇన్ పైథాన్" అనే అంశంపై మూడు రోజుల హ్యాండ్-ఆన్ సెషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వక్తగా టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) నుంచి సీనియర్ ట్రైనర్ మహమ్మద్ జాఫర్ పాషా పాల్గొన్నారు. పైథాన్ ప్రాథమిక భావనలు, బిల్డింగ్ బ్లాక్‌లపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.విజయ కుమార్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం హెడ్ డాక్టర్ ఎ.మల్లికార్జున రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సెషన్‌లో ఎంటీఏ, ఏఐ, ఏఐఎంఎల్ నుంచి 73 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు సరళ, టాస్క్ ఇన్‌చార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఏఐ డిపార్ట్‌మెంట్ నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.మాధవి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విద్యార్థులను ప్రాక్టికల్ ప్రోగ్రామింగ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. భవిష్యత్ సాంకేతిక నిపుణుల కోసం ఇది చాలా ముఖ్యమైనది. అనురాగ్ విశ్వవిద్యాలయంలో "ఎసెన్షియల్స్ ఆఫ్ ప్రోగ్రామింగ్ ఇన్ పైథాన్" అనే అంశంపై జరిగిన సెషన్ విద్యార్థులకు పైథాన్‌పై ప్రయోగాత్మక అనుభవాన్ని అందించింది.

మల్లారెడ్డి కళాశాల ఎదుట విద్యార్థుల ఆందోళన



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడలో ఉన్న మల్లారెడ్డి కళాశాలలోని హాస్టల్ ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు శనివారం కళాశాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యం విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కళాశాల కార్యదర్శి చామకూర మహేందర్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఎస్ఎస్‌యూఐ, విద్యార్థి సంఘాలు, విద్యార్థులు డిమాండ్ చేశారు. యాజమాన్యం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా పెద్ద ఎత్తున విద్యార్థులు ధర్నా నిర్వహించడంతో కళాశాల గేటు వద్ద రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

కేసు నమోదై నెలలు గడుస్తున్నా చర్యలు శూన్యం

- కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీలతా నాయక్ ఆవేదన



నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ పార్టీ నేతలు, పీర్జాదిగూడ మేయర్, అతడి అనుచరులపై నమోదైన ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసులో ఇప్పటికీ తనకు న్యాయం జరగ లేదని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బద్రు శ్రీలతనాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆమె మాట్లాడుతూ.. గతేడాది నవంబర్ 19న పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ఏవీ రెసిడెన్సీలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి డబ్బు పంచుతున్నారని తెలుసుకుని కాంగ్రెస్ నేతలతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లిన తనపై పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, అతడి అనుచరులు దాడి చేసి దూషించారని తెలిపారు. ఈ ఘటనపై అదే రోజు రాత్రి మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేయగా అతి బలవంతంగా కేసు నమోదు చేసిన పోలీసులు తనపై దాడిచేసి దుర్భషలా డిన వారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. దర్యాప్తు పేరిట కాలయాప న చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు సదరు కేసు విషయం దర్యాప్తు ముమ్మరం చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పోలీసులపై ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

విచారణ జరుగుతుంది : ఏసీపీ చంద్రశేఖర్

గతేడాది ఎన్నికల సమయంలో ఇరువర్గాల మధ్య జరిగిన తోపులాటలో శ్రీలత నాయక్‌పై పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, అతడి అనుచరులు తిట్టి, దాడి చేసి అసభ్యంగా ప్రవర్తించారాని ఫిర్యాదు వచ్చింది. దీంతో కేసు నమోదు చేశాం. ఇప్పటికే సాక్షులను పిలిచి వాంగ్మూలం కూడా తీసుకున్నాం. త్వరలోనే కేసు వివరాలను వెల్లడిస్తాం.

అల్వాల్‌లో మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి జయంతి



నవతెలంగాణ-అల్వాల్

మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి 47వ జయంతిని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డిలు తమ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..పేదలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, ఢిల్లీ పరమేష్, వీఎన్ రాజు, సంజీవరెడ్డి, సాయిరాంగౌడ్, కన్నాగౌడ్, రాజేందర్, మల్లేష్, సత్యనారాయణ, లోకేష్, గిరి, అంజన్న తదితరులున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కార్మికులకు రూ.24 వేల వేతనమివ్వాలి



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేస్తున్న ఎస్ఎన్‌సీయూ సపోర్టింగ్ స్టాఫ్, సెక్యూరిటీ స్టాఫ్‌కు రూ.24వేల వేతనం ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, కోఠి డీఎంఅండ్‌హెచ్‌వో స్టాఫ్ వర్కర్స్ యూనియన్ కమిటీ నాయకులు ఎస్. శ్రీరాములు అన్నారు. శనివారం కోఠిలోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులు, ఎన్‌హెచ్ఎం లలో గాంధీ ఆస్పత్రి, నీలోఫర్ ఆస్పత్రి, ఫ్లేట్ల బురుజు ఆస్పత్రి, కోఠి మెటర్నిటీ ఆస్పత్రితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాప్, సెక్యూరిటీలుగా సేవలందిస్తున్నారన్నారు. వీరందరూ పదిహేనేళ్లుగా పనిచేస్తున్నారని చెప్పారు. ఒకే రకమైన పని చేసే వారికి వేతనాలు వేర్వేరుగా ఉన్నాయని చెప్పారు. గతంలో నాలుగు, ఐదు ఏండ్లు డీఎంహెచ్‌వో కార్మికులకు వేతనాలు ఇచ్చారన్నారు. ఔట్ సోర్సింగ్ వేతనాలు ఇస్తున్న కార్మికులందరికీ ఒకే జీవో ప్రకారం వేతనాలు అందించాలని కమిషనర్ కోరినట్లు చెప్పారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా కార్మికులుకు కనీస వేతనం రూ.24 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య, ఎం. కోటయ్య, కే. సైదులు, శైలజ, వీ.ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధిపై దృష్టి సారించాలి

- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష



నవతెలంగాణ-అల్వాల్

రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధిపై దృష్టి సారించాలని సర్కిల్ అధికారులకు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష సూచించారు. శనివారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఓల్డ్ అల్వాల్, కానాజీగూడ, మచ్చ బొల్లారం, తదితర ప్రాంతాలలో అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఓల్డ్ అల్వాల్‌లోని ఇందిరా గాంధీ చౌరస్తా లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డును విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానాజీగూడ ప్రధాన రహదారిలో ఉన్న కల్వర్టును విస్తరించాలని తెలిపారు. అనంతరం కొత్తచెరువు, బతుకమ్మ కొలనులను పరిశీలించారు. చెరువులోని వ్యర్థాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అంతకుముందు గృహ వాణిజ్య ఆస్తి పన్ను నమోదును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, డీసీ శ్రీనివాసరెడ్డి, ఈఈ రాజు పాల్గొన్నారు.

మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-అల్వాల్

వెంకటాపురం డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్‌లో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపునకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనీల్ కిషోర్, బీఆర్ఎస్ నాయకులు మోసిన్ రఫిక్, సబీర్, రజాక్, హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గండి మైసమ్మ అరుంధతి హాస్పిటల్‌లో ప్రజలకు ఉచిత సేవ అందజేయబడుతుందని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

'బడ్జెట్‌లో పర్యావరణానికి నిధులేవి'

- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్.సి.హెచ్ రంగయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దాదాపు రూ.3 లక్షల కోట్ల ఓట్ ఆన్ అకౌంట్ రాష్ట్ర బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధికి ప్రత్యేక నిధుల ప్రస్తావన లేకపోవడం శోచనీయమని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్.సి.హెచ్ రంగయ్య శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో పర్యావరణ ఊసు లేకపోవడం చూస్తుంటే పాలకులు మర్చిపోయారా? లేక మనసు రాలేదన్న అనుమానం వస్తుందన్నారు. ప్రపంచ దేశాలు, రాష్ట్రాలు పర్యావరణ సమస్యలతో విలవిల్లాడుతు న్నాయని, ఆ పరిస్థితిని మన రాష్ట్రం రానివ్వదని పేర్కొన్నారు. పర్యవరణ రక్షణకు ప్రత్యేక నిధులను కేటాయించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వెంటనే పాలకులు రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించేలా బడ్జెట్‌లో సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ శంశిగుడా ఆశా నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ధాతి రమేష్ తండ్రి, ధాతి రాజయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ రాజయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, రమేష్, నిరంజన్, పోశెట్టిగౌడ్, అంజయ్య యాదవ్, సంగారెడ్డి తదితరులు ఉన్నారు.



జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్‌గా నూతనంగా నియమితులైన డాక్టర్ వెంకటేశ్వర్ రావుని జేఎన్టీయూ తెలంగాణ ఉద్యోగాల అప్పాల శ్రీకాంత్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేంద్ర బీజేపీ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం



- మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దాం
- జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ర్యాలీ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలకు మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయుటలో భాగంగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ అధ్వర్యంలో ఆదివారం షాపూర్ నగర్ ఏరియాలో బంద్‌కు సంబంధించిన ప్రచార ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి ఐనా, కార్మిక రైతాంగ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ మాట నిలబెట్టుకోలేదు. కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చింది వాటి వల్ల కార్మికుల ప్రయోజనాల కంటే యాజమాన్లకు అనుకూలంగా తీసుకురావడం జరిగిందని, 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి, శ్రమ దోపిడికి గురిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు జీవనాధారంగా కొద్దిగా గొప్ప ఉపాధి దొరుకుతుందంటే ప్రజా పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకం వల్లనే చివరికి ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారు మారు చేస్తూ మనువాదాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నది. పేదరికం ఆకలి కీలక అంశాలను దృష్టి మరల్చడానికి రామ మందిరం అక్షింతల పంపిణీ అంటూ మతోన్మాదం సృష్టిస్తున్నారు. ఈ నెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కే.స్వామి, సీఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అశోక్, కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలు కానీ లక్ష్మణ్, ఏఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, హమాలి వర్కర్స్ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : ఈనెల 16న జరిగే రవాణా రంగ కార్మికుల దేశా వ్యాప్త సమ్మెను గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శంకర్ పిలుపునిచ్చారు. శనివారం జేఎన్టీయూ హైటెక్ సిటీ ఆటో స్టాండ్ అధ్వర్యంలో గ్రామీణ భారత్ బందను జయప్రదం చేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణకు ఏఐఆర్టి డబ్ల్యూఎఫ్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శంకర్, సీఐటీయూ మండల నాయకులు బి.రాములు, ఆటో యూనియన్ జిల్లా నాయకులు సుధాకర్ పాల్గొని విడుదల చేశారు. రోజంతా కష్టపడినా కార్మికులకు మూడు పూటల తిండి కూడా దొరక్క ఆకలితో అలవాటిస్తూ ప్రాణాలను విడిస్తున్నారని అన్నారు. పొద్దంతా ఆటోలు నడిపిన రోజుకు 500 కూడా సంపాదించలేకపోతున్నారని ఆటో కార్మికులు తమతో ఆవేదన వెళ్లబుచ్చారన్నారు. ఇంటి అద్దెలు చెల్లించలేక ఆటో కిరాయిలు చెల్లించలేక ఈఎంఐలు కట్టలేక తమ కుటుంబాలను పోషించలేక చాలామంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికులను ఆటోడ్రైవర్లను ఆదుకోవాలని నెలకు రూ.10,000 ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను గ్రామీణ భారత్ బందను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మహేష్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు శివ, శేఖర్, ప్రభాకర్, బాబు రావు, శివ, మురళి, శివయ్య, సురేష్, ఎండి.కాసిం, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు, నటి శ్రీలీల



- అభిమానులతో క్రిక్కిరిసిన షాపింగ్ మాల్ ప్రాంగణం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్ ఏఎస్ రాజు నగర్ కాలనీలో సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, సినీ నటి శ్రీ లీలలు ప్రారంభించారు. ముందుగా శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేసింది. ఎన్నో కొత్త రకాల డిజైన్ లతో, ఆకర్షణీయమైన దుస్తులకు ,అనేక వెరైటీ లలో లభ్యమయ్యే నగలకు నిలయం సీఎంఆర్ షాపింగ్ మాల్ అని అన్నారు. తమ అభిమాన నటిని చూసేందుకు షాపింగ్ మాల్ ముందు అభిమానులు చేరుకోవడంతో రహదారి, అభిమానుల కేరింతలతో సందడిగా కోలాహలంగా మారిపోయింది.



సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ..

అశ్వాల పల్లకిలో అమ్మవారి ఊరేగింపు




నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారంలో జరుగుతున్న శ్రీ కట్ట మైసమ్మ తల్లి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. తెల్లవారు జామునుండే సుప్రభాత సేవలతో అమ్మవారికి పంచామృత అభిషేకంతో, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం అశ్వాల పల్లకిలో అమ్మవారిని ఊరేగింపు భాజా భజంత్రీలు, బ్యాండ్ మేళాలు, డప్పుసప్పులు, కోలాట బృందాల నృత్యాలతో అంగరంగ వైభవంగా అర్ధరాత్రి వరకు జన సందోహం నడుమ అమ్మవారి ఊరేగింపు సాగింది. ఊరేగింపుకు సూరారం గ్రామ ప్రజలు, భక్తులు బ్రహ్మరథం పట్టారు. దారి పొడవున ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద అమ్మవారి పల్లకికి పూలతో స్వాగతం పలుకుతూ... శాఖ పెడుతూ మంగళహారతులు పట్టారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ఏసిపి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సూరారం సీఐ యం.వెంకటేశ్వర్ రావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.నేడు అమ్మవారి ప్రధాన జాతర సందర్భంగా ఆలయం వైపు రహదారిని మూసేసి ఒకవైపు నుంచే రాకపోకలు సాగించేలా ఏర్పాటులు చేస్తున్నట్లు తెలిపారు. మల్లారెడ్డి ఆసుపత్రి నుంచి ట్రాఫిక్ ను మళ్ళించి జ్యోతి మిల్క్ కూడలి వరకు ఒకవైపు నుంచే రాకపోకలు సాగేలా భారీ గేట్లు ఏర్పాటు చేశామన్నారు. వాహనదారులు సహకరించవలసిందిగా కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు, జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.

మేడ్చల్ జిల్లా మరింత అభివృద్ధి..!

- మూడు జోన్ల ఏర్పాటుతో మారనున్న స్వరూపం
- గ్రామ పంచాయతీలు మున్సిపాల్టీలుగా మారే ఛాన్స్
- తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌తో కార్పొరేట్ విద్య



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మరింత అభివృద్ధి చెందే అవకాశం కనిపిస్తుంది. జీహెచ్ఎంసీ చుట్టు పక్కల ప్రాంతాన్ని కలుపుకుని మూడు జోన్లు ఏర్పాటు చేయడానికి బడ్జెట్‌లో నిధులను కేటాయించారు. దీంతో జిల్లాకు ఆనుకుని ఔటర్ రింగ్ రోడ్డు తర్వాత మరో రెండు జోన్లు ఏర్పాటయ్యే అవకాశం ఉన్నది. దీంతో కీసర, మేడ్చల్, మూడుచింతలపల్లి, శామిర్‌పేట, ఘట్‌కేసర్ మండలాల్లోని గ్రామ పంచాయతీలు మున్సిపాల్టీలుగా అప్‌గ్రేడ్ కావడానికి అవకాశం ఉంది. ఇక మున్సిపాల్టీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తామని ఇప్పటికే గత ప్రభుత్వం ప్రకటిచింది. ఈ విషయాన్ని ఈ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటే జిల్లా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. జీహెచ్ఎంసీ చుట్టు పక్కల ప్రాంతాన్ని మూడు జోన్లుగా విభజిస్తే జిల్లా శివారులోని ఐదు మండలాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 61 గ్రామ పంచాయతీలను కలిపి మున్సిపాల్టీలుగా అప్‌గ్రేట్ చేసే అవకాశం ఉండటంతో మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంది. ఇప్పటికే చీర్యాల, పూడూరు లాంటి గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయి. ప్రతి మండలానికి ఒక అత్యాధునిక, సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జిల్లా వ్యాప్తంగా 15 మండలాల్లో మండలానికో స్కూల్ చొప్పున 15 స్కూల్స్ ఏర్పాటు అవుతాయి. దీంతో కార్పొరేట్ స్కూల్స్‌కు వెళ్లే పేద పిల్లలకు కొంత ఊరట కలిగే ఆస్కారం ఉంది. ఇక రూ.రెండు లక్షల రుణమాఫీని తర్వలో చేపడుతామని సర్కార్ ప్రకటించడంతో జిల్లాలోని రైతులకు కొంత ఊరట కలిగే అంశం. ఇక జిల్లాలోని దాదాపు అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్స్ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. సొంత భవనాలు నిర్మిస్తామని బడ్జెట్‌లో ప్రకటించడంతో సర్కార్‌కు అద్దె భారంతోపాటు విద్యార్థులకు ఇబ్బందులు కూడా తగ్గుతాయి. హార్టికల్చర్‌ను కూడా అభివృద్ధి చేస్తామని చెప్పడంతో.. గత ప్రభుత్వం జిల్లాలో హార్టికల్చర్ హబ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పింది. దీన్ని ఈ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటే జిల్లాకు మరింత ఉపయోగం జరిగే వీలుంటుంది. వైద్య, ఆరోగ్యశాఖలో ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటన రావడంతో జిల్లాలోని పేదలకు మరింత మెరుగైన వైద్యం అందే అవకాశం ఉంది. ఇప్పటికే చాలా ప్రభుత్వ హాస్పిటల్స్‌లో వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. సకాలంలో చికిత్స అందక, మందులు అందుబాటులో లేకపోవడంతో జిల్లా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంపల్లి సమీపంలో జరుగుతున్న ఐటీ హబ్ పనులు మందకొడిగా ఉన్నాయి. ఐటీ కూడా నిధులు కేటాయించడంతో పనుల్లో వేగం పెరిగి త్వరలోనే అందుబాటులోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తాయి.

కేవీపీఎస్ 2024 డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-దుండిగల్

కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగనిగళ్ళ బాలపీర్ కేవీపీఎస్ మహనీయుల స్ఫూర్తి 2024 డైరీని రూపొందించి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మెన్ మేకల నగేష్‌కు కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగనిగళ్ళల బాలపీరు డైరీ అందించారు. ఈ సందర్భంగా మేకల నగేష్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు కుల వివక్షత వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన మహనీయుల సామాజిక తత్వవేతలు మనందరికీ మార్గదర్శకమని మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ముందుకు సాగుతూ సామాజిక ఉద్యమాలు చేయడం అభినందనీయమన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగనిగళ్ళల బాలపీరు మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలను ప్రజలలో సామాజిక చైతన్యాన్ని ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ కోసం ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం కేవీపీఎస్ పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిందని పేర్కొన్నారు. అదేవిధంగా రావలసిన నిధులు పక్కదారి పడుతున్నాయని, దళిత, గిరిజనులకు అందవలసిన నిధులు దారి మళ్లించకుండా దళితులకు ఖర్చు చేయాలన్నారు.

దుండిగల్‌లో యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీలోని బహదూర్‌పల్లిలో కడుపు నొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం, తాలేమా గ్రామానికి చెందిన నామ.నిఖిల్ కుమార్(20) విద్యార్థి. అతని తండ్రి ఆంజనేయులు ఉపాధి కోసం కుటుంబంతో వచ్చి బహదూర్‌పల్లి పరిధిలోని గ్రీన్ హిల్స్‌లో నివసిస్తున్నాడు. ఈనెల 8వ తేదీన కడుపునొప్పిగా ఉందని నిఖిల్ కుమార్ ఇంట్లో చెప్పాడు. అనంతరం ఇంట్లో వారికి తెలియకుండా నిఖిల్ కుమార్ ఎలుకల మందు తాగి తర్వాత కడుపునొప్పి భరించ లేక ఎలుకల మందు తాగానని చెప్పడంతో వెంటనే కుటుంబీకులు సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 11-45 గంటల సమయంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి నిఖిల్ మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్లు తెలిపారు. దాంతో మృతుడి బావ అయిన రంజిత్ దుండిగల్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు విచారణను చేపట్టారు.

పదునైన ఆలోచనలతో అద్భుతాలు



- కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి వి.ఆంజనేయులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చిన్నారి విద్యార్థులు పదునైన ఆలోచనలతో భవిష్యత్తులో అద్భుతాలు సృష్టించవచ్చని కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖాధికారి వి.ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి రంగారెడ్డి నగర్ ప్రాంతంలో గల బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో (స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్) ఎస్.ఎల్.సి. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులు అభ్యసించిన పాఠ్యాంశాల ప్రదర్శన కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ వినోద్ కుమార్ జాదవ్, లీడ్ ప్రతినిధులు కస్టమర్ సక్సెస్ డైరెక్టర్ మునిచౌదరి, అకాడమిక్ ఎక్సలెంట్ మేనేజర్ మాధవి, మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఒకటి నుంచి ఐదవ తరగతి చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన పరికరాలను తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే మంచి విద్యతోపాటు, సామాజిక విలువలను, బాధ్యతతో కూడిన జీవన విధానాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పించాలని సూచించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను,పాఠశాల యాజమాన్యాన్ని ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ఆయేషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నిరంగాలను అభివృద్ధి పరిచేలా బడ్జెట్

- పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్



ప్రజా అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాలను అభివృద్ధి పరిచే విధంగా బడ్జెట్ ఉంటుందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మార్పును కోరుతూ..స్వేచ్ఛ సాధించుకున్న ప్రజానీకానికి నమస్కరిస్తూ భారత రాజ్యాంగ పీఠికను గుర్తుచేసుకుంటూ సమానత్వమే మా ప్రభుత్వ లక్ష్యం అనే స్ఫూర్తితో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ. 275891 కోట్లతో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ పేదలకు, నిరుద్యోగులకు, రైతులకు ఇలా అన్ని వర్గాలకు ఉపయోగపడేలా ఉందని సత్యం శ్రీరంగం తెలియజేశారు. గత ప్రభుత్వం కొన్ని విషయాల్లో అవలంభించాల్సిన తీరుగా కాక, కేవలం ఆడంబరాలకు, హంగులకు, ఆర్భాటాలకు పోయి అనేక రకాలుగా బడ్జెట్‌ను తప్పుదారి పట్టించిందన్నారు. కానీ మా ప్రభుత్వం ప్రజా పాలనా విషయంలో కేవలం ప్రజల శ్రేయస్సు కోసం, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల కోసం అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేవిధంగా బడ్జెట్‌ను రూపొందించిం దని తెలిపారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంలో కొత్త శకానికి నాంది పలికిందని అన్నారు. మాది ప్రజల ప్రభుత్వం అని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేరుస్తు న్నామని తెలిపారు.

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్నికల్ ఫెస్ట్



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్నికల్ ఫెస్ట్‌ను స్పెక్ ఫెస్ట్ 2కె24 పేరుతో శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టాలెంట్ ఈక్వేషన్ క్యాంపస్ హయరింగ్ మేనేజర్ వినయ్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎంత క్రియేటివ్ నైపుణ్యాలు ఉన్నాయో వాటిని వినియోగించుకోవడానికి ప్రస్తుత రోజుల్లో ఉన్న వినూత్న టెక్నాలజీతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ బ్లాక్ చైన్ డేటా సైన్స్ ఎలక్ట్రికల్ వెహికల్స్‌లో ఉపయోగించే ఎంబెడెడ్ సిస్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా స్పెక్ ఫెస్ట్ 2కె24 కోఆర్డినేటర్ డా. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో అన్ని విభాగాల విద్యార్థులు టెక్నాలజీ పరంగా ముందుంటా రని ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 2500 రిజిస్ట్రేషన్స్ వచ్చాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టెక్నికల్ ఈవెంట్స్‌ను జరుపుకుంటున్న కరోనా తర్వాత ఈ టెక్నికల్ ఈవెంట్స్‌కు మంచి ఆదరణ లభించిందనీ తెలిపారు. కళాశాల సెక్రటరీ టి.వి రెడ్డి మాట్లాడుతూ స్పెక్ ఫెస్ట్ 2కె24 రిజిస్ట్రేషన్ విద్యార్థులను అభినందించారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ సరోజ రెడ్డి మాట్లాడుతూ బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు చాలా బాగా ఐఓటి డేటా సైన్స్ లాంటి టెక్నికల్ అంశాలు చాలా బాగా ప్రదర్శించారని, విద్యార్థులు వివిధ విభాగాల వారీగా ప్రదర్శించిన ప్రదర్శనకు రెండు లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ టి బాలా రెడ్డి, సెక్రెటరీ టి.వి రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డా. భాస్కర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి



- విద్యుత్ అధికారి శంకరయ్య

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రభుత్వం ప్రజల కోసం అందజేస్తున్న పథకాలను వినియోగించుకుని, లబ్ధి పొందాలని విద్యుత్ అధికారి (ఏడి) శంకరయ్య, పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల్లో భాగంగా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం శనివారం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఏర్పాటు చేసిన, మీటర్ నెం. కు ఫోన్ అనుసంధానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున బస్తీ వాసులు పాల్గొని మీటర్ నంబర్, ఫోన్ నంబర్, ఆధార్, తెల్ల రేషన్ కార్డ్ నంబర్‌తో తమ మొబైల్ నెంబర్‌కు అనుసంధానం చేసుకున్నారు. అనుసంధానం చేసుకొనేందుకు ఇంటికి వచ్చే విద్యుత్ సిబ్బందికి సహకరించి, ప్రతి ఒక్కరు ఫోన్ నెంబర్ లింక్ చేసుకొని 200 యూనిట్ల వరకు ఉచితంగా పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శరత్ బాబు, బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అభయ హస్తం పథకంలోని గృహజ్యోతి అర్హులను గుర్తించేందుకు ధృవపత్రాల వేరిఫికేషన్ కోసం విద్యుత్ శాఖ అధికారులు బస్తీబాట పట్టారు. ఉచిత విద్యుత్‌ను ఉపయోగించే అర్హులైన లబ్దిదారులను గుర్తించేందుకు ఇంటింటికి తిరిగి వారి నుంచి ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తు రశీదు, ఆధార్కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, ఫోన్ నెంబర్లను జిరాక్స్ నర్స్ పత్రాలు సేకరించారు. ఆయా ధృవ పత్రాలను నోట్ చేసుకున్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ ఏఈ అక్బరుద్దీన్, లైన్ మెన్ ఇతర సిబ్బంది బస్తీల్లో ఇంటింటికి వెళ్లి గృహ జ్యోతి పథకానికి సంబంధించి అర్హులను గుర్తించేందుకు వారి నుండీ జిరాక్స్ ధృవపత్రాలను తీసుకుని డెటా ఎంట్రీ చేశారు. నెలకు 200 యూనిట్ల లోపు కరెంట్ ఉపయోగిస్తున్న వారికి ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. ఈ పథకం అమలు చేసేందుకు తొలి ప్రక్రియలో భాగంగా ఇంటింటికి తిరుగుతు న్నామని ఏఈ తెలిపారు. కార్యక్రమం ఈనెల 15 వరకు ప్రతి రోజూ తమ పరిధిలో వివిధ బస్తీల్లో తిరిగి ప్రజలను జాగృతం చేస్తున్నామని పేర్కొన్నారు. గృహ జ్యోతి నెలకు 200 యూనిట్ల లోపు కరెంటు ఫ్రీగా వాడుకోవచ్చని, ఎలాంటి ఛార్జీలు కట్టాల్సిన అవసరం లేదన్నారు.



అర్హులను గుర్తించేందుకు విద్యుత్ సిబ్బంది బస్తీబాట..
ఇంటింటికి తిరిగి ధృవపత్రాలు సేకరించి డేటా ఎంట్రీ చేస్తున్న సిబ్బంది
నవతెలంగాణ-బాలానగర్



లబ్ధిదారులకు పారదర్శకంగా సేవలందిస్తాం
విద్యుత్ శాఖ ఏడీఈ కేవల్ కుమార్
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల నుండి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి రంగారెడ్డి నగర్ డివిజన్లోని గాంధీనగర్ వార్డు కార్యాలయంలో సిబ్బందితో కలిసి విద్యుత్ శాఖ అధికారులు దరఖాస్తు ఫారాలను తీసుకోవడం జరుగుతుందని వినియోగదారులకు పారదర్శకంగా సేవలందిస్తామని ఏ.డి.ఈ. కేవల్ కుమార్, ప్రాగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏ.ఈ శంకర్ నాయక్‌లు తెలిపారు. ఈ మేరకు రెండవ రోజు శనివారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి గృహజ్యోతి దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని పర్యవేక్షించారు.లైన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస్ గౌడ్,సీనియర్ అసిస్టెంట్ లు సి.రాజు,వి.రవి, జూనియర్ అసిస్టెంట్ పూజ లు దరఖాస్తులు స్వీకరించారు.లబ్ధిదారులు ప్రజాపాలన దరఖాస్తు ఫారం రిసిప్ట్, ఆధార్ కార్డు నెంబరు,కరెంటు బిల్లు నంబరు,రేషన్ కార్డ్ ఆన్లైన్ ధ్రువపత్రాలను జతపరచాలని సూచించారు. తమ సిబ్బంది దరఖాస్తుదారుల నుండి తీసుకునే విధానాన్ని పరిశీలించారు.వారి నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సంబంధిత అధికారులు డి.ఈ. బిక్షపతి, ఏ.వో.నాగేశ్వర్ రెడ్డి లు ఉద్యోగులకు తగు సూచనలు చేశారు.11వ తేదీ ఆదివారం కూడా దరఖాస్తుదారులు దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం హర్షణీయం

- మోహన్ నాయక్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ముఖ్యమంత్రి అను ముల రేవంత్‌రెడ్డి సేవలాల్ మహా రాజ్ జయంతి రోజు ఆప్షనల్ హాలిడేగా ప్రకటించడం హర్షణీయ మని తెలంగాణ గిరిజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌నాయక్ అన్నారు. శనివారం ఓయూలో ఆర్ట్స్‌కళాశాల ఎదుట ఏ ర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లా డుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం గిరిజనులను వాడు కొని వదిలేశారని, బీఆర్ఎస్ ప్రభు త్వం 12శాతం రిజర్వేషన్ ఇస్తామని గిరిజనులను మోసం చేసా రన్నారు. ట్రైబల్ ఫండ్ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని మండిపడ్డారు. కార్యక్రమంలో పలువురు గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

- విద్యాసంస్థల అధిపతో, నాయకులు మల్క కొమరయ్య



నవతెలంగాణ-కంటోన్మెంట్

క్రీడల వల్ల శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి స్తుందని విద్యా సంస్థల అధిపతి, బీజేపీ సీని యర్ నాయకుడు మల్కం కొమరయ్య అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజక వర్గం బొల్లారం పబ్లిక్ గార్డెన్ క్రీడా మైదానంలో ప్లేఫర్ మల్కాజ్‌గిరి పేరుతో రెండవ విడత ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ని శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్ల మెంట్ పరిధిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని పెపొందించడానికి ఖేలో ఇండి యా స్ఫూర్తితో ఇలాంటి టోర్నమెం ట్లను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని, ఇక్కడ నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో 40జట్లు, 400 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొంటున్నారన్నారు.

ఓయూ అభివృద్ధికి కృషి చేస్తా..!



- ఓయూ గొప్ప యూనివర్సిటీ.. వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- ఇంజినీరింగ్ ఆలూమిని ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా సత్కారం

నవతెలంగాణ-ఓయూ

ఓయూ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నా లజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం రాత్రి ఓయూ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో ఉస్మానియా యూనివర్సిటీలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆలూమిని (యుసిఈ), ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూని వర్సి టీ కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్‌తో తన కు న్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మం త్రి ఇంజినీరింగ్ కళాశాల మిత్రులతో కలసి అన్ని విభాగాలను పరిశీలించారు. అలుమిని అసో సియేషన్ సభ్యులు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘనంగా సత్క రించారు.ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధి కి రు 25 కోట్లు నిధులు ఇవ్వడానికి కృషి చేస్తానని, ఓయులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం తోడ్పాటు ఇస్తామని, పే బ్యాక్ సొసైటీ స్ఫూర్తితో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటి తో పని చేయలాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇక ఓయూ విద్యా, ఉపాధి,పరిశోధన ,లాంటి విభిన్న రంగాల్లో ముందున్న ప్రపంచలోనే గొప్ప యూనివర్సిటీగా వర్ధించారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రో. రవీందర్, రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మి నారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. శ్రీరామ్ వెంక టేష్, అలుమినీ అధ్యక్షుడు డా.విజయ్ కుమార్ దేవరకొండ, కార్యదర్శి యం.ఎస్.వెంకట్ రామయ్య డా.ప్రతాప్‌రెడ్డి, రామల థామస్, ప్రొపెసర్స్, పూర్వ విద్యార్థులు, వివిధ పూర్వ విద్యార్థులు, అసో సియేషన్స్ మంత్రిని ఘనంగా సన్మానించారు. ఇంజనీరింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న ప్రకటించడం సంతోషకరం

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజనీతి జ్ఞుడు మాజీ ప్రధాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్య మంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా ఇలా ఏ పదవిని చేపట్టినా పీవీ నరసింహరావు తనదైన ముద్రవేశారని డిప్యూటీ మే యర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అన్నా రు. పివి తన తర్వాత వచ్చేవారికి ఓ మార్గదర్శిగా నిలిచారన్నారు. తెలు గు జాతి ఖ్యాతిని దశదిశలా చాటిన పీవీ నరసింహా రావుకు భారతరత్న ప్రకటి ం చడం తెలుగు వారికి గర్వకా రణం అని డిప్యూటీ మేయర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఆర్థిక సంస్కరణాలు భారత్‌ను అగ్రపథాన నిలిపాయి. హైదరాబాద్ రాష్ట్ర విముక్తి కోసం సాగిన పోరా టంలో ఆయన కిలక పాత్ర పోషించారు. ప్రజా క్షేమ మే ప్రథమ ప్రాధాన్యంగా పీవీ కృషి చేశారని, పార్టీలకు అతీతంగా పీవీ సేవలను గుర్తించినందుకు మోదీ కృతజ్ఞతలు చెప్పారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-ఓయూ

గిరిజన బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఫిబ్రవరి 15 న ఐచ్ఛిక సెలవు ప్రకటించిన సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం గిరిజన శక్తి రాష్ట్ర అధ్య క్షులు శరత్ నాయక్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరా భిషేకం నిర్వ హించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఎమ్మెల్యేలు బాలు నాయక్, రాందాస్ నాయక్, డా.మురళి నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడు తూ దేశంలో 10 కోట్ల జనాభా కలిగిన లంబాడీలు మాట్లాడే లిగోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని అదేవిధంగా త్వరలోనే తండా, గూడెం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, సేవాలాల్ మహారాజ్ రూపాన్ని నాణెంపై ముద్రించడానికి సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్, కార్యదర్శి శివ నాయక్, స్పోర్ట్స్ కార్యదర్శి లింగ నాయక్, ఓయూ అధ్య క్షులు హన్మంతునాయక్, సతీష్ నాయక్, రాజేందర్, మహేష్, పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురిని అరెస్ట్



నవతెలంగాణ-బంజారాహిల్స్

వివిధ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏసీపీ మోహన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. బీహార్‌కు చెందిన నలుగురు జీవనోపాధి కోసం నగరానికి వచ్చి తోపుడు బండ్ల మీద కూరగాయలు వ్యాపారం చేసేవారు. అటుగా వెళ్లేవారిపై దాడి చేసి వారి వద్ద నుండి ఆరుగురు దాడిచేసేవారని పలువురు తెలిపారు. నేరస్తుల్లో ఆరుగురులో ఎ1, మహమ్మద్ జుబేద్, ఎ2,సయ్యద్ అఫ్రోజ్,ఎ3, సయ్యద్ అదిల్, ఎ4,మహమ్మద్ సమీర్, ఎ5, అబ్దుల్ నదిం, ఎ6, షేక్ నవజ్‌పై పలువురిపై దాడి చేసి నగదు వసూలు వీరిపై ఐపిసి 395 ప్రకారం కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు.ఎ1, దుబాయ్‌కి వెళ్లి వచ్చి నిందితులైన ఎ6 వరకు చెడు అలవాట్లకు బానిసై, దారి వెంట వెళ్లి వచ్చే వారిని బెదిరిస్తూ డబ్బులు,సెల్ ఫోన్లు, ఇతర సామాగ్రిని బెదిరించి వసూలు చేసేవారని తెలిపారు. శనివారం కళామందిర్ వద్ద పక్కా సమాచారం అందుకున్న పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

విద్యుత్ ప్రయివేటీకరణను ఐక్యతతో అడ్డుకుందాం

- ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ అమరజిత్ కౌర్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

దేశంలో కొనసాగుతున్న జాతీయ, ప్రభుత్వ సంస్థలను కేంద్ర ప్ర భుత్వం నిర్వీర్యం చేసుకుంటూ ప్రయివే టీకరణ దిశగా ముందుకు సాగుతుందని అలా జరగకుండా చూడాలని, అదే విధంగా విద్యుత్ ప్రవేటీకరణను సమష్టి ఐక్యతతో అడ్డుకోవాలని ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ అమరచిత్‌కౌర్ తెలిపారు. శనివారం టీఈఈ- 1104 యూ నియన్ ఆధ్వర్యంలో ఆల్‌ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రి సిటీ ఎంప్లా యిస్ ఏఐఎఫ్ఈఈ-16వ జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని జెన్కో ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జన రల్ సెక్రటరీ అమరచిత్‌కౌర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను సున్ని తమైన అంశాలతో ప్రభావితం చేస్తూ దేశప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లుగా చూపిస్తూ, దేశ ప్రజల జీవనస్థి తిగతు లను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేస్తుందన్నారు. అదే విధంగా ఇటీవల రైతుల విషయంలో రైతు చట్టాలను తీసుకువచ్చిన నేపథ్యంలో అనేక ఉద్యమ పోరాటాలు చేయటం కారణంగా, ఆ చట్టాలు రద్దు చేసి వెను కకు తీసుకున్నారన్నారు. విద్యుత్‌రంగ పరిరక్షణ కోసం మరిన్ని ఉద్య మాలు చేయవలసి ఉంటుందని, అవసరమైతే స్వతంత్ర సం గ్రామం లాంటి మరో సంగ్రామాన్ని కూడా చేయటానికి, ప్రభుత్వ రంగ సంస్థ లను కాపాడుకునేందుకు ఉద్యోగులు, కార్మికులు సిద్ధంగా ఉండాలని ఉద్యోగులను కోరారు. ఇప్పటికే జాతీయస్థాయిలోని అనేక రాష్ట్రాలలో సంఘాలను చైతన్య పరుస్తూ, ఈరోజు 16వ జాతీయ సదస్సును యూనియన్ ఆధ్వర్యంలో పెద్దస్థాయిలో నిర్వహించుకోవడం సంతోష దాయకమని, ప్రజలను, వినియోగదారులను చైతన్యపరిచే బాధ్యత ఉద్యోగులుగా, కార్మికులుగా సంఘాలుగా, అసోసియేషన్లుగా తమ బుజస్కందాలపై వేసుకొని ముందుకు వెళ్లాల్సిన సమయం వచ్చిం దన్నారు. ఇప్పటికే అనేక సంస్థలను నిర్వీర్యం చేసుకుంటూ ముం దుకు సాగుతున్నారని, విద్యుత్ రంగాన్ని కాపాడుకునేందుకు ఈ సదస్సులో ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు పిలుపు నిచ్చారు. గౌర వ అతిథిగా విచ్చేసిన మల్లు రవి మాట్లాడుతూ, యూనియన్ నాయ కులు ఇంత పెద్ద ప్రోగ్రాం ఆర్గనైజ్ చేయటం చాలా సంతోషంగా ఉం దని, పరి రక్షణ కోసం తమ పార్టీ కట్టుబడి ఉందని, విద్యుత్ ఉద్యోగ సమస్యలు పరిష్కారంలో కూడా పూర్తిస్థాయిలో సహకరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఈ విషయంలో ప్రజలను చైతన్య పరిచే బాధ్యత మ నమంతా తీసుకోవాలని,తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంబంధించి జనరల్ సెక్రెటరీ చెప్పిన రెండు సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసు కువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షులు గా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేమునూరు వెంకటే శ్వర్లు వ్యవ హరించగా, విశిష్ట అతిథిగా మల్లురవి, ముఖ్య అతిథిగా అమర జిత్ కౌర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ఈఈ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహన్ శర్మ, నేపాల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్షులు రామేశ్వర్ పాండిల్, కృష్ణ బియర్ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు తన వైఖరి మార్చుకోవాలి

- నేతకాని సంఘం జాతీయ అధ్యక్షుడు గోమాస సచిన్ నేత



నవతెలంగాణ-ఓయూ

అసెంబ్లీ సమా వేశం లో హరీష్‌రావు కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్‌లకు జీతాలు కాంగ్రెస్ ప్రభు త్వం ఇవ్వడం లేదని అన డం హాస్యాస్పదం ఉందని ఆల్ ఇండియా నేతకాని మహర్ యూత్ జాతీయ అధ్యక్షుడు గోమాస సచిన్ అన్నారు. శనివా రం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట తెలంగాణ నేతకాని సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రంలో కాంట్రాక్ట్ వ్యవస్థనే ఉండదని చెప్పిన బీఆర్ ఎస్ నాయకులు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కాంట్రాక్టు ఉద్యోగులను మోసం చేశారన్నారు. నేడు హరీష్‌రావు జూనియర్ కళాశాల లెక్చరర్ల గురించి జీతాల గురించి మాట్లాడుతుంటే నవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాక ముందే హరీష్‌రావు మా ట్లాడడం సబబు కాదన్నారు. ఈ కార్యక్ర మంలో ఓయూ విద్యార్థులు అవునూరి సుధాకర్,పీటర్, సాయి కళ్యాణ్, రమేష్, పాల్గొన్నారు.

శస్త్ర చికిత్స లేకుండా సైనస్ సమస్య మాయం

- డాక్టర్ కాంచన లక్ష్మి



నవతెలంగాణ-బంజారాహిల్స్

సైనస్ అంటే ముఖంలో ఉండే గాలి గదులు అని చెప్పవచ్చని కేఎస్ఆర్ హెర్బ్ వైద్య నిపుణులు డాక్టర్ కాచనలక్ష్మి తెలిపారు.వ్యాధిగ్రస్తులు అలస్యం చేయ కుండా వైద్యులు సంప్రదించాలని, లేని యె డల వాటి వల్ల ఏ సమస్య వస్తుందో పలు విషయాలపై డాక్టర్ కాంచ నలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గాలిగదులను ఫ్రాంటల్, మాగ్జిలరీ, ఇతమో యిడల్, స్ఫీనాయిడల్‌ఖఅని పిలు స్తారని, వీటిలోని లోపలిపొరవాపు, ఇన్‌ఫెక్షన్ రావడాన్ని సైనసైటిస్ సమస్య అంటారన్నారు. సాధార ణంగా ఈ సైనసలల్లో గాలి నిండి ఉంటుందని, ఇవి ఇన్‌ఫెక్షన్‌కు లోనయినపుడు బ్యాక్టీరియం లేదా ఫంగస్ లేదా వైరస్ పెరిగి సైన సైటిస్ లక్షణాలు కనిపిస్తాయన్నారు. సైనసైటిస్ లక్షణాలు రెండు రకాలుగా వుంటాయని అవి 1. ఎలర్జిక్ ఎల్జాలవల్ల వచ్చేది, 2.ఇన్ఫె క్టవ్-ముక్కులో పెరిగే పాలిప్స్, ముక్కు దూలాలు పక్కకు జరగడం వంటి హనీ జరిగి వ్యాధి తీవ్రత ఎక్కు వ య్యే అవకాశం ఉంద న్నారు. ఇవి పిల్లలలో, టినేజ్ వారికి ఎక్కువగా రావడం జరుగుతుందని,ఎలార్జి వస్తుందని, అలా బాధ పడేవారికి, డి.ఎస్.ఎస్.నాసత్ ఫాలిప్స్(ముక్కులో మాంసం పెరగడం) ఇమ్యూన్ (ఫ్రైడెంట్ ద్ర వాడే వారిలో ఇవి ఎక్కువగా వస్తుందని సూచించారు.

వ్యాధికి గల కారణాలు : వైరల్ ఇన్ఫెక్షన్, బ్యాక్టీ రియల్ ఇంజక్షన్ ఎలర్జిక్ రైనైటిస్, ముక్కులో-మాంసం పెరగడం, ముక్కు దూలం వంకర తిరగడం ఈ వ్యాధి గ్రస్తుల్లో కనిపిస్తుందన్నారు.

ఈ వ్యాధి లక్షణాలు: 1.ముఖంలో నొప్పి బత్తి డి, 2.తలనొప్పి కదలికతోనొప్పి ఎక్కువ్వడం. 3.ముక్కుకారటం-పసుపుపచ్చ రంగులో ద్రవం కారడం.4. ముక్కు దిబ్బడ, 5. గొంతులో స్రావాలు వం టి వాటి లక్షణాలని తెలిపారు. అదే విధంగా 6. శ్వాసలో దుర్గంధం, 7.దగ్గు, దగ్గుతోపాటు కఫం పడటం, 9.జ్వరం, చిగుళ్ళు నొప్పులు, దంతాలు నొప్పి వంటివి నిరా రణ కోసం వైద్య పరిక్షలు సిబిపి, ఇఎస్ఆర్, ఎస్నోఫిల్ కౌంట్, ఎక్స్ రే, సిటిస్కాన్ నాపల్ ఎండోస్కోపి అలాగే ఆయుర్వేద చికిత్స, ఆ యు ర్వేద మాత్రలు, చికిత్స తీసుకుంటే సంపూర్ణ నివారణ చేయ వచ్చని ఆపరేషన్ లేకుండా ముక్కులోని గడ్డలకు కొరకర్మల ద్వారా సంపూర్ణ చికిత్స చేయవచ్చని డా॥లక్ష్మి తెలిపారు.

చట్టసభల్లో మాదిగలకు ప్రాధాన్యతనివ్వాలి

- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి



నవతెలంగాణ-బంజారాహిల్స్

చట్టసభల్లో మాదిగలు ప్రాధాన్యత ఇవ్వాలనీ దానికోసం యావత్ తెలంగాణ రాష్ట్ర 70 లక్షల మాదిగ కులస్థులు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావటానికి తోడ్పా టు అందించిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ అన్నారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు సం ద్రపల్లి వెంకటయ్యతో కలిసి మాట్లాడారు. సీఎం స్థాయి వ్యక్తిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ముఖ్య మంత్రి దళిత గిరిజన బహుజనులకు అనేక హామీలు ఇచ్చి విస్మ రించారని, అందులో ముఖ్యమైనది దళిత సీఎం హా మీని విస్మరించారని, దళితుల భూములు తీసుకోవడం, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ పదవిని భర్తీ చేయక పోవడం లాం టి అనేక తప్పిదాలు చేశారని అయినా ఏరోజు కూడా పరుష పదజాలు వాడలేదని, చేయలేద న్నారు. అటు వంటి వారి పై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 14 తేదీన గాంధీ భవన్‌లో సీఎంను కలిసి తమ రిజర్వేషన్ ప్రక్రియ తమ భూములను తిరిగి ఇచ్చే విధంగా కోరుతూ పది మంది సభ్యులు వినతి పత్రాన్ని అందజేస్తామన్నారు. 59 ఉప కులాలకు జనాభా ప్రతిపాదికన రెండు ఎంపీ సీట్లు ఒక రాజ్యసభ పోస్టులు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ హెూదాల్లో ఉండి ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నం చేసిన ద్రోహులపై చట్టపరమైన తీసుకోవాలని డిమాండ్ చేశారు.మేడి రమణ, అడం, జయన్న, సుదర్శన్, రాజేష్,యాదమ్మ,కృష్ణ మాదిగలు పాల్గొన్నారు.

17న సీఎం చేతుల మీదుగా దొడ్డి కొమరయ్య ఆత్మ గౌరవ భవనం ప్రారంభోత్సవం



- తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం

నవతెలంగాణ-బంజారాహిల్స్

కురుమల ఆత్మ గౌరవంగా భావించే దొడ్డి కొమురయ్య పేరుపై ఈనెల 18న ఆదివారం సీఎం చేతుల మీదుగా దొడ్డి కొమరయ్య ఆత్మ గౌరవ భవనం ప్రారంభం జరగనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడారు. ఈ నెల 17న నగరంలో సెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ సమావేశం జరగనుందని, నూతన సంఘ భవనం కోసం 10 ఎకరాలు, 10 కోట్లు మంజూరు చేసినట్లు, యాదవులు, కురుమలు 5 ఎకరాల చొప్పున తీసుకుని మొదట తమ భవనం పూర్తి అయిందని, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్ది రామయ్య కర్ణాటక సీఎం, బండరు దత్తాత్రేయ, దేశంలోని తమ సామాజిక వర్గ నేతలు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం 25 వేల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య ఆత్మ గౌరవ భవనం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చేతుల మీదుగా ప్రారంభం జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి సంఘ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.



బన్సీలాల్ పేట్ డివిజన్ బండమైసమ్మ నగర్‌బస్తీలో అంబేద్కర్ సేవ సంఘం ఎంఆర్‌పీఎస్ జాతీయ కార్యదర్శి గత మున్సిపల్ ఎన్నికల బన్సీలాల్ పేట్ డివిజన్ బీజే పీ అభ్యర్థి గందమాల స్పందన తండ్రి కీ.శే. రాజ ఎల్లయ్యలి జయంతి కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి , ఎన్‌డీపీ మాజీ ఉపాధ్యక్షులు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్‌రెడ్డి , రాష్ట్ర బీజేపీ యువ మోర్చా మర్రి పురు రవరెడ్డిలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ-బేగంపేట

25,26 తేదీల్లో ఆల్ ఇండియా స్టూడెంట్ కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్‌కాలేజ్‌లోని పొలి టికల్ సైన్స్ సెమినార్ హాల్‌లో శనివారం భారత్ బచావో తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఫిబ్రవరి 25,26న జరగబోయే ఆల్ ఇండియా స్టూడెంట్ కాన్ఫరెన్స్ సన్నా హక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భారత బచావో నేషనల్ వైస్ చైర్మెన్ కార్డియాలజీస్ట్ డాక్టర్ ఏం. ఎఫ్ గోపీనాథ్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీలకు సరైన నిధులు ఇవ్వకుండా సరిపడా ఫ్యాకల్టీ నియ మించకుండా విద్యా ర్థులపై ఫీజుల భారాన్ని పెంచుతూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తు ందని మండిపడ్డారు. సైంటిఫిక్ టెంపర్‌ను పెంచాల్సి పోయి విద్యను పూర్తిగా కషా యికరిస్తు, రాజ్యాంగ విలువల్ని తుంగలోకి తొక్కుతుందన్నారు. ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.చింతాగణేష్ మాట్లా డుతూ యూనివ ర్సిటీలో సరిపడా వసతులు కల్పించి క్వాలిటీ ఆఫ్ ఎడ్యు కేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు, అందరూ 24,25న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే ఆల్ ఇండి యా స్టూడెంట్స్ కాన్ఫరెన్స్‌ను విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారత్ బచావో రాష్ట్ర నాయ కులు ఓయూ రీసెర్చ్ స్కాలర్స్ అసోసి యేషన్ సభ్యులు ఆజాద్, భారత్ బచావో రాష్ట్ర నాయ కులు మహేష్, శ్రావ ణ, గణేష్, సనత్ జయసూర్య, సూర్యుడు, ఏఐఎస్ఎఫ్ సత్య ,ఎస్ఎఫ్ఐ రవి నాయక్, పీడీఎస్‌యూ శ్రీను, గిరిజన శక్తి హనుమంతు నాయక్ ఏఎంఎస్ఏ సైదులు డీఎస్ఏ నాయకులు, బారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్య విలువలకు తూట్లు

- మాజీ జస్టిస్ చంద్రకుమార్

నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశంలో ప్రజాస్వామ్య విలువలను బీజేపీ హయాంలోని కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచారని ఎన్నికల కమిషన్ నియామకాల ప్ర క్రియను కేంద్ర ప్రభుత్వం ప్రధాని అనుమతించని నియమ నిబంధ నలతో నడవడం ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయనమని మాజీ జస్టిస్ చంద్రకుమార్ ఆరోపించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాస్వామ్య రక్షణ సమితి ఆవిర్భావ సమావేశం నిర్వహించారు. అనం తరం పలువురు వక్తల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ఎన్నికల కమి షన్‌ను నిర్వీర్యం చేసిందని, న్యాయ వ్యవస్థను తమ చేతుల్లోకి తీసుకో వాలని చూస్తున్నారన్నారు. బీసీల వ్యతిరేకి బీజేపీ పార్టీ రానున్న ఎన్నిక ల్లో మతోన్మాది. విచ్ఛినకర, కార్పొరేట్ శక్తులను ఓడించాలని పిలుపు ని చ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికే ఈ సమితిని ఏర్పాటు చేశా మని, ఎన్నికల్లో డబ్బు, మద్యం, బహుమతులు ఇచ్చే వారిని వ్యతిరేకిం చాన్నారు. ఆ పార్టీలను రద్దు చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రధాన కార్యదర్శి కామేశ్వర్‌రావు అన్నారు. మళ్లీ బీజేపీ ప్రభుత్వం వస్తే ప్రజాస్వామ్యం చచ్చిపోతుందని ఓట్ నీడ్ గ్యారంటీ అధ్యక్షురాలు సాగ రాబేగం అన్నారు. కొంత మంది పార్టీ కండువాలు జేబుల్లో పెట్టుకొని తిరుగుతూ అవసరాన్ని బట్టి రంగులు మారుస్తూ వేరే పార్టీల్లోకి వెళ్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే హక్కులు పోతాయన్నారు. అనంతరం కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా జస్టిస్ 'చంద్ర'కుమార్, ఉపాధ్యక్షుడిగా ప్రొఫెసర్



గాలివినోద్ కుమార్, ప్రధానకార్యదర్శి అబ్దుల్ మజీద్ షోయబ్, కార్య దర్శిగా డాక్టర్ గోపీనాథ్ తదితరులు ఎన్నికయ్యారు. త్వరలోనే ప్రజా జిల్లా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ అన్వర్ కుమార్, పేట భాస్కర్, దీపక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నా ఎన్నికకు సహకరించిన వారికి ధన్యవాదాలు



- ఉస్మానియా పల్మనాలజీ డాక్టర్ రాజీవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (కో-ఆప్షన్) మెంబర్‌గా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పల్మనాలజీ (ఉస్మానియా), కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ అండ్ చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ ఎం.రాజీవ్ నాయక్ తెలిపారు. కొన్నేండ్లుగాాక్టర్ల ప్రతినిధిగా ప్రజారోగ్యం, డాక్టర్స్ సమాజం కోసం చేసిన కృషి, గుర్తింపునకు గాను తనకు దక్కిన ఈ పదవికి ఆనందిస్తున్నట్టు తెలిపారు. ఈ పదవి తనపై మరింత భాధ్యతను పెంచిందన్నారు. అంతే బాధ్యతగా ప్రజారోగ్యం, సమాజం కోసం పని చేస్తానని రాజీవ్ తెలిపారు.

బడ్జెట్‌లో ఆర్టీసీకి కేటాయింపు పట్ల హర్షం

నవతెలంగాణ -సిటీబ్యూరో

ఆర్టీసీకి రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు రూ.300 కోట్ల చొప్పున కేటాయించడం, అదేవిధంగా బీఆర్ఎస్ పెండింగ్ పెట్టిన 2013 కు సంబంధించిన వేతన సవరణ బకాయిలు 50 శాతం బాండు డబ్బులు రూ.280 కోట్ల ప్రకటించడం చాలా సంతోషకరమని.. డీసీసీ ప్రధాన కార్యదర్శి వికారాబాద్ జిల్లా, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రికి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది టీఎస్‌ఆర్టీసీనీ బలోపేతం చేయడానికి చాలా ఉపయోగపడుతుందని.. కొత్త బస్సులను రిలీజ్ చేయడం కూడా చాలా సంతోషకరమన్నారు. అదేవిధంగా టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయు డేట్ అఫ్ అపాయింట్మెంట్ ప్రకటించాలన్నారు. టీఎస్‌ఆర్టీసీలో పది సంవత్సరాల నుంచి వేతన సంవత్సర జరగలేదని అందువలన వేతన గురించి స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. అదేవిధంగా ఆర్టీసీలో ఉన్న బానిస సంకెళ్ల పోవాలంటే ఆర్టీసీలో యూనియన్లను అనుమతించాలని, అప్పుడే ఆర్టీసీలో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతావని, వేధింపులు పోతాయని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

నిమ్స్, ఉస్మానియాకు ఊరట..!

- సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్‌కు నిధులు
- త్వరలో 'నయా' ఉస్మానియా
- పేదలకు మరింత మెరుగైన వైద్యం





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర బడ్జెట్‌లో నిమ్స్, ఉస్మానియా హాస్పిటల్స్‌కు పెద్ద పీట వేశారు. ఉస్మానియా హాస్పిటల్‌కు కొత్త భవనం నిర్మించేందుకు బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. అలాగే నిమ్స్ వైద్యశాల విస్తరణను త్వరగా పూర్తి చేసేందుకు తగినన్ని నిధులు కేటాయిస్తామని ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ముఖంగా వెల్లడించారు. హైదరాబాద్ జనాభాకు ఇక్కడ ఉన్న వైద్య సేవలకు అస్సలు పొంతనే లేదు. ఈ విషయాన్ని గ్రహించిన సర్కార్ హైదరాబాద్‌లో వైద్య సేవలను విస్రృత పరిచేందుకు కృషి జరిగేలా కనిపిస్తోంది. దీనికితోడు హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని వైద్య, ఆరోగ్యశాఖలో ఖాళీలు చాలా ఉన్నాయి. డిప్యూటేషన్లు కూడా ఇదే స్థాయిలో ఉన్నాయి. రెండు రోజుల క్రితమే డిప్యుటేషన్లను రద్దు చేసిన సర్కార్ ఖాళీలను కూడా భర్తీ చేస్తామని ప్రకటించడంతో జిల్లా ప్రజలకు వైద్యం మరింత చేరువ కానుంది.

త్వరలో 'నయా' ఉస్మానియా

ఉస్మానియా హాస్పిటల్‌కు పూర్వ వైభవం తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీనిచ్చింది. చెప్పినట్టుగానే హాస్పిటల్ కొత్త భవన నిర్మాణానికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. చాలా కాలం నుంచి ఉస్మానియా హాస్పిటల్ ట్విన్ టవర్స్ నిర్మించాలనీ, పడకలను పెంచాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. కానీ, పనులు ముందుకు సాగలేదు. బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఉస్మానియా హాస్పిటల్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడంతో రోగులు, వైద్యుల్లో ఆశ చిగురించాయి. కాగా.. ఉస్మానియా హాస్పిటల్ ప్రాంగణంలో ప్రస్తుతం మూడు భవనాలు ఉన్నాయి. పాతభవనం శిథిలం కావడంతో దానికి తాళం వేశారు. అక్కడి పడకలను కులీకుతుబ్‌షాహ, ఓపీ భవనానికి తరలించారు. దాదాపు 450 వరకు పడకలు ఉండగా.. అందులో సగం లోపు మాత్రమే పడకలను ఇతర వార్డులకు తరలించగలిగారు. కులీ కుతుబ్‌షాహ భవనంపై షెడ్డు వేసి కొన్ని పడకలను ఏర్పాటు చేసినప్పటికీ సరైన సదుపాయాలు లేవు. హెరిటేజ్ నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా ఇక్కడ మూడు భవనాలను నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు మ్యాప్‌ను కూడా సిద్ధం చేసింది. ఐదెకరాల స్థలంలో రెండు కొత్త భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూడేండ్లలో వీటిని నిర్మించి రోగులకు సేవలు అందించాలని అనుకున్నారు. ఆరేండ్లు గడిచినా కొత్త భవనాల ఊసే లేదు. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని ప్రకటించడంతో కొత్త భవనాలను త్వరగా నిర్మించే దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్‌కు పెద్దపీట

నగరానికి నలు దిక్కులా నాలుగు సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్ నిర్మిస్తామని గత ప్రభుత్వం ప్రకటించి పనులు మొదలు పెట్టింది. కానీ నిధులు విడుదల చేయక పోవడంతో పనులు ముందుకు సాగలేదు. కొత్తపేటలో రూ.900 కోట్లు, సనత్‌నగర్‌లో రూ.882 కోట్లు, అల్వాల్‌లో రూ.897 కోట్లతో సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్ నిర్మించడానికి గత సర్కార్ పూనుకున్నా.. ముందుకు సాగలేదు. గ్రేటర్ హైదరాబాద్ శర వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందడం లేదు. దీంతో బాధితులు తప్పని పరిస్థితుల్లో ఉస్మానియా, గాంధీ, నిమ్స్, ఇతర అనుబంధ హాస్పిటల్స్‌ను ఆశ్రయిం చేవారు. దీంతో ఈ హాస్పిటల్స్‌లో కూడా రద్దీ ఎక్కువైంది. ఈ విషయాన్ని గ్రహించిన సర్కార్ ఈ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కాగా టిమ్స్ ఆధ్వర్యంలో రూ.2679 కోట్లతో మూ డు హాస్పిటల్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ హాస్పి టల్స్ అందుబాటులోకి వస్తే 16 స్పెషాల్టీలో 15 సూపర్ స్పెషాల్టీ సర్వీసుల్లో పీజీ సీట్లు అందు బాటులోకి వచ్చేవి. కానీ వీటిలో ఒక్క హాస్పిటల్ భవన నిర్మాణం కూడా పూర్తి కాలేదు. ప్రస్తుత బడ టెలో ఈ హాస్పిటల్స్ నిర్మాణానికి నిధులను కేటాయించడంతో త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని రోగులు, వైద్యులు ఆశిస్తున్నారు.



బాల వికాసంలోనే భవితవ్యం

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్.

నవతెలంగాణ-సిటీబ్యూరో

సవాళ్ళను సునాయాసంగా అధిగమించే శక్తివంతమైన నవతరం సృష్టికి బాల సాహిత్యమే మూలమని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో జరిగిన బాల వికాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంజనేయ గౌడ్, బుక్ ఫెయిర్ అధ్యక్షుడు,రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్ తో కలిసి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల వికాసంలోనే రాష్ట్ర, దేశ ఆరోగ్యకర భవితవ్యం మిళితమై ఉందన్నారు. స్మార్ట్ ఫోన్ లే రిసోర్స్ సెంటర్ లుగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో, సామాజిక మాధ్యమాలను బాల సాహిత్య వ్యాప్తికి సాధనంగా వినియోగించే కార్యాచరణను బుద్ధి జీవులు ముందుకు తీసుకొనిపోవాలన్నారు. నెహ్రూ, బాల ఇందిరాగాంధీల మధ్య ఉత్తరాలలో నడిచిన సాహిత్య, సామాజిక చర్చ లే,దివంగత ప్రధాని ఇందిరా గాంధీని ఎన్నో సంక్షోభాలను ఎదుర్కునే నేతగా తీర్చిదిద్దాయన్నారు. ఆత్మహత్యలు లేని ఆనంద సమాజానికి, నూతన ఆవిష్కరణల సృష్టికర్తలుగా నవతరం ఎదగడానికి బాల సాహిత్యం బలమైన బీజమేస్తుందని వివరించారు. తల్లిదండ్రులు కూడా బాల సాహిత్యం ఆస్వాదించేలా పిల్లలను ప్రోత్సాహించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బడుల్లో, గ్రంథాలయాల్లో బాల సాహిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.

బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల్ని విభిన్న రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సాహించాలని, తద్వారా పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందుతుందని అన్నారు. బాల వికాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈరోజు సమాజాన్ని ప్రభావితం చేస్తున్న మాధ్యమం సినిమాలలో సినీ దర్శకులు, రచయితలు ఉత్తమ భావి భారత పౌరులను తయారు చేయడానికి బాల సాహిత్యాన్ని ప్రోత్సాహించే సన్నివేశాలను, సందర్భాలను విరివిగా సృష్టించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు చొక్కాపు వెంకట రమణ, సిపి ప్రసాద్, వి‌ఆర్ శర్మా బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు కోయా చంద్రమోహన్, సెక్రటరీ ఆర్ వాసు, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అబ్దుల్లాపూర్ మెట్ ఎంఈవో వెంకట్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వశిష్ట గ్రామర్ హైస్కూల్ లో జాతీయ హరితదళ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఏకపాత్ర అభినయం, నాటక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ నేతృత్వంలో హరితదళ సమన్వయకర్త, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 21 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన డ్రామా, నాటకాలు, ఏకపాత్ర అభినయాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా

ఎంఈవో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల జీవన సమతుల్యం దెబ్బతింటోందని అన్నారు. ప్లాస్టిక్ భూతం నేల, నీరు, ఆహారం, గాలిని, మానవ జీవన విధానాన్ని కలుషితం చేస్తుందన్నారు.రేపటి తరం బాగుండాలంటే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ మీనేంధర్ రావ్, ప్రిన్సిపాల్ మమతలు మాట్లాడుతూ పర్యావరణం కాలుష్యం వల్ల మానవ మనుగడ కష్టం అవుతోందని, ఇది దేశ వికాసానికి విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీసీ ఇన్‌చార్జ్ రాజశేఖర్, కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు, జ్యూరి సభ్యులు మురళి మోహన్ చారి పాల్గొన్నారు. విజేతలకు నగదు ప్రోత్సహకాలు, బహుమతులు అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE II Addl. JUNIOR CIVIL JUDGE AT : Sangareddy
IA No. 176 of 2022 and O.S. No. 300 of 2022

Between;
Smt. Seelam Vijaya @ Vijayalaxmi ...Plaintiff
And
M/S Manjira Agricultural Farms & Others ... Defendants

To,
1. Sri.Kottala Mohan Reddy S/o. Kottala Ramalingareddy, age 36 Yrs, Occ. Business, R/o.H.No.3-1-63, Ramshanker Nagar, Ramanthapur, Hyd.
2. Jagruthi Constructions, Rep By. Veerannagari Goutham Reddy, H.No:1-88/2, Gem square, III Floor, Above HDFC Bank, Madhapur 500081.
3.M/s.Praneeth Projects, represented by Sri.P.Ramanjaneya raju, S/o. Late Suryanarayanaraju, Age 53 Yrs, Occ. Business, R/o.H.No.21, Laxmi Gayathri Enclave, Samatha Nagar, Opp. MNR PG College, Kukatpally, Hyderabad-72

Please take Notice that the above case is is posted on 19-02-2024 at 10.30 AM before the Hon'ble court for your appearance. If you fail to appear before Hon'ble Court on said day & time, the Matter will be decided Ex-Parte.

//by order of the court//

P.Jaipal reddy
Advocate
9440003620

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, SECUNDERABAD
A.S.NO: 7 OF 2024

BETWEEN:-
Amit Chauhan, S/o.Late Chandra dev Singh @ Shyam Singh, Aged 43 Years, Occupation: Business, R/o 9-3-121/122, Regimental Bazar, Secunderabad 500025 ...Appellant/Plaintiff
AND
1.Defence Estate Officer (DEO), Ministry of Defence Government of India, Telangana and Andhra Pradesh Circle S.P. Road, Secunderabad.500 003
2.Tahsildar,Secunderabad Mandal, Beside Fire Station, S.P. Road, Secunderabad.500 003
3. All the Concerned ...Respondents/Defendants

To
All the concerned.
Whereas the above name plaintiff has filed the above Appeal/Suit to declare him as Legal Heir of Late Chandradev Singh @ Shyam Singh and the said Appeal/Suit is posted **on 08-04-2024 at 10.30 AM** for your appearance for any objections/claims. Any persons having objections in regard to the above claim shall appear in person or through his advocate **on 08-04-2024** before the above mentioned court, failing which the matter will be decided Ex-Parte.

(BY ORDER OF THE COURT)

SMT.TARA SHARMA,
ADVOCATE,
Flat No 201,II Floor, Murlidhar Apartments, Boosareddyguda, West Maredpally, Secunderabad.500 026. Telangana
Ph: 98490-18615

IN THE COURT OF THE 1st ADDL DIST & SESSIONS JUDGE AT SURYAPET
O.P.No.166 OF 2019

Between:
బసిరి విశాల్ @ విశాల్ జీ ....పిటీషనర్
మరియు
1.మేకల మల్లేష్
2. ద జనరల్ మేనేజర్ APSRTC ముషీరాబాద్ & హైదరాబాద్. ....రెస్పాండెంట్స్

టు
R1.మేకల మల్లేష్ తండ్రి:యల్లయ్య,వయస్సు: 35 సం॥లు, వృత్తి: ఆర్టీసీ డ్రైవర్, R/o.Ho. No.3-1-104/1,మల్లాపూర్ గ్రామం, ఉప్పల్ ,నాచారం,రంగారెడ్డి జిల్లా.

పైన తెలిపిన పిటీషనర్ పై గౌరవనీయ కోర్టులో సెక్షన్ 166 యం.వి.యాక్ట్ 1988 మరియు రూల్స్ 455 ఆంధ్రప్రదేశ్ యం.వి. యాక్ట్ రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్ట పరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీ లోని 1వ వారికి కోర్టు ద్వారా పోస్టు ద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగి వచ్చినది.పై కేసు మీ హాజరు నిమిత్తం ది.12.02.2024న కలదు. కావున మీరు ఆ రోజున పై కోర్టు యందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉ॥10.30 గం॥లకు హాజరుకాగలరు. లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పుచెప్పబడును.

(కోర్టువారి అనుమతితో)

గోంద్రాల అశోక్
అడ్వకేట్,సూర్యాపేట.
సెల్:9490569341.

పబ్లిక్ నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు లో

TR.O.P. NO.33/2023

Between
Nalamalapu Sridevi. ... Petitioner
Vs
Nalamalapu Anjamma and 3others .... Respondents

To (R.3) 3rd Respondent
Nalamalapu Mahitha, W/o Serireddy Esunadha Reddy, R/o D.No. 12-1-334/17/2/1, Santhi nagar, Lalapeta, Secundera bad. Telangana State,

పై నెంబరు ట్రాన్స్ఫర్ OP లో రేస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసులు జారి నిమిత్తం 28.02.2024కి వాయిదా వేసి మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయ వలసినదిగా గౌరవ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పైతెల్పిన వాయిదా తేదీన ఉదయం గం.10.30లకు పైతెల్పినకోర్టులో స్వయముగా కానీ లేక ప్లీడర్ ద్వారాగాని హాజరై మీకు గల అక్షేపణలు తెలియపరచు కోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఈ ప్రకటన ద్వారా తెలియ జేయడ మైనది.

కోర్టు వారి అనుమతి మేరకు

ఇట్లు
P.V. ఉదయ భాస్కర్ రావు, బి.కామ్., బి. యల్.,
అడ్వకేట్ / ఒంగోలు ఆపోజిట్ సరోజినీ హాస్పటల్,
VIP రోడ్ - డోర్.నం.
లాయర్ పేట - ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CHOUTUPPAL YADADRI BHONGIR DISTRICT AT: CHOUTUPPAL
O.S.NO.172 OF 2023

BETWEEN:
Yekapally Sathemma ...Plaintiff
AND
T.Ravi Kumar and others ...Defendants

To,
S.Devendar Reddy, S/o.Musalaiah aged about 45 yrs, Occ: Business, R/o.H.No.10-11-662, Diisukhnagar Hyderabad, ...D.No.4

Please take notice that Plaintiff had filed the above O.S.No.172 of 2023 is filed on the file of Hon'ble Principal Junior Civil Judge, At Choutuppal, Yadadri Bhongir District by the plaintiff herein for suit for cancellation of the agreement of sale cum general power of attorney with possession bearing document No. 3640 of 2006 dated 04.07.2008 and sale deed bearing document bearing No.2926 of 2006 dated 26.05.2009 executed by plaintiff in favour of T.Ravi Kumar and perpetual injunction against the respondents/ defendants and the Hon'ble court was pleased to order paper publication for your appearance as such you are hereby suggested to appear before the Hon'ble court personally or through your advocate on 23.02.2024 at 10.30 A.M or otherwise the matter will be decided. Hence the Notice.

(BY ORDER OF THE HON'BLE COURT)

S.NARENDER REDDY
T.MOHAN
ADVOCATES
0/o. Flat No. 103, City Center Apartments, Margadarshi Colony Kothapet, Hyderabad-500 102
Ph: 9848061996

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CHOUTUPPAL YADADRI BHONGIR DISTRICT AT: CHOUTUPPAL
I.A.NO.186 OF 2023 IN O.S.NO.172 OF 2023

BETWEEN:
Yekapally Sathemma ...Petitioner/Plaintiff
AND
T.Ravi Kumar and others ...Respondents/Defendants

To,
S.Devendar Reddy, S/o.Musalaiah, aged about 45 yrs, Occ: Business, R/o.H.No.10-11-662, Dilsukhnagar, Hyderabad, ...R/D.No.4

Please take notice that Plaintiff had filed the above petition for ad-interim, injunction orders with I.A.No. 186 of 2023 in O.S No.172 of 2023 is filed by the plaintiff herein for suit for cancellation of the agreement of sale cum general power of attorney with possession bearing document No.3640 of 2008 dated 04.07.2008 and sale deed bearing document bearing No.2926 of 2006 dated 26.05.2009 executed by plaintiff in favour of T.Ravi Kumar and perpetual injunction against the respondents/ defendants and the Hon'ble court was pleased to order paper publication for your appearance as such you are hereby suggested to appear before the Hon'ble court personally or through your advocate **on 23.02.2024 at 10.30 A.M** or otherwise the matter will be decided. Hence the Notice.

(BY ORDER OF THE HON'BLE COURT)

S.NARENDER REDDY
T.MOHAN
ADVOCATES
0/o. Flat No.103, City Center Apartments, Margadarshi Colony Kothapet, Hyderabad-500 102
Ph: 9848061996

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CHOUTUPPAL YADADRI BHONGIR DISTRICT AT: CHOUTUPPAL
I.A.NO.187 OF 2023 IN O.S.NO.172 OF 2023

BETWEEN:
Yekapally Sathemma ...Petitioner/Plaintiff
AND
T.Ravi Kumar and others ...Respondents/Defendants

To,
S.Devendar Reddy, S/o.Musalalah aged about 45 yrs, Occ: Business, R/o.H.No.10-11-662, Dilsukhnagar, Hyderabad. ...R/D.No.4

Please take notice that Plaintiff had filed the above petition for ad-interim, injunction orders with I.A No.187.of 2023 in O.S.No.172 of 2023 is filed by the plaintiff herein for suit for cancellation of the agreement of sale cum general power of attorney with possession bearing document No.3640 of 2008 dated 04.07.2008 and sale deed bearing document bearing No.2926 of 2006 dated 26.05.2009 executed by plaintiff in favour of T.Ravi Kumar and perpetual injunction against the respondents/defendants and the Hon'ble court was pleased to order paper publication for your appearance as such you are hereby suggested to appear before the Hon'ble court personally or through your advocate on 23.02.2024 at 10.30 A.M or otherwise the matter will be decided. Hence the Notice.

(BY ORDER OF THE HON'BLE COURT)

S.NARENDER REDDY
T.MOHAN
ADVOCATES
0/o. Flat No. 103, City Center Apartments, Margadarshi Colony Kothapet, Hyderabad-500 102
Ph: 9848061996

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE R.R. DISTRICT AT: L.B.NAGAR
O.S.NO. 844 OF 2022

BETWEEN:
Bhona Bai & Others ...Plaintiffs
AND
Bharat Singh & Others ...Defendants

TO,
Def No.12. VIJAY SINGH S/o.SRI. T.SHANKER SINGH, Aged about: 51 years, Occ: Business, R/o.H.No 18-8-444/11, Uppuguda, Hyd-53.
Def No.13. D.ASHOK S/o.LATE. D.SATYANARAYANA, Aged about: 64 years, Occ: Busines, R/o.H.No. 3-5-171, Narayanaguda, Hyd-29.
Def No.14. MIR AIYAZ ALI S/o. SRI MIR AHMED ALI, Aged about: 39 years, Occ: Business, R/o.H.No. 18-8-450/20/1, Edi Bazar, Hyd-23.
Def No.15. S.K.V.KRISHNAM RAJU, S/o.LATE S.K.V.V.B.RAJU, Aged about: 62 years, Occ: Business, R/o.H.No.119, Kamala pur Colony Phase-III, Hyd-34.

NOTICE

Please take notice that the plaintiffs had filed the above suit for Partition and Separate Possession against the defendants herein before the Hon'ble court and coming for appearance of the above defendant No's.12 to 15 and it is posted **on 12.03.2024** by the Hon'ble Court for your appearance, therefore you appeared before the Hon'ble Court through personally or through authorized counsel or otherwise, the matter will be adjudicated in due process of law. Hence this notice.

//BY ORDER OF THE COURT//

K. PANDURANGA REDDY
H.RAM SINGH
ADVOCATES
Flat No B1, B Block, Durga Enclave, R.K.Nagar, Attapur, Rajendranagar, Hyd-48.
Cell No: 9848078254

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: CHEVELLA RANGA REDDY DISTRICT
O.S.NO. 204 OF 2022

BETWEEN:
Smt.Elkagudem Lavanya ...Plaintiff
AND
Ibrahimpally Ramulu & others ...Defendants

To,
1.D-6.Smt. Rabia Jeddy @ Rabia Jeddy Gulnat, W/o Dr.S.A.Hasan, aged about 62 years, Occ: House wife, R/o.Plot No.45, Road No.12, Banjarahills, Hyderabad.
2.D-8.Syed Sibtenabi Abedi Sohrab, S/o.Dr.S.A.Hasan, Aged about 43 years, Occ: Business, R/o.Plot No.45, Road No.12, Banjarahills, Hyderabad.
3.D-11.Abdul Nayeem Khan S/o.late Abdul Mazeed Khan, Aged about 70 years, Occ: Business, R/o.H.No.8-1-398, 4 th Floor, Paramount Hills, Tolichowki, Golkonda, Hyderabad.
4.D-18.Smt.Hemalaya Kumari Murukonda, W/o.Raghunath Babu Murukonda, Aged about 41 years, Occ: Housewife, R/o.Flat No.302, Sai Swapna Apartments, Plot No. A/9, Road No.4, Apollo Hospital, Jubilee Hills, Hyderabad.

Please take notice that the Plaintiff has been filed the suit for Partition and separate possession claiming her 1/4 th share in respect of the suit schedule property in Sy.No.63, admg. Ac.4-29 guntas and in Sy.No.64, admg. Ac.02-28 guntas, total admg. Ac.7-17 guntas, situated at Gollapally village, Chevella Mandal, Ranga Reddy Dist., T.S. Wherein you No.1 to 4 are the Defendants No.6, 8, 11 &18 respectively and the matter is posted **to 18-03-2024** for your appearance. Therefore make it convenient to attend before the Hon'ble court on the said date **at 10-30 A.M** either in person or through advocate or else the matter will be heard in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//

SD/-
G. MAHESH KUMAR
M.MAHESH
ADVOCATES
Shankerpally,Ranga Reddy Dist.
Cell: 9866416816

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XVII ADDL.MM COURT, RANGA REDDY DISTRICT: AT: MAHESHWARAM
OS.NO. 26 OF 2024

BETWEEN:
1.Smt.Kanchan Srinivasan, W/o.Late Kartik Srinivasan, A/a: 37yrs,Occ: Pvt. Employee, R/o.F.NO.202, PT34, Sai SushelaNilayam, Road No.4D, Krihna Nagar Colony, Meerpet Village, Uppal Mandal, Medchal-Malkajgiri District-500040, TS.
2.Miss Shagun Srinivasan, D/o.Late Kartik Srinivasan, A/a: 4yrs,Occ: Minor, R/o.F.NO.202, PT34, Sai Sushela Nilayam, Road No.4D, Krihna Nagar Colony, Meerpet Village, Uppal Mandal, Medchal-Malkajgiri District-500040, TS.
3.Smt.Manjula Devi Pukota, W/o Srinivasan Pukota, Mother of Late Kartik Srinivasan, A/a: 57yrs Occ: House-wife, R/o.F.NO.202, PT34, Sai SushelaNilayam, Road No.4D, Krihna Nagar Colony, Meer pet Village,Uppal Mandal,Medchal-Malkajgiri Dist-500040, TS. ....Plaintiffs
AND
1.The Tahsildar,Maheshwaram Mandal,Ranga Reddy Dist-501359
2. All Concerned ....Defendants

To,
ALL CONCERNED ...Defendant no.2

Please take notice to all concerned and it is informed that the above named Plaintiffs has filed Plaint under order-VII, rule-1 read with section-26 of CPC, suit for declaration of legal heirs and if any person have any claim of whatsoever in the above said suit and the said O.S NO.26 OF 2024 is posted for all of your appearance and hearing in person or through advocate on 05.03.2024 at 10.30 a.m, before the Honorable Junior Civil Judge-Cum-XVII Addl. MM, R.R.District at Maheshwaram, failing which the said suit will be heard and decided in your absence.

(BY ORDER OF THE COURT)

SD/-
VIKAS CHAND,
ADVOCATE,
D. No.112, 1 st Floor, Happy Trade Centre, S.D.Road, Secunderabad-500003.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT; AT: KUSHAIGUDA
I.A.NO. 556 OF 2022 IN O.S.NO. 1572 OF 2017

BETWEEN:
T.Sundara Rajan ...Petitioner/Plaintiff
AND
Vanipuri Cooperative Housing Society Ltd. Reptd.by its President Sri T.L.R. Murthy& another ...Respondents/Defendants

To,
1)VANIPURI COOPERATIVE HOUSING SOCIETY LTD. Regd. No.TAB 140, represented by its President Sri.T.L.R. Murthy, S/o. T.S.N.Murthy, Office at H.No.6-1-1063/8/4, Lakdikapool, Hyderabad.
2)Jonnalagadda Ramalingeswara Sharma, S/o.Sri.J.Lakshmi Narayana, A/a. 66 years. Occupation: Retired ECIL Employee, R/o.Plot No.484, LIG-B, Dr. A.S.Rao Nagar, ECIL Post, Hyderabad-500062.

Whereas the Petitioner/Plaintiff have filed the above suit against you for Suit for declaration and declaring the Sale Deed No.3684/1982 as null and void. The above case is posted **to22.03.2024** You are hereby summoned to appear either in person or through your advocate **at10-30 A.M.** on the above said date before the Hon'ble Court, failing which the petition will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)

K.YADAGIRI RAO
ADVOCATE
207 & 208 Aditya Towers, Vinayakanagar, Neredmet, Secunderabad-500056
Ph No.9010295600

PUBLIC NOTICE

This Public Notice is being issued to "Public at large" on Behalf of my client **Mr. Rohit Sethi** Director- INVINCIBLE US INFRASTRUCTURE PVT LTD. for "FINALCIAL FRAUD, CHEATING AND CRIMINAL BREACH OF CONTRACT AND TRUST" committed by 1. **CW AIR CONDITIONERS** – H NO. 7-1-27/6, behind Hotel Green Park, near Bhanu Deluxe Towers, Leelanagar, Ameerpet, Hyderabad Telangana 500016 (Dealer of Mitshubhi AC).

My client is being cheated by above entities under the Goodwill of Mitsubishi CW AC by furnishing various false representation, assurance and promise and undertaken Contract by issuing PO No. IUIPL/WO/005/22-23 and IUIPL/WO/006/22-23 for installation of AC for office of "Invincible Us Law Agency"; and Collected 20% advance and 80% prior to Delivery of Material. Subsequently they breach the Contract by "Delay in delivery, demanded extra money during installation, compromised quality of goods, Damaged the structure during installation, bad installation resulting leakage, No-responsibility by supplier and finally All supplied AC stopped working". Further on search supplier absconded and not traceable on the address given in PO and not reachable on phone, also the legal Notice served to them returned unclaimed; which cause extreme mental torcher and harassment to my client. My client spends Rs.12 lacs and now it's not working.

My client further wish to inform Public at large that the above vendor does not have any expertise and Skill in the field of AC. And Thus all the Concerned person / entity are requested to take a note of that and be cautious of above entities of his illegal Act. And Deeds and intimate to Advocate Vandan Kumar for whereabouts of them to serve the legal Notice and subsequent action thereon.

This is Final Notice to above two entities to come forward with his pardon note and pay off the loss incurred by my client within 15 day of Publication of this Notice, failing which my client will free for all legal action and remedy thereof.

Vandan Kumar & Associates
(Advocate)
10th Floor, Dhukka Chamber, Malad (E), Mumbai-400097
Ph.9326366062

PUBLIC NOTICE

This is to inform that General Public that My Client M**R. KURELLI RAVI S/O. MR.RAMULU** aged about 61 years Occ : Retd RTC Employee. R/O. 12-1-39/46, HB COLONY, LALAPET SECUNDERABAD, Telangana-500017 intended to entered in to Agreement of sale to purchase of Residential H No 12-1-39/102, 103 on plot no102 & 103 admeasuring 114.3 Sq Yards OR 95.56 Sq Meters, Plinth area 379 Sq feet, RCC, situated at Ganesh Nagar, Lalapet Secunderabad Telangana 500 017, bounded by :-North : House of Lingamaiah,South : House of K. Narsimaiah,East : Road, West : House of Vasu

From Mrs. ChiluKuri Pushpaveni and Others & All Legal heirs who are the Absolute Joint Owners of above Mentioned Property. My Client has paid token amount as Part of the Sale Consideration and intends to proceed with the Registration of sale regarding the aforesaid Property. THE HON'BLE DISTRICT LEGAL SERVICES AUTHORITY, CITY CIVIL COURT AT HYDERABAD, PASSED AWARD IN CPLC NO. 194 OF 2023, Dated 06-02-2024.

Hence, the Present Public notice is therefore being issued, intimating the general public that my client would be proceed with conclusion of the sale transaction by getting the above mentioned property registered in his name or in the name of his Nominees, and calling for objections, if any, from the general public to be submitted within One Week from the date of this advertisement, to the undersigned in writing giving details of the objections being put forth together with Documentary Proof, If any falling which my Client would Proceed with the Finalization of the Transaction and no claims whatsoever thereafter would be entertained.

G Narsing Rao,
Advocate,
OFFICE ADDRESS: H.NO 12-1-1284/1, SHANTHI NAGAR, NORTH LALAGUDA,SECUNDERABAD-17
Ph No. 9246184025 / 9848799396

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT: NALGONDA
I.A.NO. 1102 OF 2023 IN O S NO. 15 OF 2009

Between:-
Yeshamalla Manjula Bai. ...Plaintiff
AND
Maila Ramesh Kumar & others. ...Defendants

To,
Respondent No.6. M/s Susruta Educational Academy Hyderabad, Rep.by its Secretary
Mr. G. Saibaba Reddy,O/o: 7-1-638, Flat No 116, Bhanu Enclave, Near ESI Hospital Erragadda, Hyderabad-500038.

Take notice that the petitioners filed the above petition to appointment of Advocate Commissioner and the said petition is posted on 20.02.2024, for your appearance in the above case. If anybody have objection in this regard, appear before the Court on the said date at 10.30 AM. Otherwise, the matter will be decided Exparte. Hence, you are hereby directed to appear in persons or through Advocate before the Hon'ble Court at Nalgonda on 20.02.2024, at 10.30 AM without fail, if you failed to appear before the Hon'ble Court which the matter will be decided against you as per law.

"BY ORDER OF COURT"

M/S M. VIJAYAKANTH
M.Z AHMED
Advocates,Hyderabad.
T. KISHORE KUMAR
TS/2226/2004
SAYYAD AFROZE
TS/1357/2021
Flat no. 101, 1st floor, Lahari Homes, Street No.1,Tarnaka, Hyderabad-17.
Ph: 9848985001.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT: NALGONDA
I.A.NO. 1101 OF 2023 IN O S NO. 15 OF 2009

Between:-
Yeshamalla Manjula Bai. ...Plaintiff
AND
Maila Ramesh Kumar & others. ...Defendants

To,
Respondent No.6. M/s Susruta Educational Academy Hyderabad, Rep.by its Secretary
Mr. G. Saibaba Reddy,O/o: 7-1-638, Flat No 116, Bhanu Enclave, Near ESI Hospital Erragadda, Hyderabad-500038.

Take notice that the petitioners filed the above petition to appointment of Advocate Commissioner and the said petition is posted on 20.02.2024, for your appearance in the above case. If anybody have objection in this regard, appear before the Court on the said date at 10.30 AM. Otherwise, the matter will be decided Exparte. Hence, you are hereby directed to appear in persons or through Advocate before the Hon'ble Court at Nalgonda on 20.02.2024, at 10.30 AM without fail, if you failed to appear before the Hon'ble Court which the matter will be decided against you as per law.

"BY ORDER OF COURT"

M/S M. VIJAYAKANTH
M.Z AHMED
Advocates,Hyderabad.
T. KISHORE KUMAR
TS/2226/2004
SAYYAD AFROZE
TS/1357/2021
Flat no. 101, 1st floor, Lahari Homes, Street No.1,Tarnaka, Hyderabad-17.
Ph: 9848985001.

IN THE COURT OF THE HON'BLE XXV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO.437 OF 2021

BETWEEN:
KANCHANAPALLY KEERTI .. PLAINTIFF
A N D
BEJAN BEE And others ..... DEFENDANTS

To
D-3 SD.YOUSUF, S/o Late Nazeer, Aged about 41 years, Occ: Business, R/o H.No.8-3-165/1/A, Sanjeevareddy Nagar Road, Vikas Pune, Erragadda, Hyderabad.

NOTICE

The Plaintiffs had filed the above suit for Specific Performance against the Defendants including you in respect of premises bearing No.8-3-231/A1/68-A, Block No.8, constructed on Plot No.68/A/1, admeasuring to an extent of 108 sq.yds, situated at Sri Krishna Nagar, Hyderabad and bounded on North: H.No.8-3-231/A1/67, South: H.No.8-3-231/A1/69, East: H.No.8-3-231/A1/68/1, West: 20 Feet Wide Road. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 22.02.2024 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]

Sd/-
RAPOLU BHASKAR,
Advocate,
H.No.16-2-740/7 & 7/1, Road No.1, Kalyan Nagar, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad – 500 060.
Phone:9848498029, 9394642029

'ప్రజా సమస్యలు పరిష్కరించాలి' : కార్పొరేటర్



నవతెలంగాణ - సంతోష్ నగర్

ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి అన్నారు. డీఎస్‌నగర్‌లోని డీసిల్టింగ్ క్లీనింగ్ పనులను శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీసిన వేస్టేజ్‌ను తొందరగా తీసివేయాలని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ అన్సారి, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బొమ్మల ప్రశాంత్, చంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

యువకుడు అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సలాల బార్కస్ చాంద్రాయణ గుట్ట అలైన్ కాలనీ షాహీన్ నగర్ కాలనీలో నివాసం ఉండే అబ్దుల్ రహెమాన్ ఈ నెల 9న ఇంటి నుండి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం బంధువులను, స్నేహితులను సంప్రదించగా అతని ఆచూకీ లభించలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'ఆడబిడ్డలకు అండగా ఉప్పల పౌండేషన్'



నవతెలంగాణ - నాగోల్

పేద ఆడబిడ్డలకు ఉప్పల పౌండేషన్ అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహ అధ్యక్షుడు, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. శనివారం హైదరాబాద్ లోని కూకట్ పల్లి, అల్విన్ కాలనీకి చెందిన ప్రసన్న లక్ష్మి, గౌలిపురకు చెందిన నవనీతల వివాహాల కోసం వారి తల్లిదండ్రులు నాగోలులోని ఉప్పల శ్రీనివాస గుప్తా క్యాంపు కార్యాలయంలో శ్రీనివాస గుప్తాను కలిశారు. దీంతో స్పందించిన శ్రీనివాస గుప్తా వెంటనే వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని మంగళసూత్రం, మెట్టెలు, గాజులతో పాటు చీరలను అందజేసి, అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పెండ్లి కూతుర్లు, వారి కుటుంబ సభ్యులు, ఐవీఎఫ్ తెలంగాణ యూత్ ప్రెసిడెంట్ కట్ట రవి కుమార్ గుప్త, ఐవీఎఫ్ ముసరాంబాగ్ ప్రెసిడెంట్ నాగరాజు గుప్త, శ్రీధర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెం.12లోని ప్రభుత్వ భూమి పరిశీలన



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

హత్తిగూడలోని సర్వే నెం. 12లో ఉన్న ప్రభుత్వ భూమిని తహసీల్దార్ రవీందర్ దత్తు శనివారం సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్‌లతో కలిసి పరిశీలించారు. కుంట్లూర్ హత్తిగూడ రెవెన్యూ 12లో రావి నారాయణరెడ్డి కాలనీ ప్రజలకు క్రీడా ప్రాంగణానికి, మినీ ఫంక్షన్ హాల్‌కు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ 12వ వార్డు కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రవీందర్ దత్తుకు ఈ నెల 8న వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాలరెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాల దృష్ట్యా మినీ పంక్షన్ హాల్, క్రీడా ప్రాంగణం అవసరం ఉందని, సీపీఐ పార్టీ విన్నపానికి తహసీల్దార్ స్పందించి భూమిని పరిశీలించడం సంతోషంగా ఉందన్నారు. సర్వే నెం 12లోని ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించే కుట్ర జరుగుతోందని, ఇక్కడి ప్రాంతాల్లో కొందరు రియల్ వ్యాపారులు ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడుతూ అమాయక ప్రజలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల పరం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు.

ఆడపిల్లను చదివిద్దాం.. : సీడీపీఓ వినితాదేవి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

ఆడపిల్లను చదివిద్దాం.. అభివృద్ధి సాధికారతను సాధిద్దామని హయత్ నగర్ సీడీపీఓ వినితాదేవి అన్నారు. బాటసింగారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బేటి పడావో..బేటి బచావో కార్యక్రమాన్ని సీడీపీఓ వినితాదేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినితాదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకోవడం ద్వారా సమాజం వెలుగొందుతుందని అభిప్రాయపడ్డారు. రక్తహీనత, బాల్య వివాహాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల చిన్న తనంలోనే ఆరోగ్య సమస్యలతో పాటు, సమాజం, జీవితం పట్ల అవగాహన లేక ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కొంటారని వివరించారు. ఆడపిల్లలను చదివిద్దాం.. అభివృద్ధి సాధికారత సాధిద్దామని పిలుపు నిచ్చారు. ఆడపిల్ల చదువు సమాజానికి వెలుగునిచ్చే దీపాలని, అందుకే వారిని చదివించి, గౌరవిద్దామని అన్నారు.

నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో కర్మన్ ఘాట్ శ్రీ చైతన్య విజయం



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ ఖాసీం అలీ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం అకాడమిక్ కో-ఆర్డినేటర్ రఘువంశీ మాట్లాడుతూ 73 మంది విద్యార్థులు క్యాట్-లెవెల్ టుకి ఎంపిక అయ్యారని తెలిపారు. 22 మందికి మెడల్స్, సర్టిఫికెట్స్ రాగా 47 మంది మెరిట్ సర్టిఫికెట్స్ పొందారని అకాడమిక్ డీన్ వెంకటరమణ తెలిపారు. లక్ష్మీ ప్రణీత, నిక్షిత్, చైత్రిక, క్యాష్ ప్రైజెస్ పొందారని ఒలంపియాడ్ ఇంచార్జి సతీష్ తెలిపారు.అనంతరం విద్యార్థులను ఏజీఎం సతీష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. రవీందర్ రెడ్డి, వైస్-ప్రిన్సిపల్ సుందర్ సింగ్ నంబూరి, ఇంచార్జిలుసంధ్య, సతీష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





బడ్జెట్‌లో నిధులు కేటాయింపు.. చిగురిస్తున్న ఆశలు

ప్రజాపాలనకు పెద్ద పీట

ఆరు గ్యారెంటీల కోసం రూ.53,196 కోట్లను రాష్ట్ర సర్కార్ కేటాయించింది. మహాలక్ష్మి పథకం కోసం ఆర్టీసీకి ప్రభుత్వం నెలకు రూ.300 కోట్లు చెల్లిస్తోంది. ఆరోగ్యశ్రీకి అవసరమైన నిధులు ఏర్పాటు చేస్తున్నారు. గృహజ్యోతి ద్వారా అర్హులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం రూ.2,418 కోట్లు కేటాయించారు. త్వరలోనే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది.

నవతెలంగాణ-సిటీబ్యూరో

బడ్జెట్‌లో అభయ హస్తం పథకాలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దీంతో ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మహానగరం పరిధిలో సుమారు 30 లక్షలకుపైగా గృహపయోగ వంటగ్యాస్ వినియోగదారు లుండగా..అందులో దారిద్య్రరేఖకు దిగవనున్న సుమారు 17.21 లక్షల కుటుంబాలకు లబ్దిచేకూరనుంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఎల్పీజీ సిలిండర్ ధర రూ.955 ఉండగా...అర్హులైన లబ్దిదారులకు రూ.500లకు సిలిండర్ వర్తించనుంది.

తెల్లరేషన్ కార్డు ప్రామాణికం..

హైదరాబాద్ మహానగర పరిధిలో సుమారు 24 లక్షల 74 వేల 325 కుటుంబాలు అభయ హస్తం పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అందులో ఐదు గ్యారంటీ పథకాల కోసం సుమారు 19,01,256 కుటుంబాలు, రేషన్ కార్డు, ఇతరాత్ర కోసం 5,73,069 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఆభయ హస్తం పథకాల అర్హతకు తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. మహానగరం మొత్తం మీద సుమారు 39.5 లక్షలపైనే కుటుంబాలు ఉన్నట్లు అంచనా. అందులో ఆదాయ వర్గాలకు సంబంధించిన 10 లక్షలు మినహా మిగిలిన 29.5 లక్షల కుటుంబాలు పేద, మధ్య తరగతి వర్గాలు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో ఆహారభద్రత(తెలరేషన్)కార్డుకలిగిన కుటుంబాలు17.21 లక్షలు మాత్రమే ఉన్నాయి.

మరోవైపు నగరంలో మొత్తం 24 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం మీద ఇండ్లు లేని కుటుంబాలు పది లక్షల వరకు ఉండగా.. ప్రభుత్వ తాజా నిర్ణయంతో నియోజకవర్గానికి 3,500 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ది చేకూరనుంది.

పేదలకు సీబీఎస్సీ సిలబస్ అందుబాటులోకి..

తెలంగాణ రాష్ట్రంలో ఢిల్లీ తరహాలో మండలానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కానున్నాయి. దీంతో పేదలకు సీబీఎస్‌సీ సిలబస్ అందుబాటులోకి రానుంది. మరోవైపు మహానగర పరిధిలో అద్దె భవనాలలో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలతో మహర్దశ పట్టనుంది. ఫలితంగా పేద విద్యార్థులకు వసతులతో నాణ్యమైన విద్య అందనుంది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



నవతెలంగాణ - హయత్‌నగర్

రోడ్డు ప్రమాదంలో పాదచారుడితో పాటు ద్విచక్ర వాహన దారుడు మృతి చెందాడు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం.. సంద్ర బుచ్చయ్య(56) ఇతని స్వస్థలం అప్పన్న గూడెం గ్రామం, మోతె మండలం, సూర్యా పేట జిల్లా. రెండు ఏండ్ల కిందట నగరానికి వలస వచ్చి, హయత్ నగర్‌లోని గ్రీన్ వూడ్ కాలనీలో వాచ్ మెన్‌గా పనిచేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. నిత్యావసరాల కోసం వెళ్లి హయత్ నగర్‌లో వార్డ్ అండ్ డీడ్ స్కూల్ నుండి రోడ్ దాటుతున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యాడు. పెద్ద అంబర్‌పేట లక్ష్మా రెడ్డి పాలెంకు చెందిన అలుగుబెల్లి ఉపేందర్ రెడ్డి(44). ఇతని స్వస్థలం చివేంల మండలం, సూర్యాపేట జిల్లా. నగరంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగా తన విధులు ముగించుకొని కళాశాల నుండి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో హయత్ నగర్‌లోని వార్డ్ అండ్ డీడ్ పాఠశాల వద్దకు రాగానే రోడ్డు దాటుతున్న బుచ్చయ్యను ఢీ కొట్టాడు. తీవ్ర గాయాలపాలైన ఉపేందర్ రెడ్డి శుక్రవారం రాత్రి మలక్ పేటలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గాయాలపాలైన బుచ్చయ్య కూడా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



మెరుగైన వైద్య సేవలందించాలి



• కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్

నవతెలంగాణ -నాగోల్

వైద్యం కోసం వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించి, మంచి విశ్వాసాన్ని పొందాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. నాగోల్ డివిజన్‌లోని మమతానగర్ రోడ్ నెంబర్- 1ఏలో స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో రోగాల బారిన పడి వైద్యం కోసం వచ్చిన వారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దాల ఐలయ్య, వస్పారి మల్లేష్, పాల్వాయి సంజీవ రెడ్డి, కేశిరెడ్డి పద్మ రెడ్డి, రావుల శ్రీనివాస్ గౌడ్, ఓం ప్రకాష్, స్నిగ్ధ ఆయుర్వేద వైద్యులు గోపాలం, చైతన్య, అనుపమ, అభ్య సుదర్శన్, మహేశ్వర్ రెడ్డి, యశస్విని, మోహన సాయి, రాజేష్, కేశవ్ పాండ్యన్, నాగజ్యోతి, సునీల్ కుమార్, విద్యసాగర్, రాజ విశ్వతేజ, విద్యసాగర్, సౌమ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో ఎంఎల్‌పిఐ(రెడ్ ఫ్లాగ్) జిల్లా మహాసభ



నవతెలంగాణ - హయత్ నగర్

ఎంఎల్‌పిఐ(రెడ్ ఫ్లాగ్) రంగారెడ్డి జిల్లా మహాసభను హయత్ నగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో ఆర్.సంతోష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ మహాసభకు హాజరైన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రాజేష్ మాట్లాడుతూ దేశంలో అప్రజాస్వామిక వాతావరణం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదన్నారు. ప్రజల పక్షాన నిలబడి పనిచేసే ప్రజా సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండించినట్టు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై పోరాడటం, ప్రజాస్వామిక హక్కు చట్టం ఉందని బీజేపీ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజ ప్రభుత్వం గుర్తించాలని ధ్వజమెత్తారు. ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలేని బీజేపీ ప్రభుత్వం ఉద్యమకారులపై ఉపా కేసులు నమోదు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని, బీజేపీయేతర పార్టీలను ఒకతాటిపైకి తీసుకొనివచ్చి, కార్యాచరణ ఉద్యమాల ద్వారా బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సభ అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా ఆర్. సంతోష్, సభ్యులుగా మల్లారెడ్డి, నాగరాజ్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, రవిలను ఎన్నుకున్నారు. తర్వాత హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగే తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రత్యేక మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కాసిం, తదితరులు పాల్గొన్నారు.

'16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి'



నవతెలంగాణ - ఎల్బీనగర్

జీహెచ్‌ఎంసీ ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి హరిహరిపురి కాలనీలో శనివారం మున్సిపల్ కార్మికులతో కలిసి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, పార్నాది. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తైన రైతు, కార్మిక, ప్రజా సమస్యలను పరిష్కరించలేదని మండిపడ్డారు. అనేక మోసపూరిత నినాదాలతో కాలం వెల్లదీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వస్తే ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ అమలుకే నోచుకోలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న ఎల్బీనగర్ రింగ్ రోడ్‌లో ఉదయం 10 గంటలకు చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిత, సునీత, శివమ్మ, మహేశ్వరి, భాగ్యమ్మ, రాములమ్మ, లావణ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హయత్‌నగర్

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి అన్నారు. హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్, టెక్నికల్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాలను ప్రతిఘటించుదాం, మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఛర్ సీట్ కట్టిద్దాం అనే నినాదంతో దేశవ్యాప్త కార్మికుల సమ్మె, భారత్ గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని యూనియన్ల రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నెల 14న ఆటోనగర్ నుండి ఎల్బీనగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో భారతదేశం 132వ స్థానంలో ఉందన్నారు. నరేంద్ర మోడీ విధానాల వలన నష్టపోతున్న ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం. వీరయ్య, ఏఐటీయూసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు సామిడి శేఖర్ రెడ్డి, హయత్ నగర్ సెక్రటరీ శుక్రు, ఐఎన్‌టియుసి ఆటో యూనియన్ అధ్యక్షులు శంకర్ నాయక్ రమావత్, ఐఎఫ్టియు నాయకులు లింగం గౌడ్, సిహెచ్ కృష్ణయ్య, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.




'డాక్టర్ సాంగ్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలి'



నవతెలంగాణ- నాగోల్


జాతీయ స్థాయిలో డాక్టర్ సాంగ్ గుర్తింపు పొందాలని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. విలక్షన దర్శకుడు డాక్టర్ వీసీ.ఆదిత్య రచన దర్శకత్వంలో డాక్టర్ జి.నాగమణి నిర్మాణంలో డాక్టర్ జి.నరసింహారావునేత, డాక్టర్ సందీప్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సందేశాత్మక డాక్టర్ వీడియో సాంగ్ షూటింగ్‌ను శనివారం నాగోల్‌లో డాలీ జిమ్‌లో తొలి క్లాప్ కొట్టి ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న డాక్టర్లు..ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్నారని, వృత్తికి అంకితమై ప్రాణాలు కోల్పోతున్నారని వీరందరికీ సందేశం ఇస్తున్న చిత్ర యూనిట్ ను అభినందించారు. డాక్టర్ వీడియో సాంగ్‌ను జాతీయస్థాయిలో అన్ని భాషల్లో విడుదల చేయాలని కోరారు. అమ్మ జన్మనిస్తే మనకు పునర్జన్మనిచ్చే ప్రాణదాతలు వైద్యులని కొనియాడారు.

నవతెలంగాణ మానవి
www.navatelangana.com
ఆదివారం 11 ఫిబ్రవరి 2024



వాస్తవానికే ఎక్కువ ప్రాధాన్యం

మీరు రాసే కొన్ని విషయాలు చాలా తీవ్రంగా, సాపేక్షంగా ఉంటాయి. మీరు వారి జీవితాన్ని చాలా దగ్గరగా చూసినట్లు అనిపిస్తుంది, ఇదెలా సాధ్యం అంటే 'నా ప్రక్రియ ఏమిటంటే నేను రాయడం ప్రారంభించే ముందు వ్యక్తుల పాత్రల స్కెచ్‌లను చేస్తాను. అలా చేయడం వల్ల రాసేటప్పుడు అవన్నీ నా మదిలో అలా నిలిచిపోతాయి. నేను రచనల్లో వాస్తవానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాను. అయితే కల్పన కూడా సత్యాన్ని ప్రదర్శించే ఒక మార్గమే. 50 ఏండ్లు వచ్చాయి కాబట్టి ఇప్పటికే నా జీవితంలో చాలా చూశాను. ఇవన్నీ నా రచనల్లో ప్రతిబింబిస్తాయి' అని సమాధానం చెప్పారు.



నేర్చుకోడానికి ఇష్టపడతాను

ట్వింకిల్ ఖన్నా.... బాలివుడ్‌లో ప్రముఖ నటిగా పేరు. అక్షయ్‌తో పెండ్లి తర్వాత పిల్లలు, కుటుంబానికే పరిమితం కాలేదు. తనలోని రచయిత్రిని ప్రపంచానికి పరిచయం చేసింది. ఇప్పుడు 'వెల్‌కమ్ టు ప్యారడైజ్' పుస్తకంతో అభిమానుల ముందుకు వచ్చింది. మిసెస్ ఫన్నీబోన్స్ కాలమిస్టుగా ఎదుర్కొన్న ఒత్తిడి, 50 ఏండ్ల వయసులో తిరిగి తాను కాలేజీకి వెళ్లడం, కొత్త విషయాలు నేర్చుకోవడం గురించి ఇలా ఎన్నో మనతో పంచుకుంటున్నారు. ఆ వివరాలు నేటి మానవిలో...

ట్వింకిల్ ఖన్నా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా చూస్తే ఆమె ఎంత సరదా మనిషో తెలుస్తుంది. ఆమె పిల్లలు (21, 12 ఏండ్ల) వారి స్నేహితులతో చాట్ చేయడం చూస్తూ చాలా విషయాలు నేర్చుకున్నారు. వాస్తవానికి ఆమెకు కొత్త విషయాలు నేర్చుకోవడమంటే ఎంతో ఆసక్తి. ఒక రచయిత్రిగా ఆమె ప్రస్తుతం తన నాల్గవ పుస్తకమైన వెల్‌కమ్ టు ప్యారడైజ్ (జగ్గర్‌నాట్)ను విడుదల చేశారు. ఆమె గత ఏడాది డిసెంబర్‌లో తన యాభైవ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐదు కథల సమాహారమైన ఈ పుస్తకాన్ని విడుదల చేశారు.

50ల్లో చదువు...

ట్వింకిల్ కొన్నేండ్ల కిందట మాస్టర్స్ చేసేందుకు గోల్డ్‌స్మిత్స్, లండన్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. 'నా ఉద్దేశ్యంలో నేను ఇప్పుడు చదవ లేకపోతే ఇక ఎప్పటికీ చదవలేను. అందుకే ఐదు విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసాను. అయితే గోల్డ్ స్మిత్స్ నా మొదటి ఎంపిక. అందులోనే చేరాను!' అంటూ పంచుకున్నారు. చదువు కోసం ఒక ఏడాది దేశం విడిచి పెట్టేందుకు ఆమె తన 10 ఏండ్ల కూతుర్ని కూడా తనతో తీసుకెళ్లారు. అయితే అక్కడికి వెళ్లిన తర్వాత కరోనా వల్ల ఏడాది పాటు ఖాళీగా ఉండాల్సి వచ్చింది. తర్వాత ఆమె క్లాసులకు వెళ్లడం, కొత్త స్నేహితులను సంపాదించుకోవడంతో పాటు విమర్శనాత్మక వ్యాసాలు, పరిశోధనలు రాయడంపై దృష్టిపెట్టారు. ఇది ఆమె ఇంతకు ముందెన్నడూ చేయని పని.

వెల్‌కమ్ టు ప్యారడైజ్

తన నాల్గొవ పుస్తకం గురించి చెబుతూ 'వెల్‌కమ్ టు ప్యారడైజ్ పుస్తకం రెండు విషయాల సమ్మేళనం. ఒకటి కచ్చితంగా నేను అనే ఓ వ్యక్తి. అలాగే నేను చేయవలసిన పనుల జాబితా కూడా ఉంది. ఈ రెండింటి మధ్య కచ్చితంగా తేడా ఉంటుంది. మొదట నేను ఓ వ్యక్తిని. తర్వాత ఓ కాలమిస్టుని. 10 ఏండ్లుగా కాలమ్‌లు రాస్తున్నాను. ఈ పదేండ్లు ఎలా గడిచిపోయాయో నాకే తెలియదు. కాబట్టి ఒక సమస్యను వివరించడానికి 850 నుండి 900 పదాలు ఉపయోగిస్తాను. నేను రాసేవి చాలా క్లుప్తంగా ఉండేలా శిక్షణ పొందాను. కాబట్టే నా కథలైనా, నవలైన పరిమితిగా ఉంటాయి'అన్నారు.


కచ్చితంగా చెప్పడం కష్టం

ఈ పుస్తకాన్ని రాయడం మీరు ఎప్పుడు ప్రారంభించారు అని అడిగితే 'ఒక పుస్తకం రాయడం ఎప్పుడు ప్రారంభమవుతుందో కచ్చితంగా చెప్పడం ఏ రచయితకైనా కష్టం. ఈ పుస్తకంలోని జెల్లీ స్వీట్స్ (పుస్తకం యొక్క చివరి కథ) గురించే చూస్తే ఎనిమిదేండ్ల కిందటే నాకు ఈ కథ గురించిన సమాచారం నాకు తెలుసు. అప్పటి ఎడిటర్‌కి కథను వివరించాను. ఆమె 'మీరు దీన్ని ఎందుకు రాయడం లేదు? ఇది ఒక అందమైన కథ' అన్నారు. అయితే నేను దేని గురించి రాయాలన్నా బాగా ఆలోచిస్తాను. కొంత సమయం తీసుకుంటాను. నా మనసులో ఆ కథ గురించి ఆలోచన మొదలైనప్పుడే రాయడం ప్రారంభించినట్టు. కాబట్టి ఎప్పుడు ప్రారంభమైందో చెప్పడం చాలా కష్టం. ఇది నిరంతరం జరిగే ఓ ప్రక్రియ' అంటూ ట్వింకిల్ సమాధానం చెప్పారు.

ఒక వ్యక్తి ఆధారంగా రాయను

మీ రచనల్లో ఎక్కువ శాతం వాస్తవాలే కనబడతాయనుకుంటా అంటే 'ఓ రచన గురించి నాలో ఆలోచన వచ్చినపుడు వెంటనే నోట్స్ రాసుకుంటాను. ఏదైనా ఆసక్తికరమైన సంఘటన జరిగితే తిరిగి వచ్చి దాని గురించి ఆలోచిస్తాను. ఏ విషయంలోనూ నాకు మొహమాటం ఉండదు. ఎవరైనా చేసిన పని నాకు నచ్చకపోతే వెంటనే వాళ్ళకు చెప్తాను. ఆ విషయం వెంటనే నా నోట్స్‌లో ఓ పేజీగా మారిపోతుంది. ఆ సంఘటనను ఏదో ఒక కథలో ఉపయోగించుకుంటాను. అయితే నేనెప్పుడూ ఒక వ్యక్తి ఆధారంగా కథను రూపొందించాలని అనుకోను. చాలా మంది వ్యక్తుల నిజ జీవితంతో పాటు నా ఊహాత్మక వ్యక్తుల నుండి తిరిగి ఒక వ్యక్తిని తయారు చేస్తాను' అని ఆమె అంటున్నారు.





ఒత్తిడిని తగ్గించుకోవడం నేర్చుకుంటున్నా

ఐదేండ్ల తర్వాత ఈ పుస్తకం వచ్చింది. ప్రచురించడానికి ఏమైనా ఒత్తిడి ఎదుర్కొన్నారా అంటే 'లేదు, వాస్తవానికి నేను గత ఐదేండ్లుగా చాలా బిజీగా ఉన్నాను. కాబట్టి నాకు ఎటువంటి ఒత్తిడి లేదు. నేను ట్వీక్ ఇండియాను ఏర్పాటు చేశాను. దీనికి రెండేండ్లు పట్టింది. ఆ సమయంలోనే ఆక్స్‌ఫర్డ్‌లో ఆరు నెలలు ఆన్‌లైన్‌లో చదువుకున్నాను. ఆ తర్వాత ఏడాది పాటు మాస్టర్స్ చేసాను. ఇవన్నీ చేస్తున్నా ఇంకా చాలా సమయం ఉందనిపించింది. కొంత కాలం స్తబ్దుగా ఉన్నాను. ఒక వైపు చాలా పనులు చేస్తున్నట్టు అనిపించేది. అయితే వ్యంగ్యం ఆధారంగా వచ్చిన నా మిసెస్ ఫన్నీబోన్స్ కాలమ్ కోసం కొంత ఒత్తిడిని అనుభవించాను. నా కథల్లో ఫన్నీ ఉండాలనే తపన నాలో ఎప్పుడూ ఉండేది. దాని గురించి నా సంపాదకులతో అనేకసార్లు ఆర్గిమెంట్ చేసేదాన్ని. అయితే ఈ పుస్తకంలో నేను ఆ ఒత్తిడిని అనుభవించలేదు. కథకు ఉపయోగపడేవి మాత్రమే రాశాను. అందులో హాస్యం ఉన్నా, డార్క్ హ్యూమర్ ఉన్నా అదంతా కథలో భాగమే. ఫన్నీ కోసం ప్రత్యేకంగా పదాలు ఏమీ జోడించలేదు. కాబట్టి ఎలాంటి ఒత్తిడినీ ఎదుర్కో లేదు. అలాగే నేను ఇప్పుడు ఒత్తిడి ని తగ్గించుకోవడం ఎలాగో నేర్చుకునే ప్రయత్నంలో ఉన్నాను' అంటూ ముగించారు.

చియా విత్తనాలు తింటే...

ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.. ఫిబ్రవరిలో వేడి ఇలా ఉంటే మార్చి, ఏప్రిల్ వరకు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇప్పటి నుంచే శరీరాన్ని చల్లగా ఉంచే పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాంటి ఆహారాల్లో ఒకటి చియా విత్తనాలు. ఈ చియా గింజలను జ్యూస్‌లో లేదా తాగే నీటిలో వేస్తే మంచిది. వీటిని రోజూ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం...

ఒక రోజులో 2-3 స్పూన్ల చియా విత్తనాలను ఉపయోగించవచ్చు. ఇందులో కేలరీలు 138గ్రా., ప్రోటీన్-4.7 గ్రా., కొవ్వు-8.7 గ్రా., పిండి పదార్థాలు-11.9 గ్రా., ఫైబర్-9.8 గ్రా., రోజుకు అవసరమైన కాల్షియంలో 14 శాతం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, విటమిన్ బీ1, విటమిన్ బీ3లు కూడా అందుతాయి.

- చియా సీడ్స్‌తో బరువు అదుపులో ఉంటుంది
- యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.
- ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని నివారిస్తుంది.
- శరీరంలోని మలినాలను తొలగిస్తుంది.
- ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవచ్చు.
- ఆకలి, దాహాన్ని ఎక్కువగా కలిగించదు. తద్వారా అతిగా తినడం అరికట్టవచ్చు.
- డైట్‌లో ఉన్నప్పుడు మిల్క్‌షేక్‌లో వేసుకుని తాగితే శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి.
- మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది
- చియా విత్తనాల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇందులో ఫైబర్ కూడా దొరుకుతుంది.
- ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.
- ఇందులో ఉండే కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం ఎముకలకు మంచిది.

అయితే ఈ విత్తనాలు రోజూ తీసుకోవడం వల్ల మలబద్ధకం, కడుపుబ్బరం సమస్యలు వస్తాయి. పేగు సమస్యలు వస్తాయి. లో బీపీ ఉన్న వారు ఇవి తీసుకుంటే సమస్యలు వస్తాయి. చియా



గింజలు మాత్రమే కాకుండా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినేటప్పుడు కూడా ఇలాంటి సమస్యలు వస్తాయి. అలెర్జీ సమస్యలున్నవారు ఎక్కువగా తీసుకోకూడదు. ఈ గింజలను కొన్ని ఇతర ఆహార పదార్థాలతో కలపడం వల్ల దుష్ప్రభావాలు కలుగుతాయి. నారింజ, ఆవాలు, మెంతులతోపాటుగా కొన్ని ఇతర పదార్థాలతో కలిపి తినవద్దు.

వాస్తవాలకు దగ్గరగా..

నవతెలంగాణ-సిటీబ్యూరో

గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ వాస్తవాలకు దగ్గరగా ఉందని సీపీఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తే గొప్ప బడ్జెట్ అవుతుందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన శనివారం మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో అంచనాలను పెంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, అయితే కాంగ్రెస్ వాస్తవికత ఆధారంగా బడ్జెట్ తయారు చేసిందన్నారు. గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్ ఆచరణలో అమలు చేయకపోవడంతో రూ.66వేల కోట్లు మిగిలిపోయాయన్నారు. ఈసారి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఎన్నికల్లో ఆ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చే అవకాశాలున్నాయన్నారు. రైతుబంధుకు సంబంధించి మంచి నిర్ణయం చేశారన్నారు. ఇంతకుముందు పట్టణాల్లో వున్న పెద్దపెద్ద గెస్ట్‌హౌస్‌ల భూములకు, ఇతర భూములతోపాటు సాగుదారులు కానివారికి కూడా రైతుబంధు డబ్బులు ఇచ్చారన్నారు. అలాంటి అంశాలను నివారించి.. ఈసారి కౌలు రైతులను సైతం పరిగణనలోకి తీసుకుని రైతుబంధు ఇస్తామనడం సంతోషకరమన్నారు. ధరణి మార్పుచేయడం మంచిదేన్నారు. రాష్ట్ర ఆర్థిక సంఘం చెప్పిన విధంగా పంచాయతీలు, గ్రామాలు, పట్టణాలకు 11శాతం నిధులు కేటాయించడంతో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకెళుతుందన్నారు. నీటి వనరులపై కాంగ్రెస్ శ్రద్ధపెడుతుందని.. దాన్ని హర్షిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటుచేయడం, పంటలకు గిట్టుబాటు ధరలు ఇస్తామనడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుచేయడం, అందుకు కోసం రూ.500కోట్లు కేటాయించడం మంచి పరిణామమని, దాంతో గిరిజన, దళిత, బడుగుబలహీన వర్గాలు, రైతు పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధి రూ.10లక్షలకు పెంచారని, ప్రతి నియోజకవర్గంలో 3500 ఇంద్రమ్మ ఇండ్లు నిర్మిస్తామని ప్రతిపాదనలు చేయడం శుభపరిణామన్నారు. కాళేశ్వరంపై విచారణ జరిపించాలన్నారు. దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తే అందులో రూ.70వేల కోట్ల విలువైన మేడిగడ్డతో పాటు ఇతర ప్రాజెక్టులు పనికిరాకుండా పోయాయని, ఆ డబ్బులను నీళ్లల్లో పోసినట్టయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో కాంగ్రెస్ శ్వేతపత్రం విడుదల చేసిందన్నారు.

నిరాశపర్చింది

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని, కొండంత చూపి గోరంత కూడా నిధులు కేటాయించలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ప్రజాపాలన అభాసుపాలు అయ్యిందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రజాదర్బార్‌ను ప్రతిరోజూ నిర్వహిస్తామని చెప్పారని, కానీ అలా జరగడం లేదన్నారు. ప్రజాపాలనకు ఒక్కరోజు సీఎం పోయారని, మూడ్రోజులు మంత్రులు వెళ్లారని, ఆ తర్వాత ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పరిమితమైందన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, యువతోపాటు రాష్ట్ర ప్రజలందరినీ బడ్జెట్ తీవ్ర నిరాశపర్చిందన్నారు. రైతులకు తగిన నిధులు కేటాయించకుండా పంటల బీమా, మద్దతు ధర, రైతు భరోసా, రుణ మాఫీ ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో, అసెంబ్లీలో సైతం అబద్ధాలే చెబుతోందన్నారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారన్నారు. రైతు భరోసాకు రూ.22 వేల కోట్లు అవసరమని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే రూ.82వేల కోట్లు కావాలని, బడ్జెట్‌లో రూ.16వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. పంటల బోనస్‌కు రూ.15వేల కోట్లు, రుణమాఫీకి రూ.40వేల కోట్లు అవసరమన్నారు. 119 నియోజకవర్గాల్లో 3500 ఇండ్లు ఇస్తామని చెప్పారని, ఇండ్ల నిర్మాణానికి రూ.23వేల కోట్లు కావాలని, అయితే ఇందిరమ్మ ఇండ్లకు రూ.7,100కోట్లు కేటాయించారని అన్నారు. 24 గంటల కరెంట్ సరఫరాను రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో చూద్దామని, ఎక్కడైనా సరే లాగ్‌బుక్‌లు పరిశీలిద్దాం రావాలని సవాల్ విసిరారు. రైతులకు కేసీఆర్ అండగా నిలిచారన్నారు. ఆరు గ్యారంటీలపై చట్టం చేస్తామని చెప్పారని, కానీ అసెంబ్లీ రెండు సమావేశాలు అయిపోతున్నా అమలు చేయలేదన్నారు. వంద రోజుల్లో హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే చేతులు ఎత్తేసిందని విమర్శించారు.

విద్యారంగంపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

బేటీ పడావో బేటీ బచావో అంటూనే ఆడపిల్లలపై చెప్పరాని వివక్ష చూపుతున్నారన్నారు. అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. 'నా మాటే తుపాకి తూట' అన్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో విద్యార్థినులు ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ బహిరంగ సభ ఉపయోగపడుతుందన్నారు. దేశంలో పేద, మధ్యతరగతి కుటుంబాల రైతులు, తల్లిదండ్రులు పిట్టల్లా రాలిపోతున్నా ఏమి చేస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మూతపడటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దళిత విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలోని విద్యాసంస్థల్లో మత ప్రచారాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలను రగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి



మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ జాతీయ విద్యా విధానం పూర్తిగా పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేలా ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్.మూర్తి, తాళ్ల నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలలో విద్యార్థినుల హక్కులు, సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థపై తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా భోజనం పెట్టాలన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. విద్యారంగంలో వస్తున్న సమస్యలపై ఎప్పటికప్పుడూ ప్రత్యేక కమిటీ వేసి ఉన్నతాధికారుల పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు తక్షణమే మెస్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ మమత, జిల్లా గర్ల్స్ కన్వీనర్ కావ్య ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ శంకర్, స్పందన, అంజలి, బిందు, మాధవి, దేవి, రేణుకా పాల్గొన్నారు.

పాక్‌లో అనిశ్చితి

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ప్రస్తుతం అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ఏ పార్టీకి ఆ పార్టీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తమకు అవకాశాలు వున్నాయంటూ చెప్పుకుంటోంది. కాగా ఇంకా తుది ఫలితాలు పూర్తిగా వెలువడలేదు. పోలింగ్ ముగిసి 48గంటలు గడిచినా ఇంకా పది సీట్ల ఫలితాలు రావాల్సి వుంది. ప్రస్తుతానికి ఇమ్రాన్ పార్టీ పీటీఐకి 96 సీట్లు రాగా, నవాజ్‌షరీఫ్‌కి చెందిన పీఎంఎల్-ఎన్‌కు 75సీట్లు లభించాయి. పీపీపీకి 54 సీట్లు రాగా, ఇతరులకు 31 వచ్చాయి. జైల్లో వున్న ఇమ్రాన్ ఖాన్, అటు ఆయన ప్రత్యర్థి నవాజ్ షరీఫ్‌లు ఇరువురు ఈ ఎన్నికల్లో తామే విజయం సాధించామని చెప్పుకుంటున్నారు. ఇదిలావుండగా, తమ పార్టీ లేకుండా ఫెడరల్ ప్రభుత్వం, పంజాబ్, బలూచిస్తాన్ ప్రావిన్స్‌ల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం సాధ్యం కాదని పీపీపీ నేత బిల్వాల్ చెబుతున్నారు.

లండన్ ప్లాన్ ఫెయిల్ : ఇమ్రాన్

ఎన్నికల ఫలితాలు తారుమారవుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో పీటీఐ మద్దతుదారులు పెషావర్‌లోని తాత్కాలిక ఎన్నికల కమిషన్ కార్యాలయం వెలుపల నిరసనలకు దిగారు. మొబైల్ సర్వీసులను నిషేధించడం సిగ్గు చేటైన విషయమని పీటీఐ విమర్శించింది. అర్ధరాత్రికల్లా మొత్తం ఫలితాలు ప్రకటించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించింది. ఫలితాలను సకాలంలో ప్రకటించే రాజ్యాంగబద్ధమైన పాత్రను నిర్వర్తించడంలో పాక్ ఎన్నికల కమిషన్ విఫలమైందని విమర్శించింది. కేంద్రంలోనూ, పంజాబ్, ఖైబర్ ప్రావిన్స్‌ల్లో తామే ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. జైలు నుండే పీటీఐ వ్యవస్థాపకుడు, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన ఎఐ వాయిస్‌తో చేసిన విజయోత్సవ ప్రసంగం ఆడియో క్లిప్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. నవాజ్ షరీఫ్ అమలు చేయాలనుకున్న లండన్ ప్లాన్ విఫలమైందని వ్యాఖ్యానించారు. పెద్ద సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రజాస్వామ్య ప్రక్రియలో క్రియాశీలంగా పాల్గొన్నారని అన్నారు.

పాక్ ఎన్నికలపై దర్యాప్తుకు అమెరికా, బ్రిటన్, ఈయూ విజ్ఞప్తి

పాక్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు, మోసం జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మొత్తంగా ఆ ఎన్నికల ప్రక్రియపై దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం వుందని అమెరికా, బ్రిటన్, యురోపియన్ యూనియన్‌లు పిలుపిచ్చాయి. పాక్‌లో పరిస్థితుల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. అందరికీ సమానమైన అవకాశాలు, పరిస్థితులు లేకపోవడంతో కొంతమంది రాజకీయ నేతలు ఎన్నికల్లో పోటీ చేయలేకపోయారని ఇయు పేర్కొంది. పైగా ప్రజల కదలికలపై ఆంక్షలు, ఇంటర్‌నెట్‌పై, భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు విధించడం ఆందోళనకరమైన అంశమని పేర్కొంది. అనవసరమైన ఆంక్షలు విధించారని, మీడియా సిబ్బందిపై దాడులు, హింస చోటు చేసుకుందని అమెరికా విదేశాంగ శాఖ విమర్శించింది.

హర్షణీయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యారంగం, వైద్యరంగాలకు స్వల్పంగా నిధుల కేటాయింపు పెరగడం హర్షణీయమని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. విద్యకు 6.7 శాతం నుంచి 7.75 శాతానికి, వైద్యరంగానికి 3.6 శాతం నుంచి 4.17 శాతానికి నిధులు పెరిగాయనీ, దీన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. శనివారం శాసనమండలి ఆవరణలోని మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ విద్యావైద్య రంగాలకు నిధుల పెరుగుదల ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు. గురుకుల విద్యాసంస్థలు అద్దెభవనాల్లో ఉన్నాయని చెప్పారు. ఎస్సీ గురుకులాల శాశ్వత భవనాల కోసం రూ.వెయ్యి కోట్లు, ఎస్టీ గురుకులాల శాశ్వత భవనాల కోసం రూ.250 కోట్లు, బీసీ గురుకులాల శాశ్వత భవనాల కోసం రూ.1,546 కోట్లు కేటాయించడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మండలానికో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద రూ.500 కోట్లు కేటాయించడం పట్ల భిన్నాభిప్రాయం ఉందన్నారు. పట్టణాల్లో జనాభా పెరుగుతున్నదనీ, గ్రామీణ ప్రాంతాల్లో తగ్గుతున్నదని వివరించారు. పట్టణాల్లోని విద్యార్థులు ఎక్కువ మంది ప్రయివేటు విద్యాసంస్థల్లో చదువుతున్నారని చెప్పారు. అందువల్ల హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి పట్టణాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ స్కూళ్లను అభివృద్ధి చేయాలని సూచించారు. రైతుబంధును రైతులకే వర్తింపజేయాలంటూ మొదటి నుంచీ గత ప్రభుత్వానికి సూచించాననీ, అయినా పట్టించుకోలేదని చెప్పారు. అందువల్ల ఇప్పటికైనా పంట పండించిన వారికే పెట్టుబడి సాయం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంట భూములకే రైతుబంధు ఇస్తామనీ, పడావు పడ్డ భూములకు ఇవ్వబోమని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు. కౌలురైతులకూ పెట్టుబడి సాయం ఇస్తామనడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. గతం కంటే ఇది సానుకూల బడ్జెట్ అనీ, దీన్ని అభినందిస్తున్నామని అన్నారు.

ఎన్నికలకు ముందే సీఏఏ అమలు

(మొదటిపేజీ తరువాయి)

అని ఆయన చెప్పారు. పౌరసత్వం కల్పించడానికే కానీ దానిని రద్దు చేయడానికి సీఏఏని తీసుకురాలేదని అమిత్ తెలిపారు. 'మన దేశంలో మైనారిటీలను...ముఖ్యంగా ముస్లింలను రెచ్చగొడుతున్నారు. సీఏఏ ఎవరి పౌరసత్వాన్నీ గుంజుకోదు. ఎందుకంటే చట్టంలో ఆ నిబంధన ఏదీ లేదు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాలలో వేధింపులకు గురవుతున్న శరణార్థులకు పౌరసత్వం కల్పించడానికే సీఏఏని ఉద్దేశించారు' అని వివరించారు. 2014 డిసెంబర్ 31వ తేదీకి ముందు బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుండి వలస వచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు, క్రైస్తవులు సహా ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని కల్పించేందుకు 2019లో మోడీ ప్రభుత్వం సీఏఏను తీసుకొచ్చింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలపై అమిత్ వ్యాఖ్యానిస్తూ బీజేపీ సొంతంగా 370 స్థానాలు గెలుచుకుంటుందని, ఎన్డీఏ 400కు పైగా సీట్లను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని వ్యాఖ్యానించారు. తాము మరోసారి ప్రతిపక్ష స్థానంలో కూర్చోవాల్సి ఉంటుందన్న వాస్తవాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు ఇప్పటికే గుర్తించాయని చెప్పారు. రాజ్యాంగంలోని 370వ అధికరణను రద్దు చేశామని, అందువల్ల రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎన్డీఏను ఆశీర్వదిస్తారన్న నమ్మకం తమకు ఉన్నదని అమిత్ షా తెలిపారు.

సానుకూలాంశాలను స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో సానుకూలాంశాలను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) స్వాగతించింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశం ఈ మేరకు తీర్మానించింది. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటన విడుదల చేశారు. సాగుచేయనీ, పడావుబడిన భూములకు, రియల్ ఎస్టేట్ భూములకు రైతుబంధు ఇవ్వబోమంటూ ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. కౌలురైతులకు చేసిన వాగ్దానం మేరకు రైతుబంధు చెల్లిస్తామని చెప్పిందనీ, దాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కౌలురైతులను గుర్తించేందుకు విధివిధానాలు కూడా వెంటనే రూపొందించటం అవసరమని సూచించారు. రుణమాఫీ, మద్దతు ధరల నిర్ణయానికి తగిన విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారనీ, వెంటనే అవి అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించారని పేర్కొన్నారు. విద్యార్థుల భోజనం, తదితర సమస్యల పరిష్కారానికి తగిన నిధులు కూడా కేటాయించటం అవసరమని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలుకు నిర్దిష్టంగా రూ.53 వేల కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. స్థూలంగా ప్రభుత్వ ప్రతిపాదనలు సానుకూల దిశలో ఉన్నాయని తెలిపారు. పూర్తిస్థాయి బడ్జెట్ సమయానికి మరింత నిర్దిష్టంగా ప్రజానుకూల చర్యలకు పూనుకుంటారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

పీఆర్సీపై అభిప్రాయాలు చెప్పండి


- సమర్పణకు గడువు 4
- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలకు పీఆర్సీ కమిటీ సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేతన సవరణ సంఘం (పీఆర్సీ)కి సంబంధించి రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంఘాలు సూచనలు, వినతులు, అభిప్రాయాలను లిఖితపూర్వకంగా చెప్పాలని పీఆర్సీ కమిటీ తెలిపింది. వాటి సమర్పణకు గడువు వచ్చేనెల నాలుగో తేదీ వరకు ఉందని పేర్కొంది. ఈ మేరకు పీఆర్సీ కమిటీ చైర్మెన్ ఐఏఎస్ మాజీ అధికారి ఎన్ శివశంకర్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ, స్థానిక సంస్థలు, జిల్లా గ్రంథాలయ సంస్థలు, ఎయిడెడ్ సంస్థలు, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాలు పీఆర్సీకి సంబంధించిన వినతులు, సూచనలు, అభిప్రాయాలను చెప్పాలని కోరారు. వేతనాల సవరణ, అలవెన్సులు, కనీస, గరిష్ట వేతనం, ఫిట్‌మెంట్, ఇంక్రిమెంట్, డీఏ, ఇంటి అద్దె అలవెన్స్, సీసీఏ, ఇతర అలవెన్సులు, ప్రత్యేక వేతనాలు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం, పెన్షనర్ల సౌకర్యాలకు సంబంధించిన అభిప్రాయాలను అందజేయాలని సూచించారు.

నవచిత్రం

హిందీలో సలార్ స్ట్రీమింగ్


ప్రభాస్

అధికారదాహం, ఖాన్ సార్ సింహాసనం కోరికకు సోదరభావం పవిత్ర బంధాలు లొంగి పోతాయా? అనేది ఎలా ఉంటుందో చూపించేందుకు ప్రభాస్, పృథ్వీరాజ్ నటించిన 'సాలార్: పార్ట్ 1 సీజ్ ఫైర్' డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈనెల 16 నుండి హిందీలో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రశాంత్ నీల్ రచించి, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హోంబలే ఫిల్మ్స్ పతాకంపై భారీ బడ్జెట్‌తో నిర్మించారు.

సలార్: పార్ట్ 1- సీజ్ ఫైర్‌లో దేవగా నటించిన ప్రభాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'ఈ చిత్ర విజయాన్ని వేడుక చేసుకుంటూ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించడం నాకు చాలా థ్రిల్‌గా ఉంది. ఈ చిత్రాన్ని నిర్మించే ప్రయాణం అద్భుతమైనది. అది మాకు భావోద్వేగభరిత రోలర్ కోస్టర్. ఈ చిత్రం ఇప్పుడు హిందీలో డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో వస్తోంది. ఈ కథను చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉత్తర, మధ్య భారతదేశంలోని నా అభిమానులు హిందీలో ఈ సినిమా స్ట్రీమింగ్ ఎప్పుడు అవుతుందో తెలుసుకోవడానికి సోషల్ మీడియాలో దూసుకుపోతున్నారు. వారందరి కోసం ఈనెల 16 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో సినిమా చూడండి అని అన్నారు.

'ఇందులో నాకు అవకాశం వచ్చినప్పుడు నేను తిరస్కరించలేకపోయిన స్క్రిప్ట్. అలా ఎందుకు తిరస్కరించలేకపోయాను అనేది డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో సినిమాను చూసినప్పుడు తెలుస్తుంది. ఇది అద్భుతమైన తారాగణం, అద్భుతమైన దర్శకత్వం, సినిమాటోగ్రఫీతో పూర్తి చేసిన స్క్రిప్ట్' అని వర్ధ పాత్రను పోషించిన పృథ్వీరాజ్ తెలిపారు.

దర్శకుడు, రచయిత ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ, 'పవర్ ప్యాక్డ్ యాక్షన్, ఇంపాక్ట్ ఫుల్ మ్యూజిక్‌తో నిండిన తిరుగుబాటు కథనాలకు నేను ఎప్పుడూ అభిమానిని. ఇది మీరు కనెక్ట్ అయ్యే కథ' అని చెప్పారు.

తీవ్ర అస్వస్థత


మిథున్ చక్రవర్తి

బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు శనివారం ఉదయం ఆయన్ని కోల్‌కతాలోని అపోలోహాస్పిటల్‌కి తరలించారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. 'మిథున్ ప్రస్తుతం మా చికిత్సకు రెస్పాండ్ అవుతున్నారు. గుండె, నరాలకు సంబంధించిన వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు' అని హాస్పిటల్ వర్గాలు తెలిపాయి.

'డిస్కో డాన్సర్'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న మిథున్ చక్రవర్తి దాదాపు ఐదు దశాబ్దాలుగా ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు. 1976లో మృణాల్‌సేన్ దర్శకత్వంలో రూపొందిన 'మృగయా' చిత్రంలో నటించారు. నటించిన తొలి చిత్రంతోనే జాతీయ ఉత్తమ నటుడిగా పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు. బెంగాలీ, హిందీ, ఒడిశా, భోజ్‌పురి, తమిళం, కన్నడ, పంజాబీ, తెలుగు భాషల్లో దాదాపు 350 చిత్రాల్లో నటించారు. ఇటీవల ఆయనకు కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాని ప్రకటించింది.

మెప్పించే యూనిక్ కాన్సెప్ట్



శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ 'భూతద్దం భాస్కర్ నారాయణ'. స్నేహల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో శనివారం హీరో విశ్వక్ సేన్ ఈ చిత్ర ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'రాజ్ కందుకూరి నా కెరీర్ బిగినింగ్‌లో ఎంతో సపోర్ట్ చేశారు. ఇది నా సినిమా వేడుకలానే అనిపిస్తుంది. ట్రైలర్‌లో శివ చాలా ప్రామిసింగ్‌గా కనిపిస్తున్నారు. ట్రైలర్ కూడా చాలా ఆసక్తికరంగా ఉంది. శ్రీ చరణ్ నేపథ్య సంగీతం అద్భుతంగా చేశారు. దర్శకుడు పురుషోత్తం రాజ్ సినిమాని చాలా గ్రిప్పింగ్ గా తీశారని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. మార్చి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. అందరూ తప్పకుండా థియేటర్స్‌లో చూడాలి' అని అన్నారు.

'ఈ సినిమా కంటెంట్ పై చాలా నమ్మకంగా ఉన్నాం. ఇంత మంచి కంటెంట్ సినిమా చేసినందుకు చాలా గర్వంగా, ఆనందంగా ఉంది. ఈ సినిమాతో కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తామనే నమ్మకం ఉంది. చాలా యూనిక్ ఎలిమెంట్స్‌తో తీసిన చిత్రమిది. పురాణాలతో ముడిపడిన ఎలిమెంట్స్ ప్రేక్షకులకు చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. నిర్మాతలు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ఈ సినిమా, నేను పోషించిన పాత్ర ప్రేక్షకులకు బాగా గుర్తుండిపోతాయి' అని హీరో శివ కందుకూరి చెప్పారు.

దర్శకుడు పురుషోత్తం రాజ్ మాట్లాడుతూ, 'ఇది అందరూ ఎంజాయ్ చేసే చిత్రం. అందరి ఇంటిముందు ఒక దిష్టి బొమ్మ ఉంటుంది. ఆ దిష్టి బొమ్మ గురించే ఈ కథ. అదేంటి అనేది సినిమా చూస్తున్నప్పుడు తెలుస్తుంది. ట్రైలర్‌లో రివీల్ చేయని ట్విస్ట్‌లు సినిమాలో చాలా ఉన్నాయి. అది అందర్నీ బాగా థ్రిల్ చేస్తాయి' అని తెలిపారు. 'చాలా డిఫరెంట్ మూవీ ఇది. ఇందులో ఉండే కంటెంట్ చాలా యూనిక్‌గా ఉంటుంది. ఓ శక్తివంతమైన పాత్రను పోషించే అవకాశం రావడం ఆనందంగా ఉంది' అని హీరోయిన్ రాశి సింగ్ అన్నారు.

నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, 'చాలా డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది. ఖచ్చితంగా మంచి విజయం సాధించి, శివకి మంచి విజయాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు. 'అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. మార్చి 1న సినిమా వస్తోంది. మంచి థ్రిల్లర్ ఇది. కచ్చితంగా ఆడియెన్స్ చాలా బాగా ఎంజాయ్ చేస్తారు' అని నిర్మాతలు శశిధర్, స్నేహల్ అన్నారు.



'సిక్సర్'పై కుర్రాళ్ల గురి

అండర్19 ప్రపంచకప్ ఫైనల్ నేడు

బెనోని : యువ భారత్ సిక్సర్‌పై కన్నేసింది. ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌ను రికార్డు స్థాయిలో ఆరోసారి సొంతం చేసుకునేందుకు సిద్ధమవుతోంది. నేడు బెనోనిలో జరిగే టైటిల్ పోరులో కుర్ర ఆస్ట్రేలియాతో తలపడనుంది. గతంలో ఎనిమిది సార్లు ఫైనల్‌కు చేరిన భారత్ ఐదుసార్లు విజేతగా నిలిచింది. ఆసీస్ మూడు సార్లు ఈ టోర్నీలో విజేతగా నిలిచింది. గ్రూప్ దశ నుంచి ఇరు జట్లు స్ఫూర్తిదాయక ప్రదర్శన చేశాయి. ఫైనల్లో భారత్ ఫేవరేట్ బరిలోకి దిగుతున్నా.. ఆసీస్‌ను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. భారత్‌కు ముషీర్ ఖాన్, ఉదయ్ సహరన్, సామీ పాండే, నమాన్ తివారీలు కీలకం కానున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు భారత్, ఆసీస్ అండర్19 ప్రపంచకప్ ఫైనల్ ఆరంభం కానుంది.

అయ్యర్‌పై వేటు

- సిరీస్‌కు దూరమైన కోహ్లి
- చివరి 3 టెస్టులకు జట్టు ఎంపిక



నవతెలంగాణ-ముంబయి : భారత మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌పై వేటు పడింది. ఇంగ్లాండ్‌తో తొలి రెండు టెస్టుల్లో విఫలమైన శ్రేయస్ అయ్యర్‌ను చివరి మూడు టెస్టులకు సెలక్షన్ కమిటీ దూరం పెట్టింది. హైదరాబాద్, విశాఖ టెస్టులకు దూరంగా ఉన్న విరాట్ కోహ్లి.. వ్యక్తిగత కారణాలతో సిరీస్‌లో చివరి మూడు టెస్టులకు అందుబాటులో ఉండటం లేదు. రవీంద్ర జడేజా, కెఎల్ రాహుల్ ఫిట్‌నెస్‌పై బీసీసీఐ వైద్య బృందం నివేదిక అందించిన అనంతరం సమావేశమైన సీనియర్ సెలక్షన్ కమిటీ శనివారం ఉదయం జట్టును ప్రకటించింది. 17 మందితో కూడిన జట్టులో జడేజా, రాహుల్ చోటు దక్కించుకున్నా.. మ్యాచ్ ఫిట్‌నెస్ ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇక తొలి రెండు టెస్టుల్లో వరుసగా 35, 13, 27, 29 పరుగులే చేసిన శ్రేయస్ అయ్యర్ మిడిల్ ఆర్డర్‌లో విఫలమయ్యాడు. విరాట్ కోహ్లి లేని వేళ అయ్యర్ వైఫల్యం జట్టుపై ప్రతికూల ప్రభావం చూపించింది. సెలక్షన్ కమిటీ అయ్యర్‌పై వేటు వేస్తూ నిర్ణయం తీసుకుంది. 13 ఏండ్ల టెస్టు క్రికెట్ కెరీర్‌లో విరాట్ కోహ్లి తొలిసారి ఓ సిరీస్ మొత్తానికి దూరంగా ఉన్నాడు. బెంగాల్ పేసర్ ఆకాశ్ దీప్ తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటీదార్ సహా ధ్రువ్ జురెల్, వాసింగ్టన్ సుందర్‌లు జట్టులో చోటు నిలుపుకున్నారు. భారత్, ఇంగ్లాండ్ మూడో టెస్టు ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో జరుగనుండగా.. రాంచి, ధర్మశాలలో చివరి రెండు టెస్టులు షెడ్యూల్ చేశారు. జశ్‌ప్రీత్ బుమ్రా విశ్రాంతి తీసుకుంటాడనే వార్తలొచ్చినా.. పేస్ దళపతి చివరి మూడు టెస్టులకు అందుబాటులో ఉండనున్నాడు. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్ ప్రస్తుతం 1-1తో సమవుజ్జీల సమరంగా నిలిచిన సంగతి తెలిసిందే.

భారత టెస్టు జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), జశ్‌ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, కె.ఎస్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, ఆకాశ్ దీప్.

ఆటలు

ఫైనల్లో నిఖత్ జరీన్



స్ట్రాంజా బాక్సింగ్ టోర్నీ

సోఫియా : స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీలో భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ ఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల 50 కేజీల విభాగం సెమీఫైనల్లో బల్గేరియా బాక్సర్ చుకనోవపై నిఖత్ జరీన్ ఏకపక్ష విజయం సాధించింది. మూడు రౌండ్లలోనూ లోకల్ బాక్సర్‌ను చిత్తు చేసిన నిఖత్ జరీన్ 5-0తో పసిడి పోరుకు చేరుకుంది. 29-28, 30-27, 29-28, 30-27, 30-27తో నిఖత్ జరీన్ సెమీస్‌లో సత్తా చాటింది.

ఫాలోఆన్‌లో నాగాలాండ్

తొలి ఇన్నింగ్స్‌లో 206 ఆలౌట్



హైదరాబాద్ : రంజీ ట్రోఫీ ప్లేట్ లీగ్ సెమీఫైనల్లో హైదరాబాద్ విజయం లాంఛనం చేసుకుంది. హైదరాబాద్ స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (7/63) ఏడు వికెట్ల మాయజాలంతో చెలరేగటంతో తొలి ఇన్నింగ్స్‌లో నాగాలాండ్ 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో 256 పరుగుల భారీ ఆధిక్యం దక్కించుకున్న హైదరాబాద్.. రెండో రోజు చివర్లో నాగాలాండ్‌ను ఫాలోఆన్‌కు పిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 5 ఓవర్లలో 20/1తో ఎదురీదుతుంది. అంతకుముందు హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌ను 107 ఓవర్లలో 462/8 పరుగుల వద్ద డిక్లరేషన్ ఇచ్చింది. తన్మయ్ అగర్వాల్ (164), తిలక్ వర్మ (101), రోహిత్ రాయుడు (59), ప్రజ్ఞయ్ రెడ్డి (47) రాణించారు. నాగాలాండ్ ప్రస్తుతం మరో 236 పరుగుల వెనుకంజలో నిలిచింది.

సెమీస్‌లో బోస్ కిరణ్

హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్



హైదరాబాద్: 16వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో బోస్ కిరణ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. పురుషుల 40 ప్లస్ సింగిల్స్‌లో బోస్ కిరణ్ 8-3తో సురేశ్ ముతుపై విజయం సాధించారు. 50 ప్లస్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్‌లు 8-5తో కష్టారెడ్డి, ఆదిశేషలపై విజయం సాధించారు. 50 ప్లస్ సింగిల్స్ విభాగం క్వార్టర్‌ఫైనల్లో సివి ఆనంద్ 8-2తో చంద్రశేఖర్‌పై అలవోక విజయం సాధించి సెమీస్‌కు చేరారు. పురుషుల డబుల్స్ 50 ప్లస్ విభాగం క్వార్టర్‌ఫైనల్లో వహీద్, నంద్యాల జోడి 8-4తో శ్రీనివాస్, ప్రసన్నలపై విజయం సాధించారు.

రాజకీయ చదరంగంలో పాచికలు !

ఎన్నికల ప్రయోజనం కోసమే భారతరత్నాలు

- మండల్, మందిర్, మార్కెట్, మండీలే మోడీ మంత్రాలు
- మరణానంతరం గుర్తొచ్చిన ఠాకూర్, పీవీ, చరణ్, స్వామినాథన్
- పక్కన పెట్టిన అద్వానీ మళ్లీ తెర పైకి...



న్యూఢిల్లీ : గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్రం ప్రభుత్వం ఒకే సంవత్సరం ఐదుగురు ప్రముఖులకు భారతరత్నాలు ప్రకటించింది. అయితే దీనికి కారణం వారి మీద హఠాత్తుగా ముంచుకొచ్చిన ప్రేమ కాదు. రాబోయే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నరేంద్ర మోడీ తన వద్ద ఉన్న అస్త్రాలను ఇప్ప టికే ఒక్కొక్కటిగా ప్రయోగిస్తున్నారు. వాటిలో భాగమే ఈ భారతరత్నాలు. కొద్ది రోజుల క్రితం కర్పూరీ ఠాకూర్, ఎల్‌కే అద్వానీకి అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌లను కూడా ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం మోడీ నాలుగు 'ఎం' మంత్రాలను సిద్ధం చేసుకున్నారు. అవే మండల్, మందిర్, మార్కెట్, మండి. ఈ నాలుగూ మంత్రాలూ తనను విజయ తీరానికి చేరుస్తాయని ఆయన ప్రగాఢ విశ్వాసం. వాటిలో భాగమే ఈ భారతరత్నాల ప్రకటన.

మోడీ ప్రకటించిన భారతరత్నాలలో ముగ్గురు ప్రతిపక్షాలకు చెందిన వారే కావడం గమనార్హం. ఒకప్పటి భారతీయ లోక్‌దళ్ (ప్రస్తుతం రాష్ట్రీయ లోక్‌దళ్-ఆర్‌ఎల్‌డీ) నేత చరణ్ సింగ్, సోషలిస్టు నేత కర్పూరీ ఠాకూర్, ప్రధానిగా ఐదు సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్న తొలి గాంధీ కుటుంబ యేతర కాంగ్రెస్ నేత పీవీ నరసింహారావు....వీరు ముగ్గురూ ప్రతిపక్షానికి చెందిన వారే. గతంలో కూడా మోడీ తన పార్టీతో సంబంధం లేని సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. 1966లో ప్రధాని అయిన వెంటనే ఇందిరాగాంధీ అమెరికాలో పర్యటించారు. ఆ తర్వాత ఆహారోత్పత్తిలో స్వావలంబన సాధించే దిశగా ఆమె ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ దిశగా హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ చేసిన కృషి ఎనలేనిది. ఆ విధంగా స్వామి నాథన్‌కు కూడా ఇందిర, కాంగ్రెస్‌తో కొంత అనుబంధం ఉంది.

దక్షిణాదిపై పట్టు కోసం...

ఇక మార్కెట్ మంత్రానికి వద్దాం. పీవీకి భారతరత్న ప్రకటించడానికి ఈ మంత్రమే కారణం. దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీయే. 1991లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్థిక రంగం తలుపులు తెరవడం కోసం ఆయన కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. పైగా పీవీ దక్షిణాదికి చెందిన నేత. తెలంగాణకు చెందిన తెలుగు బిడ్డ. దక్షిణాదిలో పట్టు కోసం ప్రయత్నిస్తున్న బీజేపీకి పీవీ కన్పించారు. ఇప్పుడు ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో కొంత మేరకైనా ఓట్లు, సీట్లు సాధించాలని ఆశిస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమంటే అయోధ్యలో బాబ్రీ మసీదు విధ్వంసం జరిగింది పీవీ ప్రధానిగా ఉన్నప్పుడే. వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కూడా దక్షిణాదికి (తమిళనాడు) చెందిన వారే. ఏదేమైనా ఒకే సంవత్సరంలో ఐదుగురు నేతలకు భారతరత్న పురస్కారాలు ప్రకటించడం వెనుక రాజకీయ కారణాలున్నయన్నది వాస్తవం. రాబోయే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మోడీ ఈ నిర్ణయం తీసుకున్నారన్నది సుస్పష్టం.

బుట్టలో పడిన నితీష్

మోడీ ఓబీసీలకు గాలం వేస్తున్నారు. ఆయన జపించిన మండల్ మంత్రంలో ఇది ఓ భాగం. కర్పూరీ ఠాకూర్, చరణ్ సింగ్ వెనుకబడినతరగ తులకు చెందిన వారే. వాస్తవానికి మండల్ నినాదానికి ఆద్యుడు కర్పూరీ ఠాకూరే. ఆయన 1978లో బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వోద్యోగాల్లో ఓబీసీలకు 26% రిజర్వేషన్లు కల్పించారు.

ఈ నిర్ణయం హింసాత్మక నిరసనలకు దారితీయడంతో వాటిలో 3% రిజర్వేషన్లను ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు (ఈడబ్ల్యూఎస్), మరో మూడు శాతం రిజర్వేషన్లను మహిళలకు ఇచ్చారు. వెనుకబడిన తరగతులకు చెందిన కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించిన నేపథ్యంలోనే జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తిరిగి బీజేపీ గూటికి చేరారు. సోషలిస్టు నేతకు అత్యున్నత పురస్కారం ఇవ్వాలని తాను గతంలో కేంద్ర ప్రభుత్వాలకు అనేకసార్లు లేఖలు రాశానని, అయితే ఎవరూ పట్టించుకోలేదని, చివరికి మోడీ తన కోరికను నెరవేర్చారని నితీష్ చెప్పుకొచ్చారు.

తెరపైకి మళ్లీ అద్వానీ...

బీజేపీ కురువృద్ధుడు అద్వానీకి భారతరత్న ప్రకటించడం వెనుక మోడీ మందిర మంత్రం ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. మోడీ హయాంలో అద్వానీని పూర్తిగా పక్కన పెట్టారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండడంతో అయన్ని మళ్లీ తెర పైకి తెచ్చారు. ఆయనకు భారతరత్న ప్రకటించడం ద్వారా మోడీ పార్టీ కార్యకర్తలకు...ముఖ్యంగా కరడుకట్టిన హిందూత్వ వాదులకు ఓ స్పష్టమైన సంకేతాన్ని పంపారు.

జయంత్ చౌదరి కూడా...

ఆర్‌ఎల్‌డీ నేత, చరణ్ సింగ్ మనుమడు జయంత్ చౌదరి స్పందన కూడా ఇలాగే ఉంది. తన తాతకు భారతరత్న ఇవ్వడంపై జయంత్ స్పందిస్తూ 'హృదయాలను గెలుచుకున్నారు' అని వ్యాఖ్యానించారు. నిన్నటి వరకూ ఇండియా కూటమిలో ఉన్న జయంత్ ఒక్కసారిగా ఫ్లేటు ఫిరాయించి ఎన్డీఏలో చేరడానికి సిద్ధమయ్యారు. సీట్ల సర్దుబాటుపై చర్చలు తుది దశకు చేరుకున్నాయి కూడా. ఆర్‌ఎల్‌డీకి కనీసం రెండు లోక్‌సభ స్థానాలు, ఒక రాజ్యసభ సీటు ఇచ్చేందుకు బీజేపీ అంగీకరించిందని సమాచారం. ఆర్‌ఎల్‌డీ నేత, చరణ్ సింగ్ మనుమడు జయంత్ చౌదరి స్పందన కూడా ఇలాగే ఉంది. తన తాతకు భారతరత్న ఇవ్వడంపై జయంత్ స్పందిస్తూ 'హృదయాలను గెలుచుకున్నారు' అని వ్యాఖ్యానించారు. నిన్నటి వరకూ ఇండియా కూటమిలో ఉన్న జయంత్ ఒక్కసారిగా ఫ్లేటు ఫిరాయించి ఎన్డీఏలో చేరడానికి సిద్ధమయ్యారు. సీట్ల సర్దుబాటుపై చర్చలు తుది దశకు చేరుకున్నాయి కూడా. ఆర్‌ఎల్‌డీకి కనీసం రెండు లోక్‌సభ స్థానాలు, ఒక రాజ్యసభ సీటు ఇచ్చేందుకు బీజేపీ అంగీకరించిందని సమాచారం.

జాట్ల ఓట్ల కోసమే...

ఇక మోడీ పఠిస్తున్న మరో మంత్రం మండి. తన పాలనపై అసంతృప్తితో రగులుతున్న రైతులను ప్రసన్నం చేసుకోవడమే ఈ మంత్రం ఉద్దేశం. రైతు నేత అయిన చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రకటించడంతో అన్నదాతలు బీజేపీ వైపు మళ్లుతారని ఆయన భావిస్తున్నారు. రైతులు...ముఖ్యంగా పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని జాట్లు బీజేపీపై అసంతృప్తితో ఉన్నారు. చరణ్ సింగ్ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న ఆర్‌ఎల్‌డీ ఇప్పుడు బీజేపీ పంచన చేరడంతో జాట్ల ఓట్లు కొల్లగొట్టవచ్చునని మోడీ ఆలోచన. యూపీలోని మొత్తం 80 లోక్‌సభ స్థానాల్లోనూ పశ్చిమ ప్రాంతంలోనే 29 సీట్లు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పతనానికి చరణ్ సింగే కారణం. ఆయన జాట్లకే కాదు...యాదవులకు కూడా నేతగా వెలిగారు. ఉత్తర భారతదేశంలో ఇద్దరు నాయకులు...ఇందిరా గాంధీ, చరణ్ సింగ్...ప్రజాబాహుళ్యం కలిగిన వారని యూపీఏ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జైపాల్ రెడ్డి అనే వారు. ఇప్పటికీ పశ్చిమ యూపీ ప్రజలకు చరణ్ సింగ్ ఆరాధ్యుడే.

ఉత్తరప్రదేశ్‌లో సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే బీజేపీ లక్ష్యం. ఇప్పుడు ఎలాగూ అధిక సీట్లే ఉన్నాయి. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో బీజేపీకి 64 మంది ఎంపీలు ఉన్నారు. దానిని మరింత పెంచుకోవడమే ఆ పార్టీ ముందున్న ప్రస్తుత లక్ష్యం.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నెల్లూరులో ఘోర ప్రమాదం

- ఏడుగురు దుర్మరణం
- 25 మందికి తీవ్ర గాయాలు

కావలి : నెల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ లారీని మరో లారీ ఢకొట్టి డివైడర్ దాటి... ఎదురుగా వస్తున్న ప్రయివేటు ట్రావెల్ బస్సును ఢకొనడంతో ఏడుగురు మరణించారు. 25 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కావలి రూరల్ మండలం, ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు వైపు వెళ్తున్న పశువుల లారీని ఐరన్‌లోడ్ లారీ వెనుక నుంచి ఢకొట్టింది. దీంతో పశువుల లారీ బోల్తా కొట్టింది. ఐరన్ లారీ డివైడర్ దాటి హైదరాబాదు వైపు వెళ్తున్న ప్రయివేటు ట్రావెల్ బస్సును ఢకొట్టింది. చిమ్మచీకటిలో గాఢనిద్రలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏం జరిగిందో అని తెలుసుకునేలోపు బస్సులో హాహాకారాలు మిన్నంటాయి. బస్సు ముందు భాగం నుజ్జునుజ్జవ్వడంతో బయటకు రాలేక క్షతగాత్రులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హైవే మొబైల్ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ప్రయాణికులను అతి కష్టం మీద బయటకు తీశారు. క్షతగాత్రులను నెల్లూరుకు తరలించారు. ఘటనాస్థలంలో ఐదుగురు మరణించగా.. చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. వాహనాలు రోడ్డుకు అడ్డుగా పడిపోవడంతో సుమారు మూడు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బస్సులో సుమారు 50 మంది ఉన్నారు.

మృతుల వివరాలు: రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ డాక్టర్స్ కాలనీకి చెందిన పాలిసెట్ దీపక్, నెల్లూరు జిల్లా రాపూరు మండలం పెనుబర్తి గ్రామానికి చెందిన తొట్టి వేణు, తమిళనాడుకు చెందిన మునిస్వామి తమిళరు, కృష్ణాజిల్లా నాగాయలంక మండలం యేసుపురంకు చెందిన కొప్పాటి తంబిస్వామి, హైదరాబాద్ ఆక్తాపూర్‌కి చెందిన అటల్‌రూప, నర్సాపురానికి చెందిన అంజూరి సురేష్ అక్కడికక్కడే మరణించారు.మరొకరి వివరాలు తెలియరాలేదు. మృతదేహాలకు కావలి ఏరియా వైద్యశాలలో శవ పరీక్షలు నిర్వహించినట్లు కావలి డిఎస్‌పి వెంకట రమణ తెలిపారు. మృతుల్లో బస్సు డ్రైవర్, క్లీనర్, ముగ్గురు ప్రయాణికులు, పశువుల లారీ డ్రైవర్, ఐరన్ లారీ డ్రైవర్ ఉన్నారు

బిజినెస్

ఈపీఎఫ్‌పై 8.25 శాతం వడ్డీ

- 2023-24కు గాను సీబీటీ నిర్ణయం



న్యూఢిల్లీ: ఉద్యోగ, కార్మికుల కు చెందిన ప్రావిడెంట్ ఫండ్‌పై 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 8.25 వడ్డీ చెల్లించనున్నా రు. దీనిపై శనివారం జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) లో నిర్ణయం తీసుకున్నట్లు ఇపిఎఫ్ ఓ వర్గాలు తెలిపాయి. ఇపిఎఫ్ఒ సిబిటి సమావేశానికి కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ అధ్యక్షత వహించారు. సిబిటి ప్రతిపాదనలకు కేంద్ర ఆర్థిక శాఖ అనుమతులు లభించాల్సి ఉంది. ప్రభుత్వం ఆమోదం తర్వాత అధికారికంగా నోటీఫై చేస్తారు. అనంతరం వడ్డీ మొత్తాన్ని చందాదారుల ఖాతాల్లో జమ చేస్తారు. కాగా.. గత ఆర్థిక సంవత్సరం ప్రావిడెంట్ ఫండ్‌పై 2022-23లో 8.15 శాతం వడ్డీ చెల్లించారు. దీంతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వడ్డీ చెల్లింపుల్లో స్వల్ప పెరుగుదల ఉంది. 2018-19లో 8.65 శాతంగా ఉన్న వడ్డీ రేటుకు మోడీ ప్రభుత్వం క్రమంగా కోత పెట్టింది.

2021-22లో ఏకంగా 8.1 శాతానికి కోత పెట్టి.. నాలుగు దశాబ్దాల కనిష్టానికి తగ్గించారు. తిరిగి గడిచిన 2022-23లో 8.15 శాతం వడ్డీ రేటు అందించారు. ఇపిఎఫ్‌లో దాదాపు 6 కోట్ల మంది చందాదారులు ఉన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇపిఎఫ్‌పై వడ్డీని 8 శాతానికే పరిమితం చేస్తారని తొలుత రిపోర్టులు వచ్చినప్పటికీ.. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్మికులు, ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తే నష్టపోతామనే ఉద్దేశ్యంతో బిజెపి ప్రభుత్వం అంచనాల కంటే స్వల్పంగా పెంచి ఇవ్వడానికి ఆసక్తి చూపిందని తెలుస్తోంది.


పెరిగిన విదేశీ మారకం నిల్వలు



న్యూఢిల్లీ : భారత విదేశీ మారకం నిల్వల్లో పెరుగుదల నమో దయ్యింది. ఫిబ్రవరి 2తో ముగిసిన వారంలో 5.736 బిలియన్ డాలర్లు పెరిగి రికార్డు స్థాయిలో 622.469 బిలియన్లకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. భారత విదేశీ మారక నిల్వలలో అతిపెద్ద వాటా విదేశీ కరెన్సీ ఆస్తులు కాగా.. ఇది 5.186 బిలియన్ డాలర్లు పెరిగి 551.331 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. బంగారం నిల్వలు 680 మిలియన్ డాలర్లు పెరిగి 48బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 అక్టోబర్‌లో భారత విదేశీ మారక నిల్వలు గరిష్ఠ స్థాయిలో 645 బిలియన్ డాలర్లకు చేరుకోగా... ఆ తర్వాత కాలంలో దిగుమతుల వ్యయం పెరగడంతో 2022లో మారక నిల్వలు గణనీయంగా తగ్గాయి. తాజాగా పెరుగుదల కనబడటం విశేషం.

12 నుంచి పసిడి బాండ్ల జారీ

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ మరోమారు పసిడి బాండ్లను జారీ చేయనుంది. ఫిబ్రవరి 12 నుంచి 16వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంటుందని ఆర్‌బిఐ వెల్లడించింది .ఒక్కో గ్రాము ధరను రూ.6,263 గా నిర్ణయించినట్లు పేర్కొంది.



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఇప్పటి వరకు జూన్, సెప్టెంబర్, డిసెంబర్‌లో మూడు విడతలుగా బాండ్లను జారీ చేశారు. నాలుగో విడతలో ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇస్తున్నారు. దీంతో ఒక్కో గ్రాము రూ.6,213కు లభించనుంది.

కనీసం ఒక్క గ్రాము ఒక యూనిట్ కింద కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ బాండ్ పీరియడ్ 8 ఏళ్ల ముగిసిన తర్వాత అప్పటి ధరను చెల్లిస్తారు. ఐదేళ్ల తర్వాత కావాలంటే వైదొలగడానికి వీలుంది. అన్ని బ్యాంక్‌లు, తపాళ శాఖ, స్టాక్ ఎక్స్ఛేంజీలు, ఆర్‌బిఐ సహా పలు విత్త సంస్థల్లో పసిడి బాండ్లను కొనుగోలు చేయడానికి వీలుంది.

పేటియంకు 42 శాతం వ్యాపారులు గుడ్‌బై

న్యూఢిల్లీ : పేటియం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ విధించిన ఆంక్షలు ఆ సంస్థను అగాథంలోకి పడేస్తోంది. ముఖ్యంగా పేటియం మొబైల్ పేమెంట్ యాప్‌కు 42 శాతం మంది వ్యాపారులు గుడ్‌బై చెప్పారని రిపోర్టులు వస్తోన్నాయి. దేశంలోని కిరాణా స్టోర్లలో దాదాపు సగం పేటియంకు దూరమయ్యాయని, 42 శాతం కిరాణా వ్యాపారులు పేటియంకు బదులుగా ఇతర చెల్లింపు యాప్‌లను ఉపయోగిస్తున్నారని తమ సర్వేలో తేలిందని కిరాణ క్లబ్ తెలిపింది. అంతేగాక 68 శాతం కిరాణా వ్యాపారులో పేటియంపై నమ్మకం సన్నగిల్లినట్లు, ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా వినియోగదారులు ఇతర మొబైల్ చెల్లింపు యాప్‌లను ఎంచుకుంటున్నారని కిరాణ క్లబ్ సిఇఒ అన్షుల్ గుప్తా పేర్కొన్నారు.

ఒఎన్‌డీసీతో రెడ్‌బస్ జట్టు

హైదరాబాద్ : ప్రముఖ ఆన్‌లైన్ బస్ టికెటింగ్ వేదిక రెడ్ బస్ తాజాగా ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఒఎన్‌డిసి)తో జట్టు కట్టినట్లు తెలిపింది. దీని ద్వారా హైదరాబాద్‌లోని ఆటో రిక్షాలను బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొంది. నగరంలో ఉండే ప్రయాణికులకు మొదటి, చివరి మైలు వరకు ప్రయాణ కనెక్టివిటీ అందించనున్నట్లు తెలిపింది. ఇకపై రెడ్ బస్ ఆండ్రాయిడ్ యాప్ ద్వారా ఆటో రిక్షాలను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది.

రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది

వాస్తవాల ప్రాతిపదికన బడ్జెట్ రూపొందించాం

'మహాలక్ష్మి' పథకంతో ఆర్టీసీ బలోపేతం

- కాగితాలపై కాక..వాస్తవిక బడ్జెట్ పెట్టాం : ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సకల జనుల సమ్మెతో రాష్ట్ర వ్యాప్తంగా రవాణాను స్తంభింపజేసి రాష్ట్ర సాధన పోరాటానికి సహకరించారని గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో 83 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని భావించినా.. అలా జరగలేదన్నారు. 90 రోజులు సమ్మె చేసినా గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఆ సమ్మెలో 36 మంది కార్మికులు మరణించినా ఆనాటి ప్రభుత్వం మృతుల కుటుంబాల గురించి ఆలోచించలేదని చెప్పారు. ఆరు గ్యారంటీల్లో మొట్టమొదటి హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులదే అన్నారు.

గత ప్రభుత్వంలా కాగితాల్లో చూపించినట్టు కాకుండా తమ కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాల ప్రాతిపదికన రూ. 2,75,891 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిందని చెప్పారు. దీన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఆర్టీసీకి రూ.281 కోట్లు విడుదల చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆర్టీసీ బలోపేతానికి ఉపయోగపడింద న్నారు. దేశంలోనే తెలంగాణ మోడల్ పాలనపై చర్చ జరిగేలా పరిపాలన అందిస్తామని హామీనిచ్చారు. ఆర్టీసీ ఎండీ కోరిక మేరకు మరిన్ని బస్సుల కొనుగోలుకు సహకరిస్తామని చెప్పారు.

ఆర్టీసీని అద్భుత రవాణా సంస్థగా మారుస్తాం : డిప్యూటీ సీఎం

కార్మికులు ఆర్టీసీ సంస్థ అస్తిత్వం కోసం ఎన్నో పోరాటాలు చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆర్టీసీని అద్భుత ప్రయాణ సంస్థగా మారుస్తామని చెప్పారు. 'మహాలక్ష్మి' పథకంతో ఆర్టీసీపై ఎలాంటి భారం మోపలేదన్నారు. గడిచిన 60 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 15 కోట్ల మంది ప్రయాణికులు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, ఈ డబ్బును ప్రభుత్వం నేరుగా ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు.నష్టాల్లో ఉన్న ఆర్టీసీ 'మహాలక్ష్మి' పథకం ద్వారా లాభాల్లో నడుస్తోందన్నారు. సంస్థతోపాటు కార్మికులు, ఉద్యోగులను కాపాడుకుంటామని చెప్పారు. నేడు ఆర్టీసీ బలపడుతోందని, మరింత బలోపేతం కోసం పని చేద్దామని పిలుపునిచ్చారు.

'మహాలక్ష్మి'తో ప్రజారవాణాకు మేలు

మహాలక్ష్మి పథకంతో ప్రజా రవాణాకు మేలు జరుగుతోందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. కొత్తగా 100 బస్సులను ప్రారంభిస్తున్నామని, ఇందులో ఎక్స్‌ప్రెస్ బస్సులన్నింటినీ 'మహాలక్ష్మి' స్కీంకి, సూపర్ లగ్జరీ బస్సులను శ్రీశైలంకి నడుపుతామని చెప్పారు. రెండు నెలల్లో ప్రభుత్వం ఆర్టీసీకి రూ.507 కోట్ల నిధులు విడుదల చేసిందని వివరించారు. కొవిడ్, డీజిల్ ధరలు, సమ్మె కారణంగా ఆర్టీసీ నష్టాలను చవి చూసిందని, ఇప్పుడిప్పుడే కొద్దిగా నష్టాలు తగ్గుతున్నాయని అన్నారు. దాదాపు రూ.115 కోట్ల నష్టాలను తగ్గించామని చెప్పారు. ప్రభుత్వం సహకరిస్తే మరో వెయ్యి బస్సులు కోనుగోలు చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. ఆర్టీసీ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దామని తెలిపారు. అన్ని బస్టాండ్లలో ఉచిత టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను సీఎం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, బీర్ల ఐలయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎండీ సజ్జనార్

మూడు సూత్రాలను పాటిస్తున్నాం : మంత్రి పొన్నం ప్రభాకర్

ఆర్టీసీని బలోపేతం చేయడానికి సీఎం సూచన మేరకు 'సంస్థ పరిరక్షణ, సౌకర్యం, కార్మికుల సంక్షేమం' అనే మూడు సూత్రాలను పాటిస్తున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గతంలో విశ్రాంత ఉద్యోగితో ఆర్టీసీని నడిపించడంతో సంస్థ నిర్వీర్యమైందన్నారు. రాష్ట్రంలో బస్సులకు బాగా డిమాండ్ పెరిగిందని చెప్పారు. రానున్న రోజుల్లో నియామకాలు చేపడతామని తెలిపారు. మేడారం జాతరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించారు. త్వరలోనే కారుణ్య నియామక పత్రాలను అందజేస్తామని తెలిపారు.

మేడారంలో దుకాణాల కూల్చివేత



చిరువ్యాపారుల ఆందోళన

కొలిక్కిరాని దుకాణాల కేటాయింపు

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపార దుకాణాలను శుక్రవారం అర్ధరాత్రి జేసీబీల సహాయంతో అధికారులు కూల్చేశారు. దీంతో చిరువ్యాపారులు అధికారులకు ఎదురు తిరగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇదే సమయంలో జిల్లా అదనపు కలెక్టర్ కారును అడ్డగించి నిరసన తెలిపారు. న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేశారు. మహాజాతర సందర్భం గా జాతరలో ఏర్పాటు చేసే దుకాణాల పంపకంలో ఆదివాసీ సంఘాలకు, స్థానిక యువకులకు మధ్య అవగాహన కుదరడం లేదు. దీంతో జాతరలో 100 కోళ్ల దుకాణాలు, 20 బెల్లం, 20 కొబ్బరి, 22 లిక్కర్ దుకాణాలు ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతోంది. వాస్తవానికి ఈనెల 7వ తేదీనే ఐటీడీఏ షాపులకు అనుమతులిస్తూ లైసెన్సులు జారీ చేయగా, పంపకాల్లో వచ్చిన గొడవతో ఇప్పటి వరకు ఏర్పాటు కాలేదు.

పూజారులు, సంఘాలకే..

మహాజాతర సందర్భంగా బెల్లం, కొబ్బరి, లిక్కర్, కోళ్ల దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతులిస్తూ ఐటీడీఏ ద్వారా లైసెన్సులు జారీ చేస్తుంది. నిర్ణీత రుసుం చెల్లించి పూజారుల సంఘంతో పాటు ఆదివాసీ సంఘాల నాయకులు షాపుల లైసెన్సులను పొందుతారు. తరువాత ఫైవ్‌మెన్ కమిటీ ద్వారా ఎవరెవరికి ఎన్ని దుకాణాలను కేటాయించాలో నిర్ణయిస్తారు. అనంతరం లైసెన్సులు పొందిన వారు జాతర పరిసరాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలను ప్రారంభిస్తారు. ప్రతిసారీ పద్ధతి ప్రకారం జాతరలో ఏర్పాటు చేసే షాపులను పూజా రులు, ఆదివాసీ సంఘాలు సమానంగా పంచుకుం టాయి. పూజారుల సంఘానికి కొన్ని కేటాయించిన తరువాత మిగిలిన షాపులను వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు పంచుకునేవారు. దీని ప్రకారం తొలుత 20 కొబ్బరి, 20 బెల్లం దుకాణాలకు సంబంధించి రూ.14,700తో బ్యాంకు ద్వారా డీడీలు తీసి ఏటూరునాగారం గిరిజన సమ గ్రాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సమర్పించారు. ఈనెల 7వ తేదీన లైసెన్సులు మంజూరు చేసినట్టు అధికారులు తెలిపారు. కాగా, 100 కోళ్ల దుకాణాలు, 22 లిక్కర్ దుకాణాలు అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు.

మాకు కూడా కావాలి..

ఈ సారి దుకాణాలు తమకు కూడా కేటాయించాలని మేడారంలోని అభ్యుదయ యువజన సంఘం యువకులు డిమాండ్ చేస్తున్నారు. గత వర్షాకాలంలో జంపన్నవాగు ఉప్పొంగి ప్రవహించడంతో మేడారం వరద ముంపునకు గురైందని, తాము చాలా నష్టపోయామని చెప్పారు. తమకు న్యాయం జరగాలంటే జాతరలో తాత్కలికంగా ఏర్పాటు చేసే కొబ్బరి, బెల్లం లిక్కర్, కోళ్ల దుకాణాలలో కొన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. పూజారులకు కాకుండా, ఆదివాసీ సంఘాలకు కేటాయించే షాపుల్లో కొన్ని తమకు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో దుకాణాల పంపిణీలో గొడవలు ప్రారంభమయ్యాయి. స్థానిక యువకులకు షాపులు కేటాయిస్తే సంఘాలకు తక్కువ వస్తాయని నాయకులు అభ్యంతరాలు తెలుపుతున్నారు. దీనిపై పూజారులు, ఆదివాసీ సంఘాల నాయకులు, స్థానిక యువత పలుసార్లు సమావేశం అయ్యారు. అయినా దుకాణాల కేటాయింపు కొలిక్కిరాలేదు. ఈ క్రమంలో ఎవరికి వారు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. దాంతో శుక్రవారం అర్ధరాత్రి అధికారులు వాటిని కూల్చేయడంతో ఉద్రిక్తత ఏర్పడింది.



అన్నంలో పురుగులు

- గురుకులంలో తల్లిదండ్రుల ఆందోళన
- బియ్యం మారుస్తామన్న ప్రిన్సిపాల్

నవతెలంగాణ-వైరా

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పెట్టే భోజనంలో పురుగులు వస్తున్నాయని, టిఫిన్ కూడా తినటానికి వీలు లేకుండా ఉంటుందని తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. శనివారం గురుకులంలోకి తల్లిదండ్రులకు అనుమతిస్తారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ద్వారా పురుగుల అన్నం విషయం తెలుసుకున్న వారు ప్రిన్సిపాల్ రత్నమాలను అడిగారు. ఈరోజు అన్నం మెత్తగా అయిందని, బియ్యం మార్చేందుకు ఇండెంట్ పెట్టాం కానీ, హెడ్ ఆఫీస్ నుంచి ఆర్ఓ ఆలస్యం అవుతుందని చెప్పారు. ఆర్ఓ లేకపోతే సివిల్ సప్లై నుంచి బియ్యం రావని, తల్లిదండ్రులు నెలలో మటన్, చికెన్, గుడ్లు మెనూ ప్రకారం పెట్టాలి కదా.. ఎందుకు పెట్టటం లేదని నిలదీశారు. ఉదయం 7 గంటలకు టిఫిన్ పెట్టి.. మధ్యాహ్నం భోజనం 1, 2 గంటల మధ్య పెడుతున్నారని చెప్పారు. ఉదయం పెట్టిన టిఫిన్ ఇష్టం లేని వారు కొంచెం మాత్రమే తింటున్న వారు మధ్యాహ్న భోజనం ఆలస్యం వల్ల ఇబ్బంది పడుతున్నారని, ఒక గంట ముందు భోజనం పెట్టాలని కోరారు.

ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు డి.రామచందు మాట్లాడుతూ.. ఈ పాఠశాల / కళాశాలకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఉన్నందున గేట్ కీపర్ నుంచి అధ్యాపకుల వరకూ ఎవరూ ఆమె మాట వినే స్థితి లేదన్నారు. పాఠశాల వాతావరణం అపరిశుభ్రంగా ఉందని, పాములు, తేళ్ళు వస్తున్నాయని గత నెలలో విద్యార్థినికి పాము కరిచి ప్రాణాపాయం నుంచి బయట పడిందని చెప్పారు. మెస్ నుంచి డార్మెటరీకి వెళ్లే దారిలో పాములు, తేళ్ల కుడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో సీసీ కెమెరాలు అమర్చినా.. అవి పని చేయాల్సిన చోట పనిచేయడం లేదని తెలిపారు. కూరగాయలు, సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లతో ఏసీటీ కుమ్మక్కై, నాణ్యమైన సరుకులు రావటం లేదని, అరటి పండ్లు కూడా విద్యార్థినులకు ప్రత్యేకం అన్నారు. బోధన కూడా సరిగా జరగడం లేదన్నారు. ఈ గురుకుల పాఠశాల కేర్ టేకర్‌పై గతంలో కూడా అనేక విమర్శలు వచ్చినా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోలేదని చెప్పారు. ముఖ్యంగా మెస్ విషయంలో జిల్లా కలెక్టర్ విపి గౌతంకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. పాఠశాలలో కోతుల బెడద వేధిస్తున్నట్టు చెప్పారు.

ఇటుక బట్టీలో విషాదం

- కలుషిత ఆహారం తిని ఇద్దరు వలస కార్మికులు మృతి
- 19 మందికి అస్వస్థత.. ● మరో నలుగురి పరిస్థితి విషమం

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

ఇటుక బట్టీలో కలుషిత ఆహారం తిని ఒడిషాకు చెందిన ఇద్దరు వలస కార్మికులు ప్రాణం కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన పెద్దపల్లి జిల్లాలో శనివారం జరిగింది. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలోని ఎమ్ఎస్‌ఆర్ ఇటుక బట్టీలో ఒడిషా రాష్ట్రానికి చెందిన దాదాపు 150 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరందరూ ఇటుక బట్టీ వద్దనే నివాసముంటున్నారు. కాగా శుక్రవారం తిన్న ఆహారం వికటించగా 19మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వారిని పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. 15మంది కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఇద్దరు కార్మికులు చంద్రశేఖర బారిహా, లలిత మాజి మృతిచెందారు. కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో మిగతా 13మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు.

వరసగా మూడో రోజూ అసెంబ్లీకి కేసీఆర్ డుమ్మా..

- ఉభయ సభలు సోమవారానికి వాయిదా...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ వరసగా మూడో రోజూ అసెంబ్లీకి గైర్హాజరయ్యారు. ఈనెల ఎనిమిదిన గవర్నర్ ప్రసంగానికి, ఆ మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగానూ ఆయన సభకు రాలేదు. అయితే శనివారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదనకు ఆయన కచ్చితంగా వస్తారని అందరూ భావించారు. కానీ కేసీఆర్ బడ్జెట్ రోజు కూడా అసెంబ్లీకి రాలేదు. సోమవారం శాసనసభ, మండలిలో బడ్జెట్‌పై చర్చ కొనసాగనుంది. మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించటాన్ని' నిరసిస్తూ నల్లగొండలో బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఆ సభకు కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అందువల్ల ఆయన ఆ రోజు కూడా అసెంబ్లీకి వచ్చే అవకాశం లేదు. మొత్తంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలకే కేసీఆర్ హాజరు కాలేని పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు బడ్జెట్ ప్రతిపాదన అనంతరం శాసనసభ, మండలి సోమవారానికి వాయిదా పడ్డాయి.

కేంద్రం వైపే చూపులు..

- గ్రాంట్లు రూ.21 వేల కోట్లు, లోన్లు రూ.3,900 కోట్లు
- లెక్కలేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా రూ.59 వేల కోట్లు
- నాలుగు నెలల కాలానికి ప్రతిపాదిత బడ్జెట్ విలువ రూ.91,979 కోట్లు
- ఇప్పటికి ఈ లెక్కలే.. భవిష్యత్తులో మరింత స్పష్టత...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి వెళ్లిన సందర్భంగా.. రాష్ట్రానికి ఇతోధికంగా ఆర్థిక సాయాలు చేయాలనీ, గ్రాంట్లను విడుదల చేయాలని ప్రధాని మోడీని కోరిన సంగతి విదితమే. వారి విజ్ఞాపనల సారాంశం శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రతిబింబించింది. వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని చెబుతున్న రేవంత్ సర్కార్.. అదే సమయంలో నిధుల కోసం కేంద్రం వైపు ఆశగా ఎదురు చూసింది. ప్రతిపాదించింది ఓటాన్ అకౌంట్ బడ్జెట్టే అయినప్పటికీ కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో రూ.21,075 కోట్లు, లోన్ల రూపేణా రూ.మరో రూ.3,900 కోట్లు మొత్తంగా రూ.24,975 కోట్లు కేంద్రం నుంచి వస్తాయని అంచనా వేసుకుంది. గత బీఆర్ఎస్ సర్కార్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో రూ.41,259 కోట్లు వస్తాయంటూ అతి అంచనాలేసుకుంది. కానీ ఆ యేడాది వచ్చిన గ్రాంట్లు కేవలం రూ.13,953 కోట్లే. పరిస్థితి ఈ విధంగా ఉంటే, ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ గ్రాంట్ల రూపంలో రూ.21,075 కోట్లు వస్తాయని అంచనా వేసుకోవటం గమనార్హం. లోన్లకు సంబంధించి చూస్తే 2023-24లో ఆ రూపంలో 4,102 కోట్లు వస్తాయని బీఆర్ఎస్ ప్రభుత్వం భావిస్తే, కేంద్రం రూ.1,500 కోట్లే వచ్చాయి. కానీ వాటిని ఇప్పుడు పెంచి రూ.3,900 కోట్ల మేర కాంగ్రెస్ సర్కార్ అంచనాలేసుకుంది.

మరోవైపు 2023-24 ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్ నుంచి కేసీఆర్ సర్కార్ 40,615 కోట్ల రుణాలను తీసుకుంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వాటిని మరింతగా పెంచి, రూ.59,625 కోట్ల మేర ఓపెన్ మార్కెట్ లోన్లను తీసుకుంటామంటూ ప్రకటించింది. 'కేసీఆర్ సర్కార్ అప్పులు చేసి, తిప్పలు కొని తెచ్చుకుంది, కాబట్టి మేం వాస్తవాల ఆధారంగానే బడ్జెట్‌ను ప్రతిపాదిస్తాం...' అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఇప్పుడు రుణాలను గతం కంటే ఎక్కువగా స్వీకరిస్తామంటూ చెప్పటంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతోపాటు ప్రస్తుత ఓటాన్ అకౌంట్ నాలుగు నెలల కాలానికే పరిమితిమని చెప్పిన సర్కార్... మొత్తం పద్దును రూ.2,75,891 కోట్లుగా (ఏడాదికి కలిపి) ప్రతిపాదించింది. కానీ వాస్తవంగా చూస్తే నాలుగు నెలల కాలానికి ప్రభుత్వం ప్రవేశపెట్టింది రూ.91,979 కోట్లే. ఇలాంటి చిక్కుముడులు, సవాళ్లెన్నింటికో రాష్ట్ర ప్రభుత్వం సమాధానాలు చెప్పాల్సి వస్తుందంటూ ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇది ఓటాన్ అకౌంట్ బడ్జెట్టే కాబట్టి, ఇందులో వేసుకున్న అంచనాలు, లెక్కలను అంత నిర్దిష్టంగా చూడాల్సిన అవసరం లేదని ఆర్థిక శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత కేంద్రంలో కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం.. పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతుందని ఆయా



వర్గాలు తెలిపాయి. అప్పుడు ఆ బడ్జెట్‌లో రాష్ట్రానికి పూర్తి స్థాయిలో వచ్చే గ్రాంట్లు, ఇతర ఆర్థిక సాయాలపై స్పష్టత వస్తుందని వివరించాయి. ఆ క్రమంలో ఇక్కడ కూడా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతామనీ, ఇప్పుడు వేసుకున్న అంచనాలన్నీ అప్పుడు మారిపోతాయని తెలిపాయి.

నూటికి నూరు శాతం సాధ్యమే...

ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వేసుకున్న అంచనాలను చేరుకోవటం నూటికి నూరు శాతం సాధ్యమేనని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అభిప్రాయపడ్డారు. గతేడాది మహారాష్ట్ర సర్కారు వందకు వంద శాతం అంచనాలను చేరుకుందని గుర్తు చేశారు. బడ్జెట్ ప్రతిపాదన అనంతరం శుక్రవారం అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 2018-19లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు రూ.లక్షా 80 వేల కోట్లతో పద్దును రూపొందించామని తెలిపారు. ఆ తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను రూ.లక్షా 40 వేల కోట్లకు కుదించామని వివరించారు. ఇప్పుడు వాస్తవాలకు అనుగుణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు కాబట్టి, నాలుగు నెలల తర్వాత ప్రతిపాదించబోయే పూర్తి స్థాయి బడ్జెట్ మొత్తం ఇప్పటికంటే పెరుగుతుందని అంచనా వేశారు. ఆస్తులు పెంచటం వల్ల రాష్ట్ర ఆదాయం సమకూరుతుందనీ, అదే మాదిరిగా అప్పులను తగ్గించినా, పొదుపు చేసినా కూడా ఆదాయం పెరుగుతుందని ఆయన వివరించారు.

పంచాయితీ రాజ్ వ్యవస్థను ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

1. క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 6 సం.లోపు బాలబాలికలకు బాల బడి విద్య అందించాలి అనే అంశాన్ని చేర్చారు?
1. 91వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 83వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 86వ రాజ్యాంగ సవరణ చట్టం
4. పై ఏది కాదు.

2. భారత రాజ్యాంగంలో క్రింది ఏ ఆర్టికల్ పేదలకు ఉచిత న్యాయ సలహా పద్ధతిని అందించాలని పేర్కొంటుంది?
1. 51 2. 43(ఎ)
3. 39(ఎ) 4. 39(ఎఫ్)

3. ఆదేశిక సూత్రాలు భారత రాజ్యాంగంలో ఏ భాగంలో పొందుపరిచారు?
1. 7వ భాగం 2. 5వ భాగం
3. 3వ భాగం 4. 4వ భాగం

4. భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏదేశ రాజ్యాంగం నుండి స్వీకరించాము.
1. బ్రిటిషు రాజ్యాంగం 2. కెనడా రాజ్యాంగం
3. ఐర్లాండ్ రాజ్యాంగం
4. జపాన్ రాజ్యాంగం

5. భారత రాజ్యాంగంలోని క్రింది ఏ అధికరణ ప్రకారం ఆదేశిక సూత్రాలకు న్యాయ సంరక్షణ లేదు?
1. 36 2. 44
3. 37 4. 42

6. జతపరుచుము. ఆర్టికల్స్ - వివరణ
ఎ.39 (సి) 1. ప్రజలందరికి జీవన భృతిని కల్పించాలి.
బి.39 (ఎ) 2. స్త్రీ పురుష తేడా లేకుండా సమాన పనికి సమాన వేతనం కల్పించుట.
సి.39(డి) 3. సంపద కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కాకుండుట.
డి.48(ఎ) 4. పర్యావరణ పరిరక్షణకు గాను అడవులను అడవి జంతువులను సంరక్షించాలి.
1. ఎ3, బి1, సి4, డి2 2. ఎ3, బి1, సి2, డి4
3. ఎ4, బి1, సి4, డి3 4. ఎ3, బి4, సి1, డి2

7. సమాన పనికి సమాన వేతనం అను పదం ఒక?
1. రాజ్యాంగ హక్కు 2. ప్రాథమిక హక్కు
3.ఆదేశిక సూత్రం 4. పై ఏది కాదు.

8. క్రింది వాక్యాలలో సరైన వాటిని గుర్తించండి.
1. భారత రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాల వర్గీకరణ ప్రస్తావన లేదు.
2. ఆదేశిక సూత్రాల అమలు కోసం వ్యక్తులు ఎవరైన ఉన్న న్యాయస్థానాలకు సంప్రదించరాదు.
3.వీటి అమలు కోసం న్యాయస్థానాలు ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయవచ్చును.
1. 1 మరియు 3 2. 2 మరియు 3
3. 1,2,3 4. 1 మరియు 2

9. యం.పి. శర్మ, యం.ఎన్. జోషి ఆదేశిక సూత్రాలను వర్గీకరించారు. అయితే ఈ వర్గీకరణకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1. సామ్యవాద నిబంధనలు



2. ఉదారవాద నిబంధనలు
3. న్యాయ సంబంధ నిబంధనలు
4 .గాంధేయవాద నిబంధనలు
1. 1,2,3 2. 1,4,3
3. 1,2,4 4. 1,2,3,4

10. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను న్యాయ సాధ్యతను ఆధారం చేసుకొని మూడు రకాలుగా విభజన చేసిన వారు ఎవరు?
1. దుర్గాదాస్ బసు 2. జైన్
3. దీక్షిత్ 4. యం.ఎన్.జోషి

11. ఆదేశ సూత్రాలకు న్యాయ సంరక్షణ లేదని ప్రజలు న్యాయ స్థానాలను ఆశ్రయించరాదని సుప్రీంకోర్టు క్రింది ఏ కేసులో తీర్పునిచ్చింది.
1. దేవదాసన్ Vs UOI
2. చంపకం దొరై Vs మద్రాస్ రాష్ట్రం
3. ఇనాందార్ Vs మహారాష్ట్ర
4. ఏదికాదు.

12. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) 39(సి) అమలు కోసం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించవచ్చును అనే అంశాన్ని క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో చేర్చారు.
1. 93వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 23 వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 25 వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 83 వ రాజ్యాంగ సవరణ చట్టం

13. భారత రాజ్యాంగంలో క్రింది ఏ ఆర్టికల్ బాల బాలికలు, యువతి యువకులు దుర్వ్యసనాలకు లోనుకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొంటుంది.
1. 39(ఇ) 2. 39(ఎఫ్)
3. 39(డి) 4. 39(ఎ)

14. రాజ్యాంగంలో ఆదేశ సూత్రాలను పొందుపరచడంలో మూడు నివేదికలు ఎక్కువగా తోడ్పడ్డాయి. అయితే అంతిమంగా ఏ నివేధిక ప్రకారం ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో పొందుపరిచారు.
1. కరాచి సమేశ తీర్మానం 1931
2. నెహ్రూ రిపోర్టు 1928
3. సప్రూరిపోర్టు 1945 4. పై ఏది కాదు.

15. రాజ్యాంగ పరిషత్‌లోని ముసాయిదా కమిటీ ఆదేశిక సూత్రాలను ఎన్ని డ్రాఫ్టులలో పొందుపరిచింది.
1. 4 2. 3 3. 2 4. 5

16. రాజ్య విధాన ఆదేశిక సూత్రాలలో క్రింద ఏ అధికరణ 'రాజ్యం' గురించి నిర్వచిస్తుంది.
1. 37 2. 48 3. 38 4. 36

17. క్రింది వాటిలో సరికానిదానిని గుర్తించండి.
1. బాల కార్మిక నిషేద చట్టం 1986
2. వెట్టిచాకిరి నిషేద చట్టం 1987
3. బ్యాంకుల జాతీయకరణ 1969
4. మహిళల కోసం సమాన వేతన చట్టం 1976.

18. భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ అంతర్జాతీయ శాంతిని నెలకొల్పాలని పేర్కొంటుంది?
1. 47 2. 49 3. 50 4. 51

19. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగానికి అంతరాత్మ లాంటివి అని అభివర్ణించిన వారు ఎవరు?
1. గ్రాన్విల్ ఆస్టిన్ 2. కె.టి.షా
3. బి.ఎన్. రావ్ 4. అంబేద్కర్

20. రాజ్యాంగంలోని 49వ నిబంధన దేనిని తెలుపుతుంది?
1. పారిశ్రామిక యాజమాన్యంలో కార్మికులకు భాగ స్వామ్యం కల్పించడం.
2. గోవధను నిషేధించడం
3. కార్మికులకు న్యాయమైన పని పరిస్థితులు కల్పించడం
4. పురాతన కట్టడాల, శిల్ప సంపదను సంరక్షించుట.

21. "ఆదేశిక సూత్రాలను భారత ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తే భారతదేశం భూలోక స్వర్గమౌతుందని " అభివర్ణించిన వారు.
1. యం.సి.సెటల్వాడ్ 2. గజేంద్రగట్కర్
3. యం.సి. చాగ్లా 4. బి.ఎన్.రావు

22. భారత దేశంలో ఉమ్మడి పౌరస్మృతి గల ఏకైక రాష్ట్రం ఏది?
1. గోవా 2. చండీఘర్
3. అస్సాం 4. ఝూర్ఖండ్

23. ఇటీవల కాలంలో ఏ రాష్ట్రం గోవధ నివారణ, పశువుల సంరక్షణ బిల్లు 2020 ను ఆమోదించింది?
1. ఉత్తరప్రదేశ్ 2. కర్ణాటక
3. కేరళ 4. మణిపూర్

24. భారత రాజ్యాంగంలో 43వ నిబంధనకు సంబంధించి కింది వాక్యాలను సరి కాని వాటిని గుర్తించండి.
1. కార్మికులకు కనీస పని గంటలు
2. పంచాయితీ రాజ్ సంస్థలను ఏర్పాటు చేయడం.
3. కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడం.
4. యస్.సి, యస్.టి వర్గాల వారి సామాజిక ,విద్యా, ఆర్థిక అభ్యన్నతికి ప్రభుత్వాలు కృషి చేయడం.
1. 3 మరియు 4 2. 2 మరియు 4
3. 1,2,3,4 4. 2,3,4

25. భారత దేశంలో పంచాయితీ రాజ్ వ్యవస్థను ఏ సం.లో ప్రవేశపెట్టారు?
1. 1993 2. 1992
3. 1959 4. ఏది కాదు.

26. ఆదేశిక సూత్రాలు లక్ష్యాలు - ఆశయాల తీర్మానంకు మ్యానిఫెస్టో లాంటివి అని అభివర్ణించిన వారు.
1. కె.సి.వేర్ 2. యం.సి.సెటల్వాడ్
3. ఐవర్ జెన్నింగ్స్ 4. నసిరుద్దీన్

27. ఆదేశిక సూత్రాలను ముసాయిదా కమిటీ డ్రాఫ్టులలో రూపొందించింది అయితే మొదటి డ్రాఫ్టు ఎప్పుడు రూపొందించింది?
1. 26 నవంబరు 1949
2. 26 జులై 1949
3. 21 ఫిబ్రవరి 1948
4. 17 అక్టోబరు 1948

28. భారతదేశంలో కామన్ సివిల్ కోడ్‌ను అమలు చేయాలని సుప్రీంకోర్టు క్రింద ఏ కేసు / కేసులలో తీర్పునిచ్చింది.

డాక్టర్ అలీ సార్,
9494228002
భారత రాజ్యాంగ నిపుణులు



1. జాన్ వల్ల మోతన్ 2003
2. షాబానుకేసు 1985
3. సరళాముద్గల్ 1995 4. పైవన్నీ

29. భారతరాజ్యాంగంలో కింది ఏ అధికరణ స్థానిక స్వపరిపాలన సంస్థలను ఏర్పాటు చేయడంలో భాగంగా పంచాయితీ రాజ్ సంస్థలను ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నది.
1. 41 2. 40
3. 39ఎ 4. పై ఏది కాదు.

30. కింది ఏ కేసులో సుప్రీంకోర్టు కామన్ సివిల్ కోడ్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వానికి మాండమస్ అనే రిట్ ను జారీ చేయడం వీలుకాదని స్పష్టం చేసింది.
1. మహర్షి అవదేష్ Vs UOI
2. బాన్సిలాల్ పాటిల్ Vs ఏ.పి
3. సిద్దాస్ Vs ఢిల్లీ 4. పైవన్నీ

31. తలాక్ అనే పదాన్ని మూడు సార్లు వాడితే 3 సం. కఠిన కారాగార శిక్ష విధించే బిల్లు పై రాష్ట్రపతి ఎప్పుడు ఆమోద ముద్ర వేశారు?
1. 4.8.2019 2. 1.8.2019
3. 30.7.2019 4. 25.7.2019

32. భారత రాజ్యాంగంలోని ఈ కింది ఏ అధికరణ కార్మికులకు మానసిక శారీరక ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొంటుంది?
1. 40 2. 43 3. 45 4. 46

33. ప్రాథమిక హక్కులకు ఆదేశిక సూత్రాలకు మధ్య ఘర్షణను ఐదు దశలుగా విభజించినవారు?
1. జె.ఆర్.శివాక్ 2. గ్రాన్విల్ ఆస్టిన్
3. ఐవర్ జెన్నింగ్స్ 4. యం.సి.సెటల్వాడ్

34. ఆదేశిక సూత్రాలు చెత్త బుట్టకే పరిమితమైన ప్రజల భావోద్వేగాలు అని అభివర్ణించినవారు.
1. నసీరుద్దీన్ 2. అంబేద్కర్
3. యం.సి. చాగ్లా 4.టి.టి.కృష్ణమాచారి

సమాధానాలు

1.3	2.4	3.4	4.3	5.3
6.2	7.3	8.4	9.3	10.1
11.2	12.3	13.2	14.3	15.2
16.4	17.2	18.4	19.1	20.4
21.3	22.1	23.2	24.2	25.3
26.1	27.3	28.4	29.2	30.1
31.2	32.2	33.1	34.4	

ఎస్‌సిఇఆర్‌టి ప్రక్షాళన జరిగేనా, ప్రయోగాలు ఆగేనా?

స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఎస్.సి.ఇ.ఆర్.టి). స్థాపన లక్ష్యాలను మరిచిపోయి ప్రయోగాల మీద ప్రయోగాలు చేస్తూ పాఠశాల విద్యావ్యవస్థను మొత్తం పతనం అంచుకు తీసుకువచ్చింది. దేశంలోను, ప్రపంచ వ్యాప్తంగా విద్యా సంబంధిత అంశాలలో వచ్చే మార్పులను గమనించి స్థానిక పరిస్థితులకు తగినట్టుగా పాఠశాలలను, ఉపాధ్యాయులను తయారుచేసేందుకు పాఠ్యపుస్తకాలను తయారు చేయాల్సిన సంస్థ కాపీ పేస్టు మేధావులను చేరదీసి కాలం వెల్లబుచ్చుతున్నది. ఉపాధ్యాయులుగా నియామకమై పాఠశాలకు వెళ్లి పాఠాలు బోధించకుండా, పట్ట ణాల్లో తిష్ట వేయడం కోసం పైరవీలు చేసుకునే పనికి మాలిన వాళ్ళందరికి డిప్యూటేషన్లు పెట్టబడి ఏండ్లతర బడి గబ్బిలాల్ల వేలాడే వందిమాగదుల ఓ పునరావాస కేంద్రమే ఎస్.సి.ఇ.ఆర్.టి అనే అపవాదు మూటగట్టుకుంది. రిటైరై ఏండ్లు గడిచిన వాళ్ళను కొనసాగిస్తారు. అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొని చేయరాని అడ్డమైన చెడుపనులన్ని చేసిన వాళ్ళకు కూడా అందులో ఆశ్రయం కల్పిస్తారు. డిప్యూటేషన్‌కు, ఫారిన్ సర్వీస్‌కు కాల పరిమితిని నిర్వచించని అపరిమిత అధికారాలు గల సంస్థ ఇదొక్కటే!

- ఏ.శ్రీదేవి

సి.సి.ఇ రద్దు చేయాల్సిందే


ఇక దాని పనివిధానం, ప్రయోగాలను చూస్తే సి.సి.ఇ ఒక విఫల ప్రయోగమని మన దేశ విద్యావిధానానికి సరిపోదని దానిని ప్రవేశపెట్టిన సి.బి.ఎస్.ఇ, దేశంలోని 27 రాష్ట్రాలు రద్దు చేసినా, రాష్ట్రంలోని మేధావులు, ప్రజా సంఘాలు, విదార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఎవ్వరు డిమాండ్ చేసినా కేవలం డిప్యూటేషన్ల కోసమే రద్దు చేయకుండా కొనసాగిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగమానదు. డిప్యూటేషన్లకు సి.సి.ఇ ఒక ఉపాధి పథకం. దానికి అనేక పిల్ల ప్రయోగాలు పుట్టిచ్చి కొన్ని వందలమంది పాఠశాలలు ఎగ్గొట్టి కాలం వెల్లబుచ్చే ఒక కాలక్షేప వర్గాన్ని తయారు చేసిన పథకం అది. ట్రైనింగ్‌లు, మాడ్యూల్స్ ప్రింటింగ్, టి.ఎ, డి.ఎ, కార్ల ఎంగేజ్‌ల పేరుతో అడ్డగోలు అవినీతి జరుగుతున్నా అడిగేనాథుడే లేడు. కొద్దిరోజులు పరీక్షల విధానంలో, మరికొద్ది రోజులు పాఠ్య పుస్తకాలలో, ఇప్పుడు ఎఫ్.ఎల్.ఎన్, ఉన్నతిల పేరిట ఉపాధ్యాయుల బోధనలో సంస్కరణలు ఇలా పూటకో ఆలోచన, గడియకో నిర్ణయంతో ఉపాధ్యాయులను గజిబిజికి గురిచేస్తున్నారు. ఏ ప్రయోగానికి కాల పరిమితి, సమీక్షా లేదు.

నిపుణులతో పుస్తకాలు రాయించాలి

గతంలో యూనివర్సిటీలలో, సీఫెల్ లాంటి విద్యా సంస్థలలో పనిచేసే సుదీర్ఘ బోధానానుభవం కలిగిన ఉన్నత విద్యావంతులతో పుస్తకాలు, పాఠ్యాంశాలు రాయించేవారు. విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా వారి పరిణతి పెంచేవిధంగా అవి ఉండేవి. 10వ తరగతి వరకు ఉండే పాఠ్యపుస్తకాలు సెంట్రల్, స్టేట్ పోటీ పరీక్షలకు కూడా ఉపయోగపడే ప్రామాణికత కలిగి ఉపయోగపడేవి. కాని అదేం కర్మోగాని ఇందులో డిప్యూటేషన్లపై ఉన్న మేధావులకు అర్హత, అనుభవం లేని తమ కాపీ, పేస్ట్ అస్మదీయులతోనే పుస్తకాలు రాయిస్తే ఎలా వుంటదనే వెర్రి ఆలోచన వారి పుర్రెలో పుట్టిందే తడవుగా అమలు పరుచడంతో, వాళ్ళు తమ పైత్యాన్నంత పాఠ్యాంశాలలో రుద్దడంతో బోధించాల్సిన సిలబస్ విపరీతంగా పెరిగిపోయి విద్యార్థులకు అటు అర్థంకాక, ఇటు చదువు రాక విద్యా వ్యవస్థ సర్వనాశనమైంది.

విద్యార్థిపై ప్రయోగాలు ఆపాలి

విద్యార్థిని ఒక రిపోర్టర్‌గా, రచయితగా, కవిగా, సమీక్షకుడిగా, నటునిగా, కొరియోగ్రాఫర్‌గా, నాటక కర్తగా, చిత్రకారునిగా, గాయకునిగా, వ్యాసకర్తగా, డి.టి.పి ఆపరేటర్‌గా ఇంకా ఇలా అనేక రకాలుగా మార్చాలనే సంకల్పం పైకి చూస్తే బాగానే ఉన్నట్టు, విద్యావ్యవస్థలో ఓ అద్భుత విద్యార్థిని సృష్టించబోతున్నట్లు వాళ్ళు ప్రవేశపెట్టిన ప్రయోగాలు చూస్తే అనిపిస్తుంది. ఇంత చిన్న పిల్లలకు అవిఅవసరమా అనే ప్రశ్నతో భయం కూడా వేస్తుంది! రాత్రికి రాత్రే విద్యార్థిని మార్చేసి మహామేధావిని చేయాలనే సంకల్పాన్ని ఎస్.సి.ఇ.ఆర్.టి ఎందుకు తలకెత్తుకున్నదో బుర్ర బద్దలు కొట్టుకున్నా అర్థంకాదు. ఇన్ని అంశాలు ఒక విద్యార్థిలో ఎలా ఇమిడి ఉంటాయో అటుంచి ఇది తయారు చేసిన వారిలో ఉన్నాయా అనే విషయం దీనిని ప్రవేశపెట్టిన మేధావులకే తెలియాలి! పదో తరగతి వరకు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం నేర్పించాలా లేక మేధావిని తయారు చేయాలా? ప్రపంచమంతా విద్యార్థిని గ్లోబల్ సిటిజన్ తయారు చేయాలని కలలు కంటుంటే ఈ సంస్థ ఏమి రాకుండా చేసే ప్రయోగాలు చేస్తున్నది! ప్రయోగాలు లేకుండా ప్రయివేటు పాఠశాలలు నడుస్తుంటే, పేద విద్యార్థులకు చదువు రాకుండా చేసే కుట్రలు ఇందులో ఉన్నవారు ఎందుకు చేస్తున్నారో, ఏ వర్గ ప్రయోజనాల కోసమో అర్థంకాదు. ఏమన్నంటే మీరు చదువు చెప్పాల్సిన అవసరం లేదు, విద్యార్థే అంతా నేర్చుకుంటాడు అని సూత్రీకరణ. పాఠ్యపుస్తకాలను మార్చి తెలుగుకు తెగులు పుట్టించారు. ఇంగ్లీష్‌లో ఇంగ్లీష్ లేదు, చదివితే మాట్లాడటం రాదు! లెక్కలు, సైన్స్ సబ్జెక్టలను చూస్తే జుట్టు పీక్కోవాలి. సోషలంతా కలగాపులగం, ఎకామిక్స్, జాగ్రఫీ, హిస్టరీ, సివిక్స్ ఎక్కడెక్కడున్నాయని పుస్తకమంతా ఈతకొట్టి వెదుక్కొవాలి. వాక్యాలనుండి పదాలు, అక్షరాలు నేర్చుకోవాలట! అట్లైతేనే చదువు వస్తదని దశాబ్దాల నుండి తిష్ట వేసుకొని కూర్చున్న డిప్యూటేషన్ మేధావుల కొత్త సూత్రీకరణ! మీరు చదువు గిట్లనే నేర్చుకున్నారా అయ్యా అంటే ఏ సమాధానం రాదు! పైకెళ్ళి మళ్లీ విద్యార్థులకు చదువడం రాయడం ఎందుకు వస్తలేదు అని ప్రశ్న మళ్ళీ కొత్త ప్రయోగాలు వాటికి ట్రైనింగ్‌లు, వాటిని ఇవ్వడానికి మళ్ళీ తమ అస్మదీయులకు అవకాశం కల్పించడం.



> రాత్రికి రాత్రే విద్యార్థిని మార్చేసి మహామేధావిని చేయాలనే సంకల్పాన్ని ఎస్.సి.ఇ.ఆర్.టి ఎందుకు తలకెత్తుకున్నదో బుర్ర బద్దలు కొట్టుకున్నా అర్థంకాదు. ఇన్ని అంశాలు ఒక విద్యార్థిలో ఎలా ఇమిడి ఉంటాయో అటుంచి ఇది తయారు చేసిన వారిలో ఉన్నాయా అనే విషయం దీనిని ప్రవేశపెట్టిన మేధావులకే తెలియాలి! పదో తరగతి వరకు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం నేర్పించాలా లేక మేధావిని తయారు చేయాలా? ప్రపంచమంతా విద్యార్థిని గ్లోబల్ సిటిజన్ తయారు చేయాలని కలలు కంటుంటే ఈ సంస్థ ఏమి రాకుండా చేసే ప్రయోగాలు చేస్తున్నది!

అన్ని డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీసులు, అక్రమ నియామకాలు రద్దు చేయాలి

ఇదే ఎస్.సి.ఇ.ఆర్.టి మొన్నటికి మొన్న అత్యంత రహస్యంగా (ఫోన్ల ద్వారా మనవాళ్ళకు మాత్రమే అని మరీ ఎంపిక చేసి) 100కు పైబడి తమ అస్మదీయ ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ పెట్టి వెంటనే డైట్స్‌లో రిపోర్టు చేయమని ఉత్తర్వు ఇచ్చారు. వాళ్ళకి ఏ టెస్ట్‌లేదు, పరీక్ష రాయనూ లేదు, వాళ్ళ గొప్పతన మేంటో ఎవ్వరికి తెలియదు. వాళ్ళు పనిచేసే పాఠశాలల విద్యార్థులు రోడ్లమీదకి వచ్చి మా ఉపాధ్యాయుడు మాకు కావాలి అని ధర్నా చేసినా ఎవ్వరు పట్టించుకోవడంలేదు? అందునా పదో తరగతి పరీ క్షలు సమీపిస్తున్న సమయంలో. వీరందరిని ఉన్నతి, ఎఫ్.ఎల్.ఎన్ ఏ విధంగా పాఠశాలల్లో జరుగుతుందో పరిశీలించడానికి ఎగదోశారు. అధికారులు చేయాల్సిన పనిని ఉపాధ్యాయులు ఎలా చేస్తారు? ఉపాధ్యాయుల జాబ్ చార్ట్‌లో బోధన చేయాలనుందా? మానిటరింగ్ చేయాలనుందా? ఒక హోదాలో ఉన్నవారిని అదే హోదాలో ఉన్నవారు ఎలా పరీక్షిస్తారు అని ఉత్తర్వులు ఇచ్చే అధికారులైన ఆలోచించాలిగా? విద్యార్థిని పరిశీలిస్తే ఉపాధ్యాయుడి బోధన తెలుస్తుంది. కాని వాళ్ల పాఠశాలల్లోకి వచ్చి తమతోటి వారి బోధనను హేళన చేయడం, వాట్సాప్‌లో మెసేజ్ పెట్టడం, వీడియోలు అప్‌లోడ్ చేయడం ఎంత వరకు సమంజసం? పంటచేళ్ళ మీద మిడుతలదండు దాడి లాగా ఒకేసారి ఏడు నుండి ఎనిమిది మంది వరకు తరగతి గదిలో కూర్చొని బోధనను స్కానింగ్ చేస్తే ఒక ఉపాధ్యాయుడు బోధించడం సాధ్యమవుతుందా? మహిళా ఉపాధ్యాయుల పరిస్థితి ఏమిటి? పై హోదాలో ఉన్నవారిని ఆదేశించే అధికారం వారికుందా? సబార్డినేట్ సర్వీస్‌రూల్స్‌లేని ఓ వ్యవస్థ నుండి ఓ మహిళను ఏకంగా పక్షంగా నియమించిన విధానం చూస్తే తన అస్మదీయుల కోసం ఎస్.సి.ఇ.ఆర్.టి తెగబడి ఏ విధంగా నిబంధనలు ఉల్లంఘిస్తుందో ఇట్టే అర్థమైపోతుంది. విద్యాశాఖ నిర్ణయించిన పాఠశాల సెలవులను ఎస్.సి.ఇ.ఆర్.టి ఎలా రద్దు చేస్తుందో, ఎందుకు రద్దు చేస్తుందో అర్థంకాదు? గతే డాది చివరి వరకు కూడా పదోతరగతికీ పరీక్షలకు ఎన్ని పేపర్లుం టాయో ఎవ్వరికి తెలుపకుండా నిగూఢంగా ఉంచి చివరకు 6 పేపర్లుగా నిర్ణయంచి ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్ష లు ఒకేసారి, ఒకేరోజు రాయాలని నిర్ణయించడం విస్మయాన్ని కలిగించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం.

కొత్త విద్యాశాఖ కార్యదర్శి, కొత్త ప్రభుత్వం కొన్ని డిప్యూటేషన్లను 23జనవరి2024 తేదీ రోజున ఇచ్చిన ఉత్తర్వు ద్వారా రద్దు చేయడం శుభపరిణామం అయిన ఎస్.సి.ఇ.ఆర్.టి ప్రక్షాళన చేయడంలో భాగంగా దశాబ్దాలుగా తిష్టవేసుకొని కూర్చొన్న, రిటైరై కొనసాగుతున్న, అక్రమ పద్ధతిలో వచ్చిన వాళ్ళందరిని, డిప్యూటేషన్‌పై ఉన్న వారిని తొలగించాలి. విద్యార్థులపై ప్రయోగాలపై ప్రయోగాలు చేసే అన్ని విధానాలను ఆపివేయాలి. అన్ని రాష్ట్రాలు ఎత్తివేసినట్టుగానే సి.సి.ఇ విధానాన్ని రద్దుచేసి సెమిస్టర్ విధానం లేదా పాత విధానాన్ని పునరుద్ధరించాలి. పాఠ్యపుస్తకాలను గతంలో మాదిరిగా విద్యార్థికి ఉపయోగపడే విధంగా, చదువు వచ్చేవిధంగా ఉపయోగకరంగా రూపొందించాలి. ఎస్.సి.ఇ.ఆర్.టి తన పరిధి దాటి విద్యాశాఖ నిర్ణయాలలో జోక్యం చేసుకునే విధానాలకు అడ్డుకట్టవేయాలి. అప్పుడు మాత్రమే పాఠశాల విద్యావ్యవస్థ బాగుపడే అవకాశముంది.

వేదిక

కొత్త జిల్లాలతో ప్రజలకు ఒరిగిందేమిటి?

"పాత ఒక రోత.. కొత్త ఒక వింత" అనే నానుడికి తెలంగాణ పాలన అద్దం పడుతోందా? అంటే అవుననే చెప్పక తప్పదు. మనము.. మన తాతలు.. ముత్తాతలు.. ముత్తాతల తాతల కాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాకారం కోసం ఎదురు చూడగా ఎందరో అమర వీరులు, పోరాటయోధులు, తెలంగాణ వాదులు, పలు రాజకీయ పార్టీనాయకుల కృషితో స్వరాష్ట్రం సిద్ధించింది. దాదాపు స్వరాష్ట్రంలో పదేండ్లుగా వింతలు.. విడ్డూరాలు తప్ప కొత్తగా సాధించిందేమీ లేదు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎం అయ్యి రెండు దఫాలు సీఎం పదవిలో ఉన్నా తెలంగాణ ప్రజలు ఆశించినస్థాయిలో అభివృద్ధి జరగలేదు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పాటైన తెలంగాణ పాలన గాడితప్పి కొత్త నిర్ణయాలు, కొత్త పథకాలు, జిల్లాల పునర్విభజనతో తెలంగాణ మొత్తం ఓ కొత్త ప్రపంచంలోకి పాలకులు తీసుకెళ్లారు. ప్రజలూ ఏదో జరుగుతోంది, మార్పు వస్తోందంటూ లొట్టలేసుకున్నారు.



వేముల క్రాంతికుమార్
9676717377

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సెంటిమెంట్‌తో బీఆర్ఎస్ పాలన సాగించింది. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందంటూ ఉపన్యాసాలతో గత పాలకులు ఊదరగొట్టారు. ప్రజాఅభివృద్ధి విస్మరించి వారి రాజకీయ పాలన సులభతరం కోసం, ఓటు బ్యాంకింగ్ పెంచుకోవడం కోసం చేసిన ఎత్తుగడలు అన్నీ ఇన్నీ.. కావు. పాలకుల మాయలో పడిన తెలంగాణ జనం కూడా గోబెల్ ప్రచారంలో చిక్కుకుని అదే నిజమని కలల్లోనే కాలం వెళ్లదీశారు. ఇక మూడో దఫాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సీఎం పదవిని చేజిక్కించుకున్న రేవంత్‌రెడ్డి కూడా తనదైన శైలిలో పాలనలో మార్పులు తీసుకొచ్చేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నాడు. కానీ, పాత పాలన మాదిరిగానే కొత్త పథకాలు కొత పేర్లతో పాలన సాగిస్తున్నారు. వీటితో బడుగులకు ఏ మేర న్యాయం జరుగుతుందనేది పక్కన బెడితే.. కొత్తగా జిల్లాల కుదింపు ప్రక్రియను తెరపైకి తీసుకొచ్చారు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు పాలన మరింత సులభతరంగా చేరువయ్యేందుకు జిల్లాల పునరేకీకరణ ప్రక్రియ చేపట్టారు. ఈ క్రమంలో జనాలు పడ్డ బాధలు వర్ణణాతీతం. కొందరికి పాలన చేరువైతే మరికొందరికి దూరభారం తప్పలేదు. కనీసం బస్సు సౌక ర్యం కూడా లేని గ్రామాల వారు వారి సమస్యలను విన్నవిం చేందుకు పడ్డపాట్లు అంతా ఇంతా కాదు. అసలు చిన్న జిల్లా లు.. పెద్ద జిల్లాలుగా ఉంటే వచ్చే సమస్యలు ఏంటనేవి సునిశితంగా శాస్త్రీయబద్ధంగా ఆలోచించి నిర్ణయాలు తీసు కోవాలి. కానీ, పాలకులకు గవేం కనబడని దుస్థితి నెలకొం ది. పాలన.. అంటే రాజకీయాలకే అన్నట్టు అయిపోతోంది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరణ చట్టం-1974 ప్రకారం తొలుత పాత 10 జిల్లాలకు కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేయగా మొత్తం 33 జిల్లాలు తెలంగాణలో ఉన్నాయి. అయితే జిల్లాల పునరేకీకరణతో కొన్ని ప్రాంతాల రూపు రేఖలే మారిపోయాయి. సమీకృత కలెక్టరేట్లు, పోలీస్ కార్యాలయాలు, తదితర ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో కొచ్చినా సమస్యలు మాత్రం పరిష్కారం కాని పరిస్థితి. ఇక ఏజెన్సీ, మారుమూల ప్రాంతాల ప్రజల బాధలు వర్ణణాతీతం. మారుమూల ప్రాంతాలకు సత్వర సేవలు, సత్వరం సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తే నిరాశే మిగిలింది. 2014కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 459 మండలాలలను 612 మండలాలుగా, 8368 గ్రామపంచాయతీలను 12769 గ్రామ పంచాయతీలు పునర్‌వ్యవస్థీకరించారు. ఇక 52 మున్సిపాల్టీలుండగా 128 మున్సిపాలిటీలుగా, ఆరు కార్పొరేషన్లు ఉండగా 13 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేశారు. మొత్తంగా రాష్ట్రంలో 141 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. ఇకపోతే హైకోర్టు విభజన, జడ్జిల నియామకం, అభివృద్ధికి నిధుల కేటాయింపులు జరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన చేరువయ్యేందుకు చేసిన మార్పులతో జనానికి ఏ మేరకు న్యాయం జరిగిందనేది పక్కన బెడితే సమస్యలు మాత్రం అపరిష్కృతంగా పేరుకుపోయాయి. ఈక్రమంలోనే బీఆర్ఎస్ ఓటమి తరువాత అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపించింది. సీఎం రేవంత్‌రెడ్డి సైతం పునర్విచారణ చేస్తామని ఇటీవల ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఏకంగా రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రటించారు. ఇక తెలంగాణలో జిల్లాల సంఖ్య తగ్గుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది.



> తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన చేరువయ్యేందుకు చేసిన మార్పు లతో జనానికి ఏ మేరకు న్యాయం జరిగిందనేది పక్కన బెడితే సమస్యలు మాత్రం అపరిష్కృతంగా పేరుకుపోయాయి. ఈక్రమంలోనే బీఆర్ఎస్ ఓటమి తరువాత అధికారంలోకొచ్చిన కాగ్రెస్ ప్రభుత్వం కూడా కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపించింది. సీఎం రేవంత్‌రెడ్డి సైతం పునర్విచారణచేస్తామని ఇటీవల ప్రకటించడం చర్చనీ యాంశంగా మారింది. ఏకంగా రిటైర్డ్ జెడ్జితో కమిటీ ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రటించారు. ఇక తెలంగాణలో జిల్లాల సంఖ్య తగ్గుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది.

మొత్తంగా తక్కువ జిల్లాలను పాత జిల్లాల్లోనే కలిపేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి నేటివరకు పాలకులు తీసుకున్న నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాల కోసమేనా? అనే ప్రశ్న తలెత్తక మానదు. గత ప్రభుత్వ హయాంలో చేసిన మార్పులు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులతో ప్రజలకు ఏమేర న్యాయం చేకూరుస్తుందనేదే ముఖ్యం. లేదంటే పాత సీసాలో కొత్త సారాయి అన్న చందంగా రాష్ట్రపాలన సాగితే ప్రజలకు వ్యయ ప్రయాసలు తప్ప ఒరిగేదేమీ ఉండదు. గత పాలనలోని అవినీతి అక్రమాలు, నెలకొన్న సమస్యలను వెలికితీసి పరిష్కరించి ఆర్థిక మెరుగుదలకు పాల్పడడం ప్రథమ కర్తవ్యంగా చేయాలి. అప్పుడే ప్రజా పాలనకు ఓ అర్థం ఉంటుంది. ఈసారైనా రాష్ట్రంలో మార్పులతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.